UNIVERSAL
LIBRARY

OU_206184

UNIVERSAL
LIBRARY

ర్వసిద్ధాంత సారభము

ఉ ర్శ న ఖ ం డ ము

ద్వితీయ భాగము

కేషిక – న్యాయదర్శనములు

కర్త

శ్రీ అనుభవానంద స్వా ులవారు

OSMANIA UNIVERSITY LIBRARY

Call No. T 181.4 A63 S. Accession No. T 4351

Author అనుభవానంద సాహిత్యము

Title సర్వసిద్ధాంత సేకరము

1956 Vol II

This book should be returned on or before the date last marked below.

సర్వ సిద్ధాంత సారభము

కర్త

పరమహంస పరివ్రాజకాచార్య

శ్రీ అనుభవానంద స్వాములవారు

దర్శన ఖండము

ద్వితీయ భాగము

వైశేషిక - న్యాయదర్శనములు



ప్రకాశకులు

శ్రీ అనుభవానంద గ్రంథమాల

భీమునిపట్టణము

బాపట్ల-బార్సింఛి

పదునైదవ కుసుమము.
సర్వహక్కులు ప్రకాశకులవి.

ప్రథమ ముద్రణము, మే 1956.
శ్రీ జగద్గురు శంకరభగవత్పాద జయంతి ప్రచురణము
మూల్యము : మూడు రూపాయలు

పావనీ ముద్రణాలయము
మచిలీపట్టణము.

సర్వ సిద్ధాంత సారభము

Restricting the body of knowledge to a small group deadens the philosophical spirit of a people and leads to spiritual poverty.

జ్ఞానసముదాయమును పరిమిత సంఘమున గుంధించుట ప్రజా నీకముయొక్క తాత్త్వికాసక్తిని నశింపజేసి, ఆధ్యాత్మికదారిద్ర్యమునకు గొంపోవును.

డాక్టరు. ఆల్బర్టు ఐన్‌స్టీన్

ఓం

శ్రీ అనుభవానంద గ్రంథమాల

ఉద్దేశము :- ఈ గ్రంథమాలలో (శ్రీ) అనుభవానందస్వాముల వారిచేతను, యితరులచేతను రచితములైన భక్తి జ్ఞాన వైరాగ్య పరిబోధక గ్రంథములు ప్రకటింపబడును.

విధానము :- సంవత్సరమునకు కనీసము రెండువందల పుటలు గల గ్రంథములు వెలువడుచుండును.

విశేషములు :- 1) రు 500/- లు మించు విశాల మొసంగువారు రాజ పోషకులు. ప్రతి గ్రంథమున వీరి నామములు ముద్రింపబడుచుండును. వీరి ఫొటో ప్రకటింపబడును. వీరి నామములు ప్రతి గ్రంథమున ముద్రింపబడుచుండును. గ్రంథమాల ప్రచురణములన్నియు నుచితముగ వీరి కొసంగబడును.

2) రు 100/- లు మించు విశాల మొసంగువారు రాజ పోషకులు. ప్రతి గ్రంథమున వీరి నామములు ముద్రింప బడుచుండును. మరియు గ్రంథమాల ప్రచురణము లన్నియు వీరుగూడ నుచితముగ బడయుదురు.

3) రు 50/- లు మించు విశాల మొసంగువారు పోషకులు. వీరి నామములు అన్ని ప్రచురణముల బ్రకటింపబడును. ప్రచురణములు వీరు సగము ధరలకు బడయుదురు.

4) రు 25/- లు మించు విశాల మొసంగువారు అభిమానులు. వీరు ప్రచురణముల $\frac{3}{4}$ ధరలకు బొందుదురు.

5) రు 10/- లు మించు విశాల మొసంగువారు సభ్యులు. ప్రచురణముల వీరు 1/8 తగ్గింపు ధరలకు బొందుదురు.

విరాళకర్తలు

1	శ్రీ మెంటా ఈశ్వరయ్యగారు	రు 800/-
2	శ్రీ కలిగొట్ల సూర్యనారాయణనాయుడుగారు భీమునిపట్టణము	రు 100/-
3	శ్రీ నుదురుపాటి వీరరాజుగారు శ్లాసాలెము	రు 100/-
4	శ్రీ బొలిశెట్టి సీతారామయ్యగారు అడ్వొకేట్ బొబ్బిలి	రు 272/-
5	శ్రీ నందగిరి వేంకటరామకాసుపంతులుగారు శ్లాసాలెము	రు 100/-
6	శ్రీ పులవర్తి సుబ్రహ్మణ్యంశెట్టిగారు భీమునిపట్టణము	రు 100/-
7	శ్రీ బలభద్రుని వెంకయ్యశెట్టిగారు & సన్స్ భీమునిపట్టణము	రు 100/-
8	శ్రీ దుగ్గా దానయ్యశెట్టిగారు & సన్ భీమునిపట్టణము	రు 100/-
9	శ్రీ కాళ్లకూరి సూర్యనారాయణగారు విశాఖపట్టణము	రు 100/-
10	శ్రీ బూపరాజు వేంకట నరసింహారావుగారు స్వర్ణ	రు 100/-
11	శ్రీ పసుమర్తి శేషావతారంగారు నెల్లూరు	రు 100/-
12	శ్రీ ఏడిద సూర్యనారాయణమూర్తిగారు భీమునిపట్టణము	రు 50/-
13	శ్రీ గజ్జి సత్యనారాయణ గుప్తగారు విజయవాడ	రు 50/-
14	శ్రీ వెనుబోలు బ్రదర్స్ నెల్లూరు	రు 100/-
15	శ్రీ ఎలిసెట్టి సుబ్బారాయుడు శెట్టిగారు నెల్లూరు	రు 58/-
16	శ్రీ రాయపురెడ్డి అప్పారావునాయుడుగారు భీమునిపట్టణము	రు 100/-
17	శ్రీ కొత్త రమణాజీరావుగారు బొబ్బిలి	రు 100/-
18	శ్రీ ఆదిక్ వేంకట కృష్ణ రామపంతులాన్నగారు శ్రీకాకుళం	రు 100/-
19	శ్రీ నిట్ట భీమశంకరంగారు ఇన్‌కమ్‌టాక్సు ఇన్‌స్పెక్టరు నిడదవోలు	రు 100/-
20	శ్రీ బండి వీరరాఘవయ్యగారు చింతలపూడి	రు 100/-
21	శ్రీ బండి రామారావుగారు చింతలపూడి	రు 100/-

22	శ్రీ కైనేడి వేంకట అప్పారావుగారు	విజయవాడ	రు 100/-
23	శ్రీ ఉద్దగిరి శ్రీరామమూర్తిగారు	అనకాపల్లి	రు 100/-
24	శ్రీ బొమ్మదేవర హేమలతాదేవి	బహదూర్‌గారు ఏలూరు	రు 100/-
25	శ్రీ చుండూరు రామానుజంగారు	నెల్లూరు	రు 100/-
26	శ్రీ వెలగపూడి సుందరరామకృష్ణగారు	నెల్లూరు	రు 100/-
27	శ్రీ నూనె శేషాచలం శెట్టిగారు	నెల్లూరు	రు 100/-
28	శ్రీ నూనె జగ్గయ్య శెట్టిగారు	నెల్లూరు	రు 100/-
29	శ్రీ చిట్టూరు మునుస్వామి మొదలియారుగారు	నెల్లూరు	రు 116/-
30	శ్రీ యడ్లపల్లి గోవిందు శెట్టిగారు	నెల్లూరు	రు 116/-
31	శ్రీ పోలిశెట్టి వేంకట రమణయ్యగారు	సాండర్సింగి	రు 116/-
32	శ్రీ పూసర్ల జగన్నాథ లిప్పలదరసుబ్బయ్యగారు & సన్సు	విజయనగరము	రు 58/-
33	శ్రీ శారదా గ్రంథాలయము	శిక్లాపాలెము	రు 116/-
34	శ్రీ పొట్లా వీరరాజుగారు	భీమునిపట్టణము	రు 116/-
35	శ్రీ నడుదుపాటి సత్యనారాయణ శెట్టిగారు	భీమునిపట్టణము	రు 58/-
36	శ్రీ కులుకూరు సన్యాసి శెట్టిగారు	విశాఖపట్టణము	రు 100/-
37	శ్రీ నంగునూరు మహబూబు రెడ్డిగారు	దేశిముఖ్ వరంగల్లు	రు 100/-
38	శ్రీ మేఘాద్రి మహాలక్ష్మమ్మగారు	గజపతినగరము	రు 116/-
39	శ్రీ మంతెన వేంకట రామరాజుగారు	బుద్దాము	రు 116/-
40	శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానము	మచిలీపట్టణము	116/-
41	శ్రీ వల్లూరి వేంకట సూర్యనారాయణగారు ప్లీడరు	మచిలీపట్టణము	రు 100/-
42	శ్రీ యడ్లపూడి రామచంద్రరావుగారు	మచిలీపట్టణము	రు 100/-
43	శ్రీ చాడంకి వేంకట కృష్ణారావుగారు - అడ్వొకేట్	మచిలీపట్టణము	రు 100/-
44	శ్రీ మోటమర్రి రంగనిధిగారు	మచిలీపట్టణము	రు 100/-

45 శ్రీ తాడికొండ నాగేంద్రరావు గుప్తగారు మచిలీపట్టణము రు 100/-
46 శ్రీ చిత్తెపు అచ్యుతరామయ్యగారు మచిలీపట్టణము రు 100/-
47 శ్రీ దీవిసేతు సూధవానార్యులుగారు మచిలీపట్టణము రు 100/-
48 శ్రీ పసుపర్తి సుబ్బరాజుగారు ఆడిటర్ మచిలీపట్టణము రు 100/-
49 శ్రీ అద్దేపల్లి వేంకట రామయ్యగారు మచిలీపట్టణము రు 100/-

ఓం

సర్వసిద్ధాంతసారభము

ప్రథమ భాగము – అభిప్రాయములు

1. ఆధ్యాత్మిక విజ్ఞాన ప్రచారమునకు యీగ్రంథరచయితి చేయు చున్నకృషి ప్రశంసనీయమైనది. పుస్తకములద్వారా యీ జ్ఞానప్రచారము నకు శ్రీ అనుభవానంద గ్రంథమాల అవిరళకృషి గావిస్తున్నది.

దర్శన, అద్వైత, వైష్ణవ, శైవ, బౌద్ధ, సమన్వయ ఖండములలో శ్రీ కపిల మహర్షిప్రోక్త సాంఖ్య సిద్ధాంతము, శ్రీ పతంజలిప్రోక్త యోగ దర్శనము ప్రథమభాగమున పొందుపరచబడినవి ముఖపరిబంధము, సాంఖ్య దర్శనము, యోగదర్శనము అను శీర్షికలతో యీ విషయములన్నియు విపులీకరించబడినవి. అనేక ఆంగ్ల గ్రంథములనుండి అవసరమగుచోట్ల కూడా మన్ను యివ్వబడినవి. శైలిగాంభీర్యముగ నున్నది. ఇది తత్త్వజ్ఞానాన్వేషకులకు, సాధకులకు మిక్కిలి ఉపయోగకరముగా నుండును.

గోలకొండపత్రిక

2. వీరు రెండు దర్శనాలను గురించి ప్రత్యేకంగా వేర్వేరధ్యాయాలలో వివరించారు. ప్రత్యేకంగా ఆయా ప్రకరణాలలో ఆయా సిద్ధాంతాలు దొరికినంతవరకు తత్కర్తల చరిత్రలు, సిద్ధాంతాలలోగల వాదోపవాదాలు మొదలైనవన్నీ విపులంగా వివరించారు.

సాంఖ్యానికి సంబంధించిన అధ్యాయంలో ప్రత్యేకంగా సంస్కృత సాంఖ్య కారికలుకూడ చేర్చారు. అలాగే యోగదర్శనానికి సంబంధించిన ప్రకరణంలో పతంజలి యోగసూత్రాలు కూడా చేర్చారు.

మూల గ్రంథాలను గురించి వీరు వ్రాసినదంతా సంస్కృత వ్యాఖ్యానాల వివరణ శైలిలో ఉదాత్తంగాను నిగుస్తంగానూ సాగిపోయింది.

ప్రత్యేకంగాను తెలుగులో యీ దర్శనాలను గురించి యింత విపులంగా వ్రాసిన పుస్తకాలు చాలా అరుదుగా ఉన్నాయి. అందుచేత తెలుగులో యీ దర్శనాలను గురించి తెలుసుకోదలచినవారి కిది అవశ్యం చదువవలసిన పుస్తకం.

ఆంధ్రపత్రిక

3. శ్రీ స్వాములవారి మహాగ్రంథమును ఆరు ఖండములుగా వెలయింపదలచినాము. అందు మొదటిదైన దర్శనఖండంలో మొదటిభాగము మాత్రమే యిది. ఎంతపెద్ద ఎస్టేటులో యీ గ్రంథరచనకు శ్రీ స్వాముల వారు సంకల్పించారో దీనివలన స్పష్టం.

శ్రీ స్వాములవారు అనుభవానందులే కాదు. సకలశాస్త్ర సారంగతులుకూడ. అన్ని శాస్త్రాలు వారికి కొట్టిన పిండివలె అయిపోయినవంటే అతిశయోక్తి కాదు. వివిధ సిద్ధాంతాలనుగూర్చి సాహిత్య సాహిత్యేతర పండిత అభిప్రాయములన్నీ వారికి హస్తగతములు. మంచినిశ్చితాభిప్రాయంగా వాటిని ఉదహరించుకొంటూ పోగలరు.

తాత్త్విక దృష్టిలో సాంఖ్య యోగ దర్శనములు ఒక జంట. సాంఖ్యానికి ఈశ్వరకృష్ణుని కారికలనూ, యోగానికి పతంజలి సూత్రాలనూ పరిపూర్ణంగా ఎరికపరిచి, వానితోపాటు యింకా అనేక యితర గ్రంథస్థ విషయాలను కోడీకరిస్తూ స్వాములవారు వ్రాసిన వ్యాసాలు జిజ్ఞాసువులెల్లరూ చదువదగినవి.

ఈ ఆరు ఖండముల ప్రకటనముగూడా పూర్తి అయ్యేపర్యంతంలో యిది తెలుగులో ఒక మహా గ్రంథమై వెలయగలదనుటకు సందేహము లేదు. గ్రంథానికి కొలికివూస ఆరవ ఖండమైన సమన్వయ ఖండమని ఊహించవచ్చు. ఆసమన్వయం చేయడానికి శ్రీరామకృష్ణ పరమహంస సంప్రదాయానికి చెందిన స్వాములవారే ఉత్తమాధికారులు.

కృష్ణాపత్రిక

4. సాంఖ్య యోగదర్శనముల విపుల విమర్శన మీగ్రంథము. ఇది శ్రీ స్వాములవారు సంకల్పించిన 'సర్వ సిద్ధాంత సారభము'న నొక తరంగము. హైదవ సాంప్రదాయిక సిద్ధాంతము లన్నింటి సారమును స్వాములవారీ గ్రంథమునందు వెలువరించ సంకల్పించి యీ ప్రథమభాగమున సాంఖ్య యోగ దర్శనముల బరామర్శించియున్నారు.

శ్రీ అనుభవానంద స్వాములవా రాంధ్రదేశమున సుప్రసిద్ధ వ్యక్తి. బాల్యమున విరాగము వారికి లబ్ధమగుట పిత్రుపైతామహ పరిసాదమని వారే చెప్పియున్నారు. శ్రీరామకృష్ణ పరమహంసనే గురుదేవునిగ గొని, బ్రహ్మచర్యము నుండియే సన్న్యసించి, తమ సాధనానుభవముల నెల్లరకు పంచి

ముచ్చటి కుపన్యాసముల, గ్రంథముల నాధారముగ గొని వారు చేయుచున్న అనుగ్రహ ప్రసరణము యెల్లరకు సువిదితమే. కాని శ్రీవారింత పండితులని, పాశ్చాత్య ప్రాచ్య దర్శనములందు వారి పాండిత్యము తలస్పర్శమని, వారి శోధన మద్భుత మని, వారి విచక్షణా మేధా విమర్శన శక్తి లనుపమములని, విషయ నివేదన కౌశల్య మప్రతిహతమని యీ గ్రంథమును జూచిన దనుక చిరపరిచయులగు వారికిని తెలిసి యుండదు. ఈ గ్రంథమున ప్రాచ్య పాశ్చాత్య విమర్శ కాగ్రణుల యభిప్రాయములతోగూడ దర్శనకర్తలు, వ్యాఖ్యాతలు, వారి జీవిత విశేషములు, విషయ పరిమాణములగు గ్రంథ ములు, ఆయా దర్శనసారము తెర్వివమర్శనలు వేయేల సర్వవిషయము లింత సంగ్రహింపబడి యున్నవి. కాన నీ గ్రంథము ఆంధ్ర దర్శన విషయముల నెరుంగగోరువారికి రసగుళిక యని చెప్పవచ్చును.

శ్రీ అనుభవానంద స్వాములవా రీ గ్రంథ పరంపరను ప్రకటించి ముముక్షు జనోపకారము నిట్లే ఒనర్చుచుందురుగాక యని మా నమస్కార పూర్వ కాభ్యర్థనము.

ఆరాధన

ర్. సర్వ సిద్ధాంత సారభమును చిత్రించటంలో తమరు అనుసరించిన మార్గం ఎంతో బాగా ఉన్నది. మనవారు యిట్టి ఉత్తమగ్రంథాల్ని చదివిన గాని మన సంస్కృతి చక్కగా గ్రహించటానికి వీలుండదు. ప్రతి కళా శాలలో ఉన్నత విద్యాలయంలో యిట్టిగ్రంథం ఉండితీరాలి. విద్యార్థులు యీగ్రంథాన్ని చదవటానికి ప్రారంభించారా, వారిని యీకాలంలో ఎదు ర్కొనుచున్న సమస్యలన్నింటిని సునాయాసంగా పరిష్కరించుకోనవచ్చు. విద్యార్థులకన్నా యీగ్రంథాన్ని చదువవలసినవారు ఉపాధ్యాయులు. అప్పుడే ఉపాధ్యాయులు తమ విద్యుక్తధర్మాన్ని సాంతంగా నెరవేర్చినవారవుతారు. తద్వారా విద్యార్థులకు ఆదర్శమూర్తులు కాగలరు. సంస్కృతి చాలా పురాతనమైనదని, దానితో సరిసమానమైనది ప్రపంచంలో ఎక్కడా లేదని చెప్పుకుంటే లాభంలేదు. ప్రపథిమాన దాని రహస్యాన్ని అర్థంచేసు కోవాలి. అంతేగాదు దానిని తమ జీవితాల్లో కార్యరూపాన పెట్టాలి. తమ గ్రంథము లిట్టి కార్యకలాపానికి ఎంతోసహాయపడగలవు. అందుచేత తాము ప్రారంభించిన పని అంతేవాసులందరికి వారి జీవిత వికాసా నికి ఎంతో సహాయపడగలదు.

డాక్టరు వి. యస్. శర్మ

6. శ్రీ పరమహంస పరివ్రాజకాచార్య శ్రీ శ్రీ శ్రీ అనుభవానంద స్వాములవారు రచించిన సర్వ సిద్ధాంత సారభము అను గ్రంథమును ఆమూల చూడము పరికించి విస్మయానంద మగ్నుడ నయితిని. వారి గ్రంథమును అంధ కూప నిపతిత్తనైన మహారత్నమును ఉద్ధరించినట్లు ప్రమోదమును గూర్చినది. పాశ్చాత్యవాఙ్మయాభిభూతచే పాశ్చాత్య విజ్ఞానలక్ష్మి నేడు సమ్మార్చితయైనది. ఈసారభము నాఘ్రాణించిన నవనవ చైతన్యము తిరిగి తేజరిల్లును.

శబ్దసామాన్యము నసుసంధించి ప్రతిభావిశేషముచే తత్త్వశోధనజేసిన పాశ్చాత్యమహాశయుల వాఙ్మయములలో వాసిగాంచినవి షడ్దర్శనములు. పరమ శాంతి చరమసీమయగు వేదాంత దర్శనమునకు సాంఖ్య యోగ దర్శనములు దక్షిణవామపక్షములు. అట్టి పక్షముల పరిహారము విశేషించి మనదేశమున క్షీణక్షీణమైనది. ఈ దురవస్థను గమనించి శ్రీ స్వాములవారు తమ సారభ ములో సాంఖ్య యోగములకు నగ్రతాంబూలము నొసంగిరి. వారి పరిశ్రమ వాచామగోచరము ఊహాతీతము. వారి హృదయసీమను పాశ్చాత్యపాశ్చాత్య విజ్ఞానలక్ష్ములు గంగా యమునలకలె సరససంగతిని పొంది లోకమును తరింప జేయ సమకట్టినవి ఈసారభము నాఘ్రాణించిన నాస్తికత పటాపంచల గును, ఆస్తికత తిరిగి తేజరిల్లును.


ఆ బాలగోప సులభశైలిలో మహత్తర విషయములను ప్రకటించిన శ్రీవారి యద్భుతశక్తి మిగుల శ్లాఘాపాత్రము. ఇట్టి భగవదంశాంశ సంభూ తులు సనాతన ధర్మోద్ధరణకై అరుదుగా నావిర్భవింతురు. వారి సంకల్ప సిద్ధికి నస్మదాదులు పరమేశుని ప్రార్థించుట కృష్ణతాప్రదర్శనమే యగును.

ఆమూలాగ్రము శ్రద్ధతో శ్రీవారి గ్రంథములను పఠింపవలసినదిగా పాఠకమహాశయులను ప్రార్థింతును.

శ్రీవారి చరణ సరోజములకు నావందన పరంపరలు.

శ్లో॥ జీయాదాచంద్రతారార్కం సర్వ సిద్ధాంత సారభం।
మార్చితాధ్యాత్మచైతన్య సంజీవన సుహోపధిః॥

(శ్రీ) వాసా సూర్యనారాయణశాస్త్రి



సమర్పణము

శ్రీరామాది దశావతారములకున్, శ్రీలక్ష్మీ వాణీ ఉమా తారాశక్తులకున్, త్రిమూర్తులకు స్వస్థానంబుగా నొప్పు నా పారావారము, రామకృష్ణగురు, సర్వాధ్యాత్మికస్థానమున్ ఆరాధించుచు గ్రంథ మిచ్చెదను సర్వాధ్యాత్మికాన్వేషియై

శ్రీవిద్యా ప్రతిభాస్వరూపులు, మహోత్కృష్టానుభూత స్థితుల్ భావాతీతులు, తత్త్వసిద్ధులును, సర్వాధ్యాత్మికాచార్యులై భావిన్ భూతము వర్తమానములలో భాసిల్లు తత్త్వజ్ఞులన్ భావించే నిడువాడ గ్రంథమును సర్వాధ్యాత్మికాన్వేషియై

శుభమై, సుందరమై, సుఖప్రదమునై శోభిల్లు తత్త్వార్థ సు ప్రభ కన్వేషకులౌ ముముక్షులకు సర్వాధ్యాత్మికోత్కృష్ట విభవార్థంబు ననుగ్రహింపగల దేవీ 'సర్వ సిద్ధాంత సారభమున్' నేను సమర్పణం బిడుదు సర్వాధ్యాత్మికాన్వేషియై

సర్వ ధర్మ స్థాపస్త్వం
సర్వ ధర్మ స్వరూపకః।
ఆచార్యాణాం మహాచార్యో
రామకృష్ణాయ తే నమః॥

శ్రీ అభేదానందస్వామి.

విషయసూచిక

ముఖప్రబంధము ౧-౧౬

ప్రథమ భాగము-దోషవ్యాప్తి ఆచరణము-౧, ద్వితీయ భాగము-౪, వైశేషిక న్యాయములు-౪, దోష కాల విచారణము-౫, ఐన్‌స్టీన్ వాద సమీక్ష-౬, వైశేషిక వాద పరిశీలనము-౧౧, పర్యవసానము-౧౪.

వైశేషిక దర్శనము

ఉపోద్ఘాతము 3–19

భారతి విజ్ఞాన వైభవము-3, కణాద విషయము-5, వైశేషికసూత్రి రచనము: కాలము-8, కణాద కాలము-12, కణాదుడు నాస్తికుడా? - 14, ప్రశస్తపాదాది రచయితలు-15, ఉపస్కార-18, ముక్తావళి-19.

వైశేషిక సిద్ధాంత పారిశిష్ట్యము 20–41

న్యాయ వైశేషికములు-20, వైశేషిక సూత్రిము: ఈశ్వరుడు-24, వైశేషికము: శ్రుతి-28, షట్పదార్థి, సప్తపదార్థి-30, వైశేషికసూత్రిగ్రంథ విషయము-31, వైశేషిక నిశేపాంశములు: పరమాణువు-35, గురుత్వము-37, సామవిశిష్టత-40.

వైశేషిక సూత్రిములు 42–61

వైశేషిక సిద్ధాంత విచారము 62–130

దివ్యసమీక్ష: దివ్యము-62, గుణము-64, భూతగుణము-65, కాల దిగాత్మ మనములు-69, కాలము-69, దిక్-71, మనము-73, ఆత్మ-76, నానా-ఆత్మ-80, కర్మ-81, సామాన్యము-84, విశేషము-87, సమవాయము-87, అసమవాయము-91, నిమిత్తము-93, అభావము-94, పారిభావము-96, ప్రధ్వంసాభావము-97, అన్యోన్యాభావము-98, అత్యంతాభావము-99, సామయికాభావము-100, సృష్టిచింతనము-102, ఈశ్వరప్రశంస-112, జీవపస్తావన-116, మోక్షము-119, ముక్తుడు-125, మహర్షులు-126, పరిసమాప్తి-129.

న్యాయ దర్శనము

ఉపోద్ఘాతము 133–195

న్యాయదర్శన రూపకము: జనకము-133, న్యాయకర్తలు: గౌతముడు-136, గౌతమ మీమాంస-139, గౌతముడు: అహల్యానాథుడు: చరిత్ర-143, గౌతముడు: న్యాయదర్శనము-147, గౌతముడు: అక్షపాదుడు-149, అక్షపాదనామము-154, గౌతమ కాలము-157, శ్రీరామచంద్రుని కాలము-167, జాతుకర్ణ్య వ్యాస కాలము: గౌతమ కాల నిర్ణయము-170, పాశ్చాత్య పండిత విమర్శనా రూపము-172, భారతదేశము: పాశ్చాత్యము: గ్రీసు-174, గౌతముడు: ఆరిస్టాటల్-176, భారతదేశము: గ్రీసు-180, సోలమన్: భరత వర్షము: విలోచనుడు-183, భారతి: జ్ఞాన పత్నీ-186, భాష్యకర్త: వాత్స్యాయనుడు-188, న్యాయదర్శనము: వ్యాఖ్యాతలు-194.

న్యాయ శాస్త్ర పరిశీలన 196–224

న్యాయశాస్త్రము-196, న్యాయ వైశేషికములు-197, న్యాయపరిశీలన-199, న్యాయము: ఈశ్వరుడు-201, న్యాయఖండనము-204, న్యాయఖండన తాత్పర్యము-203, న్యాయము: ఆన్వీక్షికీ-209, వాత్స్యాయన భాష్యరచన-210, న్యాయ రచన-211, న్యాయ విషయము: మాధవాచార్యుడు-213, న్యాయ విషయము: వాచస్పతి-214, న్యాయదర్శన నామ నిరూక్తి-218.

న్యాయదర్శన తాత్పర్యము 225–262

న్యాయదర్శన తాత్పర్యము-225, ఆత్మ-228, సృష్టి-237, అపవర్గము-243, ఈశ్వరుడు-249, న్యాయము-252.

సర్వ సిద్ధాంత సారభము.

ముఖప్రబంధము - ద్వితీయభాగము.

ప్రథమభాగము – దేశవ్యాప్త ఆదరణము.

'.....సర్వాధ్యాత్మికోత్కృష్టతా
విధవార్థంబు ననుగ్రహింపగల దేవిన్ సర్వ సిద్ధాంత సా
రభమున్'.....

అనునటుల సర్వతాత్త్విక సిద్ధాంత ప్రతిపాదనము నిష్పక్షపాత దృష్టి గాలించుచు నందందుగల విశిష్టతను మాత్రమే యేర్చి స్తుతించు నీగ్రంథపుష్పరాజమును

'.....రామకృష్ణగురు సర్వాధ్యాత్మికస్థానమున్
ఆరాధించుచు గ్రంథమిచ్చెదను సర్వాధ్యాత్మికాన్వేషినై'

అని సర్వసాధనానుభవ విభూషితుడై యానందించి వాని మాధుర్యరుచుల విరివిగ ప్రపంచమునకు ప్రసాదించిన శ్రీరామకృష్ణ పరమహంసదేవునికి సమర్పించి, తన అద్వయానందమును ఆంధ్రమున నల్లడల కందజేయ బంపబడిన మన 'సర్వ సిద్ధాంత సారభ' ప్రథమభాగము అతిపాచీనతమమై ఆదివిద్వాంసుడై తాత్త్వికదృష్టిని ప్రథమతః ప్రతిపాదించిన కపిలాచార్యుని సాంఖ్యసిద్ధాంతమును; ఏతత్సిద్ధాంత ప్రతిపాదిత కైవల్యప్రాప్తి నపేక్షించు ముముక్షువుల మనుకంప దిలకించి, సాధక మనోవాక్కాయగత మలినవిరూపాలనమునకై ఆయుర్వేదవార్తిక, పాణి

నీయు వ్యాకరణ మహాభాష్య, యోగశాస్త్రములు బ్రసాదించి యున్న పతంజలి మునిపుంగవుని యోగదర్శనమును, ఆయూ దర్శన విశిష్టతను, తత్తత్కర్తల అమానుష ఆధ్యాత్మికశక్తుల గూపించుచు దేశపర్యటనము గావించి, పండిత పామర సంస్తుతులచే విభూషితయై యులవాకియుండుట కెంతయో యానందము గల్గెడిని. సంకల్పించిన విధాన, భారతీయ సంస్కృతీ వైభవలక్ష్మిని ఆంధ్రమహాజనుల హృత్పథమున కందించి అది కృతకృత్యురాలై నంమలకు హిందూసంస్కృతీ విజ్ఞానవేత్తలందు ఆనందింపక నుండగలరా!

'తత్త్వజ్ఞానాన్వేషకులకు సాధకులకు మిక్కిలి ఉపయోగకరముగ నున్న'దనియు, 'ప్రత్యేకంగా తెలుగులో యీదర్శనాలను గురించి యింతవిపులంగా వ్రాసిన పుస్తకాలు చాల అరుదుగా ఉన్నాయి... అపశ్యం చదువవలసిన పుస్తకం'అనియు, 'ఈ ఆరు ఖండముల ప్రకటనముగూడ పూర్తి అయ్యేపక్షంలో, ఇది తెలుగులో ఒక మహాగ్రంథమై వెలయగల దనుటకు సందేహము లే'దనియు 'సర్వసిద్ధాంత సారభమును చిత్రించటంలో...అనుసరించిన మార్గం ఎంతో బాగాఉన్నది. మనవారు యిట్టి ఉత్తమ గ్రంథాల్ని చదివినగాని మన సంస్కృతిని చక్కగా గ్రహించటానికి వీలుండ'దనియు 'ఈసారభము నాఘ్రాణించిన నవనవ చైతన్యము తొరిగి తేజరిల్లును,.....నాస్తికత పటాపంచలగును. ఆస్తికత తేజరిల్లు'నసియు, 'ఈగ్రంథమున సన్నివో పాశ్చాత్య పాశ్చాత్య విమర్శకాగ్రగణ్యుల యుపాభియములతోగూడ దర్శనకర్తలు,వ్యాఖ్యాతలు,వారి జీవితావిశేషములు విషయప్రమాణములగు గ్రంథములు ఆయాదర్శనసారము తద్విమర్శనము,

వేయేల సర్వనిషయము లిందు సంగ్రహింపబడియున్నవి. కాన నీగ్రంథము.....ఏసగుచిక ఎటుని చెప్పవచ్చు'ననియు మొదలగు నసేక సంస్తుతుల నార్జించి సారభ ప్రథమభాగము నాకత్యంత ఉత్సాహపోత్సాహముల గల్గించుటచే, నతి బాధ్యతాయుత మైన సంపూర్ణగ్రంథ ప్రచురణభారమునకు నే బూనుకొంటిని. ఆరుఖండములలో శోభిల్లు సమగ్రగ్రంథము నాదృక్పథమున నిల్చుటతోడ నానందోత్సాహములతో బాటు ఒకవిధమైన భయము గూడ నాకు లేకపోలేదు. గ్రంథరచనమున నెంతగ శ్రమించు చుంటినో యంతకు నసేకరెట్లుగ కృషిసల్పిన గాని ప్రకటించు నవకాశము ప్రస్తుత దేశపరిస్థితులలో గానబడదు. ఆవిమ్మట నాగ్రంథము నెల్లర కరముల కందించి సద్వినియోగపరుప దగు పరిచారయంత్రముగూడ గడుంగడు గష్టసాధ్యమై మిగుల శ్రమను గలుగజేయుచున్నది. ఈవిషయమును గ్రహించిన కొందరు మిత్రులు, గ్రంథము ఆంగ్లమునన్నచో బ్రచురణ మున కెక్కువ అవకాశములుండునని వాదించిరను, మన సనాతన హైందవ సాంప్రదాయిక విజ్ఞానవిభూతిని ప్రకటించు గ్రంథరాజములు ఆంధ్రమున స్వల్పమగుటచే గ్రంథమాంధ్రమున మాత్రమే యుండవలెనను పట్టుదలతో గృషిసేయు సంకల్పించితిని. కాన, నీగ్రంథప్రచురణ పరివారభారము వాయుదిగాక, ఆంధ్రభాషాభిమానులును, భారతీయూధ్యాత్మికవిద్యా సంపన్నులైన ఆంధ్రమహాజనులదే యనియు, నందులకు వారు వెనుకంజ వేయరనియు విశ్వసించుచున్నాను.

ద్వితీయ భాగము.

వైవిషయముల నవగాహనమొనరించికొనిన మచిలీపట్టణ వాసులైన నా మిత్రులు కొందరిచే బోధింపబడి ప్రస్తుతము వైశేషిక న్యాయదర్శనములతోగూడిన సర్వ సిద్ధాంత సారభ ద్వితీయభాగమును ప్రకటింప నుద్యుక్తుడనైతిని. ఈ పరిచరణములో వెంటవెంట మిగిలినభాగములన్నియు వెలువడు ననియు, సందులకై బందరు మిత్రులవోలె నితరపట్టణ గ్రామ పౌరులేమి, సంఘములేమి, సంస్థలేమి, భారతీయవిజ్ఞానాభిమాను లగు వ్యక్తులేమి ముందు కేతెంచి, త్వరలోనే సర్వ సిద్ధాంత సారభ గ్రంథమును సంపూర్ణముగ సర్వాంగసుందరముగ ప్రకటింపజేసి, ఆంధ్రమాతృ యంకతలమున నర్పించుకొను మహదవకాశము నాకు సంప్రాప్తింపజేయుదురుగాక అని నా గాఢ విశ్వాసము.

వైశేషిక - న్యాయములు

దర్శనప్రాధాన్యత ననుసరించి గాని, కాలక్రమ పరికారముగాని, తాత్వికవిషయ ప్రాముఖ్యతను బట్టిగాని, కాక సాంప్రదాయికముగ న్యాయ వైశేషిక, సాంఖ్య యోగ, పూర్వోత్తరమీమాంసావిధముగ దర్శన శాస్త్రక్రమమొండు గలదు. కాని ఆసద్ధతిలోగల లోపాలోపము లెట్లున్నను, ఆదివిద్వాంసుడైన కపిలాచార్యప్రతిపాదిత సాంఖ్యతత్త్వమును బ్రథమస్థానమునను, దాని తత్త్వతః ననుసరించి అపవర్గసిద్ధికై వలయు సాధనసామగ్రిని బోధించు పతంజలికృత యోగమును

ద్వితీయస్థానమునను అదిప్టింపజేసి పరిమభాగమును బరిక టించియున్నారము. అటులే విషయ ప్రాధాన్యతనుబట్టి, తాత్త్వికముగ వైశేషికముపై న్యాయ మాధారపడియుండు టచే, వైశేషికదర్శనము పరిమతః విసరింపబడి, తత్తత్త్వనిరూ పణమునకై వలయు దర్శపద్ధతిబోధించు న్యాయము ద్వితీ యతః బ్రిస్తావింపబడి యీద్వితీయభాగమున విపులీకరింపబడి యున్నవి. ఈవిధానమే సమంజసమని తోచెడిని. కాన నీభాగము కపోతవృత్తి జాతరూపధరుడై ఆత్మానుసంధానమున గుమ్మరుచుండియు ననుగ్రహమున గణాదమునీందునిచే బ్రిసాదింపబడిన వైశేషికదర్శనముతోడను, ఆమహామహుని సహాధ్యాయుడై యసమాన శేముషీదురంధరత్వమున సంతత సర్వవిషయవిచార నిమగ్నచిత్తమున వర్తించు గౌతమ ఋషి సత్తమ ప్రోక్త న్యాయదర్శనముతోడను చెలొందుచున్నది. సమానతంత్రము లనబరగు నీవైశేషికన్యాయదర్శన వివరణ ముతో గూడిన నీద్వితీయభాగమునుగూడ ఆంధ్రమహాశయులు ఆదరాభిమానమున స్వీకరించి, గ్రహించి, ఆనందించి ప్రోత్స హించెదరుగాక అని నమ్ముచున్నాను.

దేశకాలవిచారణము

పరిమభాగమున, ముఖపరిబంధసందర్భములో 'భారత దేశము-భౌతికవిజ్ఞానము' అనెడి శీర్షికలో గొంతవరకు వివ రింపబడినట్లు భారతీయ ప్రాచీనమహర్షికోటి భౌతికవిజ్ఞానమున నితరులకు దీసిపోక సంయుగల యనేకపరికృతిరహస్యముల గ్రహించి, ఉపయోగించి, బోధించియుండిరని యనేకప్రమా

ణములతో వివరించియున్నాము. ఆవిషయమే సందర్భాను సారముగ గ్రంథమునగూడ ననేకస్థానముల వాకొనబడి యున్నది. ఈభాగమునగూడ వైశేషికమునగల (Atomic theory పరమాణుసిద్ధాంతము, (Gravitation theory) గురుత్వసిద్ధాం తము మొదలగు వైజ్ఞానికవిషయములు బ్రస్తావింపబడియున్నవి. కాని ఆధునికప్రపంచమున దేశకాలతత్త్వముల గుర్చించి Space Time Continum దేశకాలప్రవాహము Four Dimensional World నాలుగు కొలతలుగల ప్రపంచము అను భావముల విజ్ఞాన వేత్తలు ప్రకటించియున్నాము. ఈభావములు మనప్రాచీన ఋషి పరంపరలలో పూర్వపక్ష సిద్ధాంతములలో నేదేనిరూప మున గలవో లేదో విజ్ఞులు పరిశీలించి చూచుట అనవసరమగుట నిర్వివాదము. ఇంకు గొంతసూక్ష్మముగ గొన్ని భావముల మాత్రము పోల్చి చూప యత్నించెదను. వివరములకు తజ్ఞులు యత్నించెదరుగాక. అందుచే బ్రథమతః ఆధునిక భావముల గ్లుప్తముగ సమీక్షించి, పిమ్మట వైశేషికప్రతి పాదిత కాలదిగ్భానముల గ్రహించెదముగాక.

ఐన్‌స్టీన్ వాదసమీక్ష

I cannot believe that God plays dice with the world భగవంతుడు ప్రపంచముతో జదరింగము నాడుచున్నా డని నే విశ్వసింపనని డాక్టరు ఆల్బర్టు ఐన్‌స్టీన్ Dr. Albert Einsteen తెలుపుచు, విశ్వము నియమబద్ధమనియు, దాని రహస్యముల నన్వేషణాబుద్ధిగల మానవుడు గాంచగలడనియు వాకొనెను. అందుకొరకు బరమాణుతత్త్వ పరిశీలనముగాక

బాహ్యాంతరాళమున గోచరించు నక్షత్రాదులను, వాని కతీత ముగ నున్న యగాధ దేశకాలముల గవేషణావిధానమే యుప యుక్తమనియు నాతని వాదము. వాదప్రతివాదనలతో దృష్టి గాంచక నాతడు వేధశాలలలో (Laboratories) గష్టించి కృషి సల్పి ప్రపంచమున గురుత్వదేశకాలములగూర్చి గల సర్వభావ జాలముల దలకిందులు గావించి వినూత్న సిద్ధాంతముల బ్రకటించినట్లు ప్రశస్తి నార్జించెను. అతని భావములలో బర్యవసానమునొందిన దేశకాలభావముల నొకించుక జూచెదముగాక!

గగనము నాబడు గ్రహాంతరాళ ప్రదేశమంతయు తేజోప్రసారమున కుపయుక్తమగు Ether ఈథర్ అను సుసూక్ష్మపదార్థముతో సంపూర్ణమనియు, దాని యవకాశముననే తేజోకిరణము సెకనునకు 183284 మైళ్ల వేగమున బ్రసరించు ననియు గాని యీ సుసూక్ష్మపదార్థము విజ్ఞానార్జనోపకరణముల కందరాని అజ్ఞాతపదమనియు Newton న్యూటన్ మొదలగు వేత్తల సిద్ధాంతము. అందే అసంఖ్యాక నక్షత్రగోళములలో భూమియు దనచుట్టు గంటకు 1000 మైళ్లవంతున దిరుగుచు, సూర్యుని సెకనునకు 20 మైళ్ల చొప్పున చుట్టుచున్నది. భూచందమ్రులు ఒకరిచుట్టు నొకరు పరస్పరము తిరుగుచున్నారు. సూర్యుడు తనగ్రహసంతతితోసహా Milky-Way నక్షత్రవీథి గోచరించు Vega బ్రహ్మనక్షత్రముచుట్టు సెకనునకు 13 మైళ్ల వేగమున చుట్టుచుండ నాబ్రహ్మనక్షత్రకూటము నక్షత్రవీథిని సెకనునకు 200 మైళ్ల వేగమున పరిభ్రమించుచున్నది. మరల నీ నక్షత్రవీథి మరియొక అతిదూర నక్షత్రకూటముచుట్టు సెకనునకు 100మైళ్ల చొప్పున దిరుగుచున్నట్లు తెలియుచున్నది. వీనికన్నింటికి

మధ్యభాగమున ఏవిధమైన మానవ దృష్టికి గోచరింపని మూల కేంద్ర మొండుండియుండునని యు, న్యూటను మహాశయుడు భావించెను. కాన నీఅసంఖ్యాకగోళముల కాధారభూతమైన Space దేశము భౌతిక సద్వస్తువని యు, అది అతినిశ్చలమై అచంచలమై యున్నదని యు, నది ప్రకృతిలో నీశ్వర సర్వవ్యాప కత్వముల నిరూపించు పదార్థమని యు నతడు విశ్వసించెను.

కాని, తేజోప్రసరణమునకై గలదను ఈథరువాదము అసంగతమని యు, నెందులకన, నాపదార్థములో భ్రమణము గావించుచున్న భూమండలమునుండి అనుకూల వ్యతిరేక దిక్కు-లకు ప్రసరింపజేసిన కాంతికిరణవేగముల వ్యత్యాసము గోచరము. కాన ఈథరుపదార్థ మభావమని కొందరు శాస్త్రజ్ఞులు దానిద్రోసి పుచ్చిరి. ఈభావమును గ్రహించి, భూభ్రమణమువలన మాత్రమేగాక సూర్యాది యితరగ్రహభ్రమణవిశేషమువలన గూడ గాంతిగతి కెట్టి యంతరాయ మేర్పడదని ఐన్‌స్టీన్‌పండితుడు తీర్మానించెను. ఈసిద్ధాంత ఫలితముగ, సర్వత్రగల దేశమున దిక్కు-లుగాని మరే అవధులుగాని లేవని యు, దేశకాలములు ఇంద్రధనువున గల రంగులవలె గల్పితములని యు, సర్వవస్తువుల యునికి కనకాశమొసంగునదియే దేశమని యు, నీదేశమున గలుగు కార్యపరంపరను సూచించునదియే కాలమని యు నిర్ణ యము లేర్పడెను. క్షణ, నిముస, గంట రూపమునగల కార్య కల్పనాచన తంత్రమే లేకున్న గాలమే యభావముగాన, వస్తు వుల యునికిని సూచించు దేశముపలె, వస్తువు కార్యసంఘటనా కల్పనమును మాత్రమే కాలమును సూచించును. పరాపర ములు, ముందు వెనుకలరూపమున దేశకాలములు పరివర్తం

చును. ఈపరాపరములు దేశసంబంధమున నొకవిధమైన గొల తలతోడను, కాలవిషయమున మరియొకవిధమైన గొలతలతోడను నిర్ణయింపబడుచున్నవి. అనగా సనిర్వచనీయమును, సర్వవ్యాప్త మును అయిన నీదేశకాలప్రపంచము కృత్రిమమైన కొలతలచే స్థూలము చేయబడినట్లాయెను. ఈకాలమానములైనను సర్వ సర్వత్ర యొకేగూపమున స్థిరములు గావు. మన ముసలియోగించు మానవిధానము సూర్యగ్రహకూటమునకు, సంబంధించినవేగాని అన్యస్థానముల సరిపోయుక్రమములు. ఎట్లన, గగనసీమ సూర్యుడు 15° గమనించినచో గంటయనియు, సూర్యుని భూమండల మొక పర్యాయము చుట్టినచ్చోట నున్నామటయు సందును. కాని Mercury బుధగ్రహమున చూచినచో సనిగూర్యునకు భూమి కంటె దగ్గరయుండుటచే 88 దినములలో సూర్యుచుట్టి సంవత్సర పరిమాణమును నిర్ణయించి. తానచట్లు తాను దిరుగుటకు 88 దినములగుటచే దాన దిన సంవత్సరమాన మున వ్యత్యాసము లేదు. Venus శుక్ర డదేవిధముగ 225 దినములు పరిమాణముగల సంవత్సరమును, కొన్ని వారములు గల దినమును గలిగియున్నాడు. Mars అంగారకగ్రహము భూమికంటె సూర్యునకు దూరమై 687 మన దినముల సంవత్సర మును, 24 గంటల 37 నిమిషములు దినమును గలిగియున్నాడు. Jupiter బృహస్పతికి 9 గంటల 5½ నిమిషములగల దినము గలిగి నది. Saturn శనిలో దినమున 10 గంటల 14 నిమిష ములు గలవు. ఇటులే పరిశీలించుచో నొక్కొక్క గ్రహమున నొక్కొక్క కాలమానము గోచరించుచున్నది. మనభూగోళము ననే భారతదేశమున సూర్యోదయమనుచుండ, నమెరికాఖండ మున సూర్యాస్తమాన కాలముగదా ! అందుచే దేశకాలపరి

స్థితుల ననుసరించి, వాని మానవిధానముగూడ మారుచున్నది. కాన నీకాలమానము కల్పితమగుచున్నది. ఈకల్పిత మాన విధానమును దోసిపుచ్చుచో, దేశకాలములు సువిశాలములు, నిర్వికారములు,నిరవధికములుగా నగుచున్నవనియు నదియే వాని సహజస్వరూపమనియు నర్థము. ఇచట బూర్వాపరములుగాని, ఊర్ధ్వాధములు గాని లేవు. మానవుడు తన జీవనసౌలభ్యము కొరకు వాని గల్పించి, వాని ననుభవించుచున్నకాలము వర్త మానమనియు, నతఃపూర్వము భూతకాలముగను, నతఃపరము భవిష్యత్తుగను, అఖండకాలమున ఖండత్వమును గల్పించి జీవిం చుచున్నాడు. అటులే అభిన్న దేశమున బాహ్యాభ్యంతరము లనియు, దూరాంతికములనియు గల్పించుకొని మనుచున్నాడని ఐన్‌స్టీన్ సిద్ధాంత తాత్పర్యము.

పైవిషయముల నింకను గవేషించి, దేశకాలముల మధ్య న్యత్యైక్యమును దగ్గించి Space - Time Continuum దేశకాల ప్రవాహమనియు, సర్వము దేశకాలబద్ధమనియు, నూత్నపరి శీలనమున ద్వయ మభిన్నమనియు, ననగా కాలమానములు యథార్థమునకు దేశమానములేయనియు, నవి పరస్పరాపేక్షి కములనియు ఐన్‌స్టీన్ నిర్ణయించెను. అనగా బ్రకృతిలో నీకెండును ఒక్కటియేయనియు, గోచరించు విభిన్నత్వము కల్పిత మనియు నాతని భావము. ఆతని సిద్ధాంతముప్రకారము పాంచభౌతిక వస్తుజాత మంతయు దేశకాలబద్ధములై నాలుగు కాలమానముల గలిగియున్నవి. అందు మూడు దేశమున కన్వయములు, ఒకటి మాత్రము కాలగతము. అనగా పొడవు వెడల్పు ఎత్తులు మూడు దేశమునకును, ఎప్పుడు? అను ప్రశ్నో మునకు సమాధానము కాలమునకును జెందును. అట్లే వ్యక్తి

సంబంధమున దైహికపరిమాణము దేశమునకు వయస్సు కాలమునకు నన్వయము. అట్లైనను దేశకాలము లభిన్నములని ఆతని వాదము. ఎట్లన? ఎంత దూరము? అను ప్రశ్నకు ఆధునిక యాన వ్యవహారమున రైలులో 6గంటల దూరమనియు, విమానమున గంటదూరమనియు, వ్యవహారముగలదుగదా యని ఐన్‌స్టీన్ సమర్థనము. దేశమానమున అంగుళాదికము మూడు కొలతల కుచితముకాగా, నాలుగవదియగు కాలమానమున ఋణాదిక మన్వయమగుచున్నది. దేశమానముల సంకోచ వికాసములు మానవాధీనములు. అనగా గొలతల దగ్గించుట హెచ్చించుట మానవాధీనములు. కాని కాలమానమును త్వరితము జేయుటగాని, మందగింపజేయుటగాని, నెనుకకు దిప్పుటగాని యతని కసాధ్యములు. సర్వచరాచరములు పరాధీనములై భూతమునుండి వర్తమానమునకును, నటనుండి భవిష్యత్తునకును సాగిపోవలయునేగాని మార్గాంతరము లేదు. అటుల దేశకాలముల గొంచెము వ్యత్యాసము గోచరమైనను, నవి కల్పితములే యను భావమున, రెంటి నేకమొనర్చి కాలము నాల్గవమానముగ జేర్చి సమన్వయపరచి, విజ్ఞానలోకమునకు వినూత్న భావధారను ఐన్‌స్టీన్ గల్పించెను. పైభావజాలములు కణాదీయ వైశేషికమున నెంతవరకు గాననగునో గ్రహింప యత్నించెదముగాక !

వైశేషికవాద పరిశీలనము

'అపరస్మిన్నపరం యుగపత్ చిరం క్షిప్రమితి కాల లింగాని' (2.2.6) పరాపరములు, సమకాలికత్వము, మంద శీఘ్రములు కాల లక్షణములు. అనగా నొకడు ముందు

జనించుటచే పెద్దయనియు, దర్శాతవాడు చిన్నయనియు, నటులనే యుపపత్తు సమన్వయించుకొనియు; మందగమన శీఘ్ర గమన సమగమనములనియు వ్యవహారములు కాలలక్షణ జన్యములు. నిత్యములైన నాకాశాదికమున నీకాల మభావమై పరాపరజన్యములనియు, రాత్రింబవళ్ళు మొదలగు వ్యవహారమును బొందియున్న (2.2.9) ఉత్పాద్యదివ్యము లన్నింటికిని కాలము నిమిత్తకారణమై యున్నది. అది ఉపాదానమువలె కార్యాంతర్గతము కాకుండుటయు, నాకాశాదికమువలె సర్వవ్యాప్తమై యనంతమై (7.1.25) యుండుటచే, కార్య నాశమున నెట్టి వికారమునైన నొందని దగుటచే నిత్యమగుచున్నది (2.2.7). అందుచే నీకాలము ఏకరసయవియై యనగ సమూర్తమై, కాన నిష్క్రియమై (5.2.21) యొప్పారుచున్నది.

కాని పరాపరత్వవ్యవహారమున వయోన్యూనాధిక సందర్భము దృష్టిగోచరమైనట్లు దోచును. కాని యివి భావప్రధాన నిర్దేశ్యములు. సమకాలికములైన వానికే జ్యేష్ఠ కనిష్ఠ వ్యవహార ముపపన్నముగాని, కాలాంతరజన్యులకట్టి పోలిక యసందర్భము. ఈ పెద్ద చిన్న సంబంధమున కాలమే నిమిత్తకారణమై రాజిల్లుచున్నది (7.2.21,22). కాని అది అభిన్నము. అటులే నిమిష గంట దిన పక్ష మాస ఋతు అయన సంవత్సరాది రూపమున విభిన్నమైనటుల కాలము కానబడును (2.2.8). కాని ఆ విభాగము కల్పిత సంఘటనము. సృష్టికాదికమున రక్తపుష్పవర్ణ భ్రాంతి చందము, సూర్య చంద్ర భూ రాది గ్రహసంచార విశేషమున నా కాలవిభాగము కల్పితము, భ్రాంతిమేగాని సత్యము గాదు. ఏదేవిధాన భూత భవిష్యద్వ ర్తమాన రూప కాలత్రయ వ్యవహారముగూడ కల్పితము. ఈకాలత్రయవిభాగము ప్రాగ్ప

ధ్వంసాభావములపైనను, వర్తమానాస్తిత్వమునూహాద నాధారపడి యున్నది. అనగా వస్తువుయొక్క ప్రస్తుతాస్తిత్వము వర్తమాన మనియు, నితఃపూర్వకాలము భూతకాలమనియు, నతఃపరము భవిష్యత్కాలమనియు వ్యవహరిమ్పబడుచున్నది (2.2.6). అట్టి విభాగము ఒక సంఘటనము నాశ్రయించి, మాననబుద్ధికల్పిత మని వైశేషికతాత్పర్యము. ఇక దేశవివరణమును బరిశీలించెదముగాక!

కాలమునకువలెదిక్కు అనగా దేశమునకుగూడ పరత్వాపరత్వాదికము, దూరత్వాంతికత్వములు (7.2.21) లక్షణములుగా గోచరము. దేశము ననుసరించియే వస్తువుల స్థాననిర్దేశము గావింపగల్గుచు, బరస్పర దూరములను, ముందు వెనుకలను హ్రస్వ దీర్ఘత్వములును అధోర్ధ్వత్వములును మొదలగు నానేక వ్యవహారముల మన మాచరించుచున్నాము (2.2.10). ఈవ్యవహారములనలన దేశాస్తికత నిరూపితమై దేశము కాలమువలె నిమిత్తకారణముగ నున్నది. సూర్యోదయాస్తమాన సందర్భము ననుసరించి పాచ్యాదిక దిక్కుల కల్పన మేర్పడుచున్నది (7. 1. 24, 2. 2. 14-16). అనగా సూర్యుడుదయించు ఆకాశభాగము తూర్పు అనియు, నస్తమించుదిశ పడమర యనియు, నటులే దక్షిణోత్తర (2. 2. 15) ఈశాన్యాది యువ దిక్కుల వ్యవహారము (2. 2. 16) ఏర్పడుచున్నది. కాని యీదిక్కులు కల్పితములు (2.2.13). నైజమునకు దేశము ఏకము (2. 2. 12). నిత్యము (2.2.11). అస్థూలము వ్యాప్తము (7. 1. 24). గాన నిష్క్రియను (5.2.21). అమూర్తముగ (5. 2. 22) నున్నదని వైశేషికసిద్ధాంత తాత్పర్యము.

పర్యవసానము

Modern theorists are aware, that they stand on the shoulders of giants and that their particular perspective may appear as distorted to posterity as that of their predecessors seemed to them. తమ పూర్వుల భావములు తమకు దోచినట్లు, తమ ప్రత్యేక దృక్పథములుగూడ దర్వాత తరముల వారికి గృతిమములుగా దోచవచ్చుననియు, దాము ప్రజ్ఞాఘురీణుల భుజస్కంధములపై నాధారపడి నిలచియున్నా మనియు, నాధునిక విజ్ఞానవేత్తలు గ్రహించియున్నారని Lincon Barnett లింకన్ బార్నెట్ వచించునటుల బ్రస్తుత భౌతిక విజ్ఞానవేత్తలకు దమవాద పటుత్వము తెలియకపోలేదు. అందుచేతనే Our notions of space and time although much more subtle and flexible than they were before the appearance of Relativity Theory, are very likely not yet subtle enough. పరస్పరాపేక్షవాదము పొడసూపక పూర్వముకంటె దేశకాలములగూర్చి మన భావములు మిగుల సూక్ష్మతరములైయున్నను, పూర్తిగ సూక్ష్మాతిసూక్ష్ములు మాత్రముగావని The Limitations of Science భౌతిక విజ్ఞాన పరిమితులు అనుగ్రంథమున J. W. N. Sullivan సల్లివాన్ తెలిపి యున్నాడు. ఆదృష్టితో Newton, Eddington, Einstien న్యూటన్, ఎడ్డింగ్టన్, ఐన్‌స్టీన్ మొదలగు విజ్ఞానవేత్తల భాన ములతో గణాద గౌతమ సిద్ధాంతముల బోల్చి చూచినచో, నాధునికుల భావములలో గొప్పందన మెద్దియు గానరాదు గదా లోపములుగూడ వ్యక్తము. దేశకాలముల ఏకత్వ సర్వవ్యాపకత్వములును, త్రికాలములు దిగాదికము కల్పితము లని కణాదునివలెనే ప్రతిపాదించియున్నారు. పరిమితమైన

గ్రహాదికము వాని సంచారమంతరించినను దేశకాలములు నిత్యములనియు, నిర్వికారములనియు నపరిమితములనియు వైశేషిక ముమోలె వీనును దీర్మానించిరి. కాని ఐన్‌స్టీన్ చే ప్రతిపాదింప బడియున్న Space-Time Continuum దేశకాలప్రవాహైకత్వమింకను పరిపూర్ణత నొందలేదు. అందనేక పూర్వపక్షములు, సంశయములు విజ్ఞానలోకమున గలవనుటకు పూర్వోక్త సల్లివానుని వాక్యమే తార్కాణము. అందుచే విజ్ఞానలోకమున The Principle of Uncertainity అనిశ్చయత్వ సిద్ధాంతము (Lincon Barnettలింకన్ బార్నెట్) the Principle of Indeterminacy అనిర్ధారణత్వ సిద్ధాంతము(Sullivan సల్లివాన్) లను గ్రహించి, ఈశ్వరసృష్టిలో సర్వపరికృతి రహస్యగ్రహణము అనిశ్చయ, అనిర్ధారణస్థితిలోమాత్రమే యుండి మానవబుద్ధి కతీతమైయున్నదనియు నొకవిధమైన నమ్మకము పరిసరించి, It is doubtful whether in these matters, we have advanced much beyond the Greeks and the Romans, or whether we know more in these matters that was known to the great civilizations of India and China ఈవిషయములలో గ్రీకు రోమనులకంటె మన మధికమించినట్లుగాని, అత్యున్నత నాగరికదేశములైన భారత చీనాదేశములకంటె నీవిషయముల నెక్కువగ గ్రహించినారమనుటగాని సందేహాస్పదమనియు విస్పష్టముగ సల్లివాన్ తన గ్రంథమున వచించియున్నాడు. కావున మన పూర్వీకులు ఋషిప్రోక్త పరికృతిరహస్యములకు మించిన రహస్యముల నాధునికులు గ్రహింపలేదనుట సమంజసమని తోచెడిని.

అదియునుగాక My religion consists of a humble admiration of the illimitable superior Spirit who reveals Himself in the slight details we are able to perceieve with our frail and feeble minds. మన పరిమిత మూర్ఖుల చిత్తముద్వార గ్రహించిన అతిపరిమిత వివరణములలో స్వయముగ నిసుమంతిగ చొంగిచూచిన యుసంశోత్కృష్టస్వ్యక్తికి వినమ్ర శ్లాఘనముమాత్రమే నాయుత తత్త్వము. That deeply emotional conviction of the presence of a superior reasoning power, which is revealed in the incomprehensible universe, forms my idea of God. బుద్ధి కగోచరమైన విశ్వమున వెలువడిన యుత్కృష్ట ప్రజ్ఞాశక్తినిగూర్చి హృదయపూర్వక గాఢవిశ్వాసమే ఈశ్వరభావమును నాకు గలుగజేయున్నదని ఐన్‌స్టీన్ నుచించినట్లు మన ఋషిసత్తములు కార్యరూప ప్రపంచమును వినియోగించుకొనుటయేగాక, అద్దాని సర్వకారణమైన అమానుష ప్రజ్ఞాశక్తిరూప సర్వజ్ఞతత్త్వమగు పరమేశ్వరునే విశ్వసించి, విశ్వజీవ నిర్మాణ మెట్లు జరిగెనను విషయమునుమాత్రమేగాక సృష్టిప్రయోజన సమస్యాధ్యాన తత్పరులై ఈశ్వర సంకల్ప రహస్యముల గ్రహింప యత్నించి, సాధించి ఆ యుద్వితీయాలౌకిక మహత్తత్త్వమును బొంది, ఆనందించియుండుటచే, అభ్యుదయ నిశ్రేయస సిద్ధికై (1.1.2) ప్రపంచపరిశీలన వినియోగములు గావించి యుండుట గమనార్హము. అదియే భారతీయవిజ్ఞాన తత్త్వవైభవము. అద్దాని గ్రహించి, మన సంస్కృతీమాహాత్మ్యమును తత్సంపదను సద్వినియోగ మొనర్చుకొందముగాక అని విశ్వసించుచున్నాను.

ఓం శాంతిః శాంతిః శాంతిః

సర్వ సిద్ధాంత సారభము

దర్శనఖండము

వైశేషికదర్శనము

వైశేషిక దర్శనము

ఉపోద్ఘాతము

భారత విజ్ఞాన వైభవము

A civilized nation which has no metaphysics is like a temple decked with every kind of ornament, but possessing no holy of holies. తత్త్వశాస్త్రములేని నాగరిక దేశము సర్వాభరణాలంకృతియయ్యు బరమపావనమూర్తిలేని దేవాలయమువలె నుండును, అని పాశ్చాత్యతత్త్వవిదులలో నగ్రగణ్యుడై యొప్పారిన హెగెల్ మహాశయుడు వచించి యున్నాడు. తదనుగుణముగ, In the study of the history of the human mind, in the study of ourselves of our true selves, India occupies a second place to no other country.[1] మానవ మనోవిజ్ఞానచారిత్రములో, యథార్థమగు ఆత్మతత్త్వగ్రహణములో, భారతదేశము యే యితర దేశమునకు ద్వితీయస్థానము నలంకరింపదు, అనగా దీసిపోదని భారతీయ విజ్ఞాన రసాస్వాదనాసక్తుడగు Max Muller మాక్సుముల్లరు మహాశయుడు పల్కియున్నాడు. ఆ విధముగ భరతవర్షము

1. Prof. F. Max Muller: India, what it can teach us

ప్రపంచమున సర్వవిధముల నగ్రగణ్యమై The land of philosophers2 తత్త్వవిశారదుల కాకరమై, The Mother of Saints 2 సిద్ధ పురుషుల మాతృదేవియై India whose soil has been trodden by the feet of the greatest sages that ever lived 3 సర్వోత్తమ మహాత్ముల పాదస్పర్శకొందిన భారతదేశము, The religions were given to the world by India 4 ప్రపంచము కు భారతదేశము మతముల బ్రసాదించెనని చాటుతీష్ణడన్నటుల, సర్వప్రపంచమున కాధ్యాత్మిక గురుపీఠము నలంకరించి పాశ్చాత్యవిజ్ఞలోకమున కాచార్యదేవతయై ప్రఖ్యాతిగాంచినది.

భారతీయు తత్త్వజ్ఞాన పాదపమగు వేదమూతయందు తత్త్వశాస్త్రమంతయు సమగ్రముగ వ్యక్తమైయున్నను, బృహద్గ్రంథమగు ఆ విజ్ఞానసర్వస్వమునుండి శేముషీదురంధరులును, బ్రహ్మజ్ఞానస్వరూపులును, విరాగులును అగు తత్త్వవిదులు 'కస్మిన్ను భగవో విజ్ఞాతే సర్వమిదం విజ్ఞాతం భవతి' (ముండక-1.1.3) దేనిని గ్రహించుకొనుటచేత నీ సర్వము దెలియబడునో అనియు, 'ఏకవిజ్ఞానేన సర్వవిజ్ఞానం భవతి' ఏ యొక విజ్ఞానజ్ఞానముచే సర్వవిజ్ఞానగ్రహణము గలుగునో యని శ్రుతి యున్నటుల, సంతత బ్రహ్మానందసాగరవిహారులై, సర్వాధిష్ఠాన జ్ఞానతత్పరులై యీ కల్పిత ప్రపంచరహస్యముల సంపూర్ణముగ నవగాహన మొసరించుకొని దాని నిగూఢ రహస్యముల గ్రహించి, అజ్ఞజనోద్ధరణకార్యదీక్షాదక్షులై

2 Prof F. Max Muller

3. Swami Vivekananda: The Complete Works. Vol 3 285

4. Swami Rama Tirtha: The Complete Works Vol 7 120

బ్రహ్మజీవసృష్టి రహస్యములు పోడిచేసి యనేక గ్రంథ రాజముల విరచించి పరిపాదించిరి.

కణాదవిషయము

అంచుScience sorts up, while philosophy sums up.5 విజ్ఞానశాస్త్రము విభజింప, తత్త్వశాస్త్రము సంకలన మొనర్చు నన్నరీతి Its standpoint is more scientific than speculative, more analytic than synthetic 5 వైశేషికము ఒకయొక్క-దృక్పథము యూహాసంబద్ధముగాక నెక్క-న శాస్త్రీయమును, సంకలనరూపముగాక విశ్లేషణాత్మకముగ నుండి Mainly a system of physics and metaphysics 5 ముఖ్యముగా భౌతికా భౌతిక విజ్ఞానవిధానముగా బ్రశస్తిగనిన వైశేషికదర్శనమును బూర్వము వచింపబడిన మహాపురుషశ్రేణిలో నగ్రస్థానము నలంకరించియున్న శ్రీ కణాదమహర్షి సత్తముడు నిర్మించెననుట కెంతయు గర్వించుచున్నాను. ఈ మునివర్యుడు శ్లోలుత కాశ్యపుడని ప్రఖ్యాతుడై, ఉలూకమహర్షి పుత్రుడనబడుటచే జౌలుక్యుడనియు బిలువబడుచుండెను. 'సప్తవింశతిమే హ్యాప్తే పరివర్తే కృమాగతే। జాతుకర్ణ్యో యదా వ్యాసో భవిష్యతి తపోధనః॥ తదాహం సంభవిష్యామి సోమశర్మా ద్విజోత్తమః। ప్రభాసతీర్థ మాసాద్య యోగాత్మా శ్రోకవిశ్రుతః॥ తతాపి మమ తే పుత్రా భవిష్యంతి తపోధనాః। అక్షపాదః కణాదశ్చ ఉలూకోవత్స ఏవ చ' (1.237). జాతుకర్ణ్యవ్యాసుని కాలమున, ప్రభాసతీర్థమున శివావతారమని ప్రఖ్యాతుడైన తపోధనుడగు

5. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 176

ప్రశస్తిగనిన సోమశర్మచును గాశ్యపగోత్రముడుండెను. అతనికి అక్షపాద ఉలూక కణాదులను పుత్రులుండిరి, అను వాయుపురాణవాక్యము ననుసరించి, కణాదుడు న్యాయదర్శన కర్తయగు గౌతమునకు సహాధ్యాయియై ప్రభాసతీర్థమున సోమశర్మ అను ప్రశస్త గురుసన్నిధానమున సర్వవిద్యల నభ్యసించెనని తెలియుచున్నది ఈ విషయమునే తన సర్వ దర్శన సంగ్రహానువాదమున E. B. Cowell ఇ. బి కౌవెల్ దృఢపరచియున్నాడు (145పు). కణాదుడు ఉలూకమహర్షి సుతుడనుటచే వైశేషికులు ఔలూక్యులబడినట్లు హేమచంద్రుని అభిధానచింతామణి తెలిపియున్నట్లును Cowell కౌవెల్ లిఖించెను. విద్యాభ్యాసానంతరమీ మహర్షులు అంతర్ముఖ వృత్తినున్న సమయమాత్రమున, కేసల మనఃపాతస్థితిలో బాహ్యాభ్యంతరముల మరచి విహంగన్యాయమున అనికేతనులై చరించుచు, భిక్షాస్వీకరణమువైన గావింపక గపోతవృత్తి నవలంబించియుండి, వీధులలో నేలబడియుండు ధాన్యకుగింజల నేరుకొని భుజించుచుండువా డగుటచే కణాదుడనియు, 'కణభుక్, కణభక్ష, కణభుజ,' 6 అనియు వ్యవహరింపబడెను. ఈ నామము కల్పిత మగుటచేతనే Kanada, the alleged author of the Vaiseshika Sutra, is a mere nick - name 7 వైశేషికసూత్రకర్తయగు కణాదనామము కేవలము మారుపేరు అని A. A. Macdonell మాక్డొనెల్ వ్రాసెను. కశ్యప నంశజుడగుడచే గాశ్యపుడనియు, ఉలూకుని పుత్రుడగుట చేౌలూక్యుడనియు, కణభుక్ అగుట గణాదుడనియు నన్నియు

6. Prof. F. Max Muller The Six Systems of Indian Philosophy 83
7. Dr. A. A. Macdonell: A History of Sanskrit Literature 483

గల్పిత నామములుగల నీ మహాత్ముని బ్రథమనామం బెద్దియో? ఏదెట్లున్నను అన్నిటికంటె కణాదశబ్దమే ఎక్కువగ వ్యవహారమున నున్నదనుచుండుటకు గేవలము కపోతవృత్తియే కారణముగాక అన్యముండవలెను. కణాదుడన గణముల భుజించువాడని యన్వయమగుటచే, నాతనిచే బ్రతిపాదింపబడిన వైశేషిక సిద్ధాంత దృక్పథమున విచారించిచూచినచో, సృష్టి కధిష్ఠానముగ ముఖ్యముగ నుపాదానార్థము, యితర సిద్ధాంతములకంటె మిగుల విశిష్టముగ బరమాణువుల బ్రతిపాదించి, వాని రహస్యముల వివరించి యుండుటచే, గణములన్నను, బరమాణువులన్నను బర్యాయపదంబులై యొప్పారుట గణసిద్ధాంతనిరూపకుడు గాన గణాదు డనబడెనని యనుట ఎంతయు సముచితము. అటులేగదా వ్యాస, అక్షపాద పదము లేర్పడియుండుట!

వైవిధాన నీ మహాపురుషుడు కపోతవృత్తినున్నను, తన తీవ్ర సాధనాజనిత సుజ్ఞానసంపదను, కాలమున మనుగుపరుపక శ్రోత్రియత్వ బ్రహ్మనిష్ఠత్వాములుగల మహామహుడగుటచే, 'సమ్యక్ ప్రశాంతచిత్తాయ శమాన్వితాయ' (1.1.1. వైనూ.) అను శంకరమిశ్రుని వాక్యరీతి నుత్తమ ప్రశాంతచిత్తులును, శమాన్వితులును గ్రమవేదాధ్యయనశీలురును అగు శిష్యవరుల కొరకు తిరుగోపాయోద్ధారము 'పరమకారుణికకణి'అని వృత్తి కారులు పలుచిన్నట్లు గరుణాసముద్రార్ద్రహృదయుడై, 'కణాదేన తు యత్ప్రోక్తం శాస్త్రం వైశేషికం మహత్' అను పద్మ పురాణవాక్యోచితముగ నీయోగికులసార్వభౌముడు, మహా చ్ఛాస్త్రమనే ప్రశస్తాధ్యాయాంతర్గత మనబడిన నీవైశేషికదర్శనమును సూత్రరూపమున బోధించెను.

Dates are the weak points in the Literary History of India.8 భారతీయ సాహిత్యచారిత్రమున కాలనిర్ణయమే యొక లోపమన్నట్లుండుటయు, అందుచే All this is discouraging to the students accustomed to chronological accuracy 9 కాలనిర్ణయ కల్పిస్తిమి, కాలనిర్ణయమును కలవడిన విద్యార్థులకు నాశాభంగము కల్గించుచున్నను. కొంతవరకు గ్రంథ కాలనిర్ణయ విచారము పండితాభిప్రాయములద్వారా యోచించి చూచెదము గాక.

వైశేషికసూత్ర రచనము – కాలము

యథార్థముగ The basic Sutras, which form the starting point of a system, in reality, represent the end of a long and exclusive literary development that has been lost 10 అంతకుమున్ను సుదీర్ఘము ప్రత్యేకమును అయు కాలమున మరుగుపడిపోయిన సిద్ధాంతపరిణామ సాహిత్యము యొక్క– సర్వససామునీ మాత్రమే సిద్ధాంతమున కాధారమగు మూలసూత్రములు సూచించిను అని A. A. Macdonell మాక్డొనెల్ అన్నట్లు, దర్శనముల సిద్ధాంతము సూత్రరచనము నకు అతిప్రాచీనమై యుండవలయును. ఎందులకన They are not the work of one thinker or of one age but a succession of thinkers spread over a number of generations 11 ఒకవ్యక్తికని, ఒకకాలమునకుమాత్రము చెందక, బహుశ్రేణిగ నానేక తరములకు సంబంధించి యొక తత్వవేత్తల

8. Prof.F Max Muller: The Six Systems of Indian Philosophy 364
9. Prof.F. Max Muller: The Six Systems of Indian Philosophy 120
10 Dr. A A Macdonell: Iudia's Past

ఏరంపరనరకు సిద్ధాంతపరిణామము ప్రసరించియుండవలయునని రాధాకృష్ణపండితుని అభిప్రాయము కాబట్టి Even if we could determine the date of the Sutras, this would prove nothing regarding the time when the philosophical systems and schools came into being. 12 సూత్రకాలనిర్ణయము గావింపగల్గియున్నను, సిద్ధాంతము లెప్పుడు సంభవించెనో తెలియుట దుర్లభమగుచున్నది. కావున సిద్ధాంత కాలనిర్ణయ మసంభవమగుచే సూత్రకాలనిర్ణయముచేసి తృప్తిజెంద యత్నింతము.

అయినను, గవేషణపండితులు సూత్రకాలనిర్ణయముసూచి చాల ప్రయాసకారణ మగుచున్నది. The Dates of none of these fundamental texts can be traced with certainity, nor is anything known about the authors, who are nothing but names.12 మూలగ్రంథములు గాలమును గనుగొనుటయు గష్టసాధ్యమే. మఱియు శ్లోకములు నామమాత్రావశిష్టులగు కర్తలగురించి యెరుంగుటయు దుర్లభమే యగును. కాని అటులని ప్రకారముద్రధరించుట యుచితము గాకుండుటచే బండితులు కొంత శ్రమించి కొంత కాలనిర్ణయము గావించిరి. కేవలము నిరాధారముగ నిర్ణయించుటయు జరిగియుండుటచే నందు అనేక దోషములు పొడగట్టును. వైశేషిక వైనసిద్ధాంతములకు మిగుల సన్నిహిత్వము గానుపించుచుండుటచే The former may have arisen before the Jain and the Buddhist canon, about the 2nd century. 12 వైశేషికము

11. Prof. S. Radhakrishnan : Indian Philosophy Vol 2 22
12 Dr. A. A. Macdonell : India's Past

వైశేషిక బౌద్ధములకు ముందు క్రీ. పూ. 2వ శతాబ్దమున ప్రబలి యుండవచ్చునని A. A. Macdonell మాక్డొనెల్ అభిప్రాయము. కాని వైశేషికసూత్రములుమాత్రము Is not certainly not so old in its extant shape. 12 ప్రస్తుతరూపమున నంత ప్రాచీనము గాదని అతని నిర్ధారణము. అంతియగాక The rise of the Vaiseshika has been ascribed to the 2nd century B.C. on the score that it was attacked by Aswaghosha (81 A.D.)13 అని అశ్వఘోషునిచే ఖండింపబడియుండుటచే వైశేషికప్రాబల్యము క్రీ. పూ. 2వ శతాబ్దికి చెందినట్లు తీర్మానమును A. A. Macdonell మాక్డొనెల్ చేసియున్నాడు. These are not much later than the age of Buddha 14. ఇవి బుద్ధకాలమునకు పరభాగతి నెమ్మ-ని దూరముకానని నీనివాసఅయ్యంగారు వ్రాసిరి. అతని భావముగూడ మాక్డొనెల్ భావము ననుసరించి యుండవచ్చును. Jacobe జకోబి ఉద్దేశ్యముప్రకారము న్యాయ వేదాంతములు క్రీ. శ. 200 నుండి 400 సంవత్సరముల మధ్యను, జైమినీయపూర్వాదములు కొంచెము వీనికంటె భాగచీనకాలమున నిర్మింపబడినట్లు గలదు15. తర్క-సంగ్రహమునునుదించిన Bodas బోడసు తన యుపోద్ఘాతములో ప్రస్తుత వైశేషికసూత్రముల న్యాయభాష్యకర్త యగు వాత్స్యాయనుని కాలముతో జూచుచు, Cannot be anterior to 400 B. C. and posterior to 500 A.D.16. క్రీ. పూ. 400 సంవత్సరములకు

13. Dr. A. A Macdonell: A History of Sanskrit Literature 483
14. V. T. Srinivasa Iyangar · Out lines of Hindu Philosophy. 194
15. Dr. A. A. Macdonell· A History of Sanskrit Literature. 472
16 Dr. Ganganath Jha: Gautama's Nyaya Sutras

బూర్వమునాని కి.శ. 500 సంవత్సరములకు దర్వాత్తనాని యుండజాలదని తీర్మానించెను.

Still more absurd is the attempt to make the school to be pre-Buddhistic 17. వైశేషికము బౌద్ధమునకు బూర్వమని నిర్ణయింప ప్రయత్నించుట అసంబద్ధమని Macdonell మాక్డొనెల్ ఘోషించినను, It is urged that the Vaiseshika precededBuddhism and Jainism 18. బౌద్ధవైనములకంటె వైశేషికము పూర్వమనియు అందుచేతనే The Buddhist theory of Nirvana is traced to the అసత్కార్యవాద of the Vaiseshika 18. బౌద్ధమునకుచెందిన నిర్వాణసిద్ధాంతము వైశేషిక అసత్కార్యవాదమునకు జెందినదనియు, సంతియునాక The అస్తికాయ of the Jains as well as their atomic theory are traced to the Vaiseshika 18. జైనుల అస్తికాయ, అణుసిద్ధాంతములు వైశేషికజన్యములనియు గొందరి వాదముగ రాధాకృష్ణుడు సూచించియున్నాడు. కావున The atomic theory, the classification of substances, and the acceptance of the two means of knowledge, strongly suggest that the Vaiseshika arose about the time of Buddha and Mahavira (6th B. C) 18 పరమాణు సిద్ధాంతము, ద్రవ్యవిభాగము, ప్రమాద్వయప్రగ్రహణము, మొదలగు వైశిష్ట్యములు, క్రీ. పూ. ఆరవ శతాబ్దమునకు చెందిన బుద్ధ మహావీరులకాలమునాటి వైశేషికము రూపొందియున్నట్లు ప్రబలకారణమునని రాధాకృష్ణ సచనము. కాని

17. Dr. A. A. Macdonell: A History of Sanskrit Literature 186
18. Prof. S. Radhkrishnan: Indian Philosophy Vol 2 177

అశ్వఘోషుడుమాత్రము తన సూత్రాలంకారగ్రంథమున వైశేషికము బుద్ధునకి బూర్వముగనే నిశ్చయించినట్లు విదితము.

కాని వైశేషికము to be derived from the Purva Mimamsa19. పూర్వమీమాంసాజన్యమనియనుటయసంధనము. అంతియగాక One of the late Jain works ఆనశ్యక attributes the authorship of the Vaiseshika system to a Jain Rahagutta (A.D. 18) 20. ఆనశ్యక యను యిటీవలి జైన గ్రంథము, క్రీ. త. 18వ సంవత్సరమునకు జెందిన రాహగుత్త యను జైనగురువు వైశేషికమును రచించినట్లును, అందుచే నది జైనమునొక్క శాఖయనియు నచించెను. కాని The claim that the Vaiseshika is an offshoot of Jainism is hardly warranted 20. వైశేషికము జైనమునొక్క శాఖయనుట అసందర్భముగా రాధాకృష్ణపండితుడు తోసిపుచ్చెను.

కణాదకాలము

వీరి కాలనిర్ణయప్రకార మిట్లుండ వాయుపురాణాంతర్గత 'సప్తవింశతి మే ప్రాప్తే పరివర్తే క్రమాగతే। జాతుకర్ణ్యో యదా వ్యాసో భవిష్యతి తపోధనః॥' (1.23) అను శ్లోకము జాతుకర్ణ్య వ్యాసకాలమున ప్రభాసతీర్థమున సోమశర్మ అను ద్విజోత్తము జరణసన్నిధి గణాదగీతములు విద్య నభ్యసించియున్నట్లు తెలుపుచున్నది. అందుచే జాతుకర్ణ్యవ్యాస కాలనిర్ణయముతో గణాద కాలనిర్ణయముగూడ గావింపనగును. జాతుకర్ణ్యని బ్రస్తావన శతపథబ్రాహ్మణము చేసియున్నది. 'జాతుకర్ణ్యా

19. Dr. A. A. Macdonell A History of Sanskrit Literature 486
20. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 178

జ్ఞాతుకర్ణ్యో భారద్వాజాత్ భారద్వాజో, భారద్వాజాచ్చాసు రాజుణాద్చ గౌతమాచ్చ గౌతమో - - - పారాశర్యాత్ పారాశర్యో జాతుకర్ణ్యా జ్ఞాతుకర్ణ్యో' (మాధ్యందినశాఖ. 14. 5.) ఈవాక్యము ఆసురాయణునిలో గౌతముడు సరించుచుండుటచే, గౌతముడు జాతుకర్ణ్యవ్యాసకాలమునకు జెందిన వాడనిగాని లేక సతనిశిష్యుడగు భారద్వాజుని కాలమువాడనిగాని తెలుపుచున్నది. మగల శతపథబ్రాహ్మణముకాండ, యాజ్ఞవల్క్యకాండలందు ఆసురాయణ యాస్కులగు జాతుకర్ణ్యుడు శిష్యుడుగా చెప్పబడినాడు. వారిరువురును క్రీ. పూ. 550 వారని తెల్పుచు గౌతముడు గూడ నాకాలమువాడని న్యాయ సూత్ర వ్యాఖ్యాతయగు విద్యాభూషణుడు తలంచెను 21. జాతుకర్ణ్యుని బ్రశంస భారతముగూడ సరిడు వ్యాస సన్ని ధానమున పైలమహర్షి నేర్చొనిన ఋగ్వేదమును వాత్స్య, మాద్గల, శరీయ, గోముఖ, శశిరులనుండి యుపదేశింపబడినట్లు తెలియుచున్నది. (11.30) జాతుకర్ణ్యుని గురునగు ఆసురాయణ యాస్కులు, సాంఖ్యకర్తయగు శ్రీకపిలదేవుని శిష్యుడైన ఆసురియొక్క శిష్యులనియు, వారికి జాతుకర్ణ్యుడు శిష్యుడనియు శతపథబ్రాహ్మణమున మరియొక వాక్యము గలదు. అందుచే గపిలాచార్యుని తర్వాత మూడుతరములవాడు జాతుకర్ణ్యుడగు టచే సతని సమకాలికుడగు సోమశర్మశిష్యులగు గౌతమ కణాదు లదేకాలమువా రనుటకు సందియములేదు. కాన గణాదు డతి ప్రాచీనమహర్షియని స్పష్టము. అందుచే వేద గతనామములు దర్శనకర్తలలో సంయుక్తముగ నుండుటచే

21. M. M. Satish Chandra Vidyabhushana : The Sutras of Gotama

ఋగ్వేదాదులకూడ క్రీ. పూ. 550 సంవత్సరములనరకు నీమ్చుటయో లేక దర్శనకారులనే వేదకాలమునకు గొంపోవుటయో లేక నింకను గాలనిర్ణయము స్థిరముసేయుక బరిశీలనము గావించుటయో యుచితము. కపిలకాలాదిగుణముగ కణాద కాలనిర్ణయముగావించిరచో సతమును స్వాయంభువమనువు కాలమువాడగుటచే గపిలాచార్యునివలె ఇప్పటికి 164,91,65,056 సంవత్సరములకు బూర్వుడని దీర్మానింపవగును.

మరల గౌతమ కణాదులు సమకాలికులైయున్నట్లు విదితము. కాని వారి సూత్రరచనమున సూత్రము కాలస్థానియున్నట్లు బండితాభిపాయము. రెండింటిలో న్యాయదర్శనము కంటె వైశేషికసూత్రగ్రంథము పూర్వకాలికమని రాధాకృష్ణ పండితుడు22, విద్యాభూషణుడు23, గార్బె 24, మాక్డొనెల్ 25, కీత్ 26, మొదలగు పండితవర్గము అభిపాయముల వెలిబుచ్చిరి. అదియు నింకను గవేషణీయాంశమే యగును.

కణాదుడు నాస్తికుడా ?

కొందరు తత్త్వవేత్తలచే గణాదుడును, యితని వైశేషికదర్శనమును నాస్తికముగ వ్యవహరింపబడెను. కాని పూర్వోక్తచందము గణాదుడు అవధూతవలె 'త్యాగేనైకే అమృతత్వమానశుః' (కైవల్యోపనిషత్తు) అన్నట్లు సంపూర్ణ త్యాగధనుడై, 'బుద్ధ్యా యోగోక్తిదర్శనే బుభిషే' అను వ్యుత్పత్తి

22. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 179
23. Dr. Satish Chandra Vidyabhushana: History of Indian Logic.
24. Garbe: The Philosophy of Ancient India
25. Dr. A. A. Macdonell: A History of Sanskrit Literature 285
26. Dr. A. B. Keith

ననుసరించి అపరోక్షసాక్షాత్కారవిభూతి నార్జించి, మహర్షి చంద్రుడై, తద్రహస్యకోటిని 'శ్రోష్యతే హీశ్వర నియోగ ప్రసాదావధిగమ్య కణాదో మహర్షిః శాస్త్రం ప్రణీతవానితి' (ఉపస్కార 1.1.4) ఈశ్వర కృపాపాత్రుడై, తదాదేశాను సారముగ కణాదమహర్షి యీశాస్త్రమును విరచించినట్లు సాంప్రదాయికముగ అనుశ్రుతి గోచరించుచున్నదని ఉపస్కార కర్త యగు శంకరానందులు వచించియున్నారు

ఇట్లు సర్వసమ్మతుడై అధికారియై ప్రశీకణాదమహర్షి సదేశ్యము పామరలోకము సనుగ్రహించి నీతి త్వసిద్ధాంతమును నిర్మించి, భారతాదినిలో నీతి స్వవిచారణమునకు నాందినిబాడి తదనుగుణముగ విజృంభించిన అనంతవిజ్ఞానమునకు గపిలుని తర్వాతి తత్తుల్యముగ దత్వశాస్త్ర పితామహుడుగ ప్రసిద్ధిజెందె సని యనుట కెట్టి సందేహమును లేదు. అట్టి నిర్మల త్యాగ పురుషులనుండియే నైజ్ఞానికరుచు లుద్భవించి విశ్వతోముఖ వ్యాప్తి గడించి సర్వోపయుక్తమై విరాజిల్లునుగదా!

ప్రశస్తపాదాది రచయితలు

ఇంత ప్రాచీన శాస్త్రమైయున్నను, మరదృష్టవశమున No old commentary of the Vaiseshika Sutra has been preserved 27. వైశేషిక సూత్రములకు బ్రాచీనమైన భాష్య మొక్కటియైనను జాగ్రత్తపరుపబడలేదు. కాని 'ఇతి రావణ ప్రణీతే భాష్యే దృశ్యతే ఇతి' (2.2.11) అను బ్రహ్మసూత్ర శంకరభాష్యమునకు రత్నప్రభాఖ్య టీకాకారుడు రచించి యుండుటచే బూర్వము వైశేషికసూత్రములకు రావణభాష్య

27. Dr. A A Macdonell; India's Past

మొండుండెనని స్పష్టము. అటులే యీవదార్థసముసకు భార
ద్వాజవృత్తియుగూడ నున్నటుల నాసకే. కాని Ravana
Bhashya and Bharadwaja Vritthi which are said to be
commentaries on the Vaiseshika are not available 28.
వైశేషికమునకు భాష్యములనబడు రావణభాష్యము భారద్వాజ
వృత్తియు ప్రస్తుతము లభించవని రాధాకృష్ణుడు వచించెను.
ఎట్టి గ్రంథాధారమున్నను లేక నీభాష్యకర్తయగు రావణనామకు
డెవరో, భారద్వాజుడెవరో, నిర్ణయించుట బహుకష్టము.
తర్వాత మనకు లభించు భాష్యములలో శంకరమిశ్ర
పాదాచార్య విరచితమైన పదార్థధర్మసంగ్రహము ముఖ్యము.
అదియయినను The Bhashya of Prasastapada called
పదార్థధర్మసంగ్రహ is really an independent manual 29.
పదార్థధర్మసంగ్రహ మనబడు ప్రశస్తపాదభాష్యము యథార్థము
నకు స్వతంత్రగ్రంథము.అయినను in which the subject matter
is systematically arranged 29. అందు విషయము క్రమముగా
నేర్పరుపబడినది అనియును, లేక a complete new exposition of
the same subject matter with additions of importance 30.
ఆవిషయమున్నై నొన్ని ముఖ్యవిషయముల గలిపిన సంపూర్ణ
వినూత్నగ్రంథమనియు, A. A: Macdonell మాక్డొనెల్
వ్రాసెను. This Bhashya is not a commentary, but a
systematic re-statement and amplification of the
Vaiseshika system 31. ఈ భాష్యము వ్యాఖ్య కాక వైశేషిక

28. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 180
29. Dr. A A Macdonell: India's Past.
30. Dr. A. A. Macdonell: A History of Sanskrit Literature 485
31. V. T. Srinivasa Iyangar ; Out lines of Hindu Philosophy 195

దర్శనముయొక్క సకలిత సంక్షిప్తమును పునఃపాఠ్యచనము
శ్రీనివాసఅయ్యంగారు, Prasastapada's పదార్థధర్మసంగ్రహ
is not much a commentary on the Sutra as an important
independent work on the subject32. ప్రశస్తపాదుని పదార్థ
ధర్మసంగ్రహము సూత్రగ్రంథముపై భాష్యముకాక, ఆవిషయ
ముపై ముఖ్యమైన స్వతంత్రగ్రంథముగా రాధాకృష్ణుడును,
అభిప్రాయముల వెలిబుచ్చిరి. ప్రశస్తపాదుడు was much
influenced by the Nyaya Philosophy and was later than
Vatsayana 32. న్యాయసిద్ధాంతముచేతను ముఖ్యముగ న్యాయ
భాష్యకర్తయగు వాత్స్యాయనుని భావములచేకొనియుండుటచే
క్రీ. శ. 4వ శతాబ్దమునకు చెందినవాడై యుండునని రాధా
కృష్ణుని భావము. కాని It is the Sutra of Kanada and
the Padardha Dharma Sangraha of Prasastapada don't
show so much the influence of the Nyaya System, while
the Sutra of Gautama and the Bhashya of Vatsayana are
considerably influenced by the Vaiseshika Views 32.
న్యాయసిద్ధాంతప్రభావము కణాదసూత్రముల ప్రశస్తపాదుని
పదార్థధర్మసంగ్రహమున లేదుకాని, వైశేషిక భావముల గౌతమ
సూత్రములు, వాత్స్యాయనభాష్యము చేకొనెనని యనుటకు
నాధారములుగలవు. అందుచే యిదమిత్థమని ప్రశస్తపాదుని
నిర్ణయించుట అసంగతము. అట్లే The date of the author
depends on his relation to Dignaga who seems to have
influenced his logical views, so that he may be assigned

32. Prof S. Radhakrishnan: Indian Philosophy Vol 2 180

to the 5th century A. D. 33. తన తర్క-భాషములు దిజ్నాగ నుండి యితడు గైకొనినట్లుండుటచే నితని కాలమున్ను దిజ్నాగుని కాలమున్ను సంబంధము పై నాధార పడియుండును. అందుచే క్రీ. శ. 5వ శతాబ్దినాటికి యుండునని యు A. A. Macdonell మాక్డొనెల్ వారి సెను. ప్రశస్తపాదుని భాషములు దిజ్నాగుడే గైకొనియుండవచ్చునని రూపించినచో బైభావ మసంగతమగును. ప్రశస్తపాదుని క్రీ. శ. 700 వరకుసూడ మాక్డొనెల్ లాగి యుండెను34. Who lived much later than 1st century A.D.35. క్రీ. శ. ఒకటవ శతాబ్దమునకు చాలశతాబ్దాల తర్వాత యని మాత్రము శ్రీనివాసఅయ్యంగారు వారి సియున్నారు. ఎట్లైనను ప్రశస్త పాదుని గాలనిర్ణయమింకను అభేద్యముగనే నున్నదనగును.

ఉపస్కార

ప్రశస్తపాదుని భాష్యము వైశేషిక సూత్ర భాష్యముగ బండితలోకము స్వీకరింపకపోయినను The first commentary in the strict sense on the Vaiseshika Sutras was the Upaskara of Sankara Misra 36. శంకరమిశ్ర విరచితమైన ఉప స్కార వైశేషిక సూత్రములకు సరియైన ప్రథమభాష్యమని A. A. Macdonell మాక్డొనెల్ సంతోషించెను. కాని It seems to have little value for it was written as late as about 1600 A. D; the tradition of the original interpretation had long died out 36. సాంప్రదాయిక నిర్వచన

33. Dr. A. A. Macdonell A History of Sanskrit Literature 485
34 Dr. A. A. Macdonell: India's Past.
35. V. T. Srinivasa Iyengar · Out lines of Hindu Philosophy 194
36 Dr. A A. Macdonell: India's Past.

మంతరించిపోయిన తర్వాత, చాలతర్వాత సుమారు క్రీ. శ. 1600 సవత్సరమున నిది ప్రాచురుబడి యుండుటచే దానికెక్కువ బాధ్యాస్యత లేకపోయెను.

ముక్తావళి

పూర్వోక్త ప్రశస్తపాదభాష్యమునకు న్యాయాచార్యుడైన ఉదయనాచార్యుడు 'కిరణావళి' యను వృత్తిని, శ్రీధరాచార్యులు 'న్యాయకండలి' యను టీకను వర్మించిరి. క్రీ. శ. 1400 సవత్సర ప్రాంతముల శివాదిత్యునిచే విరచింపబడిన 'సప్తపదార్థి'కి విశ్వనాథపంచాననభట్టాచార్యుడు 'భాషాపరిచ్ఛేద' అను కారికాగ్రంథమును దానికి బ్రశస్తమగు 'న్యాయసిద్ధాంత ముక్తావళి' గ్రంథమును కూర్చి వైశేషికమును సుప్రసిద్ధ మొనర్చియుండెను.

వైశేషిక సిద్ధాంత ప్రాశస్త్యము

న్యాయ వైశేషికములు

'కణాదేన తు యత్ప్రోక్తం శాస్త్రం వైశేషికం మహత్' కణాదమహర్షిచే నిర్మింపబడియున్న వైశేషికము మహత్ శాస్త్రము అని పద్మాది పురాణములచే బ్రస్తుతిగన్న యీ వైశేషికదర్శన ప్రాధాన్యతయు ప్రాచీనతయు పూర్వ మొకించుక వివరించియున్నాము. కణాదమహర్షికాలము ననుసరించి దర్శన నిర్మాణముగూడ నాకాలమునకే జరిగియుండును. ఇతర దర్శనములతో బోల్చిచూచినచో ఎట్లున్నను, కాణాదము న్యాయదర్శనముకంటె ప్రాచీనమని పండితాభిప్రాయముగ నున్నట్లు చూచియున్నాము. ఇట్లు ప్రాచీనతయేగాక 'కాణాదం పాణినీయం చ సర్వశాస్త్రోపకారకం' అనురీతి శబ్దార్థనిర్ణయమునకు పాణినీయ వ్యాకరణశాస్త్ర మెంత యుపయుక్తమో, అటులే పదార్థస్వరూప నిశ్చయమునకు గాణాద మంత ప్రయోజనకరమను లోకోక్తివలన దీనికి బండితలోకమున నెంతి ప్రముఖ స్థానముగలదో విదిత మగుచున్నది. శబ్దార్థజ్ఞానవిహీను డెట్లు భాషావేత్తకాజాలడో, అట్లే పదార్థజ్ఞానములేక తత్త్వవేత్త కాకుండుటయేగాక లౌకికమునగూడ నిపుణుడొగి కావలసి వచ్చును. ఎందుచేతనన గాపిలము ప్రధానతత్త్వమును, యోగము సాధనావిధానమును, న్యాయము వాదవిధానమును, జైమిని కర్మప్రస్థానిని, వేదాంతసూత్రములు బ్రహ్మమీమాంసను జేసి తృప్తి జెందుచుండగ, వైశేషికదర్శనము has its main ob-

jective the analysis of experience 37. నిత్యానుభవవిచారణమునే తన ముఖ్యకర్మముగా నుంచుకొనెను. తద్విచారణమునుగూడ ఉద్దేశ్య, లక్షణ, పరీక్షారూప త్రివిధ సోపానముల గావించుచు, Its stand-point is more scientific than speculative, more analytic than synthetic 38. వైశేషికము యొక్క దృక్పథము యూహాబద్ధముకంటె శాస్త్రీయమనియు, సంకలనముకంటె విమర్శారూపమనియు నందుచే గొప్ప వైజ్ఞానికశాస్త్రమనియు బేరుగాంచియున్నది. శ్రీ కొటిల్యుని పదన సరణి Philosophy is the lamp of all the sciences, the means of performing all the works and the support of the deties· సర్వధర్మముల కాధారమై, సర్వకర్మానుష్ఠానమున కాలవాలమై యొప్పు దత్త్వశాస్త్రము సర్వవిజ్ఞానములకు వెలుగువంటిదనురీతి While the other systems of Indian thought are mainly speculative, in the sense that they deal with the universe as a whole, the Nyaya and the Vaiseshika represent the analytic type of philosophy and uphold the common sense and science 39. విశ్వమును మొత్తముగ దృష్టియందిడుకొని సర్వభారతీయ సిద్ధాంతములు ముఖ్యముగ యుక్తిబద్ధమగుచుండ న్యాయవైశేషికములు మాత్రము, విజ్ఞానశాస్త్రమును, సామాన్యజ్ఞానమును సమర్థించుచు, బరిశీలనాయుక్త తత్త్వశాస్త్రమును వెలుపుచున్నవను రాధాకృష్ణ వచనముల బ్రకారము వైశేషికము అత్యుత్తమ

37. Prof. S Radhakrishnan· Indian Philosophy Vol 2 30
38. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 176
39. Prof. S. Radhakrishnan : Indian Philosophy Vol 2 29

తత్త్వశాస్త్రరాజమనియుగూడ వ్యక్తమగుచున్నది. మరల న్యాయవైశేషికములు accept in some measure the view of the other 40. కొంతవరకు ఒకదానిభావములనొకటి స్వీకరించి యున్నను If the Nyaya essentially gives us a logic, the Vaiseshika represents a materialistic view which finds in atoms the basis of the material world 40. న్యాయము సంపూర్తిగ దర్శనమునొసంగ, భౌతికప్రపంచమున కాధార ముగబరమాణువులుగలవనను భౌతికభావమును వైశేషికము తెలుపుచున్నది. మరల The Nyaya and the Vaiseshika take up respectively the world within and the world without 41. న్యాయవైశేషికములు, క్రమముగ అంతర బాహ్యప్రపంచముల నైక్యమొంది, న్యాయము వాదజ్ఞానముద్వారా సర్వభ్రాంతివాద మును ఖండించుచుండ, The Vaiseshika has for its main objective the analysis of experience 41. అనుభవజ్ఞానమీమాంసను వైశేషికము దృక్పథమునందించి, It formulates general conception which apply to things known, whether by the senses or by inferencc or by authority 41. ప్రత్యక్షానుమానాగమములద్వారా తెలియబడు విషయముల కన్వయింపనగు సామాన్య సూత్రముల నది నిర్మించెను. అందుచే రాధాకృష్ణపండితు లన్నట్లు, The Vaiseshika warns us that all fruitful philosophy must take into account the constitution of physical Nature 42. ఫలప్రదముగు సర్వతత్త్వశాస్త్రముగూడ భౌతికప్రపంచ నిర్మాణము నాలోచింపవలెనని

40. Dr. A. A. Macdonell: A History of Sanskrit Literature 483
41. Prof. S. Radhkrishnan: Indian Philosophy Vol 2 30
42. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2

వైశేషికము హెచ్చరించుచు, The Vaiseshika is interested in the empirical variety and not in the ltvimate truth 43. వైశేషికము పరమాణువులను సత్యమునందుగాక నానాత్వమగు భౌతికమునందే శ్రద్ధ వహించియుండెను. కాన The Vaiseshika develops the atomic constitution of things 44. వైశేషికము వస్తుస్వరూపమునకు పరమాణువు వస్తుత్వవిచారణము సభివృద్ధి గావించి నది. ఈ విధముగ పదార్థ పరిశోధనావశ్యముల జాటు వైశేషికమునకుNyaya points out that no stable philosophy can be built except on the foundations of logic 44. తర్కము నాబము ప్రమాదిగాక సుస్థిర తత్త్వశాస్త్రము అస్యముపై నిర్మింపబడజాలదని న్యాయదర్శనము తర్కమును బూనెంప నీ రెండుదర్శనములు పరస్పరాపేక్షికములై సమాన తంత్రము లనబడినవి 44. ఇంత సన్నిహితసంబంధముతో గౌతమ కాణాదములు వ్యవహరించుటచే గాలక్రమమున రెండు నేకమై న్యాయవైశేషికమయ్యెను, లేక కేవలము న్యాయమనియు రూపొందినవి. అన్ను, గౌతమ కణాదములు సోదరులనలె సోమశర్మ పాదములకడ విద్య సభ్యసించియుండుట, వారి దర్శనములుగూడ అన్యోన్యతను మెలగి ఏకమై యొప్పారుటయం దాశ్చర్యమూనంతయులేదు. అంతియగాక నది సముచితము. ఈ సిద్ధాంతవ్యాఖ్యసమన్వయ వాక్యమో యన్నటుల 'వ్యావహారికం అనాశ్రిత్య నిర్వాణం నోపలభ్యతే' యని తంత్రిశాస్త్రముగూడ నిర్ధారించుచున్నది. అంతియుగాక దేని నెదుర్కొనవలయునో

43. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 180
44. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 30

దేనిని జయింపనలెనో దాని సమగ్రీతి నెరింగి పోరాడినగాని జయ(శ్రీ) లభింపదను రహస్యమునుగూడ 'యదేవ విద్యయా కరోతి శ్రద్ధయోపనిషదా తదేవ వీర్యవత్తరం భవతి' (1.1.10) దేనిని తెలిసికొని శ్రద్ధాభక్తులతో జేయుమనో ఆ కార్యము సంపూర్ణముగ ఫలప్రదముగుచున్నదని ఛాందోగ్యశ్రుతియు దెలుపుచున్నది.

వైవిధాన ప్రపంచతత్వమును విమర్శాదృష్టి బరిశీలించి నానాత్వ, వికార, విభేదనరూప ప్రపంచమునకు జంకనివాడై వైశేషికు డను నామెతననుసరించి 45 సూత్రకర్తకి ధీరత్వముసు జ్ఞానమును ప్రసాదించి, There is not a topic with in the sphere of philosophy which does not find a clear or straight farward treatment in these short Sutras 46. తత్వశాస్త్రరంగములో ప్రస్ఫుటముగ నిరాటంకముగ చర్చింప బడసట్టి విషయమొక్కటియైన నీ సూత్రముల కానరాదని Max Muller మాక్సుముల్లరు వ్రాసియున్నట్లు సర్వదర్శన శాస్త్రమునకు వైశేషికదర్శనము బహుళకీర్తి నార్జించియున్నది.

వైశేషికసూత్రము – ఈశ్వరుడు

కాణాదసిద్ధాంతమున నీశ్వర స్థానవిషయమున నసేక అభిప్రాయభేదములు గోచరించును. Kanada's Sutras does not openly refer to God 47. ఈశ్వరునిగూర్చి కాణాదసూత్రములు ప్రస్ఫుటముగ బేర్కొనలేదనియు, he seemed to have been satisfied with the explanation of the universe by the

45. Dr. E. B Cowell · Sarva Darsana Sangraha 145
46. Prof F. Max Muller: The Six Systems of Indian Philosophy 3
47 Prof. S Radhakrishnan: Indian Philosophy Vol 2 225

principle of Adristha 47.అతడు విశ్వసమస్యాపరిష్కారమునకై అదృష్టసిద్ధాంతముతో దృష్టిపొందినట్లు కనుపించుననియు రాధాకృష్ణుని అభిప్రాయము. కాన Some times Vaiseshika Sutras 2.1.18,19 are said to contain the proofs for the existence of God, though it is difficult to accept this view 47. 2.1.18,19 వైశేషికసూత్రముల ఈశ్వరాస్తిక్యతా నిరూపణము గలదని కొన్ని చోట్ల వాదింపగలముగాని అది సమ్మత దూరమనియు వాసు వాసిసి. అదే అభిప్రాయమును Kanada does not mention a God, or Supreme Creator among his ultimate substances 48. తన దివ్యములలో ఈశ్వరునిగాని పరమసృష్టికర్తనుగాని కణాదుడు సూచించియుండలేదని శ్రీనివాస అయ్యంగారు వ్యక్తపరచెను. ఇట్లు ఈశ్వరప్రస్తావనమును ప్రత్యక్షముగ గావింప పోయినను సృష్టికారణమును అధిష్ఠానమును అను పరమాణుస్పందనమునకును జీవసంచలనమునకును అదృష్టము కారణముగ వైశేషికము భావించెను. కాని His followers felt that the principle of Adristha was nebulous and unspiritual 49. అతని అనుచరులు అదృష్ట సిద్ధాంతము మిగుల అవిస్పష్టమును అనాధ్యాత్మికమనియు దలంచి made it dependant on God's will 49. ఈశ్వరసంకల్పమున కధీనముగ గావించిరి. అందుచే దర్శనము వైశేషికమునను సరించి God is the efficient cause of the world while the atoms are the material cause 49. ఈశ్వరుడు విశ్వమునకు నిమిత్త

47. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 225
48. V. T. Srinivasa Iyangar : Out lines of Hindu Philosophy 205
49. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 225

కారణమును పరమాణువులు ఉపాదానకారణమును అగు చున్నవి.

అయినను Kanada and Gautama might have at first purposely excluded God from their systems not as being totally non-existent, but as beyond and above the phinomenal world with which their systems were chiefly concerned 50. భౌతికప్రపంచమునకు ముఖ్యముగ దమ సిద్ధాంతములు సంబంధించియుండుటచే, దాని కతీతముగ నస్య ముగ నీశ్వరుడుండుననను భావమున నీతడు సంపూర్తిగ నభావము కాదనియే కణాదగౌతములు తమసిద్ధాంతముల బ్రభమతః నీశ్వ రుని బ్రస్తావింపకనుండనచ్చును. మరియు Possibly the aphorisists confined themselves to a classification and discussion of sub-luminary things only, without minding the super-natural agency 50. బహుశః అభౌతిక కర్తృత్వముల నపేక్షింపక, సూత్రకర్తలు, భౌతికవిషయ పరిశీ లనమునందే నిమగ్నత నొంది యుండవచ్చుననియు, కాని భాష్యకర్తలు దీనికొక లోపముగ భావించి Supplied the ommission by inserting God under the category where it was possible to do so 50. అవకాశమున్న పదార్థముల నీశ్వరు నొక దవ్యముగ జొప్పించి లోపమును బూరించిరని Athalyeఅథేలి అభిప్రాయము. అనగా నితనిభావమున గణాదుడు నా స్తికుడు కాడనియు దన సృష్టిసిద్ధాంతమునకు నీశ్వరుడనసరము లేకుండుటచే సతని బ్రతిపాదింప లేదనియు సస్థము. కావున త్యాజ్యమును నీసృష్టి సధిగమించుటకు యీ

50. Dr. Athalye: Tarka Sangraha 136

పరిణామవిధానమును గ్రహించుటయే తొలుత ముఖ్యావసరమై యుండుటచే, సాంఖ్యముగూడ నీశ్వరవిషయమున మౌనము ధరింప యోగవైశేషికములు పరమాత్మను సమ్మతించుచు, నత నికి విశ్వకర్తృత్వమునుమాత్రము నొసంగవయ్యెను. అంతియ గాక దర్శనకర్తృము నొకింత యోచించుచో Nyaya and Vaiseshika stress on practical side, Sankhya and Yoga emphasize the mental aspect, while the Mimamsa systems stress on the spiritual aspect 51. న్యాయవైశేషిక ములు స్థూలమును, సాంఖ్యయోగములు మానసికమును, మీమాంసాద్వయము అధ్యాత్మవిషయముల నొక్కి వక్కాణించు ననుచందము వైశేషిక పరిణామవాదనాంశము, స్థూలమగు విశ్వ విషయమగుట యని నిర్ణయము. ఇట్టి సిద్ధాంత మూలరహస్య మును బాటింపకయేయై యుండనోపు, శ్రీశంకరులు నూత్ర భాష్యమున, వైశేషికమునకు బ్రధానమగు పరమాణు సృష్టి కర్తృత్వమును ఖండించుచు బర్యవసానమున 'తదేవ మసారతర తర్క సందృబ్ధత్వా దీశ్వరకారణ శ్రుతివిరుద్ధత్వా చ్ఛ్రుతిపర్వణై శ్చశిష్టైర్మన్వాదిభి రపరిగృహీతత్వా దత్యంత మేవానపేక్షాస్మిన్ పరమాణుకారణవాదే కార్యాద్యైః శ్రేయోనర్థిభిరితి (బ్ర.సూ. భా.2.2.17)కాబట్టి యిట్లు సిద్ధాంతములగుయుక్తులతో గూడినది గావునఈశ్వరుడు జగత్కారణమని చెప్పు శ్రుతులకు విరుద్ధమగుట వలనను వేదమం దాదరముగల మన్వాది శిష్టులచే గ్రహింప బడలేదు గావునను బరమాణు కారణవాదమునందు శ్రేయము గోరు నార్యులచే ననపేక్ష చేయంబడగినదని విపరించియున్నా రు.

వైదిక శిష్యులచే బ్రత్యక్షముగ స్వీకరింపబడకపోయినను తన ప్రతిష్ఠకు బాధబల్యమునకు లోపమువాటిల్లు అవకాశమున్నను, What I admire in Indian philosophy is that they never try to deceive us to their principles and consequences of their theories 52. తమ సిద్ధాంతములను వాని ప్రతిఫల మును దత్వవిదులు మరుగుపరుప యత్నింపకుండుటయె భారత తత్వశాస్త్రమున నేనెక్కువ మెచ్చుకొను యంశమని Max Muller మాక్సుముల్లరు అనినరీతి వైశేషికము యితరులచే నాస్తికముగను అవైదికముగను పరిగణింపబడుచు, గౌరవ మర్యాదల నొందకున్నను లక్ష్యముసేయక తనవిధానమునే అవ లంబించి యున్నది.

వైశేషికము - శ్రుతి

Nyaya and Vaiseshika are altogether absent. (in the classical Upanishads). The names of Patanjali and Kanada are absent altogether 53. ప్రశస్తమగు ఉపనిషత్తు లలో న్యాయవైశేషికములు అగోచరములు. పతంజలి కణాద నామములును అందు అలభ్యము. అయినను It is easy to see that the philosophers to whom our Sutras are ascribed, cannot be considered as the first originators of Indian Philosophy 53. సూత్రకర్తలుగ నన్వయింపబడు తత్వవిదులు భారతతత్వశాస్త్రమునకు ఆదిపురుషులుగ బరిగ ణింపబడుటకు అవకాశములేదని గ్రహించుట సులభమని

52 Prof. F. Max Muller: The Six Systems of Indian Philosophy X
53. Prof. F. Max Muller: The Six Systems of Indian Philosophy 84

Max Muller మాక్సుముల్లరు వచించురీతి నీసూత్రక ర్తలకు ఆధారముగ నొక భావధా యుండవలెను. దానిగురించి బ్రస్తావించుచు All these Darsanas that you have ever seen or heard of are based upon the Upanishadic authority 54. మీరు చూచిన వినిన దర్శనములన్నియు నుపనిషత్ప్రమాణ ములపైనాధారపడియున్న వని వివేకానందులు వచించియున్నారు. దీనిననుసరించియే After the period of the Upanishads, dates the time when ideas of earlier thinkers were gradually taken up and made into a definite system, దర్శన taught in a philosophical school in the sense of a series of teachers who developed or atleast expounded one difinite body of doctrine 55. ఉపనిషత్కాలానంతరము ఒక్కొకసిద్ధాంతమును గ్రహించితమతమతత్త్వవిజ్ఞాన పాఠశాలలో గురుపరంపరగా బోధింపబడుచు, నభివృద్ధిగావింపబడుచునున్న సిద్ధాంతముల దర్శనరూపమున నొకప్రస్ఫుట స్వరూపమొసంగు కాలము ఏతెంచెను అని A. A. Macdonell మాక్డొనెల్ గూడ విశదపరచుచు, దర్శనాధారము ఉపనిషత్తులే అని ప్రస్ఫుట పరచి యున్నాడు.

అంతియగాక సూత్రికారుడు 'తద్వచనాదామ్నాయస్య ప్రామాణ్యం' (1.1.3) 'తస్మాదాగమికం' (2 1.17) 'వేదలిం గాచ్చ' (4.2.11) 'నైదికం చ' (5.2.10) 'బుద్ధిపూర్వావాక్య కృతిర్వేదే' (6.1.1) మొదలగు సూత్రముల బ్రస్తుతముగనే

54. Swami Vivekanand: The Complete Works Vol 3 327

55. Dr. A. A. Macdonell: A History of Sanskrit Literature 470

శ్రుతిని బ్రిస్తావించి ప్రమాణముగ స్వీకరించి యుండుటచే వైశేషికము అనైదికమనుట అసమంజసము అసంబద్ధము అని విశదము. అందుచే సర్వదర్శనములకును వేదమే ప్రమాణమై ఆ యా దర్శనములు అందు తమ కుచితములును స్వీయసిద్ధాంత ప్రతిపాదనమున కుపయుక్తములును అగు విషయములమాత్రమే స్వీకరించి దర్శన నిర్మాణము గావించి, The six systems in which the philosophical thought of India has found its full realisation 56. భారతీయతత్త్వవిన్యాసము షడ్దర్శనము లలో సమగ్రత నొందియున్నదని Max Muller మాక్సు ముల్లరు అనురీతి భారతీయ తత్త్వశాస్త్ర భావసంపత్తును మిన్ను ముట్టునట్లు గావించి అసమాన యశస్సు ప్రసాదించి అమృతత్వము నార్జించియున్నవనుట మిగుల ఉత్తమము.

షట్పదార్థి - సప్తపదార్థి

వైశేషికము బాహ్యప్రత్యక్షములగు స్థూలభూతస్పృష్ట మగు పదార్థముల స్వీకరించి, వాని ద్రవ్య, గుణ, కర్మ, సామాన్య, విశేష, సమవాయములను షట్పథముల మీమాంసించుచు వస్తుతత్త్వ నిరూపణము గావించియున్నది. అందుచే దీనికి షట్పదార్థియనియు నామాంతరము గలదు. కాని కాల క్రమమున గొందరు తత్త్వజ్ఞులు యీ యారింటిలో అభావమను విషయమును జేర్చి సప్తపదార్థి యనియు నామంబిడిరి. కాన బ్రస్తుతము యిది సప్తపదార్థియనియే ప్రఖ్యాతము. కావున

56. Prof. F. Max Muller: The Six Systems of Indian Philosophy VI

సూత్రవ్యాఖ్యాతయగు విసృత్తికారుడు దీని పదార్థనిరూపణ తంత్రమని (1. 1. 1) వాకొనుటయు చాల సముచితము. తన్నిరూపణకార్యమునకు దగు న్యాయమును గణాదమునీందు డొసంగియున్నను, గౌతమ న్యాయదర్శనము వైశేషికమునకు జాల యుపయుక్తమైయుండి కాలక్రమమున నందు లయించెను; లేక వైశేషికమును గ్రహించి ఒక్కటిగనయ్యెను. అందుచే న్యాయవైశేషికములు అన్యోన్యముల్లై సర్వాంగభూయిష్టమైన నొక విశిష్ట సిద్ధాంత నిర్మాణము గావించియున్నవి.

వైశేషిక సూత్రగ్రంథవిషయము

వైశేషిక గ్రంథరాజము భగవన్నిరూపణ సాధనార్థ మేర్పడిన వేదాంతాది యితర శాస్త్రములవలెగాక బ్రారంభ మునసే 'అథాతో ధర్మం వ్యాఖ్యాస్యామః' (1.1.1) అట ప్రస్తుతము ధర్మమును వివరించుచున్నామని ప్రారంభించి 'యతోఽభ్యుదయ నిఃశ్రేయససిద్ధిః స ధర్మః' (1.1.2) దేని వలన 'అభ్యుదయస్తత్త్వజ్ఞానం నిఃశ్రేయసమాత్యంతికీ దుఃఖ నివృత్తిః తదుభయం యతః స ధర్మః' (1.1.2) ఉపస్కార అన్నటుల తత్త్వజ్ఞానరూపమైన అభ్యుదయము, దుఃఖ నివృత్తి రూపక నిఃశ్రేయసము దేనినలన గలుగునో అది ధర్మమని నిర్వ చించుచు ఆ ధర్మ ప్రతిపాదనమునకు 'తద్వచనాదామ్నాయస్య ప్రామాణ్యం' (1.1.3) ఈశ్వరప్రోక్తమగు వేదమే ప్రమాణ మని సూచిపరచుచు, 'ధర్మ విశేషప్రసూతాత్ ద్రవ్యగుణకర్మ

సామాన్య విశేష సమవాయానాం పదార్థానాం సాధర్మ్య వైధర్మ్యాభ్యాం తత్త్వజ్ఞానా న్నిఃశ్రేయసం' (1.1.4) దవ్య గుణకర్మ సామాన్య విశేష సమవాయ రూపమైన పదార్థములు సాధర్మ్యవైధర్మ్యముల గ్రహించుటవలన గలుగుధర్మవిశేషమగు తత్త్వజ్ఞానమువలననే నిఃశ్రేయసమగుముక్తి లభించునని బ్రతిజ్ఞ సేయుచు, అయిదవ సూత్రముననే తన శాస్త్రమున కంతటికి నాధారమగు 'పృథివ్యాప్తేజో వాయురాకాశం కాలో దిగాత్మా మన ఇతి దవ్యాణి' (1.1.5) యనుబరగు నవదవ్యముల బ్రశేషపరచెను.

బ్రహ్మ సూత్రభాష్యాదిక వచనముపలె వైశేషికము గూడ 'లఘూని సూచితార్థాని స్వల్పాక్షరపదాని చ। సర్వతః సారభూతాని సూత్రాణ్యాహుర్మనీషిణః' (బ్ర. సూ. 1.1.1. భామతి) క్లుప్తమును, అర్థసూచికమును, మితాక్షరియు, సార భూతిమును గలదానిని తెల్లలు సూత్రమందురను భామతీ వచన రీతి, గ్రంథము సూత్రరచనము ననుసరించియున్నది. ఇందుగల 370 మూలసూత్రవందలవరకబ్బది సూత్రములు పదిఅధ్యాయములుగ విభజింపబడి మరల నొక్కొక్క అధ్యాయము రెండాహ్నికములుగ రూపొందింపబడియున్నది. అందు ద్రవ్యగుణములను వానికర్మలను వాని కార్యకారణముల ప్రథమాధ్యాయమున ద్రవ్యగుణకర్మవిచారరూపమున (1. 2. 1 విృత్తి) వివరించి, ద్వితీయాధ్యాయమున బహిర్ద్రవ్యపరీక్షానామమున బహిర్దృశ్య

ములగు పంచభూతములయొక్కయు అభూతములగు దిక్కాల గుణ విచారమును గావించినది. అంత తృతీయాధ్యాయమున ఆత్మపరీక్షా (3. 1. 1. ఉపస్కార) విషయములగు నింద్రియార్థ విషయముల నాత్మలక్షణముల విచారించి నాల్గవఅధ్యాయమున ఇంద్రియోపలబ్ధి (4. 1. 1. వివృత్తి) తత్సంబంధియగు శరీరసృష్టిని గూర్చి వినరించెను. అయిదవఅధ్యాయమున ద్రవ్యముల నాశ యించియున్న కర్మపరీక్షను(5. 1. 1. ఉపస్కార) గావించి, ఆరవ యధ్యాయమున ధర్మాధర్మపరీక్షా (6. 1. 1. ఉపస్కార) రూప ధర్మాధర్మవిమర్శ తత్ప్రవృత్తినిగూర్చి ప్రసంగించెను. మరల సప్తమమున గుణలక్షణ (7.1.1. వివృత్తి) విచారముజేసి సంఖ్యా నిరూపణ(7. 2. 1. వివృత్తి) మనబరగు గుణేతరవిశేషవివరణము గావించి యంత తన అష్టమాధ్యాయమున బుద్ధిపరీక్షా (8 1. 1. ఉపస్కార) యనబడు జ్ఞానక్రియావిమర్శ చేయబడినది. ఈ జ్ఞాన క్రియా విమర్శయే తొమ్మిదవయధ్యాయమున నభావప్రత్యక్ష (9.1.1. వివృత్తి) యనియు లైంగిక ప్రత్యక్ష (9.2.1. ఉపస్కార) యనియు ద్వివిధమున విచారింపబడి, దశమాధ్యాయమున ఆత్మ గుణములగు (10. 1. 1. ఉపస్కార) సుఖదుఃఖవిచారము కారణ త్రయ (10. 2. 1. ఉపస్కార) మీమాంసయు, సమగ్రముగ జర్చింపబడి నిరూపింపబడియున్నవి.

నేటి గ్రంథగత సూత్రములలో గొన్ని ప్రక్షిప్తములున్న ట్లుగా కొందరు పండితులు భావించుచున్నారు. ఎందుచేతనన

Some of the Sutras now formed in his treatise were not commented on by the scholiast Prasastapada 57. కణాదసూత్రములు ప్రస్తుతముగల కొన్ని సూత్రములను భాష్య కర్తయగు ప్రశస్తపాదుడు వ్యాఖ్యానించి యుండలేదు. కాబట్టి ప్రశస్తపాదునికాలమునకు అసూత్రములుండక తర్వాత చేర్ప బడియుండునని తాత్పర్యము. ఈవిషయమింకను అనిశ్చితముగనే యున్నది.

57. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 179

వైశేషిక విశేషాంశములు

పరమాణువు

వైశేషికమును గొంచెము విశాలమును సూక్ష్మమును అగు దృష్టి బరిశీలించి చూచుచో దానినున్న తత్త్వవిచారణము, కార్యకారణ మీమాంసయు ఆశ్చర్యమును గొలుపుటయేగాక ఆధునికలోకమునకు గలవరము గలుగజేయుచున్న atom పరమాణు విషయము, Gravity గురుత్వసిద్ధాంతము మనకు విస్మయానందముల గలిగింపకమానవు. ఆధునిక నిర్వచనము నకును, బ్రాచీన వివరణమునకు మిగుల వ్యత్యాసము గోచరించినను, అగుగాక ఆవిషయముల ప్రపంచమునకు ప్రథమతః చూపెట్టిన ప్రఖ్యాతి కణాదమునీంద్రునిదే యనుటకెట్టి సందియమును లేదు. సర్వము భ్రాంతి, మాయ, అనుమాటలు భారతీయ తత్త్వలోకమున గానుపించుచున్నను, ఆమూలాయాదికమున కధిష్ఠానమున నొక త్రికాలాబాధ్యమైన వస్తువుండుట ప్రతిపాదింపబడియుండుటయు, సర్వకారణమగు ప్రధానమొండు గలదని సాంఖ్యులును సర్వసృష్టికాధారముగ నిత్యమగు పరమాణువు గలదని వైశేషికులును, నిత్యశబ్దమునుండియే సర్వసృష్టి యని మీమాంసికులును వచించుచుండుటచే The indistructibility of matter was not unknown to our most ancent sages - Kapila, Gautama, Kanada, Patanjai, Jaimini and many others know its indistructible nature 58. అతిప్రాచీ

58, Swami Ramakrishnananda: The Mossage of Eternal Wisdom 93

నులగు మహర్షులకు ద్రవ్యముయొక్క అనశ్వరత్వము తెలియుక పోలేదు. కపిల, గౌతమ, కణాద, పతంజలి, జైమిన్యాది యనేక మహర్షులకు పదార్థముయొక్క నిత్యత్వము తెలియును అని రామకృష్ణానందులు వాకొనిరి. ఆధునిక భౌతికవిజ్ఞానశాస్త్ర పారిభాషికపదములే భారతీయు విజ్ఞానశాస్త్రముల గోచరించు చుండుటచేతను, ప్రఖ్యాతముగ వైశేషికము పరమాణుసిద్ధాంత మునే ప్రతిపాదించి గురుత్వమును సూచించి యుండుటచేతను వాని నాధునికమున కన్వయింపరాదనుచు The interpretation of the physics of the Vaiseshika presents great difficulties 59. వైశేషిక భౌతికవిజ్ఞానశాస్త్రవినరణము అనేకసమ స్యలు కలుగజేయుచున్నది and it is extremely dubious if we are justified with modern scholars, Indian and western, in seeking to read recent results into the simple and rather rude concepts of the ancient texts 59. ప్రాచీనగ్రంథములగల సామాన్యమును అస్పష్టమును అగు విజ్ఞానవిషయముల ఆధునిక శాస్త్రవిషయములకు, కొందరు భార తీయ ఐరోపీయపండితులనలె ముడిపెట్టుట కడుంగడు సంశ యాస్పదమగును; ఎందులకన Their interest was metaphysical, and it is not usual for science and philosophy to be effectually combined 59. ప్రాచీనుల దృక్పథము అభౌతికము మరియు భౌతికమును తత్త్వవిషయములు సంకలనపరచుట సర్వ సాధారణముకాదని A. A. Macdonell మాక్డొనెల్ వ్రాసి యున్నాడు. ఇతని భావములో వైశేషికముయొక్క పరమాణు

59. Dr. A. A. Macdonell: A History of Sanskrit Literature 486

సిద్ధాంతము సమగ్రముగాదని యుండనోపు. కాని Science భౌతికవిజ్ఞానము ఎన్నటికిని సంపూర్ణము కానేరదు. ఇతర విషయము లెట్లున్నను, The atomic theory has never properly been proved either in ancient or in modern times 60. పాశ్చాత్యాధునికులలెవ్వరును పరమాణు సిద్ధాంతము సక్రమముగ నిరూపింపబడలేదని రాధాకృష్ణపండితుడే వచించియున్నాడు. అందుచే సమగ్రమయినను కాకున్నను, పరమాణుసిద్ధాంతమును బ్రపంచమునకు దొలి ప్రసాదించిన మహాప్రభుడు కణాదుడేయనుట నిస్సందేహము. ఆమహాత్ముని యొక్క దృక్పథము కేవలము అలౌకికము కాదనియు పాశ్చాత్యసృష్టి విచారణమే యతని ముఖ్య తాత్పర్యమనియు పూర్వమే వచించియుంటిమి. కాన లౌకిక అలౌకికములకు, పాశ్చాత్యాధ్యాత్మములకు, భౌతికవిజ్ఞాన అధ్యాత్మములకు నాపాశ్చాత్యమహర్షి పుంగవుడు సమన్వయముగావించియుండెననియు ననవచ్చును. కాన Science without religion is lame, religion without science is blind 61. విజ్ఞానములేని అధ్యాత్మవిద్య కుంటిపోవును. అధ్యాత్మములేని విజ్ఞానము అంధము అను Einstein ఐన్‌స్టీన్ వాక్యరహస్యము నానాడె కణాదుడు గ్రహించియుండును.

గురుత్వము

మరియు బాహ్యసంగికముగ నీశ్వరస్వరూపుడగు కణాదయోగీశ్వరునిచే నిరూపింపబడియున్న Gravity అను గురుత్వసిద్ధాం

60. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 202
61. Einstein; Prabuddha Bharata Sep 1952

తముగూడ అసమానము, అపూర్వము. సర్వవిజ్ఞలోకమునకు ఆదర్శకము. 'గురుత్వపరిమాణ్ణి సంయోగానాత్ శ్లేషణం' (1 1.29) 'సంయోగాభావే గురుత్వాత్ పతనం' (5.1.7) 'సంస్కారాభావే గురుత్వాత్ పతనం' (5.1.18) 'అపాం సంయోగాభావే గురుత్వాత్ పతనం' (5 2.3) మొదలగు సూత్రముులలో గురుత్వము వివరించబడియున్నది. అందు మొదటి సూత్రమునకు ఉపస్కారకారుడు 'అతి గురుత్వస్య హస్త లోష్టాదిపర్తినో నిమిత్తకారణత్వం' (1.1.2) గురుత్వము హస్తాదికమునగలిగి ఊర్ధ్వశ్లేషణ కార్యమునకు నిమిత్తకారణ మగు చున్నదని వివరించియున్నాడు. అట్లే 'ప్రతిబంధకాభావే గురుత్వా దసమవాయికారణాత్ పతనం అథ సంయోగ ఫలికాకిమూ జాయతే' (5.1 7. ఉపస్కార) ప్రతిబంధకాభావ మున అసమవాయికారణమగు గురుత్వమువలన పతనమును, అంత సంయోగరూపఫల మేర్పడుచున్నదని శంకరాచార్యుడు వ్రాసెను. అనగా గురుత్వము అసమవాయికారణముగ నుండును. ఈ విషయమునే వివరించుచు 'ఫలాదా' (5.1.7) పదుచున్న ఫలాదికమునే వ్యాఖ్యాత ఉదాహరణముగ గైకొనెను. ఈ విషయమునే పరిస్ఫుటించుచు 'గురుత్వం పృథివీజల వృత్తిః' (30) అని తర్కసంగ్రహము స్పష్టపరచెను. ఆ గురుత్వమను శక్తి పృథ్వ్యాజలాశ్రయంలో నుండినను యింద్రియగోచరము కాదనుట 'సామగ్ర్యభావా న్న గురుత్వాదేః పరిత్యక్షం' (4 1.10) పరిత్యక్షగోచరమగుటకు సామగ్ర్యము లేకుండుటచే గురుత్వము అగోచరమని వాక్యము, ఆ గురుత్వము స్పర్శన పరిత్యక్షముగా సర్వభాష్యకార్యు డుదాహరించెనని వృత్తికారుడు

వినుటంచెను. కారికావళీకారుడును 'అతీంద్రియం గురుత్వం స్యాత్ పృథ్వ్యాద్యవ్యయే సతి' (153) గురుత్వమతీంద్రియమైనను పృథ్వీజలముల గలసియు 'తదేవాసమవాయిస్యాత్ సతినాశ్యే సతి కర్మణి' (153) అది అసమవాయికారణముగనుండి సతిసకిర్యముగ గలుగజేయుచున్నట్లు వ్రాసియున్నాడు. గురుత్వముయొక్క యునికి ఎట్లు తెలియబడుచున్నదన 'సంయోగజన్యశక్తియాదిత్యానుమానేన గురుత్వసిద్ధిరితి భావః' (154) సంయోగజన్యమునుబట్టి గురుత్వమున్నట్లు సిద్ధమని ముక్తావళి వివరించెను. అందుచే గురుత్వము స్థలాదులంచును పృథ్వియందు నున్నదని తాత్పర్యమగుటచే నాధునిక Gravity అను ఆకర్షణశక్తికి చాలవరకు సన్నిహితమని విశదమగుచున్నది. కావున Gravitation was known by the Indians thousands of years before Newton was born 62. న్యూటను జనించుటకు వేలసంవత్సరముల పూర్వమే భూమియొక్క ఆకర్షణశక్తి భారతీయులకు గ్రాహ్యమని వివేకానందులు నచించియున్నారు.

ఏ విధాన భౌతిక విజ్ఞానతత్త్వముల సమన్వయపరచి, సర్వజిజ్ఞాసువులకు సుసూక్ష్మ గవేషణావిధానమును బ్రసాదించి, ముముక్షుకోటికి దివ్యోపాయము గటాక్షించియున్న శ్రీ కణాద మునీందులు కడుంగడు స్తవనీయులు. చిరస్మరణీయులు. అమ్మహాత్ములకి సర్వవిజ్ఞలోకమును సదా కృతజ్ఞులై యుండక తప్పదుగదా !

62 Sawmi Vivekananda : The Complete Works Vol 2 20

నామవిశిష్టత

పూర్వము వచింపబడిన తెరంగున వైశేషికము ఉలూకమహర్షియొక్క- పుత్రుడగు కణాదునిచే నిర్మింపబడుట నలన దీని కౌలూక్యదర్శనమనియు, కణాద ప్రతిపాదితము గాన గాణాద సూత్రమనియు, పదార్థశోధనాశాస్త్రమగుటచే పదార్థ నిరూపణ తంత్రమనియు దశాధ్యాయములు గలిగి యుండుట చే దశాధ్యాయినీ తంత్రమనియు, పటువిశ్వముల న్యసహారింపబడుచున్నది. అంతియుగాక ద్రవ్యాది సమవాయపర్యంత షట్పదార్థ విజ్ఞానమును విశదీకరించుటచేత షట్పదార్థియనియు, అభ్యాసముతోగూడ సప్తపదార్థియనియు బ్రఖ్యాతము. మరియు The Vaiseshika system takes its name from Visesha or particularity 63. విశేషయను నామముమీద నాధారపడి యిది వైశేషిక మనబడియున్న దనియు By means of విశేష or particularity we are able to perceive things as different from one another 64. విశేషజ్ఞానమువలన వస్తువుల బరస్పరవ్యత్యాసముద్వారా వస్తువును గ్రహించెదమనియు, ఆ విధానము నాశ్రయించినదగుటచే నిది వైశేషికమనబడినదని రాధాకృష్ణపండితుని వివరణము. It received its name from the category of విశేష particularity on which great stress is laid in its theory of atoms 65. షట్పదార్థములగల విశేష ననుసరించియే దానికి యీ నామము గలిగెను. దాని బ్రామాణికవాదమున నది

63. Prof. S Radhakrishnan: Indian Philosophy Vol 2 176
64. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 180
65. Dr. A. A. Macdonell: A History of Sanskrit Literature 385

వ్యక్తమని A. A. Macdonell మాక్డొనెల్ కూడ వ్రాసి యున్నాడు. అట్లుగాక ఇది తక్కిన దర్శనములకు కెల బ్రధాన ముగ న్యాయదర్శనముకంకు విశిష్టముగ సధిక యుక్తియుక్త ముగ నుండుటచే వైశేషికమని పేరొందెనని గొందరందురు.

మరియు తన గ్రంథాంతమున 'సంయుక్త సమవాయా దగ్నేర్వైశేషికం' (10.2.7) అనుచోట 'వైశేషికం' అను పదము నుపయోగించి తదర్థముగా అగ్ని వ్యవహారార్థ మనుశోభ నయే యీ గ్రంథ తాత్పర్యమని సూచించుము ఆ విశిష్టనామ ముసే తన శాస్త్రమున కలంకరింపవలయునని ఆ పరను డయోగించు సంకల్పించియుండెనేమో అనియుగూడ దోచె డిని. అట్టి సార్థక సంకల్పముచే నీ శాస్త్రరాజము సార్థక నామము ధరించి, భారతీయుత్త్వ విజ్ఞానసౌధమునకు బునాది వేసినదని నమ్మదగియున్నది.

వైశేషిక సూత్రములు

పఠనగ్రంథము – ప్రథమాహ్నికపాఠము

1 అథాతో ధర్మం వ్యాఖ్యాస్యామః
2 యతోఽభ్యుదయ నిఃశ్రేయససిద్ధిః స ధర్మః
3 తద్వచనాదామ్నాయస్య ప్రామాణ్యం
4 ధర్మవిశేషప్రసూతాత్ద్రవ్యగుణకర్మ సామాన్యవిశేష సమవాయానాం పదార్థానాం సాధర్మ్యవైధర్మ్యాభ్యాం తత్త్వజ్ఞానా న్నిఃశ్రేయసం
5 పృథివ్యాపస్తేజో వాయురాకాశం కాలో దిగాత్మా మన ఇతి ద్రవ్యాణి
6 రూపరసగంధస్పర్శాః సంఖ్యాః పరిమాణాని పృథక్త్వం సంయోగవిభాగౌ పరత్వాపరత్వే బుద్ధయః సుఖదుఃఖే ఇచ్ఛాద్వేషౌ ప్రయత్నాశ్చ గుణాః
7 ఉత్క్షేపణ మవక్షేపణ మాకుంచనం ప్రసారణం గమన మితి కర్మాణి
8 సదనిత్యం ద్రవ్యవత్ కార్యం కారణం సామాన్యవిశేషవదితి ద్రవ్యగుణకర్మణా మవిశేషః
9 ద్రవ్యగుణయోః సజాతీయారంభకత్వం సాధర్మ్యం
10 ద్రవ్యాణి ద్రవ్యాంతరమారభంతే గుణాశ్చ గుణాంతరం
11 కర్మ కర్మసాధ్యం న విద్యతే
12 న ద్రవ్యం కార్యం కారణం వ వైధతి
13 ఉభయథా గుణాః

14 కార్యవిరోధి కర్మ
15 క్రియాగుణవత్ సమవాయికారణమితి దివ్యలక్షణం
16 ద్రవ్యాశ్రయిగుణవాన్ సంయోగవిభాగే ష్వకారణమనపేక్ష ఇతి గుణలక్షణం
17 ఏకదివ్యమగుణం సంయోగవిభాగే ష్వకారణమనపేక్ష కారణమితి కర్మలక్షణం
18 దివ్యగుణ కర్మణాం దివ్యం కారణం సామాన్యం
19 తథా గుణాః
20 సంయోగ విభాగవేగానాం కర్మ సమాసం
21 న దివ్యాణాం కర్మ
22 వ్యతిరేకాత్
23 దివ్యాణాం దివ్యం కార్యం సామాన్యం
24 గుణవైధర్మ్యా న్నకర్మణాం కర్మ
25 ద్విత్వపృథక్త్వసంఖ్యాః పృథక్త్వ సంయోగవిభాగాశ్చ
26 అసమవాయాత్ సామాన్యకార్యం కర్మ న విద్యతే
27 సంయోగానాం దివ్యం
28 రూపాణాం రూపం
29 గురుత్వపక్వయత్న సంయోగానా ముత్క్షేపణం
30 సంయోగ విభాగాశ్చ కర్మణాం
31 కారణసామాన్యే దివ్యకర్మణాం కర్మాకారణముక్తం

ప్రథమగ్రంథము – ద్వితీయాహ్నికపాఠము

1 కారణాభావాత్ కార్యాభావః
2 న తు కార్యాభావాత్ కారణాభావః

3 సామాన్య విశేష ప్రతి ముఖ్యపేక్షం
4 ఛాయోనుప్రత్యేక సేయత్వాత్ సామాన్యమేన
5 దవ్యత్వం గుణత్వం కర్మత్వం చ సామాన్యాని విశేషాశ్చ
6 అన్యత్రాంత్యేభ్యో విశేషేభ్యః
7 సదితి యతో దవ్యగుణకర్మసు సా సత్తా
8 దవ్యగుణకర్మభ్యో ఽర్థాంతరం సత్తా
9 గుణకర్మసు చ భావాన్న కర్మ న గుణః
10 సామాన్యవిశేషాభావేన చ
11 అనేకదవ్యవత్వేన దవ్యత్వముక్తం
12 సామాన్యవిశేషాభావేన చ
13 తథా గుణేషు భావాద్గుణత్వముక్తం
14 సామాన్యవిశేషాభావేన చ
15 కర్మసు భావాత్ కర్మత్వముక్తం
16 సామాన్యవిశేషాభావేన చ
17 సదితి లింగాచ్చ విశేషాద్విశేష లింగాభావాచ్చైకో భావః

ద్వితీయగ్రంథము — ప్రథమాహ్నికపాదము.

1 రూపరసగంధస్పర్శవతీ పృథివీ
2 రూపరసస్పర్శవత్వ ఆపో దవాః స్నిగ్ధాః
3 తేజో రూపస్పర్శవత్
4 స్పర్శవాన్ వాయుః
5 త ఆకాశే న విద్యంతే
6 సద్విశిష్టయుయుక్తాచ్చిష్టానామస్మి సంయోగాద్దవిత్వమద్భిః
సామాన్యం

7 త్రిపుసీసలోహరజతసువర్ణానామగ్నిసంయోగాద్ద్రవత్వ
మద్భిః సామాన్యం
8 విషాణీ కకుద్భాన్ పార్శ్వతబాలధిసాస్నావాన్ ఇతి గోత్వే
దృష్టం లింగం
9 స్పర్శశ్చ వాయోః
10 న చ దృష్టానాం స్పర్శ ఇత్యదృష్టలింగో వాయుః
11 అనిత్యవత్వేన ద్రవ్యం
12 క్రియావత్వాద్గుణవత్వాచ్చ
13 అనిత్యవత్వేన నిత్యత్వముక్తం
14 వాయోర్వాయుసమూర్ధ్వగమనం నానాత్వలింగం
15 వాయుసన్నికర్షే ప్రత్యక్షాభావాదదృష్టం లింగం న విద్యతే
16 సామాన్యతో దృష్టాచ్చావిశేషః
17 తస్మాదాగమికం
18 సంజ్ఞాకర్మ త్వస్మద్విశిష్టానాం లింగం
19 ప్రత్యక్షప్రవృత్తత్వాత్ సంజ్ఞాకర్మణః
20 నిష్క్రమణం ప్రవేశనమిత్యాకాశస్య లింగం
21 తదలింగ మేకద్రవ్యత్వాత్ కర్మణః
22 కారణాంతరానుపలబ్ధైధర్మ్యాచ్చ
23 సంయోగాదభావః కర్మణః
24 కారణగుణపూర్వకాః కార్యగుణాో దృష్టాః
25 కార్యాంతరా ప్రాదుర్భావాచ్చ శబ్దః స్పర్శవతా మగుణాః
26 పరత్వా సమవాయాత్ ప్రత్యక్షత్వాచ్చ నాత్మగుణాో న
మనోగుణాః

27 పరిశేషాల్లింగ మాకాశస్య
28 ద్రవ్యత్వనిత్యత్వే వాయునా వ్యాఖ్యాతే
29 తత్త్వం భావేన
30 శబ్దలింగావిశేషాద్విశేషలింగాభావాచ్చ
31 తదనువిధానాదేకపృథక్త్వంచేతి

ద్వితీయగ్రంథము - ద్వితీయాహ్నికపాఠము

1 పుష్పవస్త్రయోశ్చ సతి సన్నికర్షే గుణాంతరాపాదిరర్థాంతరం వస్తే్వ గంధాభావలింగం
2 వ్యవస్థితః పృథివ్యాం గంధః
3 ఏతేనోష్ణతా వ్యాఖ్యాతా
4 తేజస ఉష్ణతా
5 అప్సు శీతతా
6 అపరస్మిన్నపరం యుగపత్ చిరం క్షిప్రమితికాలలింగాని
7 ద్రవ్యత్వనిత్యత్వే వాయునా వ్యాఖ్యాతే
8 తత్త్వం భావేన
9 నిత్యేష్వభావాదనిత్యేషు భావాత్ కారణే కాలాఖ్యేతి
10 ఇత ఇదమితి యత స్తద్దిశ్యం లింగం
11 ద్రవ్యత్వనిత్యత్వే వాయునా వ్యాఖ్యాతే
12 తత్త్వం భావేన
13 కార్యవిశేషేణ నానాత్వం
14 ఆదిత్యసంయోగాదృతపూర్వాద్భవిష్యతో భూతాచ్చపాచీ
15 తథా దక్షిణా ప్రతీచీ ఉదీచీ చ

16 ఏతేన దిగంతరాలాని వాఖ్యాతాని
17 సామాన్యప్రత్యక్షాద్విశేషాప్రత్యక్షాద్విశేష స్మృతేశ్చ సంశయః
18 దృష్టం చ దృష్టవత్
19 యథా దృష్టమయథాదృష్టత్వాచ్చ
20 విద్యావిద్యాతశ్చ సంశయః
21 శోత్రిగ్రహణో యోఽర్థః స శబ్దః
22 తుల్యజాతీయేష్వర్థాంతరభూతేషు విశేషస్య ఉభయథా దృష్టత్వాత్
23 ఏకదిశ్యత్వా న్నద్రవ్యం
24 నాపి కర్మాచాక్షుషత్వాత్
25 గుణస్య సతో ఽసన్నర్థైః కర్మభిః సాధర్మ్యం
25 సతో లింగాభావాత్
27 నిత్యైనైధర్మ్యత్
28 అనిత్యశ్చాయం కారణతః
29 న చాసిద్ధం వికారాత్
30 అభివ్యక్తౌ దోషాత్
31 సంయోగాద్విభాగాచ్చ శబ్దాచ్చ శబ్దనిష్పత్తిః
32 లింగాచ్చానిత్యైః శబ్దైః
33 ద్వయోస్తు పరివృత్తోర్వరభావాత్
34 పరిశమాశబ్దాత్
35 సంప్రతిపత్తిభావాచ్చ
36 సందిగ్ధా సతి బహుత్వే
37 సంఖ్యాభావః సామాన్యతః

తృతీయగ్రంథము – ప్రథమాహ్నికపాఠము.

1 పరిసిద్ధా ఇంద్రియార్థాః
2 ఇంద్రియార్థపరిసిద్ధిరింద్రియార్థేభ్యోఽర్థాంతరస్య హేతుః
3 సోఽనవదేశః
4 కారణాజ్ఞానాత్
5 కార్యేషు జ్ఞానాత్
6 అజ్ఞానాచ్చ
7 అన్యదేవ హేతురిత్యపదేశః
8 అర్థాంతరం హ్యర్థాంతరస్యాఽనపదేశః
9 సంయోగిసమవాయ్యేకార్థసమవాయివిరోధి చ
10 కార్యే కార్యాంతరస్య
11 వికోధ్యభూతం భూతస్య
12 భూతమభూతస్య
13 భూతో భూతస్య
14 పరిసిద్ధిపూర్వకత్వా దపదేశస్య
15 అపరిసిద్ధోఽనపదేశో ఽసన్ సందిగ్ధశ్చానపదేశః
16 యస్మాద్విషాణీ తస్మాదశ్వః
17 యస్మాద్విషాణీ తస్మాద్గౌరితి చానైకాంతికస్యోదాహరణం
18 ఆత్మేంద్రియార్థసన్నికర్షాద్యనిష్పద్యతే తదస్యత్
19 పరివృత్తివినివృత్తిశ్చ ప్రత్యగాత్మని దృష్టే పరత్ర లింగం

తృతీయగ్రంథము – ద్వితీయాహ్నికపాఠము.

1 ఆత్మేంద్రియార్థసన్నికర్షే జ్ఞానస్య భావోఽభావశ్చ మనసో లింగం

2 తస్య ద్రవ్యత్వనిత్యత్వే వాయునా వ్యాఖ్యాతే
3 పరియత్నాదూర్ధ్వగమనాత్ జ్ఞానాదూర్ధ్వగమనాద్వాప్యప్రత్యక్షం
4 ప్రాణాపాననిమేషోన్మేషజీవన మనోగతీంద్రియాంతరవికారాః
సుఖదుఃఖేచ్ఛాద్వేషప్రయత్నాశ్చ చాత్మనో లింగాని
5 తస్య దర్శనత్వనిత్యత్వే వాయునా వ్యాఖ్యాతే
6 యజ్ఞదత్త ఇతి సన్నికర్షే పరిత్యక్తాభావాద్దృష్టలింగం న విద్యతే
7 సామాన్యతో దృష్టాచ్చావిశేషః
8 తస్మాదాగమికః
9 అహమితి శబ్దస్య వ్యతిరేకాన్నాగమికం
10 యది దృష్టమన్యదృష్టమహం దేవదత్తోఽహం యజ్ఞదత్త ఇతి
11 దృష్ట ఆత్మని లింగే ఏక ఏవ దృఢత్వాత్ ప్రత్యక్షవత్ పరిత్యయః
12 దేవదత్తో గచ్ఛతి యజ్ఞదత్తో గచ్ఛతీత్యుపచారాచ్ఛరీరే పరిత్యయః
13 సందిగ్ధస్తూపచారః
14 అహమితి పరిత్యగాత్మనిభావాత్ పరత్రాభావాదర్థాంతర ప్రత్యక్షః
15 దేవదత్తో గచ్ఛతీత్యుపచారాదభిమానాత్తావచ్ఛరీర ప్రత్యక్షోఽహంకారః
16 సందిగ్ధస్తూపచారః
17 న తు శరీరవిశేషాన్యస్యేదత్త విష్ణుమిత్రయోర్జ్ఞానం విషయః

18 అహమితి ముఖ్యయోగ్యాభ్యాం శబ్దవద్వ్యతిరేకావ్యవిచారాద్విశేషసిద్ధేర్నాగమిః

19 సుఖదుఃఖజ్ఞాన నిష్పత్త్యవిశేషా దైకాత్మ్యం

20 వ్యవస్థాతో నానా

21 శాస్త్ర సామర్థ్యాచ్చ

చతుర్థగ్రంథము—పరిభమాహ్నిక పాఠము

1 సదకారణవనిత్యం

2 తస్య కార్యం లింగం

3 కారణభావాత్ కార్యభావః

4 అనిత్య ఇతి విశేషతః పరితిషేధభావః

5 అవిద్యా

6 మహత్యనేక దర్వ్యవత్వాత్ రూపాచోపలబ్ధిః

7 సత్యపి దర్వ్యత్వే మహత్వే రూపసంస్కారాభావాద్వాయోరనుపలబ్ధిః

8 అనేక దర్వ్యసమవాయాత్ రూపవిశేషాచ్చ రూపోపలబ్ధిః

9 తేన రసగంధస్పర్శేషు జ్ఞానం వ్యాఖ్యాతం

10 తస్యాభావా దవ్యభిచారః

11 సంఖ్యాః పరిమాణాని పృథక్త్వం సంయోగవియోగౌ పరత్వా పరత్వే కర్మ చ రూపిదర్వ్యసమవాయాత్ చాక్షుషాణి

12 అరూపిష్వచక్షుషాణి

13 ఏతేన గుణత్వే భావే చ సర్వేంద్రియం వ్యాఖ్యాతం

చతుర్థగ్రంథము – ద్వితీయాహ్నిక పాఠము

1 తత్ పునః పృథివ్యాది కార్యద్రవ్యం త్రివిధం శరీరేంద్రియ విషయసంజ్ఞం
2 ప్రత్యక్షా ప్రత్యక్షాణాం సంయోగస్యాప్రత్యక్షత్వాత్ పంచాత్మకం న విద్యతే
3 గుణాంతర ప్రాదుర్భావాచ్చ న ఆత్మకం
4 అణుసంయోగ స్త్వప్రతిషిద్ధః
5 తత్ శరీరం ద్వివిధం యోనిజమయోనిజం చ
6 అనియత దిగ్దేశపూర్వకత్వాత్
7 ధర్మవిశేషాచ్చ
8 సమాఖ్యాభావాచ్చ
9 సంజ్ఞాయా అనాదిత్వాత్
10 సంత్యయోనిజాః
11 వేదలింగాచ్చ

పంచమ గ్రంథము – ప్రథమాహ్నిక పాఠము

1 ఆత్మసంయోగ ప్రయత్నాభ్యాం హస్తే కర్మ
2 తథా హస్తసంయోగాచ్చ ముసలే కర్మ
3 అభిఘాతాజే ముసలాదౌ కర్మణి వ్యతిరేకాదకారణం హస్త సంయోగః
4 తథాత్మసంయోగో హస్తకర్మణి
5 అభిఘాతాన్ముసలసంయోగాత్ హస్తే కర్మ
6 ఆత్మకర్మ హస్తసంయోగాచ్చ

7 సంయోగాభావే గురుత్వాత్ పతనం
8 నోదనవిశేషాభావాన్నోర్ధ్వం న తిర్యగ్గమనం
9 పరిమాణ్వన్నవిశేషాన్నోదనవిశేషః
10 నోదనవిశేషాచ్చాదనస్య విశేషః
11 హస్తకర్మణా దానకర్మ వ్యాఖ్యాతం
12 తథా దణ్డస్య విస్ఫోటనే
13 పరిమాణాభావే పరిస్పన్దస్య చలనం
14 త్రసానే కర్మ వాయుసంయోగాత్
15 మణిగమనం సూచ్యభిసర్పణమ దృష్టకారణం
16 ఇషావయుగపత్ సంయోగవిశేషాః కర్మాన్యత్వే హేతుః
17 నోదనాదాద్యమిషోః కర్మ తత్కర్మకారితాచ్చ సంస్కార దుత్తరం తథోత్తరముత్తరం చ
18 సంస్కారాభావే గురుత్వాత్ పతనం

పంచమగ్రంథము – ద్వితీయాహ్నిక పాఠము

1 నోదనాపీడాత్ సంయుక్తసంయోగాచ్చ పృథివ్యాం కర్మ
2 తద్విశేషాణాదృష్టకారితం
3 అపాం సంయోగాభావే గురుత్వాత్ పతనం
4 ద్రవత్వాత్ స్యందనం
5 నాడ్యాం వాయుసంయోగాదారోహణం
6 నోదనాపీడనాత్ సంయుక్తసంయోగాచ్చ
7 వృక్షాభిసర్పణమిత్యదృష్టకారితం
8 అపాం సంఘాతో విలయనం చ తేజః సంయోగాత్

9 తత్ర నిస్పూర్జ ఘుస్లింగం
10 నైదిగం చ
11 అపాం సంయోగాద్విభాగాచ్చ స్తనయిత్నోశ్చ
12 పృథివీకర్మణా తేజకర్మ వాయుకర్మ చ వ్యాఖ్యాతం
13 అగ్నేరూర్ధ్వజ్వలనం వాయోస్తిర్యక్ పవన మణూనాం మన సశ్చాద్యకర్మాదృష్టకారితం
14 హస్తకర్మణా మనసశ్చ కర్మ వ్యాఖ్యాతం
15 ఆత్మేంద్రియమనోఽర్థసన్నికర్షాత్ సుఖదుఃఖం
16 తదనారంభ ఆత్మస్థే మనసి శరీరస్య దుఃఖభావ సంయోగ్గ
17 అపసర్పణముపసర్పణ మశితపీత సంయోగాశ్చ కార్యాంతర సంయోగాశ్చేత్యదృష్టకారితాని
18 తదభావే సంయోగాభావోఽప్రాదుర్భావశ్చ మోక్షః
19 దివ్యగుణకర్మ నిష్పత్తివైధర్మ్యాదభావస్తమః
20 తేజసో దివ్యాంతరేణావరణాచ్చ
21 దిక్కాలావాకాశం చ క్రియావద్వైధర్మ్యా న్నిష్క్రియాణి
22 ఏతేన కర్మాణి గుణాశ్చ వ్యాఖ్యాతాః
23 నిష్క్రియాణాం సమవాయః కర్మభ్యో నిషిద్ధః
24 కారణం త్వసమవాయినో గుణాః
25 గుణైర్దిగ్ వ్యాఖ్యాతా
26 కారణేన కాలః

సప్తగ్రంథము—ప్రథమాహ్నిక పాఠము.

1 బుద్ధిపూర్వా వాక్యకృతిర్వేద
2 భాగిహ్నణే సంజ్ఞాకర్మ సిద్ధి లింగం

3 బుద్ధిపూర్వో దదాతిః
4 తథా ప్రతిగ్రహః
5 ఆత్మాంతరగుణానామాత్మాంతరేఽకారణత్వాత్
6 తద్దుష్టభోజనే న విద్యతే
7 దుష్టం హింసాయాం
8 తస్య సమభివ్యాహారతో దోషః
9 తదదుష్టే న విద్యతే
10 పునర్విశిష్టే ప్రవృత్తిః
11 సమే హీనే వా ప్రవృత్తిః
12 ఏతేన హీనసమవిశిష్టధార్మికేభ్యః పరస్వాదానం వ్యాఖ్యాతం
13 తథా విరుద్ధానాం త్యాగః
14 హీనే పరే త్యాగః
15 సమే ఆత్మత్యాగః పరత్యాగో వా
16 విశిష్టే ఆత్మత్యాగ ఇతి

షష్ఠగ్రంథము – ద్వితీయాహ్నిక పాఠము.

1 దృష్టాదృష్టప్రయోజనానాం దృష్టాభావే ప్రయోజన మభ్యుదయాయ
2 అభిషేచనోపవాస బ్రహ్మచర్యగురుకులవాస వానప్రస్థ యజ్ఞ దాన ప్రోక్షణాదిక్ నక్షత్రమంత్రకాలనియమాశ్చాదృష్టాయ
3 చాతుర్ఆశ్రమ్యముపధా అనుపధాశ్చ
4 భావదోష ఉపధాఽదోషోఽనుపధా
5 యదిష్టమపరసగంధస్పర్శం ప్రోక్షిత మభ్యుక్షితం చ తచ్ఛుచి

6 అశుచీతి శుచిపతిషేధః
7 అర్థాంతరం చ
8 అచ్యుతస్య శుచిభోజనాదభ్యుదయో న విద్యతే నియమా
భావాత్ విద్యతే వాఽధాంతిరాత్వాద్యమస్య
9 అసతి చాభావాత్
10 సుఖాదాగ్రహ
11 తన్మయత్వాచ్చ
12 అదృష్టాచ్చ
13 జాతివిశేషాచ్చ
14 ఇచ్ఛాద్వేషపూర్వికా ధర్మాధర్మప్రవృత్తిః
15 తత్సంయోగో విభాగః
16 ఆత్మగుణకర్మసు మోక్షో వ్యాఖ్యాతః

సప్తమగ్రంథము – పరిభాషాహ్నిక పాఠము

1 ఉక్తా గుణాః
2 పృథివ్యాది రూపరసగంధస్పర్శా దివ్యానిత్యత్వా దనిత్య
త్వాశ్చ
3 ఏతేన నిత్యేషు నిత్యత్వముక్తం
4 అప్సు తేజసి వాయౌ చ నిత్యా దివ్యనిత్యత్వాత్
5 అనిత్యేష్వనిత్యా దివ్యానిత్యత్వాత్
6 కారణగుణపూర్వికాః పృథివ్యాం పాకజాః
7 ఏకద్రవ్యత్వాత్
8 అప్యాగ్నేయకోచ్చాబ్దిగమనలబ్ధే నిత్యే వ్యాఖ్యాతే

9 కారణబహుత్వాచ్చ
10 అతో విపరీతమణు
11 అణు మహదితి తస్మిన్ విశేషభావాత్ విశేషాభావాచ్చ
12 ఏకకాలత్వాత్
13 దృష్టాంతాచ్చ
14 అణుత్వమహత్వయోరణుత్వమహత్వాభావః కర్మగుణైర్వ్యాఖ్యాతః
15 కర్మభిః కర్మాణి గుణైశ్చ గుణా వ్యాఖ్యాతాః
16 అణుత్వమహత్వాభ్యం కర్మగుణాశ్చ వ్యాఖ్యాతాః
17 ఏతేన దీర్ఘత్వహ్రస్వత్వే వ్యాఖ్యాతే
18 అనిత్యేఽనిత్యం
19 నిత్యే నిత్యం
20 నిత్యం పరిమండలం
21 అవిద్యా చ విద్యాలింగం
22 విభవా న్మహానాకాశ స్తథాచాత్మా
23 తదభావాదణు మనః
24 గుణైర్గిగ్ వ్యాఖ్యాతా
25 కారణే కాలః

సప్తమగ్రంథము – ద్వితీయూహ్నిక పాఠము

1 రూపరసగంధస్పర్శ న్యతిరేకార్థంతరమేకత్వం
2 తథా పృథక్త్వం
3 ఏకత్వైక పృథక్త్వయోరేకత్వైక పృథక్త్వాభావోఽణుత్వ మహత్వాభ్యాం వ్యాఖ్యాతః

4 నిఃసంఖ్యత్వాత్ కర్మగుణానాం సర్వైకత్వం న విద్యతే
5 భాంతం తత్
6 ఏకత్వాభావాచ్చ శక్తిస్తు న విద్యతే
7 కార్యకారణయోరేకత్వైకపృథక్త్వాభావాదేకత్వైకపృథక్త్వం న విద్యతే
8 ఏతదనిత్యమోర్వ్యాఖ్యాతం
9 అంతరకర్మజ ఉభయకర్మజః సంయోగజశ్చ సంయోగః
10 ఏతేన విభాగో వ్యాఖ్యాతః
11 సంయోగవిభాగయోః సంయోగవిభాగాభావోఽణుత్వమహత్వాభ్యాం వ్యాఖ్యాతః
12 కర్మభిః కర్మాణి గుణైర్గుణా అణుత్వమహత్వాభ్యామితి
13 యుతసిద్ధ్యభావాత్ కారకారణయోః సంయోగవిభాగా న విద్యతే[1]
14 గుణత్వాత్
15 గుణోఽపి విభావ్యతే
16 నిష్క్రియత్వాత్
17 అసతినాస్తీతి చ ప్రయోగాత్
18 శబ్దార్థావసంబంధౌ
19 సంయోగినో దండాత్ సమవాయినో విశేషాచ్చ
20 సామయికః శబ్దాదర్థ ప్రత్యయః
21 ఏకదిక్కాభ్యామేక కాలాభ్యాం సన్నికృష్టవిప్రకృష్టాభ్యాం పరమపరం చ
22 కారణపరత్వాత్ కారణాపరత్వాచ్చ

23 పరత్వాపరత్వయోః పరత్వాపరత్వాభ్యాం ఒణుత్వమహత్వాభ్యాం వ్యాఖ్యాతః

24 కర్మభిః కర్మాణి

25 గుణైర్గుణాః

26 ఇహేదమితి యతః కార్యకారణయోః స సమవాయః

27 ద్రవ్యత్వగుణత్వప్రతిషేధో భావేన వ్యాఖ్యాతః

28 తత్త్వం భావేన

అష్టమగ్రంథము – ప్రథమాహ్నికపాఠము.

1 ద్రవ్యేషు జ్ఞానం వ్యాఖ్యాతం

2 తతాత్మా మనశ్చేత్యేషు

3 జ్ఞాననిర్దేశే జ్ఞాననిష్పత్తినిమిత్తకృత్కృతః

4 గుణకర్మసు సన్నికృష్టేషు జ్ఞాననిష్పత్తేర్ద్రవ్యం కారణం

5 సామాన్యవిశేషేషు సామాన్యవిశేషాభావాత్తత ఏవ జ్ఞానం

6 సామాన్యవిశేషాపేక్షం ద్రవ్యగుణకర్మసు

7 ద్రవ్యే ద్రవ్యగుణకర్మాపేక్షం

8 గుణకర్మసు గుణకర్మాభావాద్గుణకర్మాపేక్షం న విద్యతే

9 సమవాయినశ్చైత్యాచ్చైత్యబుద్ధేశ్చ శ్వేతే బుద్ధ్యస్తే ఏతే కార్యకారణభూతే

10 ద్రవ్యేష్వనితరేతరకారణాః

11 కారణోపచారాత్తు కారణక్రమాచ్చ ఘటపటాదిబుద్ధీనాం క్రమో న హేతుఫలభావాత్

అష్టమగ్రంథము – ద్వితీయాహ్నిక పాఠము.

1 అచ్యుతేన త్వయాకృతం భోజయైనమితి బుభుక్ష్యవేక్షం
2 దృష్టేషు భావాదదృష్టేష్వభావాత్
3 అర్థ ఇతి ద్రవ్యగుణకర్మసు
4 ద్రవ్యేషు సంచాత్మకత్వం ప్రతిషిద్ధం
5 భూయస్త్వాన్గంధవత్వాచ్చ పృథివీ గంధజ్ఞానే ప్రకృతిః
6 తథాపస్తేజోవాయుశ్చ రసరూపస్పర్శ విశేషాత్

నవమగ్రంథము – పఞ్చమాహ్నికపాఠము.

1 క్రియాగుణవ్యపదేశభావాత్ పాగసత్
2 సదసత్
3 అసతః క్రియాగుణవ్యపదేశాభావాదర్థాంతరం
4 సచ్చాసత్
5 యాచ్చాస్యదసదత్తదసత్
6 అసదితి భూతప్రత్యక్షాభావాత్ భూతస్మృతేర్వినోధిప్రత్యక్షవత్
7 తథాఽభావే భావప్రత్యక్షత్వాచ్చ
8 ఏతేనాఘటోఽగౌరధర్మశ్చ వ్యాఖ్యాతః
9 అభూతం నాస్తీత్యనర్థాంతరం
10 నాస్తి ఘటో గేహే ఇతి సతో ఘటస్య గేహసంసర్గప్రతిషేధః
11 ఆత్మన్యాత్మమనసోః సంయోగవిశేషాదాత్మప్రత్యక్షం
12 తథా ద్రవ్యాంతరేషు ప్రత్యక్షం
13 అసమాహితాంతఃకరణా ఉపసంహృతసమాధయస్తేషాం చ

14 తత్సమవాయాత్ కర్మగుణేషు
15 ఆత్మసమవాయాదాత్మగుణేషు

నవమగ్రంథము – ద్వితీయాహ్నిక పాఠము.

1 అస్యేదం కార్యం కారణం సంయోగి విరోధి సమవాయి యేతి లైంగికం
2 అస్యేదం కార్యకారణసంబంధశ్చావయాద్భవతి
3 ఏతేన శాబ్దం వ్యాఖ్యాతం
4 హేతురపదేశో లింగం పరిమాణం కరణమిత్యనర్థాంతరం
5 అస్యేదం బుద్ధ్యపేక్షితత్వాత్
6 ఆత్మమనసోః సంయోగవిశేషాత్ సంస్కారాచ్చ స్మృతిః
7 తథా స్వప్నః
8 స్వాప్నాంతికం
9 ధర్మాచ్చ
10 ఇంద్రియదోషాత్ సంస్కారదోషాచ్చావిద్యా
11 తద్దుష్టజ్ఞానం
12 అదృష్టం విద్యా
13 ఆర్షం సిద్ధదర్శనం చ ధర్మేభ్యః

దశమగ్రంథము – పరిశమాహ్నిక పాఠము.

1 ఇష్టానిష్టకారణవిశేషాద్విరోధాచ్చ మిథః సుఖదుఃఖయోరర్థాంతరభావః

2 సంశయనిర్ణయాంతరభావాచ్చ జ్ఞానాంతరత్వే హేతుః
3 తయోర్నిష్పత్తిః ప్రత్యక్షలైంగికాభ్యాం
4 అభూదిత్యపి
5 సతి చ కార్యాదర్శనాత్
6 ఏకార్థసమవాయికారణాంతరేషు దృష్టత్వాత్
7 ఏకదేశే ఇత్యేకస్మిన్ శిరః పృష్ఠముదరం మర్మాణి తద్విశేషస్తద్విశేషేభ్యః

దశమగ్రంథము – ద్వితీయాహ్నిక పాఠము.

1 కారణమితి చేన్న కార్యసమవాయాత్
2 సంయోగాచ్చ
3 కారణే సమవాయాత్ కర్మాణి
4 తథా రూపే కారణైకార్థసమవాయాచ్చ
5 కారణసమవాయస్య సంయోగః పరస్య
6 కారణకారణసమవాయాచ్చ
7 సంయుక్తసమవాయాదగ్నేర్వైశేషికం
8 దృష్టానాం దృష్టప్రయోజనానాం దృష్టాభావే ప్రయోగోభ్యుదయాయ
9 తద్వచనా దామ్నాయస్య ప్రామాణ్యమితి

వైశేషిక సిద్ధాంత విచారము

ఇంతవరకు శ్రీకణాదప్రోక్తమగు వైశేషిక ప్రాశస్త్యమునుగూర్చి యిసుమంత వ్రాయబడియున్నది. ఇక నీ సిద్ధాంతమున ముఖ్యసమస్యలగు ఈశ్వర జీవ ప్రకృతుల విచార మెట్లు చేయబడియున్నదియు, సృష్టి యేవిధముగా నేర్పడి నదియు మొదలుగాగల విషయముల గ్రహింప యత్నించెదము గాక.

దివ్యసమీక్ష – దివ్యము

The Nyaya and Vaiseshika take up respectively the world within and the world without న్యాయ వైశేషికములు అంతర బాహ్యప్రపంచములగూర్చి ప్రసంగించు నన్నట్లు కాణాదసిద్ధాంతము, ఉపోద్ఘాతమున వివరింపబడినదెరం గున, దృగ్గోచరములగు స్థూలభూతములతో బ్రారంభించి, అమూర్తములగు కాలాదులను వాని వస్తుగుణకర్మాదులగూర్చి మీమాంసించియున్నది. 'దివ్యగుణకర్మ సామాన్యవిశేష సమవాయానాం పదార్థానాం సాధర్మ్యవైధర్మ్యాభ్యాం తత్త్వ జ్ఞానాన్నిఃశ్రేయసం' (వై. సూ. 1.1.4) పదార్థములయొక్క దివ్యాది షట్పదార్థముల సాధర్మ్యవైధర్మ్యములతో గ్రహించుట తత్త్వజ్ఞానమనియు, నా తత్త్వజ్ఞానమువలన 'నిఃశ్రేయసమాత్యం తికీ దుఃఖనివృత్తిః' (వై. సూ. ఉ. 1.1.2) అత్యంతదుఃఖనివృత్తి నాబడు నిఃశ్రేయససిద్ధియనియు వైశేషిక తాత్పర్య మగుటచే,

గణాదబుుమీందుడు నిఃశ్రేయసప్రాప్తి కుపాయముగు ధర్మ నిర్వచనము గావించి తద్గమ్యమగు తత్త్వజ్ఞానమును బ్రతిపా దించి, గ్రంథారంభమునందే తత్త్వజ్ఞాన సామగ్రియగు ద్రవ్యా దుల బ్రవేశపరచుట యెంతయు సముచితముగనున్నది. ప్రథమ మునందే 'పృథివ్యాపస్తేజో వాయురాకాశం కాలో దిగాత్మా మన ఇతి ద్రవ్యాణి' (వై. సూ. 1.1.5) ఇందియగోచరమగు సృష్టి కాధారభూతములగు దివ్యములు పై తొమ్మిదిమాత్రమే యనియు, వానికి 'క్రియాగుణవత్ సమవాయికారణమితి ద్రవ్య లక్షణం' (వై. సూ. 1.1.15) క్రియాగుణవిశిష్టమై సమవాయి కారణమైనది గాన దివ్యపద ముపయుక్తమని విచారణము ప్రారంభింపబడియున్నది. అందును 'తత్ పునఃపృథివ్యాదికార్య దివ్యం' (వై. సూ. 4 2.1) పృథివాద్యులను కార్యదివ్యములని సూచించినట్లు ఆ దివ్యములు కార్యకారణరూపమున ద్వివిధమ నియు అని'న ద్రవ్యం కార్యం కారణం చ వర్తతి'(వై.సూ.1.1.12) దివ్యము కార్యకారణములచే నశింపబడదనియు వాకుచ్చి, ఆదివ్యముల నాశ్రయించియున్న గుణ, కర్మ, సామాన్య,విశేష సమవాయవిచారమును బారంభించెను. కణాదప్రతిపాదిత దివ్యనవకముతో, సాంఖ్యులు కొందరు తమమును, సున్నమును మీమాంసకులు జేర్చిద్రవ్యములుగా నైకొనిరి. కణాదునిసృష్టికది అసమంజసముగా దోచియుండనోపు,కాన సతడు యీసూత్రాంత మున 'ఇతి' అనిమాత్రమే పదప్రయోగము గావించి సంశయ నివారణ మొనరించియుండినట్లు విదితము. ఈవిషయమునే తన ఉత్తరగ్రంథములో 'దివ్యగుణకర్మనిష్పత్తివైధర్మ్యాదభావ స్తమః' (వై. సూ. 5.2.19) ద్రవ్యగుణకర్మల గలుగు జేయుటలో

వైధర్మ్యముండుటచేత, అనగా అశక్తమైయుండుటచేత నీతమము, అభావరూపమే యగునని స్పష్టపరచియున్నాడు. మరియు దాని నైజమును దెల్పుచు, 'తేజసో దివ్యాంతరేణానరణాచ్చ' (వై. సూ. 5.2.20) మరొక పదార్థముచేత బ్రికాశము ఆవృత మగుటచేతనే తమ మేర్పడుచున్నది. కాన అది కేవలము అభావ రూపమనియు కాని అది దశమదివ్య మనిపించుకొనుట కధికా రము లేదనియు దీర్మానించియున్నాడు. ఇక సువర్ణమన్నచో 'అనిత్య ఇతి విశేషతః ప్రతిషేధభావః' (వై సూ. 4.1.4) ముఖ్యముగా ప్రతిషేధము, అనగా విరుద్ధభావము గలదియే అనిత్యమని నిర్వచించు సూత్రిమునుసరించి విసృత్తికారులగు జయనారాయణ తర్క-పంచాననులు వచించుచున్నట్లు 'తథా చాప యవీ న నిత్య ఇతి' (వై. సూ. వి. 4.1.4) అంత అవయవములు గలది నిత్యముకాదు అనుటచో అనయవియుయిన సువర్ణాదిక లోహ పదార్థములు నిత్యములగు దివ్యములుగా పరిగణింప బడజాల్లవు.

గుణము

వైవిధాన సూచింపబడియున్న తొమ్మిదిదివ్యములకు 'రూపరసగంధస్పర్శాః సంఖ్యాః పరిమాణాని పృథక్త్వం సంయోగవిభాగే పరత్వాపరత్వే బుద్ధయః సుఖదుఃఖే ఇచ్ఛా ద్వేష ప్రయత్నాశ్చ గుణాః' (వై. సూ. 1.1.6) మొదలగు గుణములును, సూచింపబడని గురుత్వద్రవత్వస్నేహసంస్కార ధర్మాధర్మశబ్దము (వై. సూ. ఉ. 1.1.6) సూడ 'చ'లో చేర్చి వచింపబడినవి. నైజమున 'ద్రవ్యాశ్రయగుణవాన్ సంయోగవిభాగేష్వకారణమనపేక్ష ఇతి గుణలక్షణం' (వై. సూ.

1.1.16) ద్రవ్యము నాశ్రయించి యుండుసదియు, గుణరహిత మైనదియు, సంయోగవిభాగములకు కారణముగాక, వానితో నెట్టి సంబంధము లేనిదియు గుణముగా నిర్వచింపబడియున్నది. ఈగుణములు కార్యకారణములలో రెంటిచేతను 'ఉభయథా గుణాః' (వై. సూ. 1.1.15) అనునట్లు నశించినవియైయుండును. అందును 'పృథివ్యాదిరూపరసగంధస్పర్శా ద్రవ్యానిత్యత్వాదనిత్యత్వాశ్చ' (వై. సూ. 7.1.2) పృథివ్యాదులయొక్క రూపరస గంధాదిగుణములు ఆయాద్రవ్యములయొక్క నిత్యత్వానిత్యత్వములపై నాధారపడును, అవియు నిత్యానిత్యములై యొప్పారును. అనగా 'ఏతేన నిత్యేషు నిత్యత్వముక్తం' (వై. సూ. 7.1.3.) నిత్యములలో వానికి నిత్యత్వము గలదు. 'అనిత్యేష్వనిత్యా ద్రవ్య నిత్యత్వాత్' (వై. సూ. 7.1.5) అనిత్యద్రవ్యములలో నవి అనిత్యములుగా నుండును.

భూతగుణము

ఇక నేయేద్రవ్యముల కేయే గుణములున్నవో కొంచెము విచారింతము. 'రూపరసగంధస్పర్శవతీ పృథివీ' (వై. సూ. 2.1.1) రూపరసగంధస్పర్శములు పృథివికి గుణములు. 'రూపరసస్పర్శవత్య ఆపో ద్రవాః స్నిగ్ధాః' (వై. సూ. 2.1.2.) రూపరసస్పర్శములును ద్రవత్వస్నేహములు జల లక్షణములు. 'తేజో రూపస్పర్శవత్' (వై. సూ 2.1.3) తేజస్సుకు రూప స్పర్శములు గలవు. 'స్పర్శవాన్ వాయుః' (వై. సూ. 2.1.4)

స్పర్శగుణముగలవాడు వాయువు. ఇక అయిదవభూతమనబడు ఆకాశమునందు 'త ఆకాశే న విద్యంతే' (వై. సూ. 2 1.5) యీగుణము లెవ్వియును అభావము.

వైనుదాహరింపబడిన గుణములలో 'వ్యవస్థితాః పృథివ్యాం గంధాః' (వై. సూ. 2.2.2) గంధము పృథ్వియొక్క- గుణమని తీర్మానింపబడినది. అట్లే 'ఏతేనోష్ణతా వ్యాఖ్యాతా' (వై. సూ. 2 2.3)' తేజస ఉష్ణతా' (వై. సూ. 2.2.4) తేజస్సునకు ఉష్ణత్వము లక్షణమనియు దీర్మానము. 'అప్సు శీతతా' (వై. సూ. 2.2.5) జలమునకు శీతలత్వము గుణము. 'స్పర్శశ్చ వాయోః' (వై. సూ. 2. 1 9) మరియు స్పర్శము వాయు లక్షణము. ఈ స్పర్శాదిలక్షణములు ఆయా భూతముల నిజ లక్షణములని యర్థము. వీనిలో 'న చ దృష్టానాం స్పర్శ ఇత్య దృష్టలింగో వాయుః' (వై. సూ. 2. 1. 10) అనురీతి దృగ్గో చరవస్తువుల స్పర్శముకాక వాయువునకు అగోచరలక్షణము గలము. అందుచేత వాయువు 'అద్రవ్యవత్వేన ద్రవ్యం' (వై. సూ. 2. 1. 11) అద్రవ్యలక్షణముగలది కాన వాయువు ద్రవ్యము. అట్లైన యితరములు కావా? అని సందేహింప, 'ద్రవ్యానాశ్రితమిత్యర్థః' వాయువు యితర ద్రవ్యముల గలిగి లేదని ఉపస్కార-కారుడు వివరించియున్నాడు. అనగా 'అద్రవ్య వత్వేన నిత్యత్వముక్తం' (వై. సూ. 2. 1. 13) అను సూత్ర విధానమున వాయువు యితరద్రవ్యముల సంపర్క-ము లేనిదిగాన నిత్యమని చెప్పబడును. దీనిననుసరించి, అగ్ని జల పృథ్వీభూత ములు 'ద్రవ్యం హి సమవాయికారణాసమవాయికారణాంతర

నాశాన్నశ్యతి' (వై. సూ. ఉ. 2. 1. 13) ద్రవ్యము తన సమవాయి అసమవాయి కారణములలో నేది నశించినను, నశించును గాన, 'పృథివ్యాదిరూపరసగంధస్పర్శాద్రవ్య నిత్యత్వా దనిత్యత్వాశ్చ' (వై. సూ. 7.1.2) పృథివ్యాదులకుగల రూపరసగంధస్పర్శాది గుణములు అనిత్యద్రవ్యముల నాశించుచో అనిత్యద్రవ్యములుగను, 'ఏతేన నిత్యేషు నిత్యత్వముక్తం' (వై. సూ. 7.1.3) నిత్యవస్తువుల నాశించినచో నిత్యములునై విరాజిల్లుచుండును. మరియు వాయువునులె నదృష్టమై కారణద్రవ్యమనబరగు నాకాశలక్షణమునుగూర్చియు నిసుమంత విచారింతము. 'నిష్క్రమణం ప్రవేశనమిత్యాకాశస్య లింగం' (వై.సూ. 2.1.30) ప్రవేశ నిష్క్రమణముల కవకాశమొసంగునది ఆకాశలక్షణములుగ వైశేషికవచనమైనను, కర్మ మూర్తద్రవ్యముల నాశించుననది కాన (వై. సూ. వి. 2.1 21) ఆకాశలక్షణమును కర్మపొందనేరదనియు (వై. సూ. వి. 2.1.2) సమవాయికారణముగనే కాక అసమవాయికారణముగనైన ప్రవేశనిష్క్రమణాది కర్మలు ఆకాశధర్మముల దెలుపనేరవనియు, (వై. సూ. ఉ. 2.1.22) నిమిత్తకారణరూపమునగైన ఆ కర్మలాకాశమయొక్క యునికిని కనిపెట్టజాలవనియు (వై. సూ. వి. 2.1.23)వక్కాణించి, 'కారణగుణపూర్వకః కార్యగుణో దృష్టః' (వై. సూ. 2.1.24) కార్యగుణము కారణగుణములో బూర్వమే యిమిడియున్నది. కాన 'కార్యాంతరాపాదుర్భావాచ్చ శబ్దః స్పర్శనతామగుణః' (వై. సూ. 2 1 25) కార్యాంతరము లేకుండుటచే శబ్దము స్పర్శాదులనులె గుణముకాదని నిరూపింపబడినది. అనగా శబ్దము గంధాదులవలె యేవస్తువుల నాశ్రయింపక

'తస్మాన్న స్పర్శవద్వైశేషగుణాః శబ్దః' (వై. సూ. ఉ. 2.1.25) అని ఉపస్కారకర్తలు వచించినట్లు శబ్దము స్పర్శాదులవలె గుణముకాదు. అది ఆత్మయొక్క గుణమును కాదు. మనస్సు యొక్క గుణముకూడకాదు (వై. సూ. 2.1 26). కావున ఆ శబ్దము 'పరిశేషాల్లింగమాకాశస్య' (వై. సూ. 2.1 27) ఆకాశమునకు ఏగుణమును నచింపబడకుండుటచే నది ఆకాశము యొక్క గుణము. అందుచేతనే 'శబ్దలింగా నిశేషాద్విశేష లింగాభావాచ్చ' (వై. సూ. 2.1.30) శబ్దము దేనియొక్క గుణముగ నింతవరకు నిర్ణీతముకాకుండుటయు, ఆకాశమున కేగుణ మును తెలుపబడియుండకపోవుటచేత, ఆకాశమునకు శబ్దము లక్షణము. ఇందియములలో జ్ఞానకిచూర్థము ఇతరేందియ ముల గ్రహణమునకు విషయములున్నను, శ్రోత్రమునకు 'శ్రోత్రగ్రహణో యోఽర్థః స శబ్దః' (వై. సూ. 2.2.21) శ్రోత్రగ్రహణమునకు అర్థము శబ్దము అని తెలుపబడినది. ఆ శబ్దము ఒక ద్రవ్యములో మాత్రముండుటచేత ద్రవ్యము కాదు. (వై. సూ. 2.2.23) 'నాపి కర్మాచాక్షుషత్వాత్' (వై. సూ. 2.2 24) కర్మవలె నదృష్టమైయున్నను కర్మయును కాదు కాని యితరద్రవ్యలక్షణములకును శబ్దమునకును ఒక తారతమ్యము గలదు 'నిత్యానైకర్మాత్వాత్' (వై. సూ. 2.2 27) నిత్యముకాక ఉచ్చారణానంతర స్థితిగలది. 'అనిత్యశ్చాయం కారణతః' (వై. సూ. 2.2.28) కారణమునగలదికాన శబ్దము అనిత్యము. 'లింగాచ్చానిత్యః శబ్దః' (వై. సూ. 2.2.32) అనగా 'వర్ణాత్మకః శబ్దోఽనిత్యః, జాతిమత్త్వే, సతి శ్రోత్రగ్రాహ్యత్వాత్ వీణాదిధ్వనివదిత్యర్థః' (వై. సూ. ఉ. 2.2.32)

వర్ణాత్మకముగాన శబ్దము అనిత్యము. మరియు వీణాదిధ్వన్యా దులనలె కోత్పత్తిగాహ్యమై యుండుటచే ననిత్యమైయున్నది.

కాలదిగాత్మమనములు

ఇట్లు పంచభూతగుణ మీమాంస చూచితిమి. ఇక అపరిచ్ఛిన్నములును అస్థూలములును అగు 'కాలో దిగాత్మా మన' యునబడు నాలుగు సూక్ష్మద్రవ్యగుణముల గ్రహింప యత్నింతము. సృష్టివ్యాది ఆకాశపర్యంత ద్రవ్యములు బాహ్యేం ద్రియములగు శ్రోత్రాది యింద్రియగోచరములుగాన వి బాహ్యగోచరములై యుండును. అందుచేతనే అవి బహిర్ద్రవ్య ములు నాబడినవి. అందు ప్రథమప్రత్యయము క్రమముగా స్థూలము నుండి సూక్ష్ములగుచున్నవి. వాయువు తన గుణమును మాత్రమే గోచరింపజేయుచు నిత్యద్రవ్యముగా పరిగణింపబడి నది. ఆకాశమన్నచో సంపూర్ణముగ నతీంద్రియమై తన గుణమునుగూడ సందిగ్ధావస్థలోనుంచి, శబ్దము ఆకాశలక్షణమా కాదా అను సందేహమున దాగియున్నది. కాని అది పంచ భూతములలో నుత్కృష్టమై 'విభవాన్మహానాకాశస్తథా చాత్మా' (వై. సూ. 7.1.22) అనుచందము సర్వవ్యాప్తమై అనంతమైన దిగా నుండి ఆత్మయు నింతియయని సూచించుచున్నది.

కాలము

ఆ విధమునగూడ గాక కాలదిగాత్మమనములు అస్థూల ములై, అనిర్దేశ్యములై యున్నవి. అందు 'అపరస్మిన్నపరం యుగపత్ చిరం క్షిప్రమితికాలలింగాని' (వై. సూ. 2.2.6)

పూర్వము, సమానము, మందగతి, త్వరితగతి, కాలముయొక్క గుణముగా నిర్దేశింపబడినవి. 'తస్మాదేతాదృశవిశిష్టప్రత్యయస్యథానుపపత్యా విశేషణపాపకం యత్ దిక్యం స కాలః' (వై. సూ. ఉ. 2.2.6) ఏదద్రవ్యము యిట్టిభావనముల నిర్ధారణముచేయునో, లేకున్న వానియునికికే చువకాశ ముపపన్నము కాదు గాన, అట్టిదద్రవ్యమే కాల మను బరగును. 'దద్రవ్యత్వాన్నిత్యత్వే వాయునా వ్యాఖ్యాతే' (వై. సూ. 2.2.7) కాలముయొక్క ద్రవ్యత్వ నిత్యత్వములు వాయువిచారణము వలెనే తీర్మానము. 'కారణే కాలః' (వై సూ. 7.1.23) సూత్రానుసారముగ కాలమే సర్వకారణముగ నున్నది. అనగా కాలము పూర్వోత్తరీభ పరాపరరూప భావజాలములకు కార ణమై యున్నది. ఈ భావములు సర్వతః వ్యాప్తములుగాన కాలము సర్వవ్యాపకమనబరిగినది. కాలమునకే కారణత్వము గూడ, నన్యాయము. కాని 'నిత్యేష్వ భావాదనిత్యేషు భావాత్ కారణే కాలాఖ్యేతి' (వై. సూ. 2.2.9) కాలము నిత్యమై యున్నను, నిత్యములకు గారణముగాక ననిత్యములకుమాత్రమే కారణమగుచున్నది. నిత్యములగు నాకాశాదుల కుద్భవమే లేకుండుటచే మందత్వత్వరితత్వములుగాని, మరి యేయితర కాల గుణములుగాని వానికి అన్వయింపవు. కాని అనిత్యములగు ఘటపటాదులకు 'సర్వోత్పత్తిమన్నిమిత్తకారణత్వం' (వై. సూ. ఉ. 2.2.9) అను వాక్యరీతి ఉత్పాద్యములగు సర్వమునకు గాలము నిమిత్తకారణమై యుపన్యసింపబడుచున్నది. ఇట్లు దీనికి నిమిత్త కారణత్వము ప్రత్యక్షముగ గోచరింపకున్నను, సూక్ష్మదృష్టి గోచరముగాన సమ్మతింపనలసియుండును.

దిక్

అటులనే కణాదుడునుచేత దిక్కు-గూడ నొక ద్రవ్యముగా వేరొక్కసబడియున్నది. 'ఇతి ఇదమితి యత్ర స్తద్దిశ్యా లింగం' (వై. సూ. 2.2.10) అది యిది యనునవి దిక్కు-యొక్క గుణములు. అనగా రెండునస్తువులు ఒకేకాలమున రెండుస్థానముల నున్నప్పుడు, వాని దూరత్వ సన్నిహితత్వముల ననుసరించి అది ఇది యను వ్యవహార ముత్పన్నమగుచున్నది. దిక్కు-పూర్వాపర్వ వాయ్వాకాశములవలె 'దిశ్యత్వాసిత్యత్వే వాయునా వ్యాఖ్యాతే' (వై. సూ. 2.2.11) ద్రవ్యత్వనిత్యత్వములుగలిగి 'తత్త్వం భావేన' వై. సూ 2.2.12) అనునట్లు ఏకమైయున్నది. దిశ యిట్లేకముగ నొప్పారినను 'ఆదిత్యసంయోగాదూర్ధ్వ పూర్వాభివ్యక్తో భూతాచ్చ పాచీ' (వై. సూ. 2.2.14) సూర్యసంబంధముచేత భూతభవిష్యద్వర్తమానముల వలన ఊర్ధ్వపశ్చిమాది దిక్కు-లు ఏర్పడుచున్నవి. 'పాచీ అస్యాం సవితా అంచతీతి పాచీ' (వై. సూ. ఉ. 2.2.14) అచ్చటనుండి సూర్యుడు ముందుకుపోవుచునుగాన పాచీదిశ్యడుగబడెను. తదను సారముగా మేనుపునకు బశ్చిమమునకు సూర్యుడు పరియాణించు సప్పుడు ప్రథమతః త్రికాలములలో సంబంధించు ప్రథమదిక్కు-నకు పూర్వ లేక పాచీయనియు నామమేర్పడెను. అట్లే 'తథా దక్షిణా ప్రతీచీ ఉదీచీ చ' (వై. సూ. 2.2 15) దక్షిణ పశ్చిమోత్తరరూపములుగా దిక్కు-విభజింపబడినది. అదే విధముగా దిగంతరాళములను నీశాన్యాది దిక్కు-లుగూడ సూర్యభ్రమణము ననుసరించియే ఏర్పడుచున్నవి. అయినను

యథార్థమునకు నేకమై అనంతమై మాత్రమే యున్నది. ఈ విషయవివరణము గావించుచు, 'గుణైర్దిగ్ వ్యాఖ్యాతా'(వై.సూ. 5.2.25) తన గుణముచేత దిక్కు- అనంతము; దిక్కుతో నేర్పడుచున్న పరాపరాదులును, దశదిశాది విభేదములును, 'తస్య నానాత్వైకల్పనా చ కల్పనాగోచరప్రతిభాతేత్యుక్తం' (వై. సూ. ఉ. 7.1.25) కేవలము కల్పనచేయుని ఉపస్కారకారుడు వాక్రోనియున్నాడు. కాని నీకల్పనల కన్నింటికి నధిష్ఠానమై యుండు దిక్కు- అనంతమైనదే యుగును.

Space deals with co-existence, time with successions, or more accurately space deals with visible objects, while time deals with things produced and destroyed. దిక్కు- సహకారిత్వమును, గాలము కాలక్రమత్వమును దెలుపును. అనగా దిక్కు- స్థూలగోచరములను, కాలము ఉత్పత్తివినాశములను. విశదపరచునని రాధాకృష్ణపండితుడు వివరించియున్నాడు. (Indian Philosophy vol.2). అందు చేతనే 'జన్మమాత్రం క్రియామాత్రం వా కాలోపాధిః మూర్తి మాత్రం దిగుపాధిః ఉత్పత్తిక్రియలకు గాలముపాధియు, మూర్తి మంతములకు దిక్కు- ఉపాధియు నగుచున్నది. అంతియగాక Sankara Misra holds that relations of time are constant, while those of space are not constant. Things move by virtue of time and hold together by virtue of space. (Indian Philosophy vol. 2) కాలసంబంధములు నిత్యములును, దిక్సంబంధములు అనిత్యములైయుండును, కాలనశమున బదార్థములు సంచరించును, దిగ్వశమున అనుసంధింపబడియుండును, అని శంకరమిశ్రుల అభిప్రాయముగా రాధాకృష్ణులు

వచించెను. ఈవిధముగా దిక్కాలద్వయము వస్తుకోటికి నిమిత్త కారణములై యుండును (వై.సూ. 7.1.25) అని తాత్పర్యము.

ఇంతవరకు వివరింపబడిన ద్రవ్యములు బాహ్యములగుట వైశేషికమునకు సంతృప్తిని కలిగించినది. కాని ఆత్మమనములగూడ గణనాదుడు చేర్చియుండుటచే వాని లక్షణములగూడ నొకించుక పరిశీలింతముగాక.

మనము

ఆత్మమనములలో నాత్మ మనముకంటె నవ్యక్తముగాన ప్రభవమున మనమునుగూర్చి విచారింతము. 'ఆత్మేంద్రియార్థ సన్నికర్షే జ్ఞానస్య భావోఽభావశ్చ మనసో లింగం' (వై. సూ. 3.2.1) ఆత్మేంద్రియములకుగల సంబంధమునే నేర్పడుచున్న జ్ఞానముయొక్క భావాభావములే మనస్సుయొక్క గుణములు. 'మనోగతిమాత్మనో లింగం' (వై. సూ. ఉ. 3.2.1) అను ఉప సూత్ర నిర్వచనమురీతి మనస్సుయొక్క గమనమే ఆత్మాస్తిక్య నిరూపణమునకు లక్షణము. మనస్సు అంతఃకరణమైన ఆత్మతోడను, బాహ్యమైన వస్తువులతోడను, ఎప్పుడు సంబంధమేర్పరచు కొనునో అప్పుడే బాహ్యవస్తుజ్ఞానము మేర్పడును. ఆవస్తుజ్ఞానము తోడనే మనస్సుయొక్క యునికి నిర్ధారణ మగుచున్నది. కాల మువలె ప్రత్యేకలక్షణములేని ద్రవ్యమగుటచేతను, (వై. సూ. ఉ. 3.2.1) ఆత్మవలె జ్ఞానమునకు అసమవాయికారణమునకును సంయోగాధార మగుటవలనను, ఆకాశమువలె శబ్దగుణములేని

దగుటచేతను (వై. సూ. ఉ. 3.2.1) మనస్సు సర్వవ్యాప్తమను టకు వీలులేదు. అట్లు మనస్సు సర్వవ్యాప్తమగుచో నది సర్వేంద్రియములతో నేకకాలసంబంధి యగుటచే నొకజ్ఞాన ముత్పన్నమై ఆ జ్ఞానము సర్వేంద్రియసమష్టిజ్ఞానరూపమై యుండ నలయును. అట్లుకాక ఏకేంద్రియార్థజ్ఞానము కలుగుచున్నపు డే మనస్సు వ్యాప్తముకాదు. ఏకకాలమున గోచరించు వివిధేంద్రియజ్ఞానములును, యుగపత్ప్రమున ఏకకాలికములుగాక, క్రమగతములై యుండును. ఫలమును భుజించుకాలమున దాసుచి యేగాక, గంధము, స్పర్శము రూపము ఏకకాలమున గోచరించినట్లున్నను, ఆయాజ్ఞానములు క్రమగతములే యగు చున్నవి 'శీఘ్రసంచారి మనోజసతేషు' (వై సూ. ఉ. 3.2.1) శీఘ్రగమనముగల మనస్సునలన క్రమముగాగలిగి 'స్మృత్యుప నీతేజ్ఞానేషు' స్మృతినలన జ్ఞానమును గలుగజేయుచున్నవి. అందుచే మనస్సు 'తదభావాదణు మనసి' (వై. సూ. 7.1.23) సర్వవ్యాపకత్వంలోపమునలన అణుపరిమాణము గలదియే యగు చున్నది. సర్వవ్యాప్తత్వమునకు దగిన యాధారములు లేమిచే అణుపరివ్యాప్తముగలదియే యగుచున్నది. అట్లైనను మనస్సు యొక్క ద్రవ్యత్వ నిత్యత్వములు వాయువునోలె గాహ్యము (వై. సూ. 3.2 2). అనగా అది నిత్యమైనదే అగుచున్నది. ఆత్మయొక్క సుఖదుఃఖాదిక జ్ఞానమున కది యుపకరణమై, యింద్రి యార్థప్రవృత్తికి ప్రయోజకమైనదగుటచే మనస్సు ద్రవ్యత్వ నిత్యత్వములు లేనిదని సందేహింపనచ్చును. కాని స్థూలవాయువు ననుసరించి నిత్యమైన వాయువుయొక్క అణువు గుణకర్మ విశిష్ట మైనదని పరూపింపబడినట్లు, తత్కాలిక వివిధ జ్ఞానములు లేకుం

డుటచే, గుణములు గలదగుటచే మనస్సు ద్రవ్యమే యగును. జ్ఞానేంద్రియసంయుక్తము కాకున్నచో మనస్సు జ్ఞానజనకము కాదు. మరియు సుఖమనుభూతిక సాక్షాత్కారమునకు, యింద్రియకరణత్వ ముపపన్నము. రూపాదులనలె సుఖాదులుగూడ సాక్షాత్కారరూపములే గదా! కావ మనస్సునకు యింద్రియత్వము సిద్ధము. జ్ఞానకారణమునకును, మనస్సునకు గల సంధానమునకు నాశ్రయమైనదే యింద్రియము నాబడును. అందుచేత మనస్సు యిందియార్థప్రవృత్తి కాశ్రయమై యుండుటచే ద్రవ్యముగా స్వీకరింపబడినది. దాని కేమాశ్రయము లేకుండుటచే నది నిత్యత్వమును సాధించినదాయెను. మరియు నిది 'పర్యాయాయోగపద్యాత్ జ్ఞానాయోగాపద్యా చ్చైకం' (వై. సూ. 3.2.3) పర్యాయములయొక్కయు, జ్ఞానములయొక్కయు, ఏకకాలికత్వము లేకుండుటచే మనస్సు ఏకమే. అనగా నొక్కొక్క శరీరములో ఒక్కొక్క మనస్సే యుండునుగాని, అనేకము కాదని భావము. అనేకముగనున్నచో ఏకకాలమున ననేక పరివృత్తులు జ్ఞానములు గలుగుచుండవలసియుండును. అట్లు జరుగుటలేదు. ఏకకాలమున జరుగు కరచరణాద్యవయవ ప్రవృత్తియు కర్మగణికములేగాని, ఏకకాలికములు కాదు. అందుచే ఒక్కమనస్సే ఒక్క శరీరము నాశ్రయించి యుండును. అయినను 'తత్తాత్మా మనశ్చాప్రత్యక్షే' (వై. సూ. 8.1.2) అచ్చట ఆత్మమనములు అపరోక్షములై అగోచరములైయుండునను సూత్రవిధానమున మనస్సు యింద్రియముల కప్రత్యక్షమై శరీరమున నుండును.

ఆత్మ

దర్శనవశమున జనదిదగు ఆత్మవిషయము నెరుంగుదుము గాక. పూర్వోక్తరీతి 'మనోగతిరాత్మనోలింగం' (వై. సూ. ఉ. 3.2.1) మనోప్రవృత్తి ఆత్మయొక్క యునికిని సూచించును. మరియు నీ మనస్సు యింద్రియములవ్వారా విషయముల నాత్మ కెరుకపరచును. అందుచే నావిషయార్థజ్ఞానకార్యములో బాహ్యముగ గోచరించు బదార్థములేగాక 'ఇంద్రియార్థ ప్రసిద్ధిరింద్రియార్థేభ్యోఽర్థాంతరస్య హేతుః' (వై. సూ. 3.1 2) ఇంద్రియార్థముల ప్రసిద్ధినలన వీనికన్యమగు మరొక వస్తువు వీనిని గ్రహించునదిగా యున్నదని తెలియుచున్నది. అనగా నిచ్చట విషయములు ఇంద్రియములు మనస్సుమాత్రమే గాక, జ్ఞానకార్యమున కొక అధిష్ఠాత యున్నట్లువ్యక్తము. అనగా యింద్రియార్థప్రసిద్ధి మరొక పదార్థములో కార్యము గనో, గుణముగనో, క్రియగనో ఆశ్రయించియుండవలెను. కాని జ్ఞానక్రియ క్రియారూపముగాన నది యింద్రియజన్యమై యుండవలెను.ఇంద్రియమన్నచో కేవల ముపకరణమేకావున దాని నుపయోగించుకర్త యొకడవసరము. అందుచే 'యత్తేయం ప్రసిద్ధిరాశ్రితా యః ఘ్రాణాదీనాం కారణానాం ప్రయోక్తా స ఆత్మా' (వై. సూ. ఉ. 3.1.2) దేనిలో నింద్రియార్థ ప్రసిద్ధి యుండునో, ఏది ఘ్రాణాదీంద్రియముల నియోగించునో అది ఆత్మయై విరాజిల్లుచున్నది. అట్లుకాక శరీరేంద్రియాదులు యీ ప్రసిద్ధి కాశ్రయమగుట కెట్టి యవకాశమును గాన్పింపదు. ప్రకాశజ్ఞానమును దీపిక ఎట్లాసంగుటలేదో, అట్లే యింద్రి

యార్థజ్ఞానము దేహేంద్రియాదులనలన కలుగుట అసంబద్ధము. దేహాదులు అచేతనములుగా నుండుటచే జేతనకారకమగు జ్ఞాన క్రియు వానివలన నేర్పడదని 'కారణాజ్ఞానాత్' (వైశే.సూ. 3.1.4) యీకారణము లజ్ఞానములగుటచేతనని సూత్రము వివరించు చున్నది. అజ్ఞానకారణమున జ్ఞానోత్పత్తి కలుగగలదా! కార్య మునగల చేతనక్రియ అజ్ఞానకారణమున నిమిడియుండునా? అందుచేత జ్ఞానక్రియకు దేహేంద్రియాది అచేతనాంశములు అధి ష్ఠానముగాక 'అస్యదేవ హేతురిత్యసదేవ' (వైశే. సూ. 3.1.7) మరొక కారణముండవలెను. అదియే ఆత్మ. 'ఆత్మేం ద్రియార్థ సన్నికర్షాత్తావత్ జ్ఞానముత్పద్యతే' (వైశే. సూ. ఉ. 3.1.18.) ఆత్మేంద్రియసంబంధముచేత జ్ఞానముద్భవించుచున్నది. కాన జ్ఞానము ఆత్మకు ద్వివిధముల లింగమై యొప్పారును. అది కార్యమైయుండుటచే జేతన వస్త్వాశ్రయమును బొంది యుండ వలెను. మరియు నది ప్రత్యభిజ్ఞయనబడు స్మృతిరూపమున నొకనిలో నిమిడియుండవలెను. అనగా స్మృతిజ్ఞానములకు ఒకే కర్త యుండవలయునుగదా! 'ఆత్మేంద్రియార్థసన్నికర్షే జ్ఞానస్య భావోఽభావ మనసో లింగం' (వైశే. సూ. 3.2.1) అను రీతి ఆత్మేంద్రియార్థముల సంబంధముస్సను, జ్ఞానముయొక్క యునికిలేములు మనస్సుయొక్క లక్షణము అయియుండ మరల నాజ్ఞానమే ఆత్మలక్షణముగ నుండును.

మరియు, 'ప్రాణాపాన నిమేషోన్మేషజీవనమనోగతీంద్రి యాంతరవికారాః సుఖదుఃఖేచ్ఛాద్వేషప్రయత్నాశ్చ చాత్మనో లింగాని' (వైశే. సూ. 3.2.4) ప్రాణాపానములు, నిమేషో న్మేషములు, జీవనము, మనోగతి, ఇంద్రియాంతరవికార

ములు, సుఖదుఃఖములు, ఇచ్ఛాద్వేషములు, ప్రయత్నము, ఆత్మగుణములు. ఈసూత్రములచేత బూర్వోక్తమైన జ్ఞానము మాత్రమేగాక, ఆత్మగుణము లనేకములు గ్రాహ్యములు. ఇతర కార్యము లెట్లు ప్రయత్నము లేక జరుగుట లేదో అట్లే ప్రాణాపానములుగూడ యత్నజన్యములే. కాని వానికి బ్రత్యక్షముగా నేకర్తయు గోచరించుట కానము కాని 'యఃప్రయత్నేన వాయుమూర్ధ్వమున్నయతి వా వేరయతి' (వై. సూ. ఉ. 3.2.4) ఎవడు తన ప్రయత్నముచే బ్రాణము నూర్ధ్వముగను, అధోముఖముగను నడువ వేరేపించునో, అట్టి కర్త యొకడు కలడు. సుషుప్తికాలమునగూడ నతడే కర్తృత్వము వహించి ప్రాణాపానముల నడుపు మండును.

అవ్విధముగనే మన కర్తృత్వ మావంతయులేని నిమేషోన్మేషనములుగూడ ఆత్మనలననే జరుగుచున్న వనుట కెట్టి సందియమును లేదు. అచేతనవిగ్రహ నృత్యమునకు చేతను సహాయ మపేక్షితమైనట్లు, నిమేషోన్మేషనములకు నప్రత్యక్ష ప్రయత్నము చేతననుండి రావలయును. ఆచేతనాంశమే ఆత్మ. అదేవిధముగా 'జీవనమప్యాత్మలింగం' (వై. సూ. ఉ. 3.2.4) జీవనత్వముగూడ ఆత్మగుణమే యగును. గృహాంతరవాసి గృహమును అభివృద్ధిగావించునట్లు, దేహాంతరవాసియగు ఆత్మయు అన్నాది పదార్థములచే దేహమును సభివృద్ధిగావించుచు వ్యాధికాలమున ఔషధాదిచే నివారించుచు, శరీరపోషణ రక్షణ భారమును వహించును. కాన జీవనలక్షణముసైతము ఆత్మ కారకత్వమును సూచించుచు ఆత్మలింగ మగుచున్నది. అట్లే 'ఏవం మనోగతిరప్యాత్మలింగం' (వై. సూ. ఉ. 3.2.4) మనో

గమనముగూడ ఆత్మలక్షణమే యగును. మనస్సు అణురూపము గలిగి అభిన్నమైనదని పూర్వము నిర్ణీతము. అభిమత విషయ గ్రహణమునకై యింద్రియముల నిర్దేశించుట కొక కోరికయు యత్నమును అవసరము. ఆయత్నమే ఆత్మను సూచించును. అదేరీతిగా 'ఇంద్రియాంతరవికారాత్ ఖల్వపి దృశ్యతే' (వై. సూ. ఉ. 3.2.4) ఇంద్రియాంతర వికారముల మూలముగ గూడ ఆత్మ వ్యక్తము. అనగా పూర్వానుభవ జన్యమైన వాసనా బలమున ప్రస్తుత ప్రత్యక్షవిషయముల గాంచి ఇంద్రియవికా రము కలుగుట సామాన్యము. ఫలానుభవముండుటచే ఆఫ లము గోచరింపగనే నోరూరుచున్నది. దానికి కారణముగ బూర్వానుభవసంస్కారము, ప్రస్తుతానుభవముగూడ ఒకే కర్తలో నుండియుండవలయును. ఆకర్తయే ఆత్మ. మరియు 'సుఖాదయశ్చ జ్ఞానవదేవాత్మలింగాని ద్రష్టవ్యాః' (వై. సూ. ఉ. 3.2.4) జ్ఞానమువలెనే సుఖదుఃఖములుగూడ ఆత్మలింగము లుగా చూడదగినవి. ఈసుఖదుఃఖములుగూడ కారణజన్యము లగు కార్యములుగాన నొక అధిష్ఠానమును గలిగి, అందు నుమిడి యుండవలయును.

ఇట్లు ఆత్మానుమానములు తీర్మానింపబడియున్నవి. ఆత్మ నిత్యమై ద్రవ్యమై యొప్పుచున్నది. దీనికిని పూర్వద్రవ్యముల వలె గుణములుండుటచే సిద్ధియు ద్రవ్యముగా వ్యవహార్యము. ఇది 'తస్మాదాగమికః' (వై. సూ. 3.2.8) అనురీతి అన్నిద్రవ్యముల వలె సులభగ్రాహ్యము కాకపోవుటచే సులభముగా దీర్మానింప బడుసిద్ధియు గాకుండుటచే దానియుసికి వేదముచేతనే తీర్మానింప

బడియున్నది. 'అహం' ప్రత్యయమువల్లగూడ 'అహమితి శబ్దస్య వ్యతిరేకాన్నాగమికం' (వై. సూ. 3.2.9) అనురీతి ఆత్మ గాహ్యము. అంతియగాక 'నేను సుఖిని, నేను దుఃఖిని' మొదలగు వ్యవహారములద్వారా అనగా సుఖదుఃఖాది ఆత్మగుణములద్వారా ఆత్మ ప్రత్యక్షగోచరమై విరాజిల్లుచున్నది. 'అహం' ప్రత్యయమునకు వ్యవహారమైన దేహాదికమునకే యస్వయముగాని తదధిష్ఠాతయగు నాత్మకు గానేరవనుట సిద్ధము.

నానా - ఆత్మ

మరల ఆత్మ మనస్సువలెనే నానాశరీరములలో నానా విధములుగా నొప్పారును. అనగా సర్వశరీరములలో నొకే యాత్మ అనేకరీతులుగా నుండక, 'సుఖదుఃఖజ్ఞాననిష్పత్యే విశేషాదైకాత్మ్యం' (వై సూ. 3.2.19) సుఖదుఃఖజ్ఞానముల మూలము ఏకముగానున్నట్లు గోచరించినను 'వ్యవస్థాతో నానా' (వై. సూ. 3 2.20) బరిస్థితుల తారతమ్యమునలన ఆత్మ అనేకమే యగుచున్నది. అనగా ఒకడు ధనసంతుడు మరొకడు పేద, ఒకడు సుఖి, మరొకడు దుఃఖి మొదలగు పరిస్థితుల వ్యత్యాసములవలన, ఏకాత్మయే యైయున్న యీఅవాంతర భేదము లనుభవన్న ములగుట, ఆత్మలనేకములేగాని ఏకము కాదు. అంతియగాక 'ప్రవృత్తినివృత్తిశ్చ పరిత్యాగాత్మని దృష్టే పరత్ర లింగం' (వై. సూ. 3.1.19) ఆత్మలో ప్రవృత్తినివృత్తుల యునికి వలన ఆత్మలనేకములని సూచన. ప్రవృత్తినివృత్తులు, రాగ ద్వేషజన్యములగు ప్రయత్నములు. వీనిచేత హితప్రాప్తి

అహిత పరిహారఫలకములై శరీరముసందు తత్తద్వికారముల గలుగజేయుచున్నవి. ఇట్టి శారీరకచేష్టలు ఇతరదేహములలో మనము తిలకించునప్పుడు అందు మరియొక ఆత్మ కలదని తీర్మానమునకు రావలయును. మన శారీరక కార్యములవలెనే యితర శరీరములందుగూడ అన్యతరప్రేరితమైన కర్మ గోచరించుటచే అన్యాత్మకలదని తాత్పర్యము. కాన యితరశరీరములలో స్వీయశరీరమునవలెనే ఆత్మలుండవలయునుగాన అనేక శరీరములందు అనేకాత్మ లున్ననునుటయు ఆనశ్యకముగాన, ఆత్మలనేకములేగాని ఏకము కాదు. ఆత్మ యిట్లనేకసంఖ్యాకముగనుండియు, 'విభవాన్మహానాకాశస్తథా చాత్మా' అను సూత్రవిధానముగ విభుత్వమున నాకాశము అనంతమైయున్నటుల ఆత్మయు ననంతమై మరియు దుర్గ్రాహ్యమైయుండును. ఆకాశమువలె ఆత్మయు 'నిత్యమహత్పరిమాణవాన్ వైభవాత్' (వై. సూ. వి. 7.1.21) విభవవిశేషమున నిత్యమును మహత్వమును గలిగి సర్వవ్యాపకత్వమును గలిగియుండును. 'అదృష్టవదాత్మసంయోగస్య సర్గాద్యకాలీనపరమాణుకర్మహేతుత్వాత్ ఆత్మవైభవమప్యావశ్యకం' (వై. సూ. వి. 7.1.22) సర్గాద్యకాలీన పరమాణుగత కర్మ అదృష్టప్రేరిత ఆత్మసంయోగమున గలుగుచుండుటచే ఆత్మయొక్క వ్యాపకత్వ మవసరమగుచున్నదిగా విస్తృతికారుని వివరణము.

కర్మ

ఇంతవరకు ద్రవ్యములకుగల నస్తుగుణవిమర్శ చేయబడినది. ఇక ద్రవ్యములకుగల కర్మవిచారము గావించి ద్రవ్య

కర్మసంబంధములు జూతము. 'ఏకద్రవ్యమగుణం సంయోగ విభాగేష్వనపేక్షకారణమితి కర్మలక్షణం' (వై. సూ. 1.1.17) ఒకేద్రవ్యము నాశ్రయించి యుండియు, గుణరహితమైనదియు, సంయోగవిభాగములకు గారణభూతమైనదియు కర్మయనబడును. ఈకర్మ 'ఉత్క్షేపణమవక్షేపణమాకుంచనం ప్రసారణం గమన మితి కర్మాణి' (వై.సూ. 1.1.7) పైకెగరవేయుట, క్రిందికి బడవేయుట, ముడుచుకొనుట, ప్రసరించుట, నడచుటలుగా ముఖ్యముగా కర్మ పంచవిధములు.

పృథ్వీద్రవ్యమున యీకర్మ 'నోదనపీడనాత్ సంయుక్త సంయోగాచ్చ పృథివ్యాం కర్మ' (వై.సూ. 5.2.1) ప్రేరణము, పీడనము, సంయోగములవలన పృథివియందు గర్మ కలుగును. వెదురునుండు అగ్ని ప్రేరణముచే గర్మ జనించును, లేక కుఠార తాడనముచే గూడ వెదురునందు కర్మ జనించును. అట్లే రథచోదనకార్యమున, నశ్వములకు రథములకును బగ్గములకు గల సంయోగముచే గర్మ ఉద్భవించును. 'తద్వి శేషేణాదృష్ట కారితం' (వై. సూ. 5.2.2) పృథ్వియందు భూకంపనాదిక కర్మలు అదృష్టవశమున నేర్పడుచుండును. 'అపాం సంయోగాభావే గురుత్వాత్ పతనం' (వై. సూ. 5.2.3) సంయోగము లేనప్పుడు గురుత్వకారణమున జలము పడును. మరియు 'ద్రవత్వాత్ స్యందనం' (వై.సూ. 5.2.4) జలము ద్రవమగుట వలన ప్రవహించును. ఈజలము సూర్యాతప వాయుసహాయ మున 'నాడ్యో వాయుసంయోగాదారోహణం' (వై. సూ 5.2.5) పైకెగుచును. పృక్షాదులందు జలము పైకి ప్రసరించుటయు, 'వృక్షాభిసర్పణమిత్యదృష్టకారితం' (వై.సూ. 5.2.7)

అదృష్టకారణమున జరుగును. 'అపాం సంఘాతో నీలయనం చ తేజసః సంయోగాత్' (వై. సూ. 5 2.8) తేజోసంబంధమున జలము ఘనీభవించుట, అదృశ్యమగుటయు నేర్పడుచుండును.

అటులనే 'పృథివీకర్మణా తేజసకర్మ వాయుకర్మ చ వ్యాఖ్యాతం' (వై.సూ.5.2.12) తేజోవాయుకర్మలు పృథివీకర్మల ననుసరించి అన్వయము. అనగా మెరుపు తుపానులు అదృష్ట ప్రేరితములు. మరియు అగ్ని వాయువులలో 'అగ్నేరూర్ధ్వ జ్వలనం వాయోస్తిర్యక్పవనమణూనాం మనసశ్చాద్యకర్మాదృష్ట కారితం' (వై. సూ. 5.2.13) అగ్ని ఊర్ధ్వముగ జ్వలించుట, వాయువు దిశలకు వీచుట, అణువుల మనస్సుయొక్క సృష్ట్యాది కర్మయు అదృష్టప్రేరితములుగ నుండును. మనోకార్యము హస్తాది అవయవ కర్మద్వారా వ్యక్తము (వై.సూ. 5.2.14). అట్లే సుఖదుఃఖాదికము 'ఆత్మేంద్రియమనోఽర్థసన్నికర్షాత్ సుఖదుఃఖం' (వై. సూ. 5.2.15) అనురీతి ఆత్మేంద్రియమన స్సులకును, వాని విషయములకును సంయోగమువలన కలుగు చున్నను, 'తదనారంభే ఆత్మస్థే మనసి శరీరస్య దుఃఖభావః సంయోగః' (వై. సూ. 8.2.16) ఆత్మయందున్న మనస్సులో గర్మయేలేకున్న దేహమున బాధ అభావమే యగును. అనగా మనస్సునకు బాహ్యసంబంధమున్ననే దానికి గర్మప్రవృత్తి గలిగి దుఃఖాద్యనుభవము కలుగును. దేహమును డి బాహ్యాభ్యంతరముల మనస్సు సంచరించుచుండుటయు నదృష్ట కారితమే యగుచున్నది (వై. సూ. 5.2.17).

తర్వాత 'దిక్కాలావాకాశం చ క్రియావద్భ్యో ధర్మాన్ని ష్క్రియాణి' (వై. సూ. 5.2.21) దిక్కు కాల ఆకాశములు

కర్మవిశిష్టదవ్యములకు విలక్షణములుగాన నవి నిష్క్రియములు అగుచున్నవి. అనగా నీ దవ్యత్రయమునకు గర్మలేదని గాహ్యము.

వైశేషికసిద్ధాంతమునకు షట్పదార్థి అను వ్యవహారమునకు కారణభూతమగు దవ్యగుణకర్మ సామాన్యవిశేష సమవాయములలో (వై. సూ. 1.1 4) దవ్యగుణకర్మవిచారము గావింపబడినది. ఇక సూక్ష్మముగ సామాన్యవిశేషసమవాయ పరిశీలన గావింతము.

సామాన్యము

'సామాన్య విశేష ఇతి బుద్ధ్యపేక్షం' (వై. సూ. 1.2.3) అను సూత్రిచందము బుద్ధ్యపేక్షికమైన సామాన్యవిషయముల బరిశీలింతము. పూర్వము వివరింపబడిన దవ్యగుణకర్మలలో గల 'దవ్యత్వం గుణత్వం కర్మత్వం చ సామాన్యాని విశేషాశ్చ' (వై. సూ. 1.2.5) దవ్యత్వ గుణత్వ కర్మత్వములు సామాన్య విశేషరూపములై రాజిల్లును. దవ్యాదులలో దవ్యత్వ మెట్లుండునన 'అనేకదవ్యవత్త్వేన దవ్యక్తముక్తం' (వై. సూ. 1.2.11) అనునట్లు అనేక దవ్యాశ్రితమైన దవ్యవత్వము దవ్యత్వమగుచున్నది. అట్లే గుణత్వ కర్మత్వములును (వై.సూ.1.2.13) అన్వయము. కాన దవ్యాదులగల దవ్యత్వాదులలో సామాన్య విశేషభావము లనుపన్నములయ్యు, అవి బుద్ధ్యపేక్షికములనియు దాత్పర్యము. అనగా వాని జ్ఞానము ఇంద్రియాదికమునగాక బుద్ధిద్వారమునజనించును. అవి 'సామాన్యవిశేషాపేక్షం దవ్యగుణ

కర్మను' (వై. సూ. 3.1.6) ద్రవ్యగుణకర్మజ్ఞానము నంటియే యుండి వాని సామాన్యత్వవిశేషత్వముల పరిజ్ఞానము గలుగ జేయును. ఆత్మేంద్రియార్థ సన్నికర్షమున (వై. సూ. 3.2.1) సామాన్యవిశేష జ్ఞానము గలుగును (వై. సూ 3.1.5). అందు 'అనువృత్తబుద్ధిః సామాన్యస్య వ్యావృత్తబుద్ధిర్విశేషస్య' (వై. సూ. ఉ. 1.2.3) సామాన్యమునకు అనువృత్తబుద్ధి, విశేషమునకు వ్యావృత్తబుద్ధియు నుండును. అనగా 'అనువృత్తత్వం అధికదేశవృత్తిత్వం వ్యావృత్తత్వమల్పదేశవృత్తిత్వం' (వై. సూ. వి. 1.2.3) అధికదేశమునందుండుట అనువృత్తత్వమును అల్పదేశ గతమగుట వ్యావృత్తమని వివృత్తికారుని వివరణము. అందుచే నధికదేశమునందునది సామాన్యమనియు, అల్పదేశస్థమగునది విశేషమనియు నర్థము.

అందు సామాన్యము 'ద్వివిధం పరమపరం చ' (వై. సూ. ఉ. 1.2.3) పరాపరరూపమున ద్వివిధము. 'తత్ర పరం సత్తా అపరం సత్తావ్యాప్యం ద్రవ్యత్వాది'(వై. సూ. ఉ. 1.2.3) పరమైనది సత్తాయును, ద్రవ్యత్వాదులందు సత్తావ్యాపకత్వము అపరమైనది యగును. 'తత్ర పరస్సామాన్యం సత్తా ద్రవ్యత్వాదికత్వపరసామాన్యం' (వై. సూ. వి. 1.2.3) అనియు వివృత్తికారుడు వాకొనియున్నాడు. పరరూపసామాన్య మన బడిన సత్తా 'సదితి యతో ద్రవ్యగుణకర్మసు సా సత్తా' (వై. సూ. 1.2.7) ద్రవ్యగుణకర్మలయొక్క యునికిని రూపించునది యగుచు, 'ద్రవ్యగుణకర్మభ్యోఽర్థాంతరం సత్తా' (వై. సూ. 1.2.8) ద్రవ్యగుణకర్మల కన్యముగానుండునది సత్తాయైయున్నది. అనగా ద్రవ్యాదులు సత్తాపై తమ యునికికై యాధారపడు

చుండునుగాని, సత్తా వానికి విలక్షణముగనేయుండును. మరియు 'ద్రవ్యాదయోఽనుగతాః సత్తా చానుగతా' (వై. సూ. ఉ. 1.2.8) ద్రవ్యాదులు పరిమితములు సత్తావ్యాప్యమును అగుచున్నవి. అందుచే అనుగతత్వాసనుగతత్వలక్షణ (వై. సూ. ఉ. 1.2.8) ములు సత్తా ద్రవ్యములుగలిగి వాని విభేదమునుగూడ నిర్దేశించుచున్నవి. మరియు 'గుణకర్మసు చ భావాన్న కర్మ న గుణాః' (వై.సూ.1 2.9) కర్మగుణాదులలో సత్తా యుండుటచే నది కర్మగుణముల కన్యమైనది. 'సామాన్యవిశేషాభావేన చ' (వై. సూ. 1.2.10) సామాన్యవిశేషములు మరల సత్తాలో నుండనేరవు అనికూడ తాత్పర్యము. 'సదితి లింగావిశేషా ద్విశేషలింగాభావాచ్చైకో భావః' (వై. సూ. 1.2.17) అను సూత్రమురీతి అందు లింగావిశేషముచేతను, విశేషలింగాభావము చేతను సత్ ఏకమైయుండును. అనగా 'సదిత్యాకారకం జ్ఞానం శబ్దప్రయోగో వా సత్తాయా లింగం' (వై. సూ. ఉ. 1.2.17) ఉన్నదను ఆకారకజ్ఞానముగాని పదప్రయోగముగాని సత్తయొక్క లక్షణము. అది ద్రవ్యగుణకర్మలలో సమానవిశిష్టమై భేదరహితమై 'ఏకైవ తేషు వర్తతే' (వై. సూ. ఉ. 1.2.17) వానిలో నేకమై వర్తించును. మరియు 'సదకారణవనిత్యం' (వై. సూ. 4.1.1) సత్తు అకారణమును నిత్యమును అయియున్నది. అనగా 'అసతః సజ్జాయతే' (వై. సూ. వి. 4.1 1) అసత్తునుండి సత్తుకలుగుననుట తగదు. కావున 'సత్ భావరూపం కించిత్ అకారణవత్ అజన్యం నిత్యం వినాశాప్రతియోగివస్తు' (వై. సూ. వి. 4.1.1) సత్తు సదా భావరూపమై అకారణమై, నిత్యమై, వినాశమునొందనిదై యున్నది.

అట్లు వివరింపబడియున్న సత్తు సామాన్యముయొక్క పర రూపమై యొప్పారుచున్నది.

విశేషము

విశేషము నాబడుటవలననే 'అణు మహదితి తస్మిన్ విశేషభావాత్ విశేషాభావాచ్చ' (వై. సూ. 7.1.11) అణు పరిమాణాది లక్షణములు వ్యవహార్యము. అనగా బిల్వాపేక్ష చిన్న రేగు అణువగును. అట్లే రేగుపండుతో పోల్చగా బిల్వ ఫలము మహత్తగుచున్నది. 'విశేషభావామహత్వవిశేషస్యైవ తరతమాది భావేన భావాత్' (నై. సూ. ఉ. 7.1.11) విశేషమే కారణము. తరతమభావరూపమున పరిమాణవిశేషముండుటయే యిందు హేతువుగ ఉపస్కార వివరణము. విశేషము ఏకదేశముకాక ఏకకాలికముగ నుండును. ఒకవస్తువునందు చిన్న పెద్దలు రెండును ఏకకాలమున నుండక, ఒకేకాలమున రెండువస్తువులందు యుండును. ఇట్లే దీర్ఘత్వ హ్రస్వత్వ వ్యవహారముగూడ గ్రహ్యము.

సమవాయము

ఇంతవరకు షట్పదార్థముల సమవాయమువినా ద్రవ్యాది విశేషపర్యంతము గ్రహింపబడియున్నది. పూర్వోక్తముల యన్నింటికంటె సమవాయవిచారణము అత్యంత ముఖ్యము. ఎందులకన దత్త్వవిచారణమున 'కార్యకారణభావస్యాసిద్ధత్వేన శశవిషాణసమానత్వాత్' (వై.సూ.వి. 1.2.1) కార్యకారణ

భావము నిరూపణముగానిచో శశవిషాణపరిసంగమువలె నిష్ఫల మగుటచే గార్యకారణభావముయొక్క విచారణ మావశ్యకము. సూక్ష్మదృష్టి విచారింపచో 'కారణాభావాత్ కార్యాభావః' (వై. సూ. 1.2.1) కారణమే లేకున్నచో గార్యమే అభావ మగును. కాని 'న తు కార్యాభావాత్ కారణాభావః' (వై. సూ. 1.2.2) కార్యము లేకున్నంతమాత్రమున గారణము అభావముకాదు. అనగా కార్యము కారణాధీనముగాని కార ణము కార్యాధీనము కాదు. సర్వకార్యములకు 'అవధిస్తు కారణమేవ' (వై. సూ. ఉ. 1.2.1) కారణమే పరమావధి. కాన కార్యము కారణముపై నాధారపడియుండును. ఈ కార్య కారణభావమే లేకున్న పరిమృత్తి నివృత్తులును లేకపోవునని ఉపపాదన వివరణము. కార్యోత్పత్తికి గారణము ఏకముగాక త్రివిధముగా వైశేషికవాదము. 'తథా చాత్మా జ్ఞానస్య సమ వాయికారణం, ఆత్మనఃసంయోగోఽసమవాయికారణం విషయసన్నికర్షో నిమిత్తకారణమితి' (వై. సూ. వి. 8.1.3) అను రీతి జ్ఞానకార్యము నుదాహరణముగాగైకొనిన నందు ఆత్మ సమ వాయికారణముగను, ఆత్మమనఃసంయోగము అసమవాయముగను, విషయసంబంధము నిమిత్తకారణముగ నగుచున్నది. లేక ఘటకార్యమున మృత్తు, కపాలసంయోగ కులాలులు క్రమమున సమవాయిఅసమవాయి నిమిత్తములుగ నుండును. ఈ మూడుకారణములును గార్యోత్పత్తికి బ్రధానమైనను అందు సమవాయము అతిప్రధానమగుటయు, గార్యమునకు ద్రవ్యత్వము నొసంగున దగుటయు, దాని షట్పదార్థములలో గణాదమునీం ద్రుడు గైకొనెను. దాని నొకించుక బరిశీలింతముగాక.

కార్యోత్పత్తికి 'అసతః సజ్జాయతే' (వై. సూ. వి. 4.1.1) అనునట్లు సత్తాకాక అసత్తు కారణమైయుండునని కొందరివాదము. అనగా బీజనాశనమున అంకురోత్పత్తియని వాని ఉదాహరణము. కాని అవయవరూపములగు కార్యము లకు మూలకారణము అసత్ కాదనియు, సర్వకారణముగ సత్తు గలదనియు గణాదమతము. అందుచే సర్వకార్యములకు మూల కారణమగు సమవాయము అసదూపముకాక, సత్తామాత్ర మనియే నిర్ణయము. అనగా సర్వద్రవ్యములను 'యత్ కార్య ద్రవ్యం తత్ సావయవం యచ్చ సావయవం తత్ కార్యం' (వై. సూ. ఉ. 4.1.2) అనురీతి ఏది కార్యద్రవ్యమో అది సావయవముగను, ఏది సావయవమో అది కార్యముగ నుండును. గాన కార్యములన్నియు సావయవములగుటచే వస్త్రాంటికి సమ వాయమగునది 'తస్మాన్నిరవయవం ద్రవ్యమసదితి' (వై.సూ.ఉ. 4.1.2) అనునట్లు నిరవయవమవధిగాగల 'స ఏష పరమాణుః' (వై.సూ.ఉ 4.1.2) పరమాణువులే అయియుండవలెను. ఇట్లు పరమాణువులు సర్వద్రవ్యములకు ద్రవ్యత్వమునొసంగు సర్వ సమవాయకారణముగా విరాజిల్లుచున్నవి. ఇవియే లేకున్న 'కారణాభావాత్ కార్యాభావః' (వై.సూ.4.1.3) అనుచందము కార్యములే లేకుండుటచే, 'తస్య కార్యంలింగం' (వై.సూ.4 1.2) సర్వత్ర గోచరించుచుండు కార్యరూపములే వానియునికిని నిర్ధా రణము గావించుచున్నవి. కాన 'ఇహేదమితి యతః కార్య కారణయోః స సమవాయః' (వై.సూ. 7.2.26) కార్యకారణ ములలో నొకటి రెండవదానిలో నున్నదను వ్యవహారమునకు

కారణమైనది సమవాయమని నిర్వచింపబడినది. అనగా కార్య కారణములలో నేకరూపమునన్నదే సమవాయము అని అర్థము. ఆ హేతువుచే 'స చాయం నిత్య అకారణత్వాత్, సమవాయికారణాచ్చుత్పత్తినియమః తదనురుద్ధే చ నిమిత్తాసమవాయినాం' (వై.సూ.ఉ. 7.2.26) సమవాయము అకారణమగుటచే నిత్యమై సర్వకార్యోత్పత్తిహేతువగుచు, అసమవాయి నిమిత్తకారణములకంటె విశిష్టమై యున్నది. దీనినే 'కార్యకారణయోరాశ్రయావవయవినోర్యతః సంబంధాత్ ఇహేదమితి ప్రత్యయః స సమవాయః' (వై.సూ.వి. 7.2 26) కార్య కారణములలో, అవయవ అవయవులలో నొకటి యొక్కచో గలదను సంబంధమును తెలుపునది సమవాయమని వివృత్తి కారుడు వచించియున్నాడు. అనగా 'తంతుషు పటః కపాలేషు ఘటః' తంతువుల పటమును, కపాలముల ఘటమును గాంచి, పటఘటములకు దంతుకపాలముల సమవాయములుగ నెరుంగుట యని భావము. కార్యకారణములను పదముల కొక యన్వయ శక్తి గలదనియు, అందు సమవాయము గుణగుణులు, క్రియా క్రియావంతులు, జాతివ్యక్తులు, నిత్యద్రవ్యవిశేషపదార్థములు, ఆధారాధేయముల సంబంధనియమముల నిర్ణయించుచుండును (వై.సూ.వి. 7 2.26).

మరియు 'కారణగుణపూర్వకః కార్యగుణో దృష్టః' (వై. సూ. 2.1.24) కార్యగుణము కారణగుణమున గాంచినగు ననురీతి, 'సమవాయిసః శ్వేత్యాచ్చేచ్ఛ్వేత్యబుద్ధేశ్చ శ్వేతే బుద్ధిస్తే' (వై.సూ. 8.1 9) శ్వేతవర్ణవస్తువునగల శ్వేతత్వము దాని కారణ ద్రవ్యమును గలిగియుండును. కాన 'ద్రవ్యగుణకర్మణాం ద్రవ్యం

కారణం సామాన్యం' (వై.సూ. 1.1.18) ద్రవ్యగుణకర్మలకు సమవాయ మొక్కటియే యైయుండును. సమవాయము ఏక ముగాగాక 'ద్రవ్యాణాం ద్రవ్యం కార్యం సామాన్యం' (వై. సూ. 1.1.23) కార్యద్రవ్యమునకు ద్రవ్యములు కారణముగ నుండును. 'రూపాణాం రూపం' (వై సూ. 1.1.8) ఒక రూపమునకు అనేకరూపములు కారణముగ నుండవచ్చును. కాన వైసూత్రార్థముల ననుసరించి చూచుచో సమవాయికారణము కార్యోత్పత్తికి ద్రవ్యత్వతః కారణమై నిత్యమై కార్యాంతర్గతమై యెప్పుడుమున్నది. అదియే లేకున్న అసలు కార్యోత్పన్నము దుర్లభము. అందుచే దత్త్వశాస్త్రమున దీనికి బలపాధాన్యత యీయబడియున్నది. ఇది ఎల్లప్పుడు ద్రవ్యరూపమునే కార్యకారణముల యుండుననియు గ్రాహ్యము సర్వ కార్యములకు బరమకారణముగ నిత్యములగు పరమాణువులు సమవాయములై విరాజిల్లునను, పరంపరారూపమున నవయవులుగూడ అవయవులకు సమవాయ మగుచుండును. అనగా ఘటోత్పత్తికి మృత్తు పరమకారణ మనుకొనిన, గపాలద్వయము అవయవరూపముననుండియు సమవాయము అయినట్లు అని భావము.

అసమవాయము

సమవాయముతర్వాత అంత ప్రధానమగు అసమవాయి కారణమునుగూర్చియు నిసుమంత విచారించుట అవసరము. 'అసమవాయికారణత్వం చ కార్యకారణభావసంబంధ్యేకార్థసమవేతకారణత్వం' (వై. సూ. ఉ. 10.2.3) వస్తువులో గార్య

కారణసంబంధమున అందు సమవేతమైనకారణము అసమవాయ మనియు, కాన సమవాయముమాత్రమే ద్రవ్యరూపమునగాక 'ద్రవ్యాణాం సంయోగోఽసమవాయికారణం' (వై. సూ. ఉ. 1.1.19) ద్రవ్యములకు అసమవాయము సంయోగరూపమున నుండుననియు అనగా 'కారణసమవాయస్య సంయోగశ పటస్య' (వై. సూ. 10.2.5) వస్త్రమునకు కారణమున సంయోగరూప మున సమవాయమైయుండునది అసమవాయమని యు వివరింప బడియున్నది అసమవాయము మరల 'ఆద్యాలక్ష్మీ ద్వితీయూ మహతీతి వైశేషికపరిభాషా' (వై. సూ. ఉ. 10.2.3) వైశేషిక పరిభాషలో లక్ష్మీ మహతి యని ద్వివిధమై యున్నది. 'తచ్చ కార్యేకార్థసమవాయాత్ కారణైకార్థసమవాయాద్వా' (ఉ. 10.2.3) కార్యరూపద్రవ్యగతమై యుండుటయు, కారణగతమై యుండుటయు ననుభేదమున నాద్వివిధనిభాగ మేర్పడియున్నదని గ్రాహ్యము. అందుచే నది సంయోగాదిరూపకర్మలో నుండుచు, కార్యగతమై లక్ష్మీఅసమవాయమై యుండును (ఉ. 10.2.3). మరల నదే అసమవాయము 'తథా రూపే కారణైకార్థసమ వాయాచ్చ' (వై. సూ. 10.2.4) ఆకార్యమునసే రూపగతమై కారణమున మహతీఅసమవాయముగ నుండును. 'ద్రవ్యారంభే సంయోగస్యాసమవాయికారణస్య లక్ష్మీం ప్రత్యాసత్తిమాహ' (వై. సూ. ఉ. 10.2 5) ద్రవ్యారంభమున సంయోగమునకు లక్ష్మీఅసమవాయమును జెప్పు 'కారణకారణసమవాయాచ్చ' (వై సూ. 10.2.6) కారణకారణమున సమవాయమై 'సంయో గస్య క్వచిత్ మహత్యా ప్రత్యాసత్త్యా కారణత్వం' (వై.సూ. ఉ. 10.2.6) సంయోగమునకు మహత్యాసమవాయముగూడ

చెప్పబడును అనియు వివరింపబడియున్నది. అనగా కారణ దృష్ట్యా మహతీ అసమవాయమనియు, కార్యదృష్ట్యా లఘ్వీ అసమవాయమనియు నెరుంగనగును.

దివ్యముల సంయోగరూపమునను, శబ్దాదిపృథక్త్వాది గుణములలో సజాతీయకారణగుణ అసమవాయముగను, బుద్ధ్యాది ఆత్మగుణములలో మనఃసంయోగ అసమవాయముగను వివిధరీతుల నీఅసమవాయము గోచరించుచున్నది. ఇది ఎచ్చట యున్నను, క్రియారూపమై యొప్పారుచుండుననుట విదితము.

నిమిత్తము

'విషయసన్నికర్షో నిమిత్తకారణం' (వై.సూ.వి. 8.1.3) విషయసామీప్యమే నిమిత్తకారణముగా నిర్వచింపబడియున్న తృతీయకారణమునుగూడ కొంత చూచెదముగాక. 'పటోత్పత్తౌ తంతూనాం సమవాయికారణత్వవత్ నిమిత్తకారణత్వమపి' (వై. సూ. ఉ. 10.2.2) పటోత్పత్తియందు సమవాయికారణమువలె నిమిత్తకారణముగూడ తంతువులకు గలదు. పటోత్పత్తికి తురీతంతుసంయోగముగూడ కారణమగుచున్నది. ఆ తురీతంతుసంయోగము నిమిత్తకారణమనబడును.'సంయుక్తసమవాయాదగ్నేర్వైశేషికం' (వై. సూ. 10.2.7) సంయుక్తసమవాయరూపమున నగ్నియొక్కవిశేషలక్షణముల నిమిత్తకారణము గలదు. అనగా అగ్నియంటగల యుష్ణత్వము, పాకజముల సంయుక్తసమవాయమై పాకజరూపముల నేర్పరచుచు నిమిత్తకారణముగ నగుచున్నది. పాకజములగల ఉష్ణత్వమే

నిమిత్తకారణముగ తెలుపబడియున్నది. 'సమవాయికారణా సమవాయికారణభిన్నం కారణం నిమిత్తకారణమితి సామాన్య లక్షణం బోధ్యం' (వై. సూ. వి. 10.2.7) సమవాయాసమ వాయముల విభిన్నమైన కారణము నిమిత్తకారణముగా సామాన్య నిర్వచనమని గ్రహింపుము.

వైవిధాన గారోత్పత్తికి సమవాయాసమవాయ నిమిత్త కారణత్రియ మవసరమేయైయున్నను, గార్యమునకు ద్రవ్యత్వ మును బ్రసాదించు సమవాయమే ముఖ్యమగుట షట్పదార్థము లలో సమవాయమే గ్రహింపబడి అందే అసమవాయ నిమిత్త ములు అంతర్గతములుగా జేయబడినవి.

అభావము

వైశేషికవాదమునకు షట్పదార్థి అని కొందరు సిద్ధాం తులు నామకరణ మొనరించియున్నను, కొందరు పూర్వోక్త ద్రవ్యాదిసమవాయపర్యంత షట్కమునకు నభావమునుగూడ చేర్చి సప్తకముగ జేసి సప్తపదార్థి అని నామంబొసంగిరి. కణాద మహర్షి తన సిద్ధాంతమున కట్టి పేరొసంగినట్లు ఎక్కడను సాక్ష్యము అగోచరము. తన సూత్రములలో ద్రవ్యాదులలో అభావముగూడ 'అభావప్రత్యక్ష' అనుశీర్షికకిందన కణాదుడు చర్చించియున్నాడు. యథార్థమున అభావమైయున్నను, సిద్ధాం తమున భావరూపముదాల్చి ప్రాముఖ్యత నార్జించియున్న అభావ విచారణమునుగూడ గానింతముగాక!

'సదితి యతో ద్రవ్యగుణకర్మసు సా సత్తా' (వై. సూ. 1.2 7) ద్రవ్యగుణకర్మలయొక్క కలిమిని సూచించునది సత్తా యనియు, కాని అది 'ద్రవ్యగుణకర్మభ్యోఽర్థాంతరం సత్తా' (వై. సూ. 1.2 8) ద్రవ్యాదిత్రయమున కన్యమనియు బూర్వము సత్తా నిర్వచింపబడియున్నది. అనగా సత్తా ద్రవ్యాదులన్యోన్యాపేక్షికములై ద్రవ్యాదికకలిమిచే సత్తాయును, సత్తాచే ద్రవ్యాదులును విదితమగుచుండును. కాని 'సత్యపి ద్రవ్యత్వే మహత్వే రూపసంస్కారాభావాద్వాయోరనుపలబ్ధిః' (వై. సూ. 4 1.7) ద్రవ్యత్వమహత్వములు గలిగియున్నను, రూపసంస్కారము లేమిచే వాయురూపము అనుపలబ్ధమగుచున్నది. అట్లే 'తేన రసగంధస్పర్శేషు జ్ఞానం వ్యాఖ్యాతం' (వై. సూ. 4.1.9) రసగంధస్పర్శాదిక అనుపలబ్ధికూడ ఆయా సంస్కార రాహిత్యమువలననే గలుగుచున్నదను సూత్రములచే గేవలము ద్రవ్యాదికము లేకపోవుటచే సత్తారహిత మేగ్పడుచున్నదనుటకు వీలులేదు. ద్రవ్యాదికగుణోపలబ్ధి ఆయా యింద్రియ గోచరమగుటచే నన్నిటి కొకేవిధాన ఉపలబ్ధజ్ఞాన మేర్పడక వివిధరీతుల గలుగుచు, సత్తాస్ఫూర్తిని కలుగజేయును. ఉదాహరణమునకు ద్రవ్యములనున్న గురుత్వము అనుద్భూత రూపము గలదగుటచే నపత్యక్షమైయున్నను, దానియొక్క సత్తారూప అస్తిత్వమునకెట్టి హానియు లేదు. అందుచే అనుద్భూతరూపమునన్న సత్తా విషయముగాక సర్వవిధముల సత్తాన్వయి కేకరూప అసత్తు లేక అభావమే యిట గాహ్యము. సామాన్యముగా 'దృష్టేషు భావాదదృష్టేష్వభావాత్' (వై. సూ. 8.2.2) అనురీతి దృశ్యములు భావరూపములనియు నదృ

శ్యములు అభావరూపములనియు ననుట పరిపాటియైయున్నను అదృశ్యములైనంతమాత్రమున సభావములనుటకు వీలుగాను పించదు. అందుచే నీఅభావప్రత్యక్షము అవశ్య విచారణీయమైయున్నది.

ప్రాగభావము

అభావము నాలుగు ప్రత్యక్షము ప్రాగభావ, ప్రధ్వంసాభావ, అన్యోన్యాభావ, అత్యంతాభావ, సాముకాభావములుగ పంచవిధములైయున్నది. అందు 'క్రియాగుణవ్యపదేశాభావాత్ ప్రాగసత్' (వై. సూ. 9.1.1) క్రియాగుణ వ్యపదేశము లేకుండుటచే కార్యము కార్యోత్పత్తికి బూర్వము అసదై యుండుననుగాన కార్యముయొక్క పూర్వాభావస్థితిని ప్రాగభావమందురు. అనగా 'కార్యోత్పత్తేః ప్రాక్ కార్యం ఘటపటాది అసత్' (వై.సూ. ఉ. 9.1.1) కార్యోత్పత్తికి బూర్వము ఘటపటాది కార్యములు లేవు. 'తత్కాలీన స్వజనకాభావప్రతియోగీత్యర్థః' (వై. సూ. ఉ. 9.1.1) ఆకాలమునసున్న చో స్వజనకభావవిరుద్ధమగుట లేదని యర్థము. 'అత్ర హేతు క్రియాగుణవ్యపదేశాభావాత్' (వై.సూ.ఉ. 9 1.1) అక్కడ కార్యగతమగు క్రియాగుణాదులు లేకుండుటయే కార్యాభావమును వ్యక్తము చేయుచున్నవి. అట్లుకానిచో, ఘటమున్నదనియు, వ్యవహార మపేక్షింపబడవలసియుండుటచే ఘటోత్పత్తికి ముందు ఘటవిశిష్టమగు గుణకర్మలభానమనుట ఉచితము. అందుచేతనే 'ఘటసిద్ధౌ ఘటశ్చలతి ఘటఃశ్యామ' (వై. సూ. వి. 9.1.1) ఘటముగలదు. ఘటము కదలు

న్నది. ఘటము నల్లగనున్నది అను వ్యవహారములు ఘటోత్పత్తికి బూర్వము లేవు. అంచుచే గుణకర్మల కధిష్ఠానమగు కార్యము లేకుండుటను ప్రాగభావమందును.

ప్రధ్వంసాభావము

అట్లే 'సదసత్' (వై. సూ. 9.1.2) సత్తు అసత్తగును అను సూత్రప్రకారము ఉన్నది లేకుండపోవుట ప్రధ్వంసాభావమని చెప్పబడుచున్నది. కారణవ్యాపారమునకు బూర్వము ప్రత్యక్షానుమానపరిమాణములప్రకారము కార్యముయొక్క అభానమెట్లు తెలియబడుచున్నదో అట్లే భావరూపమగు ఘటాది కార్యము వినాశనమైనపిమ్మట, ప్రత్యక్షానుమానప్రమాణముల నలన నభావమని స్పష్టము. దీనినే 'స చాయమభావో ధ్వంస ఇతి' (వై. సూ. ఉ. 9.1.2) ధ్వంసమని అందురు. అందుచే ఘటము ధ్వంసమైనది అను వ్యవహార మేర్పడుచున్నది. పూర్వదృష్టమైన ఘటరూపము అదృశ్యమగుటచే నాఘటముయొక్క అభావప్రత్యక్షి మేర్పడుచున్నది. ఈ అభానప్రత్యక్షమున బూర్వదృష్టఘటసంస్కారము సహాయభూతముగనుండి ఘటాభావమును గోచరింపజేయుచున్నది. ఒక్క-ప్రాగభావప్రత్యక్షమునకాక శేషమగు అభానప్రత్యక్షవిధానముల అన్నింటిలో బూర్వదృష్ట ఘటసంస్కారము ముఖ్యముగానుండును. ప్రాగభావప్రత్యక్షమున భవిష్యత్కాలిక ఘటరూపమును కారణమున అనుమానప్రమాణమును ఆశ్రయించి గ్రహించెదము.

పూర్వకాలిక సత్తారూపమునుగలిగి వర్తమానమున నభావ మైన వస్తువును, సంస్కారబలమున నభాసముగ గ్రహించు టయే ప్రధ్వంసాభావప్రత్యక్ష రహస్యము.

అన్యోన్యాభావము

సామన్యముగ అభావశబ్దమునకు సందర్భముననుసరించి పాగభావప్రధ్వంసాభావములే యన్వయింపబడినను, అన్యోన్యా భావ అత్యంతభావమును శాస్త్రమున ప్రఖ్యాతములే. అందు 'సచ్చాసత్' (వై. సూ. 9.1.4) సత్తుగూడ అసత్తుయే అను సూత్రము అన్యోన్యాభావ వివరణముగావించును. 'ప్రతీయతే భవతి హి అసన్నశ్వో గవాత్మనా అసన్ గౌరశ్వాత్మనా' (వై. సూ. ఉ. 9.1.4) అశ్వము గోవుతో నేకముకాదు, అటులే గోవు అశ్వముతో నేకముగాదు. అందుచే 'అనశ్వో గౌ: అగౌరశ్వశ్చ' (వై. సూ. ఉ. 9.1.4) గోవు గుర్రము కా దు, గు ర్రి ము గో వు కా దు, అ ను వ్యవహా ర ము గ ల దు. అప్పుడు 'తదస్యా మశ్వాన్యోన్యాభావ వాన్ గౌ: పటాన్యోన్యాభావవాన్ ఘట:' (వై.సూ. ఉ. 9.1.4) అశ్వమునకు అన్యోన్యాభావముగలది గోవు, పటమున కన్యోన్యాభావముగలది ఘటము. అనగా 'ఇత్యాన్యోన్యాభావ ఏవ తాదాత్మ్యాభావాపరనామా భాసతే' (వై.సూ.ఉ. 9.1.4) ఈవిధముగ సన్యోన్యాభావము తాదాత్మ్యభావరహితమును దెలుపుచున్నది. ఇట్టి అన్యోన్యాభావము నిత్యముగానుండును అని ఉపస్కారకర్త వివరించియున్నాడు.

అత్యంతాభావము

'యచ్చాన్యదసదతస్తదసత్' (వై. సూ. 9.1.5) అస త్తుల కన్నింటికి అన్యమైయున్నది అత్యంతాసత్ అనబడును అనుసూత్రమున చతుర్థాభావమైన అత్యంతాభావము వివరింప బడియున్నది. పూర్వోక్తమైన త్రివిధ అభావముల కన్నింటికి అన్యమైనది అత్యంతాభావమని భావము. దానినే 'ఉక్తా భావత్రయాభిన్నో యోఽభావః సోఽత్యంతాభావ ఇతి' (వై. సూ. వి. 9.1.5) అని పూర్వార్థమునే స్పష్టముగ దెలుపు చున్నది. ఎట్లన 'తత్ర ప్రాగభావస్య ఉత్తరావధికత్వం ప్రధ్వం సస్య పూర్వావధికత్వం, అన్యోన్యాభావస్య ప్రతియోగి సమా నాధికరణత్వం' (వై. సూ. వి. 9.1.5) వీనిలో ప్రాగభావము నకు నుత్తరావధియు, ప్రధ్వంసమునకు బూర్వావధియు, అన్యోన్యాభావమునకు బ్రతియోగసమానాధికరణత్వములుండ, 'అత్యంతాభావస్య తు త్రితయవైధర్మ్యం' (వై. సూ. వి. 9. 1.5) అత్యంతాభావము ఆమూడింటికి వైధర్మ్యము గలిగియున్న దని వివృత్తికారుని వ్యాఖ్యానము. 'అభూతం నాస్తీత్యనర్థాం తరం' (వై.సూ. 9.1.9) ఎప్పుడును లేనిదే అభూత మని వచింప బడుచున్నది. ఈవస్తువు లేదు అనుట ప్రధ్వంసాభావము తెలుపుచుండ, ఉన్నట్లుగ వ్యవహారములేనిది అత్యంతాభావ ముగ బరిగణింపబడును. అందుచేత 'అభూతమిత్యుత్పాద వినాశానాలంబనత్వం దోద్యోతయతి' (వై. సూ. ఉ. 9.1.9) ఉత్పత్తివినాశనములు లేకుండుదానిని అభూతమనియు దానినే అత్యంతాభావమనియు సందు రు. 'ఏవం చ యద్వస్తు యత్ర న కదాఽపి భవిష్యతి న చ కదా

చిద్భూతం తస్య వస్తునస్తత్వాత్యంతాభావో మంతవ్యః' (వై. సూ. ఉ. 9.1.9) ఎప్పుడు వస్తువు పూర్వాపరములందు లేకున్నదో, అది అత్యంతాభావముగ గ్రాహ్యము. భూతభవిష్యత్కాలములపై నాధారపడియుండు ప్రధ్వంస ప్రాగభావములవలెగాక 'అతిప్రవాయమాత్యంతికసైకాలిక ఇత్యభిధీయతే' (వై. సూ. ఉ. 9.1.9) అత్యంతాభావము త్రైకాలికముగ నుండును. అందుచే నిది 'సనాతనశ్చ' (వై. సూ. వి. 9.1.5) సనాతనము అనగా నిత్యముగా చెప్పబడియున్నది.

సామయికాభావము

పైనుదాహరింపబడిన చతుర్విధ అభావములుగాక 'నాస్తి ఘటో గేహే ఇతి సతో ఘటస్య గేహసంసర్గప్రతిషేధః' (వై. సూ. 9.1.10) ఇంట ఘటములేదు అను వ్యవహారము నభావమగు ఘటమునకు గృహమునకును సంబంధముగలదు. ఇచ్చట, ఘటాభావమునకు 'నత్యంతాభావః' (వై. సూ. ఉ. 9.1.10) అత్యంతాభానము నన్వయించుటకు వీలులేదు. ఎందుల కన 'కదాచిత్తత్ర ఘటసత్వాత్' (వై. సూ. ఉ. 9.1.10) మరొక స్థానమున ఘటముండుట కారణము. 'నాపి ప్రాగభావప్రధ్వంసౌ' (వై.సూ.ఉ. 9.1.10) ప్రాగభావ ప్రధ్వంసములునుగావు. 'తయోశ్చ సమవాయికారణమాత్రవృత్తిత్వాత్' (వై. సూ. ఉ. 9.1 10) ఆరెండును, సమవాయి కారణముపై నాధారపడియుండును. 'నాప్యుత్పాదవినాశశీలోఽత్యంతాభావ ఏవ' (వై.సూ. ఉ. 9.1.10) ఉత్పత్తివినాశ

రహితమగు అత్యంతాభావమును కాదు. 'ఆత్యంతికశ్చోత్పా దవినాశనశీలశ్చేతి వినోధాత్' (వై. సూ. 9 1.10) అత్యంతా భావమునకును, ఉత్పత్తివినాశ శీలత్వమునకు విరోధత్వ ముండుటచేత కానేరదు. ఇక 'నాపి చతుర్థ ఏవాయం సంసర్గా భావ:' (వై.సూ.ఉ. 9.1.10) నాల్గవదియగు సంసర్గాభావము కాదు. ఆద్యత్రియుఅభావములును లేకుండుటచేతనని ఉప స్కార కారుడు వివరించియున్నాడు. అందుచే గృహమున ఘటము ఒకకాలముననుండి మరొకకాలమున మాత్రము లేకుండుట ఒక విధమైన అభావరూపముగ నున్నది. ఈ యభావము పూర్వోక్త అభావచతుష్టయమున నన్వయింప నసాధ్యము. ఇచ్చట ఘటాభావము తాత్కా లికముగ గోచరించును. పూర్వస్థానమునకు మరల ఘటము ప్రవేశించియున్నచో, సామయికాభావమని శాస్త్రజ్ఞులందురు. 'యత్ర భూతలే పూర్వం ఘటాదికం స్థితమథాపనారితం పునరా నీతం చ'(వై.సూ.వి. 9.1 5)ఎప్పుడుభూతలమున ఘటాదులుండి తర్వాత తీసివేయబడి మరల పెట్టబడినవో, ఆపూర్వాపరములకు మధ్యగల ఘటాభావమును, 'సామయికనామాచతుర్థ: సంస ర్గాభావ ఏవ ప్రతీయతే' (వై. సూ వి. 9.1.5) చతుర్థమగు సంసర్గాభావము సామయికాభావముగ ప్రతీతి అని వివృత్తి కారుని వివరణము.

అందుచే దవ్యమయొక్క అస్తిత్వమునకు దోడుగ అభావరూప నాస్తిత్వముగూడ బ్రధానమగుటచే ద్రవ్యగుణ, కర్మ,సామాన్య,విశేష,సమవాయములలో నభానమునకుగూడ గొందరు వైశేషికసిద్ధాంతులు సమానప్రతిపత్తినొసంగి వైశేషిక

మునకు సప్తపదార్థియనియు బ్రఖ్యాతి నార్జింపజేయుట సముచిత మేయని తోచెడిని. దీనివలన పృథివ్యాది ఆత్మపర్యంతమగు నవద్రవ్యములయొక్క ద్రవత్వాది అభావపర్యంత లక్షణవిచారము సేయుచే 'తత్త్వం జ్ఞాయతేఽనేనేతి తత్త్వజ్ఞానం' (వైశే.సూ.ఉ. 1.1.4) అని నిర్వచింపబడిన తత్త్వజ్ఞానముగాన, 'ఏతాదృశం తత్త్వజ్ఞానం వైశేషికశాస్త్రాధీనం (వైశే. సూ. ఉ. 1.1.4) ఆతత్త్వజ్ఞానము వైశేషిక శాస్త్రాధీనమగుటచేతను, 'ఆత్యంతిక దుఃఖనివృత్తి' రూప నిఃశ్రేయససిద్ధికై యీసిద్ధాంతము నింకను దరచి చూచెదముగాక.

సృష్టి చింతనము

ఇంతవరకు ప్రపంచసృష్టి కాధారభూతములగు పృథివ్యాదికమును, వాని విశిష్టములగు ద్రవ్యాదుల గ్రహించి యున్నాము. కాని యీ ద్రవ్యములు ఉత్పాద్యములాఁ ఎట్లు? ఉత్పాదనమునకు గారకులెవరు? ఉత్పత్తి సామగ్రి ఎద్ది? అను ప్రశ్నాపరంపరలకు వైశేషికమెట్లు సమాధానమొసంగెనో ఎట్లు సమర్థించెనో కనుగొందము.

పూర్వోక్తవిధానమున లోకవ్యవహారాపేక్షిక దృష్టి తిలకించినచో సావయవపదార్థములన్నియు బరాపేక్షికములై కారణాధీనమై యుండును. కావుననే 'కారణాభావాత్ కార్యాభావః' (వైశే సూ. 1.2.1) కారణము లేకున్న కార్యమే అభావమగుచున్నదని నుడువబడియున్నది. కారణములు నాబడు సమవాయాసమవాయినిమిత్తములలో 'కారణమితి ద్రవ్యే కార్య

సమవాయాత్' (వై. సూ. 10.2.1) అను సూత్రవిధానమున గార్యములో నిమిడియున్న ద్రవ్యరూపకారణము సమవాయము కాన, నిదియే ద్రవ్యోత్పత్తికి మూలకారణ మగుచున్నది. అసమవాయము క్రియారూపమై ఉత్పత్తికి హేతువగుచున్నది. నిమిత్తముగూడ నుత్పత్తికి గారణము. కావున పృథివ్యాది ద్రవ్యనాశకమునకు వానివలనగల్గిన యీయనంతసృష్టికి యీ త్రివిధకారణము లెట్లున్నవో గ్రహింతము.

సర్వద్రవ్యముల కాధారముగ సృష్టికిపూర్వము, సృష్టి అనంతరమును, సర్వగతముగ 'పార్థివా జలీయాశ్చ తైజసా వాయవీయాశ్చ పరమాణవ: సర్వాసు దిక్షు సర్వేషు దేశేషు చ సంతి' (వై. సూ. వి. 4.2.6) పృథివ్యప్తేజోవాయుసంబంధముగ పరమాణువులు సర్వదిక్కుల సర్వదేశముల నావరించియుండును. అవి మూర్తివంతములగుటకు బూర్వము యీపరమాణువులు 'పరమాణోర్మహత్వాభావాన్న ప్రత్యక్షమితి భావ:' (వై. సూ. వి. 4.1.6) మహత్వరూపవ్యాప్తి లేకుండుటచే నపరిత్యక్షములై 'పరమాణుత్వపరమహిస్వత్వే పరమాణువర్తినీ' (వై. సూ. ఉ. 7.1.8) అను సూత్రవివరణమురీతి అత్యల్ప హ్రస్వత్వ విశిష్టమై పరమాణువులుండును. వాని అస్తిత్వ నిరూపణార్థము 'పర మాణుసిద్ధిప్రకారస్తు త్రసరేణు:' (వై. సూ. వి. 2.1.12) త్రస రేణువు నాబడు సూర్యరశ్మియందుగోచరించు రేణువును గొంతవరకు నుదాహరింపనగును. కాని యాత్రసరేణువు 'సావ యవశ్చాక్షుషద్రవ్యత్వాత్ ఘటవత్ త్రసరేణోరవయవా:' (వై. సూ. వి. 2.1.12) ఘటాదులవలె త్రసరేణువు నేత్రదృష్టి గోచరమై యుండుటచే నదియు సావయవి యగుచున్నది. కాన

'తస్మాన్నిరవయవం ద్రవ్యమవధిః స ఏవ పరమాణుః' (వై. సూ. ఉ. 4.1.2) సావయవియగు ద్రవ్యమునకు నిరవయవి యవధిగా నుండవలయుననుగాన నిరవయవిమగుచు బరమావధిమగు నది పరమాణువే యగును. దృశ్యమానమగు సర్వేంద్రియముల కంటె సతిసూక్ష్మమగు త్రిసరేణువుకంటె బరమసూక్ష్మమై 'అనిత్య ఇతి విశేషతిః ప్రతిషేధభావాః' (వై. సూ. 4.1.4) ప్రతిషేధమగు ననిత్యత్వము విశేషముల నాశ్రయించియుండు ననురీతిగ అనగా సావయవుల ననిత్యముండునుగాన 'తథా చావయవీ న నిత్యః' (వై. సూ. వి. 4.1.4) అవయవి అనిత్యమగును గాన సర్వాధిష్ఠానమైనది నిత్యమగుట సిద్ధాంతమగుటచే 'తస్మాన్నిరవయవం ద్రవ్యమవధిః' (వై.సూ.ఉ 4.1 2) అనుటయు చాల సమంజసముగనున్నది. అంటుచే సర్వసృష్టికవధిగా పరమాణువు గలదని నిర్ణయము. ఇక 'నిత్యం పరమాణుత్వ త్తి' (వై. సూ. ఉ. 7.1.11) పరమాణువు నిత్యమైనదనియు గ్రాహ్యము. అట్టిచో 'పరమాణోరనిత్యత్వనిమయా సర్వాప్యనుమితిః అవిద్యా భ్రమరూపా ఆభాసపరిభవత్వాత్' (వై. సూ. ఉ. 4.1 5) పరమాణువు అనిత్యమనుట కేవలము అవిద్య, భ్రాంతి, ఆభాసా జనితముగ నుండుననుట నిర్వివాదము. కావున నిత్యమగు బరమాణువు 'పరమాణురూపస్య మూలకారణస్య సిద్ధిః' (వై. సూ వి. 4.1.2) సర్వసృష్టికి మూలకారణమగుట సిద్ధమైనదని ముఖ్య తాత్పర్యము.

పై వివరింపబడిన పరమాణువులు 'నిత్యం పరిమండలం' (వై.సూ. 7.1.20) అను సూత్రరీతి నిత్యములు. 'పరిమండలశబ్దో పరమాణుపరిమాణం తద్వినిష్టం పరిమాణం చ పరిభాషయా

నదృష్టమే నియమించుచున్నది. అనగా ఈశ్వరసంకల్ప హేతువు అదృష్టమే అనుచున్నది. కాన పై నచింపబడిన తెరంగున సృష్టికి ఉపాదానములగు బరమాణువులలో, నీశ్వరాపేక్షయు అదృష్టకర్తృత్వమును కలిసి జీవ పూర్వకర్మానుసారముగా స్పందనరూప ఆద్యకర్మ కలిగించుచున్నది. ఇచ్చట అదృష్టము 'ధర్మాధర్మానదృష్టం స్యాత్' (కారికావళి. 161) ధర్మాధర్మ రూపమని కారికావళీకర్త నిర్వచించియున్నాడు. అందుచే ధర్మాధర్మరూపమునను జీవగత పూర్వకర్మప్రాబల్యమున నీశ్వరసృష్టిసంకల్పముగలిగి జగదుత్పత్తి పరమాణుసమవాయ త్వమున సరుచున్నదని తాత్పర్యము.

ఇట్లు పరమాణుకోటిలో స్పందన మేర్పడినతోడనే 'క్రియావత్త్వాద్గుణవత్త్వాచ్చ' (వై. సూ. 2.1.12) పరమాణు వులు క్రియాగుణముల గలిగియుండుటచేత, అనగా 'ద్వ్యణు కారంభక సంయోగాదిరూపగుణవత్త్వం తదనుకూలక్రియా వత్త్వం చ పరమాణావవశ్యమంగీకార్యమితి' (వై.సూ. వి. 2.1.12) పరమాణువులలో ద్వ్యణుకోత్పత్తికారకమగు సంయోగరూప గుణమును, తదనుకూలక్రియయు నుండుట యంగీకార్యమనుటచే, పరమాణువులనుండి ద్వ్యణుకోత్పత్తి యేర్పడుచున్నది. ఈ క్రియాగుణము పరమాణువులలో నంతర్గతముగనే యున్నది. ఏతత్కారణమున ద్వ్యణుకములనుండి త్రసరేణువు లనబరగు త్ర్యణుకములును, చతుష్కములును వానిననుసరించి పృథివ్యాది భూతకోటియు నుత్పత్తినొందెను. 'తత్ర పరమమహత్త్వపరమ దీర్ఘత్వే విభుచతుష్టయవర్తినీ, పరమాణుత్వాపరమసూక్ష్మత్వే పరమాణువర్తినీ, అవాంతరాణుత్వావాంతరహ్రస్వత్వే ద్వ్యణు

నదృష్టమే నియమించుచున్నది. అనగా ఈశ్వరసంకల్ప హేతువు అదృష్టమే అనుచున్నది. కాన పై నచింపబడిన తెరంగున సృష్టికి ఉపాదానములగు బరమాణువులలో, నీశ్వరాపేక్షయు అదృష్టకర్తృత్వమును కలిసి జీవ పూర్వకర్మానుసారముగా స్పందనరూప ఆద్యకర్మ కలిగించుచున్నది. ఇచ్చట అదృష్టము 'ధర్మాధర్మానదృష్టం స్యాత్' (కారికావళి. 161) ధర్మాధర్మ రూపమని కారికావళీకర్త నిర్వచించియున్నాడు. అందుచే ధర్మాధర్మరూపమునను జీవగత పూర్వకర్మప్రాబల్యమున నీశ్వరసృష్టిసంకల్పముగలిగి జగదుత్పత్తి పరమాణుసమవాయ త్వమున సాగుచున్నదని తాత్పర్యము.

ఇట్లు పరమాణుకోటిలో స్పందన మేర్పడినతోడనే 'క్రియావత్త్వాద్గుణవత్త్వాచ్చ' (వై. సూ. 2.1.12) పరమాణు వులు క్రియాగుణముల గలిగియుండుటచేత, అనగా 'ద్వ్యణు కారంభక సంయోగాదిరూపగుణవత్త్వం తదనుకూలక్రియా వత్త్వం చ పరమాణావవశ్యమంగీకార్యమితి' (వై.సూ. వి. 2.1.12) పరమాణువులలో ద్వ్యణుకోత్పత్తికారకమగు సంయోగరూప గుణమును, తదనుకూలక్రియయు నుండుట యంగీకార్యమనుటచే, పరమాణువులనుండి ద్వ్యణుకోత్పత్తి యేర్పడుచున్నది. ఈ క్రియాగుణము పరమాణువులలో నంతర్గతముగనే యున్నది. ఏతత్కారణమున ద్వ్యణుకములనుండి త్రసరేణువు లనబరగు త్ర్యణుకములును, చతుష్కములును వానినానుసరించి పృథివ్యాది భూతకోటియు నుత్పత్తినొందెను. 'తత్ర పరమమహత్త్వపరమ దీర్ఘత్వే విభుచతుష్టయవర్తినీ, పరమాణుత్వాపరమసూక్ష్మత్వే పరమాణువర్తినీ, అవాంతరాణుత్వావాంతరహ్రస్వత్వే ద్వ్యణు

కవర్తినీ' (వై. సూ. ఉ. 7.1.8) సర్వవ్యాప్తములగు నాకాశ కాల దిగాత్మలు నాచతుష్టము, అణుపరిమాణమగు మనస్సు, మధ్యమపరిమాణముగల బృధివ్యాదిభూతములును మొదలగు బదార్థములు పరమాణుస్ప్రలనుండి జనించెను. అందు 'తథా చాకాశేవత్ పరమాణుభ్యో వాయున్నిత్యం' (వై. సూ. ఉ. 2.1.11) అట్లు ఆకాశమునకెపరమాణులక్షణముగలిగినద్రవ్యముగు టచే వాయువు పరదర్వ్యాశ్రయములేని శుద్ధదర్వ్యమైయున్నది. అందుచే సది నిత్యమైగూడ రూపోద్భవంచున్నది. ఆకాశాత్మలు గూడ సర్వవ్యాప్తములై నిత్యములై 'గగనాదానంత్యావయవిని' (వై. సూ. వి. 1.1.9) గగనము నిరవయవి యనురీతి పరమాణుజన్యమై రాజిల్లుచున్నది. పూర్వోక్తవిధానమున నిత్యత్వము నిరవయవికే యుండునుగాన, అనిత్యమగుదానికి సావయవత్వముగాన, 'తథా చావయవీ న నిత్య ఇతి ప్రతిషేధో భవతి' (వై.సూ. వి. 4.1.4) అనురీతి అవయవి అనిత్యమై యుండును. ఆకారణమున నిరవయవములగు వాయు,ఆకాశాత్మ దిక్కులు నిత్యములుగా బరిగణింపబడియున్నవి. వీనికి గేవ లము పరమాణువులే సమవాయములుగా నుండును.

అట్లుకాక, అనగా పరమాణుసమవాయములుగాక ద్వ్యణుకాది కల్పితమైన దర్వ్యములు అనిత్యములై మధ్యమ పరిమాణయుక్తములై యుండును. ఆద్రవ్యము లేర్పడుటకు గేపలము పరమాణువులుకాక 'ఇత్యభిధానాత్ పరమాణుభ్యాం ద్వ్యణుకారంభాత్ ద్వ్యణుకాదిపరికల్పితమేణానయవినో మహత ఆరంభస్యోపాదనీయత్వాదితి' (వై.సూ.ఉ. 2.1.11) అని ఉప

స్కారవివరణము. రెండు పరమాణువులుకలిసి ద్వ్యణుకము లేర్పడుచున్నవిగాన, సర్వసృష్టియొక్క సమవాయికారణము ద్వ్యణుకత్ర్యణుకాది క్రియాసంయోగములచేత నేర్పడుచున్నది. ఈద్వ్యణుకాదులే అవయవిద్రవ్యములై అనిత్యములై అన్యద్రవ్యకారణములై యున్నవి. 'అణుత్వం హి కార్యం ద్వ్యణుకమాత్రవృత్తి, నిత్యం పరమాణువృత్తి' (వై. సూ. ఉ. 7.1.11) అనురీతి పరమాణువులకు నిత్యత్వమే లక్షణమైయుండ ద్వ్యణుకములకు హ్రస్వత్వము లక్షణమై యొప్పారుటచే, ద్వ్యణుక కృత దవ్యము హ్రస్వపరిమాణవిశిష్టమైయుండును. 'తతో కారణబహుత్వం కేవలం త్ర్యణుకే మహత్వదీర్ఘత్వే జనయతి' (వై. సూ. ఉ. 7.1.9) వీనిలో త్ర్యణుకములు 'కారణబహుత్వాచ్చ' (వై. సూ. 7.1.9) అనురీతి కారణబహుత్వముచే మహత్వదీర్ఘత్వముల గలుగజేయుచున్నవి. ఈ బహుత్వమునకు గూడ 'తచ్చ బహుత్వమీశ్వరాపేక్షాబుద్ధిజన్యం' (వై. సూ. ఉ. 7.1.9) అను వాక్యానుసారముగ నీశ్వరబుద్ధ్యపేక్ష గలదు.

సృష్టికి సమవాయిసంయోగంచున్న పరమాణువులు 'క్రియావత్త్వాద్గుణవత్త్వాచ్చ' (వై. సూ. 2.1.12) అను సూత్రముప్రకారము క్రియాగుణవిశిష్టములై యుండును. అవి గూడ 'ఏవం చ పృథివ్యాదౌ యథా పరమాణుస్తథా వాయ్వగ్నిష్వపి' (వై. సూ. వి. 2.1.12) అనుచే బృథివ్యప్తేజములలో వలె వాయుస్సులోగూడ పరమాణువులు తమతమ విశిష్ట ధర్మములతో నుండును. ఈ వివిధ గుణవిశిష్ట పరమాణువులు 'ద్రవ్యగుణయోశ్చ సజాతీయారంభకత్వం సాధర్మ్యం' (వై. సూ. 1.1.9) ద్రవ్యగుణములు తమతమ సజాతీయ ద్రవ్యగుణములనే

కలుగజేయు ననురీతి, 'పార్థివాః పరమాణవః పార్థివద్వ్యణుక మారభంతే' (వైశూ.వి. 1.1.9) పృథ్వీదివ్యపరమాణువులు పృథ్వీగుణయుక్త ద్వ్యణుకత్ర్యణుకాదులను గలిగించును.'పార్థివా జలీయాః తైజసా వాయవీయాశ్చ పరమాణవః సర్వాసు దిక్షుసర్వేషుదేశేషు చ సంతి' (వైశూ.వి. 4.2.6) పృథివ్యాప స్తేజ వాయుదివ్య పరమాణుకోటి సర్వత్ర అనంతముగ నుండుటచే ఆయా ద్రవ్యోత్పత్తి యుసనంతముగానగుచు, సృష్టియు ననంతమై అవిచ్ఛిన్నమై యలరారుచున్నది.

సృష్టమగు దివ్యములలో 'మహత్త్వానేకదివ్యత్వాత్ రూపాచ్చోపలబ్ధిః' (వైశూ. 4 1.6) అనేకదివ్యత్వముండు టచే నేది మహత్త్వమగుచున్నదో, దానికి రూపముండుటచే నది దృగ్గోచరమగుచున్నది. కాని మహత్త్వపరిమాణమున్నమాత్ర మున దృగ్గోచరము కాననగరములేదు. దానికి ఉదాహరణము వాయువు. వాయువునకు అనేకదివ్యత్వలోపముండుటచే నది దృగ్గోచరము అగుటలేదు. కాని దానికి స్పర్శసమవాయము మాత్రము గలదు. కాబట్టి 'అనేకదివ్యసమవాయాత్ రూప విశేషాచ్చ రూపోపలబ్ధిః' (వైశూ. 4 1.8) అనేక దివ్య సంయుక్తమగుటచే రూపవిశిష్టములై దివ్యములు దృగ్గోచరము లగుచున్నవి. అనేకదివ్యములనగా పరమాణు ద్వ్యణుకములు గాక 'త్రిసరేణుప్రభృతి తత్సమవాయాత్' (వైశూ.ఉ.4 1.8) త్రసరేణువులనుండి అన్యద్రవ్య ద్వ్యణుకత్ర్యణుకాదులని యర్థము. ఈవిధముగనే 'తేన రసగంధస్పర్శేషు జ్ఞానం వ్యాఖ్యాతం' (వైశూ. 4.1.9) రసగంధస్పర్శజ్ఞానము గాహ్యము. ఎవ్విధమైన

ఆటంకములు లేనప్పుడు యీగుణములు యింద్రియగోచరము లగుచుండునని భావము.

ఈయనంతసృష్టికి సమవాయికారణమని వ్యవహరింపబడు కారణము పరమాణువులనియు తజ్జన్యములగు ద్వ్యణుకత్ర్యణు కాదులనియు సువిదితము. పరమాణువులలో ఆద్యకర్మనాబడు స్పందనము 'అణూనాం ఆద్యకర్మాదృష్టకారితం' (వై. సూ. 5.2.13) అదృష్టమనుకారణమున జనుగుచున్నది. ఈ యదృష్టము 'మణిగమనం సూత్యభిసర్పణమదృష్టకారణం' (వై. సూ. 5.1.15) మణినామక స్వర్ణ జలకటకము చోరాభిముఖముగా నడచుట, అయస్కాంతాభిముఖముగా సూది గమనముచేయుట, 'అగ్నేరూర్ధ్వజ్వలనం వాయోస్తిర్యక్పవన మణూనాం మనస శ్చాద్యకర్మాదృష్టకారితం' (వై.సూ. 5.2.13) అగ్నిఊర్ధ్వముగ జ్వలించుట, వాయువు పార్శ్వములకు వీచుట, అణుపుంజము మనస్సు తొలుత ప్రవృత్తమగుటయు, 'తద్విశేషేణాదృష్టకారితం' (వై. సూ. 5.2.2) విపరీతకర్మలనబరగు భూకంపనాదులును 'వృక్షాభిసర్పణమిత్యదృష్టకారితం' (వై. సూ. 5.2.7) వృక్షము లందు రసమూర్ధ్వముఖముగా బ్రవహించుటయు, 'రాగద్వేషౌ' (వై. సూ. ఉ. 6.2.12) రాగద్వేషములు జనించుట మొదలగు అనేక అనిర్వాచ్యకర్మలకు 'అదృష్టాచ్చ' (వై. సూ. 6.2.12) అదృష్టమే కారణముగా చెప్పబడుచున్నది. మణియుదాహరణ ములో జోరుని పూర్వకృతకర్మయనబడి అసమవాయముగను, భూకంపనాది కార్యములలో దత్కార్యఫలభోక్తలగు బ్రజా నీకముయొక్క పూర్వకర్మనాబడు అసమవాయికారణముగను, వృక్షదృష్టాంతమున బెంచువాని పూర్వకర్మనా అసమవాయము

గను నీటియొక్క సమవాయికారణముగను, అణుమనముల ఆద్యకర్మలో నాయూజీవుల పూర్వకర్మాభావముచే కేవలాసమవాయికారణముగను, రాగద్వేషాదులవిషయమున అనగా సర్వాదులపై అకారణద్వేషాదులందు నసాధారణకారణముగను, అదృష్టము అలరారుచున్నది.

మరియు, 'కారణబహుత్వాచ్చ' (వై. సూ. 7.1.9) కారణబహుత్వమునలన అను సూత్రవివరణమున 'తచ్చ బహుత్వమీశ్వరాపేక్షా బుద్ధిజన్యం' (వై.సూ.ఉ. 7.1.9) ఆబహుత్వము ఈశ్వరాపేక్షాబుద్ధినలన గలుగునుచు, 'తద్బుద్ధేరనేకవిషయత్వే సత్యదృష్టవిశేషోపగ్రహో నియామకః' (వై. సూ. ఉ. 7.1.9) ఈశ్వరబుద్ధిలో నానావిషయత్వము అదృష్టవిశేషమున జరుగునని తీర్మానింపబడుచున్నది. కాన యదృష్టమున జీవకృత పూర్వకర్మఫలమని సాధారణార్థముగ స్వీకరింపనగును. అట్లు అదృష్టము సృష్టికి అసమవాయికారణముగ నేర్పడ ఈశ్వరబుద్ధియన బడు సంకల్పము నిమిత్తకారణముగా నగుచున్నది. అనగా నదృష్ట మచేతనమైయుండుటచేత జేతనుడగు నీశ్వరుడు నిమిత్తకారణుడై పరమాణుస్పందనజన్య సృష్టికి బరమకారణమగుచున్నాడనుటకు నవకాశమేర్పడుచున్నది.

అంతియకాక 'కారణే కాలః' (వై. సూ. 7. 1. 25) సూత్రముననుసరించి 'సర్వోత్పత్తిమన్నిమిత్తకారణత్వాత్కాలస్య పరీక్ష్యతే' (వై. సూ. ఉ. 7.1.25) ఉత్పాద్యములగు సర్వమునకు గాలము నిమిత్తకారణమై యొప్పొందుచున్నది. అనిత్యవస్తుసంచయమునకు గాలము నిమిత్తకారణముగా 'కాలస్య సర్వో

త్పత్తిమన్నిమిత్తకారణత్వం' (వై.సూ.ఉ.2.2.9) అను సూత్రి వ్యాఖ్యగూడ వివరించియున్నది.

వైమిమాంసయందు సృష్టికి గారణములైన సమవాయ ములగు బరమాణువుల జర్చించి వానికి స్పందనహేతువుగ నున్న అదృష్టవిచారణము గావించియుంటిమి. ఇందుమూల మున సృష్టియొక్క ఉత్పత్తిరహస్యము చాలవరకు గ్రహింపబడి నట్లు అగుచున్నది.

ఈశ్వరపరిశంస

వైశేషికమున నీశ్వరున కెట్టి స్థానమీయబడియున్నదో పూర్వము క్లుప్తముగా చూచియున్నాము. ఆవిషయమింక సుమంత పరిశీలించెదముగాక. శ్రీకణాదపోక్త సూత్రపాఠ ములలో యెచ్చోటనైనను నీశ్వరునినామము ప్రత్యక్షముగ నగో చరము. కాని వైశేషికసూత్రములకు 'పదార్థధర్మసంగ్రహ' నామమున భాష్యమును నిర్మించిన ప్రశస్తపాదుడు ఈశ్వరునకు బాధాన్యతనొసంగి, అచేతనములగు బరమాణువులలో సృష్ట్యా దినిజరుగు స్పందినమునకు నీశ్వరుడే నిమిత్తకారణముగ జేసెనని కొందరి అభిప్రాయము. ఉపస్కారనామక వ్యాఖ్యకర్తయగు శంకరమిశ్రులుగూడ అవసరమునుబట్టి ఉచితరీతి సూత్రములలో నాపదము లేకున్నను, తనవ్యాఖ్యలో నీశ్వరపదము సుప్రయో గించియున్నారు. శ్రీకణాదమునీంద్రుని చిత్తమునకు నీ శాస్త్రము కేవలము పదార్థనిరూపణశాస్త్రమైయుండుటచేనీతడు ఈశ్వరపరిశంస అప్రస్తుతమని వదలివేసినను, తర్వాత సిద్ధాం

తులు, సూత్రముల గర్భితముగనున్న ఈశ్వరభావమును బహిర్గతమొనరించిరట్లు తోచుచున్నది.

సాక్షాత్తు సూత్రములలో శాస్త్రాంతరమునను, అంతమునను 'తద్వచనాదామ్నాయస్య ప్రామాణ్యం' (వై.సూ.1.1.3, 10.2.9)అనుచు తన శాస్త్రమునకు బ్రామాణము ఈశ్వరోక్తమైన వేదమేయని శ్రీకణాదమహర్షి సత్తముడు స్పష్టపరచెను. ఈ సూత్రముల 'తత్' అను పదమునకు 'తదిత్యనుపకాంతమపి పరిసిద్ధిసిద్ధతయేశ్వరం పరామృశతి' (వై. సూ. ఉ. 1.1.3) విశ్వ ప్రసిద్ధిగా అనుమానితముగుచుండుటచే పూర్వపరిస్థాపన లేకున్నను 'తత్' పదము ఈశ్వరునకే యున్నయదముగునని శంకరానందుని తాత్పర్యము. ఈవిషయమునే పరిస్థాపించి గ్రంథసమాప్త సూత్రవ్యాఖ్యానమున 'తద్వచనాత్తేనేశ్వరేణ వచనాత్' (వై. సూ. ఉ. 10.2.9) ఈశ్వరవచనమునకాపుటచే వేదము ప్రమాణమనియు సతడు వివరించియుండెను. వేదములు శాసనములగుటచే శాసించు వాడొకడుండుట న్యాయము. కాని సహసాధిక శాఖోపశాఖలుగల నావేషకర్తృత్వము అస్మదాదుల కలభ్యము. అంతియగాక వేదవిషయము నిర్విషయకముగ అతీంద్రియముగకూడ నున్నది. అతీంద్రియవిషయ వివరణము ఇంద్రియబద్ధులమగు మానవసూత్రులము కావింప నేరము. మరియు వేదము మహాజనపరిగ్రహణము నార్జించి యుండుటచే నది సామాన్య పురుష నిర్మితము కానేరదు. కర్తృత్వము పస్ఫుటము ప్యక్తము కానంతమాత్రమున

దోషము లేదు. అనుశ్రుతముగ నీశ్వర కర్తృత్వము తెలి యుబడుచునేయున్నది. అంతియగాక సహస్రాధిక శాఖోప విశిష్టమగు వేదకర్త సర్వస్వతంత్రుడై సర్వజ్ఞుడై యుండవలెను. అది మానవులయెడ అభానము. అందుచే 'వేదే పక్తా యః స్వర్గాపూర్వాదివిషయకసాక్షాత్కారవాన్' (వై. సూ. ఉ. 10.2.9) వేదవక్త స్వర్గాదివిషయకపరిజ్ఞానశీలుడై యుండవల యునుగాన 'తాదృశశ్చ మహేశ్వరాదన్య ఇతి సుష్ఠు' (వై.సూ. ఉ. 10.2.9) అట్టివాడు ఈశ్వరునకన్యము కాదనియు నందుచే నీశ్వరుడే వేదకర్తయనియు శంకరానందుని సంపూర్ణవివరణము. ఇదేవిధముగ 'ఈశ్వరస్యాప్రకాంతత్వేపి ప్రసిద్ధార్థకేన తచ్ఛ బ్దేన పరామర్శో భవతి' (వై. సూ. వి. 1.1.3) పూర్వమే ప్రసిద్ధమైన ఈశ్వరుడే 'తత్' పదమునకు నన్వయమని వివృత్తి కూడ ఉపస్కారమును బలపరచుచున్నది.

అట్లే 'సంజ్ఞాకర్మ త్వస్మద్విశిష్టానాం లింగం' (వై. సూ. 2.1.18) సంజ్ఞాకర్మలు మనకంటె విశిష్టుల సూచించును అనియు 'పరోక్షాప్రవృత్తత్వాత్ సంజ్ఞాకర్మణాం' (వై. సూ. 2. 1.19) సంజ్ఞాకర్మలు పరోక్షములు అను సూత్రద్వయములో నీశ్వరప్రస్తావన గలదని వ్యాఖ్యాతల వాదము. అందు 'సంజ్ఞానామ కర్మ కార్యం క్షితాద్యాది' (వై. సూ. ఉ. 2.1.18) అను సూత్రవ్యాఖ్యానము సంజ్ఞయన నామమనియు కర్మయన పృథివ్యాదిభూతకార్యములనియు వివరించి 'తదుభయమస్మద్వి శిష్టానాం ఈశ్వరమహర్షీణాం సత్వేపి లింగం' (వై.సూ.ఉ. 2. 1.13) ఈరెండును మానవులకంటె విశిష్టులగు ఈశ్వరమహర్షి గణముల నిరూపించుటనియు, ఉపస్కారము వాకొనెను. 'ఘట

పటాదిసంజ్ఞానివేశమపి ఈశ్వరసంకేతాధీనమేవ' (వై. సూ. ఉ. 2.1.19) ఘటపటాదినామములకూడ ఈశ్వరసంకల్పాధీనమే యగును. అంతియగాని 'యత్ర శబ్దో యత్రేశ్వరేణ సంకేతితః స తత్ర సాధుః' (వై. సూ. ఉ. 2.1.19) దేని కేది నామముగ నీశ్వరుడు సంకల్పము చేయునో అది దాని కవ్యయమగును. 'తథా చ సిద్ధం సంజ్ఞాయా ఈశ్వరలింగత్వం' (వై. సూ. ఉ. 2.1.19) అట్లు నామములు ఈశ్వరాస్తికతకు నిరూపకములు. 'ఏవం కర్మాపి కార్యమపీశ్వరలింగం' (వై. సూ. ఉ. 2.1.19) అట్లే కర్మగూడ ఈశ్వర చిహ్నమే యని శంకరానందుడు వ్యాఖ్యానించియున్నాడు. ఇంతకంటె వివృత్తికారుడు 'ఇదానీమీశ్వరప్రకరణారబ్ధమితి భావః' (వై.సూ.వి. 2.1.18) ఇట ఈశ్వరపరిపాదనాప్రకరణ మారంభింపబడుచున్నదని యింక కొంచెము ముందుకు సాగెను. అనగా నీసూత్రములు పరిత్యేకముగ నీశ్వరుని పరిపాదించునని ధ్వవపరచుచున్నాడు. సంజ్ఞాకర్మలు 'సర్వజ్ఞేశ్వర్యసంపన్నానాం ఈశ్వరమహర్షీణాం' (వై. సూ. వి. 2.1.18) సర్వజ్ఞత్వాది ఐశ్వర్యసంపన్నులగు ఈశ్వరమహర్షుల తెలుపునని అతడు వ్రాసెను. అంతియగాక 'యద్యపీదం పూర్వముక్తం తథాపి దార్ఢ్యార్థమిహాశ్వరాద్యనుమానకథానార్థం చ పునర్వచనం' (వై. సూ. వి. 2.1.18) ఈవిషయము పూర్వోక్తమైయున్నను, ఈశ్వరాస్తికతా నిరూపణ దార్ఢ్యతకొరకు పునర్వచనము చేయబడియున్నదని సుదృఢము చేసియున్నాడు. 'అతః నిఖిలసాధుసంజ్ఞాకర్మస్తాదృశసంజ్ఞిపరిత్యక్తస్య శ్రీత్యాదికార్యకర్తృస్మదుపాదానపరిత్యక్తస్య చావశ్యకత్వాత్ సర్వజ్ఞత్వమర్థవశసంపన్నమేవ' (వై.

సూ. వి. 2.1.19) సాధుసంజ్ఞాకర్తృత్వ ముపపన్నమగుట చేతను, కార్యములకు పృథివ్యాదిక కర్తృత్వము సంగతమగుట చేతను, సంజ్ఞార్థదార్ఢ్యములను, త్రిత్వాదికముయొక్క ఉపాదానత్వము నెరింగియుండవలసి నచ్చుటచేతను, ఈశ్వరునికి సర్వజ్ఞత్వము అవశ్యముగ నుండవలయునని విృత్తికారుడు సువిస్పష్టనచనముల దీర్ఘానించియున్నాడు. ఇట్లే పదములకు వాని యర్థములకు గల సంబంధము ఈశ్వరవేీతనీయ (వై.సూ. 6.1.3) నామములుసూ ఈశ్వరసంకల్పమాత్రిము లనియు (వై.సూ. 4.2.8) సనేకసూత్రిముల వ్యక్తమగుచున్నది. కాన నవ్యక్తముగ గణాదసూత్రిములలో నీశ్వరపరిశంసగూడ గోచరమే కాన దానిని వ్యాఖ్యాతలు వెలిబుచ్చినంతమాత్రి మున సిద్ధాంతదోహమును వారు గావింపలేదనియే నిశ్చయము. అందుచే నెట్లు పరిశీలించిచూచినను, అనగా నీశ్వరప్రతిషేధకమనిగాని, ఈశ్వర తాటస్థ్యమనిగాని, 'నాస్తికో వేదనిందకః' (మనుస్మృతి 2.11) అనునట్లు వేదనిందాపరముగగాని అవైదికపరిశంసచేగాని కాణాదమునాబరగు వైశేషికము నాస్తికము కానేరదని సువిస్పష్టము.

జీవపరిస్తావన

పూర్వగ్రంథమున ప్రస్తావింపబడిన ఆత్మయే జీవున కాధారమై యున్నది. ఇదట ఏకాత్మగాక 'ప్రవృత్తినివృత్తిశ్చ ప్రత్యగాత్మని దృష్టే పరతి లింగం' (వై. సూ. 3.1.19)

పరిత్యగాత్మలో గోచరమగు పరివృత్తినివృత్తులే యితరాత్మల యుసికిని సూచించును అను సూత్రార్థము ననుసరించి, సర్వతః ఒకేయాత్మయుండు చో, స్వీయాత్మగత పరివృత్తినివృత్తులుగూడ సర్వత్రా సర్వజీవులందు నుండనలయునను నెపమున నేకాత్మ వాదముఖండింపబడి అనేకాత్మవాదము వైశేషికము సిద్ధాంతము చేయబడియున్నది. 'ఆత్మేంద్రియమనోఽర్థసన్నికర్షాత్ సుఖ దుఃఖం' (వై. సూ. 5.2.15) అనుసట్లు ఆత్మ, ఇంద్రియము మన స్సుల సంయోగమే సుఖదుఃఖానుభూతికి కారణమగుచున్నది. మనస్సు 'ఆత్మక్షే మనసి' (వై.సూ. 5.2 16) సూత్రార్థమురీతి ఆత్మలో సంస్థితమై యుండును. అట్టి మనోవిశిష్టమైన ఆత్మకు 'సుఖదుఃఖేచ్ఛాద్వేషప్రయత్నాశ్చ చాత్మనో లింగాని' (వై. సూ.3.2.4) సుఖదుఃఖఇచ్ఛాద్వేషప్రయత్నములు లక్షణములై యుండ వాని నాత్మ కనుభవమునకు దెచ్చుటకై మనస్సు 'ప్రసిద్ధా ఇంద్రియార్థాః' (వై.సూ.3.1.1) ప్రసిద్ధమైన యిందియార్థముల శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణరూపమునను న్న యిందియసహాయమున వైశరీరమున బ్రవేశించుచున్నది. ఈ ఆత్మేందియమనోయుక్తమగు శరీరమును సమిష్టిస్వరూపమును 'తత్ పునః పృథివ్యాదికార్యద్రవ్యం త్రివిధం శరీరేందియవిష యకసంజ్ఞకం' (వై. సూ. 4.2.1) పృథివ్యాది కార్యద్రవ్యము మరల శరీర, ఇంద్రియ, విషయరూపమున త్రివిధమగుచున్న దనురీతి, భోక్తృభోగ్యభోగములుగా నగుచున్నది. అందుచే ఆత్మేందియమనోసమూహముక్తుడై దేహాస్థుడై యుండువాడే జీవు డనబరగుచున్నాడని వైశేషిక తాత్పర్యము.

గ్రంథారంభమునందే పఠింపబడియున్నట్లు వైశేషికము పదార్థనిరూపణశాస్త్ర మగుటచేత, ఇందు ఈశ్వరపదమేగాక, జీవపదముకూడ కానరాదు. అయినను ఈశ్వరుడులేనే జీవుడును యిందంతర్గతముగ అన్వయించుకొనవచ్చును. ఈశ్వరుకంశు జీవ నిర్వచనము అధికభాగమున గనవచ్చుచున్నది.

జీవుని పరిన్యష్టివిషయమున 'హస్తకర్మణా మనసశ్చ కర్మ వ్యాఖ్యాతం' (వై. సూ. 5.2.14) భాష్యాంది గ్రంథములద్వారా మానసికకర్మ వ్యక్తమగుచు, విషయార్థములలో ఇంద్రియముల సంధానపరచి తజ్జనిత సుఖదుఃఖానుభూతిని మనసు ఆత్మకంద జేయును. జీవుని పరిన్యష్టినివృత్తులును, 'అభిషేచనోపవాస బ్రహ్మచర్యగురుకులవాస వానప్రస్థయజ్ఞ దాన పోక్షణ దిక్ నక్షత్ర మంత్ర కాల నియమాశ్చ' (వై.సూ.6.2.2) అభిషేచనము, ఉపవాసము, బ్రహ్మచర్యము, గురుకులవాసము, వానప్రస్థము, యజ్ఞదానఅర్ఘ్యనియమాది సత్కార్యములవలనను, గలిగి, 'చాతురాశ్రమ్యముపధా అనుపధాశ్చ' (వై.సూ.6 2.3) సశ్రమాశ్రమాద్యనుష్ఠానము ఉపధా యనబడు శిక్షాదులచేత 'యతోఽభ్యుదయనిఃశ్రేయససిద్ధిః స ధర్మః' (వై. సూ. 1.1.2) అనబడు ధర్మమును చాని ననుసరించు పుణ్యప్రాప్తియు జీవునికి పాప్తించును. 'ఇచ్ఛాద్వేషపూర్వికా ధర్మాధర్మప్రవృత్తిః' (వై. సూ. 6.2.14) ఈ ధర్మాధర్మప్రవృత్తియు ఇచ్ఛాద్వేష జనితములై యొప్పారును. ఆప్రవృత్తి బరిశుద్ధముచేయగా నది ధర్మప్రవృత్తిగా బరిణమించుచున్నది. అంతియగాక 'ఆత్మ న్యాత్మమనసోః సంయోగవిశేషాదాత్మప్రత్యక్షం' (వై. సూ. 9.1.11) ఆత్మకును మనస్సునకును, ఆత్మలో ఒక విశిష్ట

సంయోగముచేత ఆత్మ ప్రత్యక్షమగుననురీతి ఆ సంయోగవిశేషమును జీవుడు సాధింపవలెను. అట్లు సాధింపగా బర్యవసానమున 'అసమాహితాంతఃకరణా ఉపసంహృతసమాధయస్తేషాం చ' (వై. సూ. 9.1.13) అంతఃకరణశుద్ధి కలిగి, సమాధిస్థితి ప్రాప్తించి, ఆత్మానుభూతి కలుగును. అప్పుడు 'ఆత్మగుణ కర్మసు మోక్షో వ్యాఖ్యాతః' (వై. సూ. 6.2.10) ఆత్మగుణ కర్మలమీద నాధారపడుసుట్టియు, 'తదనారంభ ఆత్మస్థే మనసి శరీరస్య దుఃఖభావః సంయోగః' (వై.సూ. 5.2.16) ఆత్మస్థమగు మనస్సులో గర్భావమేర్పడి దేహములో దానివలనకలుగు దుఃఖాభావము నాబడు సంయోగము గలుగును. అదియే మోక్షమని వైశేషికమతము. అందు జీవు డంతర్ముఖుడై యాత్మయే నిలచియుండును అనిగూడ తాత్పర్యము.

మోక్షము

పూర్వభాగమున నింతవరకు జీవునియొక్క స్వరూపము అతని సాధనమూర్చి విసియున్నాము. ఇక తత్సాధనామూల ముగ సాధకు డేస్థితిని బొందునో యావిషయముల నొకించుక తిలకించెదముగాక.

వైశేషికసిద్ధాంతతాత్పర్యము 'కాణాదం పాణినీయం చ సర్వశాస్త్రోపకారకం' అను ఆర్యోక్తిననుసరించి శబ్దార్థపరిజ్ఞాన రూపమున పాణినీయ వ్యాకరణశాస్త్రమును, పదార్థపరిజ్ఞాన రూపమున కాణాదవైశేషికమును సర్వేతరశాస్త్రముల కల్యం

తోపయుక్తమనురీతి వైశేషికప్రాశస్త్యము ద్రవ్యగుణాదికషట్కము ద్వారా పృథివ్యాది ఆత్మపర్యంత నవద్రవ్యములయొక్క పదార్థనిరూపణమే అయియున్నను, 'నిశ్శేషదుఃఖనివృత్తిః' (వై.సూ.ఉ 1.1.4) దుఃఖమునొక్క అత్యంత నివృత్తియే నిశ్శేయసమగుచందము పరమకారుణికుడై అజ్ఞ జనోద్ధరణ దీక్షాదక్షుడై 'ధర్మవిశేషప్రసూతాద్ద్రవ్యగుణకర్మసామాన్యవిశేషసమవాయానాం పదార్థానాం సాధర్మ్యవైధర్మ్యాభ్యాం తత్త్వజ్ఞానాన్నిశ్శేయసం' (వై సూ. ఉ. 1.1.4) ఈశ్వరప్రసాదసిద్ధియు సద్యోగమును బొంది కణాద మహర్షినామధేయుడు యీవైశేషికశాస్త్రమును నిర్మించెనని సంప్రదాయము కలుగుటచేతను, 'తత్ర షట్పదార్థతత్త్వజ్ఞాన మాద్యమాత్మకర్మ' (వై. సూ. ఉ. 6.2.16) షట్పదార్థతత్త్వ జ్ఞానమే ఆత్మయొక్క ముఖ్యకర్మ యనురీతి షట్పదార్థతత్త్వ జ్ఞానమే 'తత్త్వజ్ఞానాన్నిశ్శేయసం' (వై.సూ. 1.1.4) అనురీతి నిశ్శేయసప్రాప్తిని గలిగించుటయు, ఆతత్త్వజ్ఞానము 'ఏతా దృశం తత్త్వజ్ఞానం వైశేషిక శాస్త్రాధీనం' (వై.సూ.ఉ. 1. 1.4) వైశేషికశాస్త్రాధీనమైయుండుటచే నీశాస్త్రము పదార్థ తత్త్వజ్ఞానమును నిశ్శేయసరూపమోక్షప్రాప్తికే ఉపదేశించి నట్లు స్పష్టమగుచున్నది.

అందుచే మోక్షప్రాప్తికై ఆత్మగుణములనబడు 'శ్రవ ణం మననం యోగాభ్యాసో నిదిధ్యాసనమాసనం ప్రాణా యామః ప్రత్యహసంపత్తిః ఆత్మపరాత్మసాక్షాత్కారో దేహ దేశాంతరో భోగ్యపూరోత్పత్త్యన్నశరీరాత్మపరిజ్ఞానం' (వై.సూ. ఉ.6.2.16) మొదలైన సాధనమార్గములకంటె షట్పదార్థ తత్త్వ జ్ఞానమే ప్రధానముగా తెలియబడుచున్నది. ఇక తత్త్వజ్ఞానము

'ధర్మవిశేషప్రసూతాత్ ద్రవ్యగుణకర్మసామాన్యవిశేషసమవాయానాం పదార్థానాం సాధర్మ్యవైధర్మ్యాభ్యాం తత్త్వజ్ఞానాన్నిఃశ్రేయసం' (వైశే.సూ. 1.1.4)అనుకోతి ద్రవ్యాదిక షట్పదార్థములయొక్క సాధర్మ్యవైధర్మ్యజ్ఞానమే అందు దానివలన నిఃశ్రేయససిద్ధియనియు, కాని ఆజ్ఞానము ధర్మవిశేష జన్యమనియు వాక్యాసబడినది. మరల ధర్మనిర్వచనము నేయుచు 'యతోఽభ్యుదయ నిఃశ్రేయససిద్ధిః స ధర్మః' (వైశే.సూ. 1.1.2) 'అభ్యుదయః స్వర్గః' (వైశే. సూ. వి. 1.1.2) అభ్యుదయము స్వర్గమగను 'అభ్యుదయస్తత్త్వజ్ఞానం' వైశే.సూ. ఉ. 1.1.2) అభ్యుదయమన తత్త్వజ్ఞానమనియు నిరూపింపబడిన అభ్యుదయమే, 'నిఃశ్రేయసం మోక్షః' (వైశే. సూ. వి. 1. 1. 2) నిశ్రేయసము మోక్షమనియు, 'నిశ్రేయసమాత్యంతికో దుఃఖనివృత్తిః' (వైశే. సూ. ఉ. 1.1.2) నిశ్రేయసమన సంపూర్ణదుఃఖనివృత్తియునని వచింపబడిన నిశ్రేయసము దేనివలన గలుగునో యది ధర్మముగా జెప్పబడియున్నది. కాన 'తథా చ స్వర్గాపవర్గరూప పరమపురుషార్థసాధనతయా బుభుక్షూణాం ముముక్షూణాం చోపాదేయత్వాద్ధర్మస్య వ్యాఖ్యానం యుక్తం' (వైశే.సూ.వి. 1.1.2) స్వర్గాపవర్గరూప పరమపురుషార్థములు గలిగించునది యగుటచే బుభుక్షు ముముక్షువులచే నవశ్యమవలంబనీయమగుటచే దాని ధర్మమని వ్యాఖ్యానించుట యుక్తమని వివృత్తికారుని వాదము. పైనసూత్రమున అభ్యుదయ నిశ్రేయస పదద్వయముపయోగింపబడియున్నను యథార్థముసకు 'అభ్యుదయద్వారకం నిశ్రేయసం' (వైశే.సూ.ఉ. 1.1.2) అభ్యుదయ

ముద్వారా నిశ్శేయసమగుటచే, ధర్మమువలన అభ్యుదయ మును దానివలన నిశ్శేయససిద్ధియు గలుగునని తాత్పర్యము. అందుచే ధర్మమున తత్త్వజ్ఞానమును, తత్త్వజ్ఞానమూలమున నిశ్శేయసము ప్రాప్తించునని భావము.

ఇట్లు తత్త్వజ్ఞానసిద్ధి బ్రబోధించు ధర్మవిశేషము 'ధర్మ విశేష ఈశ్వర నియోగప్రసాదరూపః' (వై. సూ. ఉ. 1.1.4) ఈశ్వరానుగ్రహరూప నియోగమునే ధర్మవిశేషమని ఉపస్కారకర్త యు, 'ధర్మవిశేషః ఐహికో జన్మాంతరయోవా సుకృత విశేషః' (వై. సూ. వి. 1.1.4) పూర్వోత్తరమాన జన్మకృత సుకృతవిశేషమే ధర్మవిశేషమనని వివృత్తికారుని నిర్వచనము. అందు చేతనే 'సుకృతవిశేషేణ ద్రవ్యాదిపదార్థానాం సాధర్మ్య వైధర్మ్యాభ్యాం తత్త్వజ్ఞానం జాయతే తత ఆత్మమననం అనంతరం నిధిధ్యాసనే నానాత్మసాక్షాత్కారో జాయతే తదనంతరం మిథ్యా జ్ఞానాదినాశకరణేన మోక్షో భవతి' (వై. సూ. వి. 1. 1. 4) సుకృతవిశేషమున పట్టుదార్ఢ్యజ్ఞానరూప తత్త్వజ్ఞానము, అంత ఆత్మమననము, దానివలన నిధిధ్యాసనము, దానిచే నాత్మసాక్షాత్కారము, అందుచే మిథ్యాజ్ఞాననాశము, అంత మోక్షము సిద్ధించునని వివృత్తి వివరించియున్నది. కాన నిశ్శేయసనిశ్రేణి సధిరోహించ ధర్మమను సుకృతవిశేషము ముఖ్యమని భావము. ధర్మవిశేషమున పూర్వజన్మసుకృతమును, ఈశ్వరానుగ్రహమని తము లెట్లున్నను, నర్తమాన జన్మకృతముగూడ ప్రధానమగు టచే సర్వదుఃఖముకార్యరూపమై కారణాధీనమై 'కారణా భావాత్ కార్యాభావః' (వై.సూ. 1.2.1) అనునట్లు కార్యనివృత్తికి కారణనివృత్తియే పరమోపాయ మగుచున్నది. అందుచే

'దుఃఖాభావార్థం జన్మాభావే జన్మాభావార్థం ప్రవృత్త్యభావే తదర్థం చ దోషాభావే తన్నాశం మిథ్యాజ్ఞాననివృత్త్యే తదర్థం చాత్మసాక్షాత్కారాయ ముముక్షూణాం ప్రవృత్తిః పర్యోజనం' (వై. సూ. ఉ. 1.2.2) దుఃఖనివృత్తికొరకు జన్మనివృత్తియు, జన్మరాహిత్యముకొరకు ప్రవృత్తినివృత్తియు, దాని కొరకు దోషాభావస్థితిని అంటుకొరకై మిథ్యాజ్ఞాననివృత్తియు, దానికై ఆత్మసాక్షాత్కారమును బొందుటకై ముముక్షువులు ప్రవృత్తులగుట యుపయుక్తమని వివరింపబడియున్నది. అనగా ముముక్షుకోటి ఆత్మసాక్షాత్కారమునుబడసి మోక్షమునొంద ప్రవృత్యాదుల దోషవివర్జితముగా సేయనలయును. ఇట్టి ధర్మప్రవృత్తికి కారణభూతముగా ఆత్మేందియమనోఽర్థసన్నికర్షమున (వై. సూ. 5 2.15) ఆత్మేంద్రియార్థముల సంబంధము గలుగజేయు మనస్సు స్వాధీనమయి యుండవలయును. కాని 'మనశ్చేత్ చంచలస్వభావం తదా తస్య నిరోధో న సంభవతి' (వై. సూ. వి. 5.2.16) మనస్సు చంచలస్వభావము గలది యగుట దాని నిరోధించుట అసంభవమని సందేహింప వచ్చును. ఈసంశయనివృత్తికై 'ఆత్మస్థే మనసి పడంగ యోగేన ఇందియాదికం పరిత్యజ్య మనో యదా ఆత్మమాత్రే తిష్ఠతి తదా తదనారంభాత్ తస్య మనఃకర్మణ అనారభ్య అనుత్పాదః తదా మనో నిశ్చలం భవతి' (వై. సూ. వి. 5.2.16) షడంగాభ్యాసముచేత మనస్సు ఇందియాదిక పరిత్యాగముచేసి, ఆత్మస్థితముకాగా అప్పుడు మనోవ్యవహర్తలుడిగి మనస్సు నిశ్చలమగును. ఇట్టి మనోనిశ్చలత్వసాధనకు 'ఆసన, ప్రాణాయామ, ప్రత్యాహార, ధ్యాన, ధారణ, సమాధులను షడంగయోగముచే

మనస్సు స్వాధీనమగును. దీనిననుసరించియే మనోజయము గాంచుటయొక్క ప్రాధాన్యతను వివరించుచు 'అసమాహితాంతఃకరణా ఉపసంహృతసమాధ్యుస్తేషాం చ' (వై. సూ. 9.1.13) ఎవరి అంతఃకరణము సమాహితముకాదో, మరియు నెవరి అంతఃకరణము సంపూర్ణ సమాధులనొందెనో అట్టివారికి ఆత్మప్రత్యక్షము గలుగును అని సూత్రికారుడు నచించెను. అనగా అసమాహితమన, సమాధిసహితస్థితినొంది, ఉపసంహృతయున సఫలీకృత సమాధినొందిన సాధకునకు 'ఆత్మానాం అన్యేషాం ద్రవ్యాణాం చ ప్రత్యక్షం భవతి' (వై. సూ. వి. 9.1.13) ఆత్మయొక్కయు, ఇతరద్రవ్యములయొక్కయు ప్రత్యక్షము సిద్ధించును. అట్టి స్థితిలో నింక 'ధ్యానాపేక్షా...ధ్యానాత్మక సమాధ్యపేక్షా నాస్తీతి భావః' (వై.సూ.వి. 9.1.13)ధ్యానము సమాధియు నానశ్యకములేదని భావము.

ద్వైవిధాన మనోసాధనరూప ధర్మప్రవృత్తులచే మనో ప్రవృత్తుల నిశ్చలముగావింపగ 'అయమేవ శరీరవిభాగః' (వై. సూ. ఉ. 6.2.16) దేహాత్మవిభాగ మేర్పడి 'ఆత్మగుణకర్మసు మోక్షో వ్యాఖ్యాతః' (వై. సూ. 6.2.16) ఆత్మగుణములే ఆత్మయందు భాసించి ద్రవ్యాదిలక్షణములు అదృశ్యముకాగా దానిని మోక్షమనియందును. ఇట్లు మనోప్రవృత్తు లడుగంటుటయేగాక, మనోప్రవృత్తులకు ధర్మాధర్మ ప్రవృత్తులకు కారణభూతమై పూర్వసంస్కృతమైయెప్పు అదృష్టముగూడ 'తదభావే సంయోగాభావోఽప్రాదుర్భావశ్చ మోక్షః' (వై. సూ. వి. 5.2.18) అను సూత్రమునుసరించి 'అదృష్టాస్యాఽభావే సతి' (వై. సూ వి. 5 2.18) అదృష్టముయొక్క అభావముకూడ

వీర్పడగా 'ప్రారబ్ధేతరాదృష్టానాత్మసాక్షాత్కారేణ ప్రారబ్ధానాం చ భోగేన క్షయే సతి' (వైశూ.వి. 5.2.18) ఆత్మసాక్షాత్కారమున ఆగామిసంచితరూప అదృష్టమును, భోగముచేత ప్రారబ్ధముగూడ నశింపబడుచు, 'యావత్ సంయోగాభావః దేహప్రివాహసంబంధస్య విచ్ఛేదస్తంతరశ్చ అప్రాదుర్భావః' (వైశూ. వి. 5.2.18) సర్వసంయోగ మదృశ్యమగుటచే జననమరణప్రివాహము విచ్ఛేదమై జన్మరాహిత్యము ప్రాప్తించును. అంత 'దుఃఖస్య అనుత్పత్తిర్దేహరూపస్యాదృష్ట రూపస్య చ కారణస్య విరహితారితి తదానీమేవ మోక్షః' (వైశూ.వి. 5.2.18) దుఃఖసోత అనుత్పన్నస్థితినొంద, అదృష్ట దేహాదులను కారణవిరహితత్వముచేత మోక్షము కలుగును. ఈ రీతి బ్రిత్యక్షఫలభూతముగ నేర్పడిన మోక్షము 'నాపి వర్గస్య శశవిషాణసమానతేతి భావః' (వైశూ. వి. 5 2.18) అను వివృత్తికార నచనసరళి శశవిషాణమువలె భ్రాంతిరూపముగాని అభావరూపముగాని లేక ఆ అపవర్గము సదూపవిశిష్టమై అనుభవైకయోగ్యమై విరాజిల్లుచున్నదని విస్పష్టము.

ముక్తుడు

మోక్షనిర్వచన మెప్పుడు గావింపబడినదో అప్పుడే ముక్తునిలక్షణములు నందే యంతర్గతము. అతనికి శరీరాద్యపేక్ష యుండదుగాన, తదాధారమగు కర్మగుణాదులులేక, దుఃఖ నివృత్తస్థితి నుండును. దుఃఖనివృత్తిలో ఆత్మధర్మమగు సుఖ

లక్షణముగూడ నదృశ్యమగునేమో యెచటను విచిత్రముకాదు. అట్లే మోక్షము నాముక్తస్థితిలో ఆనందముండునను భావనయు ఎందును గోచరింపదు. కాన ఆత్మగుణములు నాబడు సుఖ దుఃఖాదికసర్వమున కతీతుడై ఉదాసీనత ముక్తుడుండునని శోచెడిని. 'ఆత్మగుణకర్మసు మోక్షో వ్యాఖ్యాతః' (వై.సూ.5.2 16) సూత్రమున మోక్షము ఆత్మగుణ కర్మాధీనమున తెలియు చుండుటచే మోక్షము ఆత్మగుణకర్మవిశిష్టమనుటగాక ఆత్మ గుణకర్మఫలితము మోక్షముగా సమన్వయముచితము. అపవర్గమున ఆత్మ తన పూర్వగుణకర్మవిరహితమై యుండునన యుక్తము. కాన ముక్తుడును సుఖదుఃఖాతీతమై నిర్వికార భూయిష్టమై యొప్పారునని తాత్పర్యము.

మహర్షులు

కణాదుడు సిద్ధుల యొక్కయు ఈశ్వరునియొక్కయు కలిమిని బ్రస్తావించుచు, 'సంజ్ఞాకర్మత్వస్మద్విశిష్టానాం లింగం' (వై. సూ. 2.1.8) అస్మదాదులకంటె విశిష్టులగు సిద్ధులును ఈశ్వరుడును సంజ్ఞాకర్మలద్వారా నిరూపితము అను సూత్రమున 'సర్వజ్ఞేశ్వర్యసంపన్నానాం ఈశ్వరమహర్షీణాం లింగం' (వై. సూ.వి. 2.1.18) సర్వజ్ఞత్వఐశ్వర్యాది సంపద్విశిష్టులగు ఈశ్వర మహర్షిగణము అనుటచే, మహర్షిగణమునకుగూడ ఈశ్వరునకు వలె సర్వజ్ఞత్వాదులు న్యక్కము. మరియు మహర్షిగణము సామాన్యులవలెగాక, 'తత్ శరీరం ద్వినిధం యోనిజమయోనిజం

నిజం చ' (వై. సూ. 4.2.5) యోనిజాయోనిజరూపముగ శరీర ములు ద్వివిధమై అందు 'అయోనిజం చ దేవానామృషీణాం చ' (వై.సూ.ఉ. 4.2.5) దేవతలకు మహర్షులకు అయోనిజశరీరమును అనగా 'యోగ్యతే హి బ్రహ్మణో మనసా మన్వాదయ ఇతి' (వై.సూ.ఉ. 4.2.5) బ్రహ్మమానసపుత్రులకును మన్వాదుల కును అయోనిజత్వమే యని వేదప్రమాణముగా వచింపబడి యున్నది. అందుచే మహర్షిగణమునా ఆత్మవిదులు 'శుక్ర శోణితాసపేక్షత్వ' (వై. సూ. ఉ. 4.2.5) విభాసితమైన అయోనిజదేహధారులై యుందురు. అయినచో సామాన్య మానవులై పదార్థతత్త్వజ్ఞానపరులై సిద్ధులైన వారుకూడ అయోనిజులే యగుదురా అను సంశయము కలుగును. ఇట్టి సిద్ధుల శరీరములు స్త్రీగర్భజనితములుకాన శరీరతత్త్వము నందు మార్పులేకున్నను, వారును అయోనిజ సిద్ధుల వలె 'ఆత్మన్యాత్మమనసోః సంయోగవిశేషాదాత్మప్రత్యక్షం' (వై. సూ. 9.1.11) ఆత్మలో ఆత్మమనోసంయోగమువలన ఆత్మప్రత్యక్షజ్ఞానస్థితులై విరాజిల్లుదురు. ఆత్మమనోసంయోగ విధానము ననుసరించి 'ద్వివిధాస్తావద్యోగినః' (వై. సూ. ఉ. 9.1.11) యోగులు ద్వివిధము. 'సమాహితాంతఃకరణా యే యుక్తా ఇత్యభిధీయంతే అసమాహితాంతఃకరణాశ్చ యే వియుక్తా ఇత్యభిధీయంతే' (వై. సూ. ఉ. 9.1.11) మనస్సును ధ్యానించి దాన గలసినవారు యుక్తులనియు అట్లుగావింపనివారు వియుక్తులనియు నందురు. అందు యుక్తులు మనస్సుద్వారా ధ్యేయమునందు సిద్ధిధ్యాసనమున నుండువారికి 'ఆత్మని స్వాత్మని పరాత్మని చ జ్ఞానముత్పద్యతే' (వై. సూ. ఉ.9.1.11) ఆత్మలో

స్వాత్మ పరాత్మ విషయజ్ఞానము కలుగును. అందుచే సమాహితాంతఃకరణసంయుక్తులగు వారి కాత్మజ్ఞానము కలుగు నని అర్థము. అంటియుగాక అట్టివారికి 'తథా దివ్యాంతరేషు పశ్యత్యకం' (వై.సూ.9.1.12) అక్షీ దివ్యాంతరప్రత్యక్షజ్ఞానము గూడ జనించును. ఇచ్చట 'ద్రవ్యాంతరేషు' అనగా వీరు యోగజధర్మానుగృహీతమైన మనసుచే దివ్యాంతరములగు స్థూలద్రవ్యములుగాక 'చతుర్వ్యూహేషు మనసి వాయ్వాదికార్యాకారాశేషు' (వై. సూ. ఉ. 9.1.12) పరమాణ్వాద్రవ్యములగు వాయ్వాదికార్యాకారములయొక్కయు వాని గుణకర్మాదిక జ్ఞానమంతయు బ్రత్యక్షముగ నొందుమరు. అట్లు వీరికి కలుగు ద్రవ్యాదికజ్ఞానము దూరత్వాది రూపవిషయదోషాది జ్ఞానాటంకమున కతీతమై 'ఆర్షమృషీణాం యోగజధర్మేణ జనితం యత్ సిద్ధిదర్శనం సిద్ధానాం సతాం సర్వేషాం వస్తూనాం దర్శనం తద్ధర్మేభ్యో జాయతే' (వై. సూ. వి. 9.2.13) యోగజధర్మమువలన జనించిన సిద్ధదర్శనము, సర్వసద్వస్తు దర్శనజ్ఞానము ధర్మమువలన కలిగెను. అట్టి 'యోగినాం జ్ఞానం తు ధర్మసాపేక్షీణం పరిమార్జరూపమేవ భవతి' (వై. సూ. వి. 9.2.13) యోగుల జ్ఞానము ధర్మాపేక్షము అగుటచే పరిమార్జరూపమే అయి యున్నది. అనగ భ్రాంతి కానేరదు. అందుచేతనే పూర్వము 'న శశవిషాణసమానతేతి' (వై. సూ. వి. 5.2.18) శశవిషాణ తుల్యము కాదనియు వాక్కొనియున్నాడు. అట్టి నిగ్రహ జ్ఞాన భూయిష్టులు కావుటచే 'అచింత్యోహి యోగజధర్మప్రభావః' (వై. సూ. వి. 9.1.14) యోగజధర్మప్రభావ మంత్యముసుమా అని హెచ్చరించుచు 'యద్దలేనాగస్త్యమునిః పారావారం పపౌ,

సౌభరిశ్చ కాయవ్యూహం పరిగృహీతవాన్, వశిష్ఠశ్చ దిలీపస్య సురభిశాపం జ్ఞాతవాన్' (వై. సూ వి. 9. 1.14) ఆపరిభావ ముని అగస్త్యమహర్షి సాగరమింగెను, సౌభరిమహర్షి అనేక దేహముల ధరించెను, వశిష్ఠమహర్షి దిలీపుని సురభిశాపమును గ్రహించెను అని వివృత్తికారుడు వివరించెను. ఈజ్ఞానులు ఆత్మజ్ఞానసిద్ధులై యుండుటచే 'కిం యోగినాం లౌకికపరిత్యక్షం న భవతి' (వై. సూ. వి. 9.1.15) యోగులకు లౌకికపరిత్యక్షము భావమనుసండేహము కలుగగా 'యోగినాంలౌకికమపిపరిత్యక్షం భవతి' (వై.సూ. వి. 9.1.15) యోగులకు లౌకిక పరిత్యక్షము కలుగునని యు 'ఆత్మగుణేషు స్వాత్మన్యపి సుఖాదిగుణేషు' ఆత్మ గుణములను సుఖాదుల పరిత్యక్షము కలుగునని యు సంశయ నివారణ మగుచున్నది.

అందుచే గాణాదవైశేషికమున నాత్మజ్ఞానులు కేవలము జడప్రాయులై యుండక, లౌకికజ్ఞానసహితులై ఆత్మగుణానుభూతిగలిగి, సగుణులై అసూలనుగు నాయుదిక్కాలాకాశజ్ఞాన తత్పరులై చాలవరకు ఈశ్వరలక్షణోపేతులై విరాజిల్లుచుందురని ముఖ్యాభిప్రాయము.

పరిసమాప్తి

ఇంతవరకు వైశేషికసిద్ధాంతమును సమగ్రముగ జర్చించి యున్నాము. దీనివలన 'శాస్త్రనిశ్శ్రేయోహేతుమద్భావః, శాస్త్రతత్త్వజ్ఞానయోర్వ్యాపారవ్యాపారిభావః, నిశ్శ్రేయసతత్త్వ

జ్ఞానయోశ్చకార్యకారణభావః, దివ్యాదిపదార్థశాస్త్రయోశ్చ పతిపాద్యపతిపాదకభావః సంబంధోఽవగమ్యతే'(వై సూ.ఉ.1.1.4) అను వచనమురీతి చతుర్విధసంబంధములు నుండుటచే, 'ఏతేషాం చ సంబంధానాం జ్ఞానన్నిశ్రేయసార్థినామిహ శాస్త్రేప్రవృత్తిః' (వై.సూ.ఉ.1.1.4) ఈలోకమున మోక్షకాములు యీసంబంధ జ్ఞానముగలిగి, యీ వైశేషికశాస్త్రమునందు పరివృత్తులగు చున్నారు. మోక్షహేతువగు 'తత్త్వజ్ఞానం వైశేషికశాస్త్రాధీనం' (వై. సూ. ఉ. 1.1.4) తత్త్వజ్ఞానము వైశేషిక శాస్త్రాధీనమై యుండుటయు, 'తస్యాఽపి నిశ్రేయసస హేతుత్వం' ఆశాస్త్రము వల్లనే నిశ్రేయసమగు ముక్తిలభించుటయు సుప్రశస్తము సుస్పష్ట మని విదితమగుచున్నది. కాన శ్రీకణాదమునివరప్రోక్త మైన వైశేషికము దర్శనషట్కములోనేగాక సర్వతత్త్వశాస్త్ర ములన బ్రధానస్థాన మలంకరించి యున్నదనుట కెట్టిసందేహమును లేదు. అట్టి సుప్రశస్తశాస్త్రమును మానసకోటికి బ్రసాదించి ప్రపంచమును జ్ఞానసంపన్నము గావించిన ఆమునిలోకవంద్యు నకు ఎల్లరు కృతజ్ఞులగుదురుగాక.

హరిః ఓం తత్ సత్

సర్వ సిద్ధాంత సారభము

దర్శన ఖండము

న్యాయ దర్శనము

ఓం

న్యాయదర్శనము

ఉపోద్ఘాతము

న్యాయదర్శనరూపము—జనసము

అనంతరం చ వక్త్రేభ్యో వేదాస్తస్య వినిస్సృతాః।
మీమాంసా న్యాయవిద్యా చ పరిమాణాష్టకసంయుతా॥

మత్స్యపురాణ అ. 2.

అనంతరము చతుర్ముఖుని వక్త్రములనుండి వేదము, మీమాంసాశాస్త్రము, ప్రమాణాష్టకసంయుతంబగు న్యాయ విద్యయు బహిర్గతమయ్యెను అని మత్స్యపురాణముచేత సనాతన స్వర్గ బరిగణింపబడి కీర్తింపబడుచు, 'బుద్ధ్యా యదూ ఉత్పన్నం తత్ సర్వం న్యాయమతం' యుక్తిద్వారా నిశ్చయింపబడునది యథార్థమను సూత్రమురీతిగను, Discussion or Vada is the breath of intellectual life1. విజ్ఞానజీవితమునకువాదము ప్రాణము వంటిది కావునను, 2. Nyaya was pure logic unconnected

---

1. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 33
2. Nyaya Sutras of Gotama. M. A, Satis chandra Vidyabhushana xiv

with the scriptural dogma 2. మతగ్రంథసిద్ధాంతముల సంబంధము లేని తర్క-శాస్త్రమే న్యాయదర్శనమని పరిశోధించి యున్నది. మనియు 'వ్యుత్పత్తే తత్త్వానవేన దర్శనం' తత్త్వావగాహన దర్శనలాభమును గలుగజేయుటచే దర్శనములని పరిభాషితి గడించిThe six systems in which the Philosophical thought of India has found its full realisation3. వేసిలో భారతీయ తాత్త్వికవిజ్ఞానము సంపూర్ణత్వమును బొందియుండెనో ఆషడ్దర్శనములనాబడు న్యాయవైశేషిక సాంఖ్యయోగ మీమాంసా వేదాంతములలో. In obedience to custom....we shall start with the Nyaya and the Vaiseshika theories 4. ఆచారమునను సరించి న్యాయ వైశేషికములతో బారంభించెదము గాక యనియు, గాణాదమేమున which give us an analysis of the world of experience 4. అవి మనము అనుభవవిషయము నొసంగునని రాధాకృష్ణపండితుని వచనసరణి తన ధీవిశాలతచేత నగ్రస్థానము నలంకరించియున్న న్యాయదర్శనమీతఁ నిట నొకించుక గావించుదముగాక. ఇచ్యుది పాశ్చికశాస్త్రవాదములజెంత కరుగక, సర్వశాస్త్ర సర్వసిద్ధాంతములకనసనమగు దర్క-విధానమును. యోచనాపద్ధతిని, సిద్ధాంతసరళిని నిర్మించి బోధించుటచే సర్వవిధముల గణనీయమైThe system of Nyaya which studies the general plan and method of critical inquiries, may be called the science of sciences 5. పరిశీలనావిధానమునకుగల సామాన్యపద్ధతుల బరిశీలించు

3. F. Max Muller : The Six Systems of Indian Philosophy vi
4. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 28
5. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 33

న్యాయదర్శనము, శాస్త్రములకు శాస్త్రముగా బరిగణింపబడు చున్నది. 'పరీమాణైరర్థపరీక్షణం న్యాయః' (న్యా. భా. 1.1.1) అని వాత్స్యాయనుడు చెప్పిన వస్తుపరీక్షణమే న్యాయమనుటచే, రాధాకృష్ణన్ వ్రాసిన పంక్తులలో The Nyaya points out that no stable philosophy can be built except on the foundations of Logic 6. న్యాయశాస్త్రాధిష్ఠానముపైగాక యే సిద్ధాంత స్థాపనశాస్త్రము నిర్మాణంబుకాలదని విదితము. కేవల తత్త్వాన్వేషణాంతస్థాపనమేగాక 'తత్ప్రాప్తిసమ దం తాతి పరిశేషం వక్ష్యామి యథాసా తాత దృష్ట్వా చాన్యేష్వకీ పరాం॥' అను వాక్యభాగానుసారము, ఆన్వీక్షికీ యను న్యాయశాస్త్రపరమయినదే (శ్రీ)వ్యాసభగవానుడును ఉపనిషత్సూత్రాలనేమము నెన్నుకొనిచెప్పు తెలియుచున్నది. అసగా ఈన్యాయశాస్త్రవిచారణాపద్ధతము 'త్రివిధా చాస్య శాస్త్రస్య ప్రవృత్తిర్-ఉద్దేశో లక్షణం పరీక్షా చేతి' (న్యా. భా. 1.1.3) ఉద్దేశ, లక్షణ, పరీక్షారూపమున త్రివిధమై, శాస్త్రపరీక్షా, జ్ఞానపరీక్షా, సర్వవిషయపరీక్షల కాల వాలనై పాశ్చాత్యులకంటె విరాజిల్లుచున్నదని విదితము. దీనియొక్క- పరిభాషావిశేషములనే యీనునేమో భారతీయుల పూర్వబుద్ధివిశేషాలు అమానుష ప్రజ్ఞాశక్తులై సామాన్య మానవదూరమగు దార్శనికవిషయములు వశమగుగావించి వచించి ప్రసాదించుటచే the most highly gifted races of mankind 7. మానవలోకమున అత్యంత ప్రజ్ఞాశక్తులని సాంఖ్య

6. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 769
7. Prof. Garbe Sankhya Sutras

సూత్రవ్యాఖ్యాతయను గార్బే (Prof. Garbe) కొనియాడి యున్నాడు.

న్యాయసూత్రములు – గౌతముడు

ఆదిన్యోకారము ననుసరించిచూచుచో న్యాయవిద్య చతుష్పాదులనుండియే పరిపూర్ణమున వేదముతో సహోత్పన్న మని తెలియుచున్నది. అంచుచే దీనికి బ్రహ్మ కర్త బ్రహ్మ దేవుడనియే తాత్పర్యము. ఇదియే యుపనిషత్కాలమున 'వాకోవాక్యం' (ఛాం. 7.1.2) అనబడుచుండినట్లుల ఛాందోగ్య ప్రమాణము గోచరించుచున్నది. దానికి భాష్యకర్తలగు శ్రీశంకరులును 'వాకోవాక్యం తర్క-శాస్త్రం' అని నిర్వచించి యుండుటచే బ్రహ్మనిర్మితమైన న్యాయవిద్య ఉపనిషత్కాలములో వాకోవాక్యమైనట్లుల వ్యక్తము. పిమ్మట అవి కాలప్రవాహ మునబడి పరంపరాగతమై ఆన్వీక్షికములు మహర్షులని పేరొన్నకగాంచిన మహర్షి దత్తాత్రేయు, పుణర్వసు ఆత్రేయు, అనసూయ అత్రిసుకర్మి, సన్న్యాసిని సుభాల మొదలగు శేముషీసురంధరులచే బోషింపబడుచు సభివృద్ధి గాంచుచు నచటెంచెను. కాని దానికొక స్వరూపమునొసంగి, క్రమత్వముబ్రసాదించి, ప్రసరింపజేయుటకు దగు ధీమంతుడును, 'ముక్తయే యఃశిలాత్వాయ శాస్త్రమూచే మహామునిఃI గోతమం తమవేత్తైవ యథా విద్ధి తథైవసఃI'(వైష్ణవచరితం.17.75) అను వాక్యమున మహాముని గోతముడని శ్రీహస్తబిచే సంస్తుతి

గాంచినట్టియు, 'గౌతమస్య నరశ్రేష్ఠ' (వాల్మీకిరామాయణం. ఆదికాండ. సర్గ. 48) నరశ్రేష్ఠుడైన గౌతముడని రామాయణ మహాగ్రంథమున విశ్వామిత్రమహర్షిచేనుతింపబడినట్టియు, వాయు పురాణముచే 'తపోధనః అక్షపాదః' (వాయుపురాణము. 23. అ) అనుచందము తపోధనుడగు అక్షపాదుడని బ్రశంసింపబడినట్టియు 'దీర్ఘతపసః' (రఘుసంశ. 11. సర్గః) దీర్ఘతాపసి యని కాళిదాస మహాకవిచే గొనియాడబడిన గౌతమమహర్షి పుంగవునకు ఆ భాగ్యము లభించెను. అందుచేతనే The authors of the Sutras are not the founders or originators of the systems, but only their compilers and formulators 8. సూత్రకర్తలు సిద్ధాంతకర్తలుకాక, వాని సంకలనకర్తలుమాత్రమే అని రాధాకృష్ణపండితులును, No Philosopher owes everything to himself. He grows from a soil that is ready-made for him and he breathes an intellectual atmosphere which is not his own making 9. ఏతత్త్వేత్తయు సర్వమును తెనదిగా నన్వయింపజాలడు. తనకు సంసిద్ధపరుపబడిన క్షేత్రమున నతడు అభివృద్ధిగాంచును. తనదికాని విజ్ఞానవాతావరణమును అతడు ఆస్వాదించును అనియు మాక్సుముల్లరు Max Muller వచించియున్నాడు. ఈవిషయమునే The Sutras cannot represent the very first attempt at a systematic treatment 10. క్రమవిధానమునరచింప నీసూత్రములు ప్రథమయత్నములు కావనియు They are rather the lost summerings up of what had been growing up during many generations of isolated

8. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2. 23
9. Prof. F. Max Muller: The Six systems of Indian Philosophy, 1

thinkers 10. అంతవరకు ననేక తరములనుండి వ్యక్తిగతముగ ధీమంతుల కృషిఫలితముగ నభివృద్ధిగాంచిన విషయమును గోర్వికరించుటయే సూత్రమునియు నాతని వచనము. Macdonell మాక్డొనెల్ కూడ యిదే అభిప్రాయమును The basic sutras which form the starting point of a system, in reality, represent the end of a long and exentensive literary development that has been lost 11. దర్శన(ప్రారంభమునకు మూలమగు సూత్రములు, యథార్థముగ, దీర్ఘమై, సువిశాలమై, ప్రస్తుతమలభ్యమైన నైజ్ఞానికాభివృద్ధియొక్క పరిసమాప్తిని సూచించునని వెలిబుచ్చియున్నాడు. శ్రీరాధాకృష్ణనును They are not the work of one thinker or of one age, but a succession of thinkers spread over a number of generations 12. ఆసూత్రగ్రంథములు ఒక ధీమంతునివి, ఒక కాల మునకు జెందినవిగాక, అనేకతరముల ధీశాలుల పరంపరలకు జెందినవై యున్నవని చెప్పియున్నాడు. పైవాక్యతాత్పర్యముల నాలోచించినచో న్యాయవిధాన మతిప్రాచీనమునియు, గుణ శిష్యపరంపరాగతమై ప్రవాహరూపమై ప్రసరించుచు గౌతమ మహర్షి హస్తస్పర్శమహామహిమచే నజేయమును, అకుంఠిత మును అగు శాస్త్రరాజమై సర్వశాస్త్రముల కాధారమగు శాస్త్రమై యొప్పారినది యనియు సుస్పష్టము. ఈయభిప్రాయ మును ఆధునికపండితలోకమేగాక 9వ శతాబ్దికిజెందినవాడై 'న్యాయాలంకారవృత్తి' యను సుప్రసిద్ధగ్రంథమును విరచించిన

10. Prof. F. Max Muller : the Six Systems of Indian Philosophy. 75
11. Dr. A. A Macdonell: India's Past.
2. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2. 22

జయంతుడును, న్యాయశాస్త్రమునకు గౌతమగ్రంథమే పరమ ప్రమాణమై సంతుష్టమైనదనియు, కాని గౌతమునకు పూర్వము కూడ దర్శనశాస్త్రము గలదనియు స్పష్టపరచియున్నాడు.

గౌతమ మీమాంస

న్యాయదర్శనకారుడైన యీ గౌతమమునిచందు ఎవరో ఎందుండెనో జీవితాంశము లెవ్వియో మొదలగు విషయముల గ్రహింప యత్నించెదముగాక. Who this Gotama was and in which time and country he flourished are questions to which no satisfactory answer can be given. Scholars have ofcourse attempted to offer an answer, but all in different ways. 13. ఈగోతముడెవరో ఏకాలమున ఏదేశమున వాసంబుండెనో, అను ప్రశ్నలకు ఉచితసమాధానములు వచింప బడజాలవు. పండితులు సమాధానమొసంగ యత్నించిరి కాని అవియన్నియు వివిధములుగ నున్నవి అని పండిత గోపీనాధకవిరాజ్ వాక్కొనినట్లు, After all, the importance of that literature, more particularly of its philosophical portions is quite independent of age 14. ఆ వాఙ్మయముయొక్క ప్రాముఖ్యత ముఖ్యముగ దాని తాత్త్వికవిషయ రహస్యములు కాలమునకు అతీతమగుటచేత మన ప్రాచీన

13. Dr Ganganath Jha : Introduction by Pandit Gopinath Kaviraj Gautama's Nyaya Sutras

14. F. Max Muller : The Six Systems of Indan Philosiphy 121

ఋషిపరంపర్యలు కాలమునకును మరితర ఐహికవిషయములకు గాక తాత్త్వికవిషయములకే ప్రాధాన్యత నొసంగియుండుటచేత Dates are the weak points in the literary History of India 15. భారతీయవిజ్ఞానచారిత్రమున కాలనిర్ణయము లోప ముగనున్నదని మాక్సుమొల్లరు Max Muller వచించినట్లును, పూర్వోక్తరీతి గౌతమముని విషయనిశ్చారణము పండితుల కంద రానిదై పరిణమించినది.

అంతియగాక The Rig Veda, the first of the Vedas, is probably the earliest book that humanity possesses 16. వేదములలో మొదటిది ఋగ్వేదము. బహుశః అదియే మానవ కోటికిగల గ్రంథములలో ప్రథమము అని జవహరిలాల్ నెహ్రూ పండితుడు అన్నటుల సర్వపాపంచమున కాదిగ్రంథమని పాశ్చాత్యపండితలోకముచేత బ్రస్తుతిగాంచిన ఋగ్వేదము నుండిగూడ గౌతమనామము సుప్రసిద్ధముగ గోచరించుచున్నది. గౌతమమహర్షి వంశమునకుజెందిన వారెల్లరుగౌతములనబడుటయు యీనామమున్ను క్లిష్టతరమొనర్చినది. ఋగ్వేదసంహితయందు గోతమనామధేయుడగు మేధాతిథిచును కణ్వనుహర్షి పుత్రుడొక డును (ఋు. 1 1.12.111). గౌతమకులసంజాతుడైన నోధాఋషి యొకడును (ఋు. 1.4.22.55), గోతమనామకుడైన మరొక డును (ఋు 1 5.5.9). రహూగణుడను ఋషికొడుకులు గోతములును (ఋు. 1.5.20 75.1, 1 5.23-78.5), ఋగ్వేదీయ మగు రహూగణప్రుత్రులను గౌతమఋషుల విషయమే శతపథ

15. F. Max Muller: The Six Systems of Indan Philosophy 364
16 Pandit Jawaharlal Nuhru: Discovery of India 55

కృష్ణయజుర్వేదీయ బృహదారణ్యకములో 'గౌతమాత్ గౌతమః' (బృ. 1. 2. 3) గౌతమనామధేయులగు గురుశిష్యులకు వచ్చు గోచరము. కృష్ణయజుర్వేదీయ కఠోపనిషత్తులో యముని మెప్పించి వరముల బడసిన నచికేతుడును (కఠ. 5. 6) గౌతముడనబడెను. గౌతమధర్మసూత్రమనబడు ప్రాచీన ధర్మ శాస్త్రమునకుసూడ గౌతమనామధేయుడే కర్తయైయున్నాడు. వ్యాసునకు పూర్వము అరుణేమి మహర్షిగూడ వేదముల బ్రసరింపజేసిన గౌతముడను 'బ్రహ్మా దేవానాం ప్రథమతాపసః ఇంద్రస్య కౌశికస్య వేదార్థాన్ వాచయతి స్మ।ఇంద్రః కౌశికోఽరుణేమిగౌతమే వేదాన్ వాచయతి।అరుణేమిగౌతమశ్చ శ్వేతకేతుం వేదాన్ వాచయతి।శ్వేతకేతుః శుకం పండితం వేదాన్ వాచయతి।శుకః పండితశ్చతుర్థావేదాన్ విభజతిస్మ' (దివ్యావదాన. 33. ప్ర) బ్రహ్మదేవుడు దేవతలలో బ్రథమతాపసియయిన యింద్రునికి గౌశికునకు వేదముల దెలిపెను. వారిపుడు అరుణేమిగౌతములకు వానిని బోధించిరి. మరల వారు శ్వేతకేతున కుపదేశించిరి. శ్వేతకేతువు పండితుడైన శుకునకు వేదముల బోధించెను. పండితుడైనశుకుడు నాలుగువేదముల విభజించెను అని దివ్యావదానమనియు మాతంగసూత్రమనియు బేరొందిన బౌద్ధగ్రంథము తెలుపుచున్నటుల పండితుల భావము. మరియు బ్రస్తుతము జరుగుచున్న వైవస్వతమన్వంతరమున సప్తమమహర్షులలో నొకగౌతమమహర్షికి బ్రథమస్థానమీయబడియున్నది.

మరియు బ్రపంచమునకంతటికి నపూర్వవిధానముగ జ్ఞానభిక్షనిడియున్న ప్రఖ్యాత బుద్ధభగవానుడును గౌతముడే యనియు మనము మఱువరాదు. అదే కాలమున జైనమత

కృష్ణయజుర్వేదీయ బృహదారణ్యకములో 'గౌతమాత్ గౌతమః' (బృ. 1. 2. 3) గౌతమనామధేయులగు గురుశిష్యులిరువురు గోచరము. కృష్ణయజుర్వేదీయ కఠోపనిషత్తులో యముని మెప్పించి వరముల బడసిన నచికేతుడును (కఠ. 5. 6) గౌతముడనబడెను. గౌతమధర్మసూత్రమనబడు ప్రాచీన ధర్మశాస్త్రమునకుసూడ గౌతమనామధేయుడే కర్తయైయున్నాడు. వ్యాసునకు పూర్వము అరుణేమి మహర్షిగూడ వేదముల బ్రసరింపజేసిన గౌతముడును 'బ్రహ్మా దేవానాం ప్రథమస్సాపసః ఇంద్రస్య కౌశికస్య వేదార్థాన్ వాచయతి స్మ।ఇంద్రః కౌశికోఽరుణేమిగౌతమే వేదాన్ వాచయతి।అరుణేమిగౌతమశ్చ శ్వేతకేతుం వేదాన్ వాచయతి।శ్వేతకేతుః శుకం పండితం వేదాన్ వాచయతి।శుకః పండితశ్చతుర్థావేదాన్ విభజతిస్మ' (దివ్యావదాన. 33. పు) బ్రహ్మదేవుడు దేవతలలో బ్రథమతాపసియయిన యింద్రునికి గౌశికునకు వేదముల దెలిపెను. వారిరువురు అరుణేమిగౌతములకు వానిని బోధించిరి. మరల వారు శ్వేతకేతునకుపదేశించిరి. శ్వేతకేతువు పండితుడైన శుకునకు వేదముల బోధించెను. పండితుడైనశుకుడు నాలుగువేదముల విభజించెను అని దివ్యావదానమనియు మాతంగసూత్రమనియు బేరొందిన బౌద్ధగ్రంథము తెలుపుచున్నటుల పండితుల భావము. మరియు బ్రస్తుతము జరుగుచున్న వైవస్వతమన్వంతరమున సప్తమమహర్షులలో నొకగౌతమమహర్షికి బ్రథమస్థానమీయబడియున్నది.

మరియు బ్రపంచమునకంతటికి నపూర్వవిధానముగ జ్ఞానభిక్షనిడియున్న ప్రఖ్యాత బుద్ధభగవానుడును గౌతముడే యనియు మనము మరువరాదు. అదే కాలమున జైనమత

సంస్థాపకుడైన మహాఋషుని శిష్యులలోగూడ ఇంద్రభూతిగౌతము డనువాడొకడుండెను. ఇట్లు వేదకాలమునుండి గౌతమబుద్ధుని కాలమునరకు గౌతమాఖ్యులేమి గౌతమవంశీయులగుటచేగౌతము లనబడిన అసంఖ్యాకములుగ గౌతమనామధేయులు భారతీయ విజ్ఞాన లోకమున అనేకగ్రంథముల దోచుచునేయున్నారు.అందు యే గౌతము డీన్యాయశాస్త్రకర్తయో గ్రహింప దుస్సాధ్యమై యెుప్పారుచున్నది. ప్రఖ్యాతులైన గౌతములే యిందుండ నిక గ్రంథములరాని సప్రఖ్యాతులింకెందరుందురో ఎవరు వచింప గలరు !

గౌతముడు – అహల్యాభర్తృడు – చరిత్ర

పై వినరింపబడినవారుకాక శ్రీమద్వాల్మీకిరామాయణ మున నొక సుప్రసిద్ధ గౌతమమహర్షినిగూర్చి తెలుపబడి యున్నది. ఈ గౌతమునిమీదికే పండితలోకమునెుక్క-దృష్టులు ప్రసరించి అతని న్యాయకర్తగా దీర్మానింపజేసినవి. అదెట్లనిన యెుకించుక విచారించెదముగాక.

వేదకాలమున రహూగణమహర్షి చంద్రుని పుత్రరత్నమై కురుసృంజయులను రాజులకు బురోహితుడై, తన ప్రభువు యుద్ధమున విరోధులకు లొంగునసమయమున ఇంద్రు నుపాసించి అనుగ్రహమునుపొంది, తన ప్రభువునకు జయము చేకూర్చి, ఋగ్వేదమున యశస్కాయుడై సమకాలీనులకును తర్వాతివారి కిని ఆదర్శమూర్తియై ప్రకాశించిన గౌతమమహర్షియే

గౌతమవంశమునకు ఆదిపురుషుడనియు, ఆవంశమునకే రామా యణమున అహల్యానాథులో బ్రిస్తావింపబడిన గౌతముడుగూడ చెందినవాడనియు సతీశచంద్ర విద్యాభూషణుని అభిప్రాయము. అహల్యానాథుడైన గౌతముడే న్యాయదర్శనకర్తయని The Nyaya philosophy was, on the authority of the tradition prevelent in Mithila, founded by Gautama, husband of Ahalya 17. మిథిలప్రాంతములగల వాడుకను అనుసరించి విద్యా భూషణుడు తీర్మానించెను. న్యాయదర్శనకర్తగ బ్రిఖ్యాతిగన్న గౌతముడు was ancient Rishi refered in Ramayana as the husband of Ahalya 18. రామాయణములో అహల్యానాథుడుగా సూచింపబడిన ప్రాచీనమహర్షియే యనియు రాధాకృష్ణని సమ్మతము.

'మిథిలోపవనే తస్య ఆశ్రమం...గౌతమస్య పూర్వమా సీన్మహాత్మనః। ఆశ్రమో దివ్యసంకాశః సురైరపి సుపూజితః॥' (రామాయణ. ఆది. 6. అ) మిథిలానగర వనప్రాంతముల మహాత్ముడగు గౌతముని ఆశ్రమము పూర్వముండెను. అది దివ్యమై సురాదిగణములకుగూడ బూజ్యమై యుండెను అను వాల్మీకముయొక్క నచనముసగల అహల్యానాథుడైన గౌతమ మహర్షి చంద్రుడే న్యాయసూత్రికర్తగ బండితలోకము సమ్మ తించుటచే గౌతముడు మిథిలాదేశవాసుడనియు సమ్మతింపవల యును. కేవలము దేశవాసుడుమాత్రమేగాక గౌతముడు he was born at Gautama Sthana in Mithila on the river

17. M. M. Satis chandra Vidyabhushana: Nyaya Sutras of Gotama. viii
18. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 39

Kshirodadhi 19. మిథిలలోగల క్షీరోదధియొడ్డునగల గౌతమ స్థానమున అతడు జనించెను అను ప్రతీతియు గలదని విద్యా భూషణాది పండితుల అభిప్రాయము. ఈ గౌతముడు అహల్యా నాథుడే యని నిరూపించుటకు, గౌతమస్థానమునకు సుమారు రెండుమైళ్లదూరమున అహల్యాస్థానమను గ్రామమున అహల్యా శాపగ్రస్తరూపమగు పాషాణము నేటికిని అంను గలదట. కాన నేటిదనుక ఆగ్రామముల చైత్ర శుద్ధ నవమి శ్రీరామ చంద్రుని జన్మదినమున గొప్ప యాత్ర, ఉత్సవము జరుగును. అహల్యాశాపకారణము, శ్రీరామచంద్రిపదపంకజ రజోలేశ స్పర్శకారణమున తత్ శాపనివారణము మొదలైన వివరము లన్నియు భారతావనియంతయు బ్రసిద్ధములు. పై విధానముగ సంప్రదాయసిద్ధమైన గాథ యిట్లుండుటచే గౌతమస్థానము గౌతమజన్మస్థానమేకాక ఆశ్రమస్థానమునుగూడ అగునని కొందరి అభిప్రాయము.

శ్రీరామచంద్రుని చారిత్రము పునర్వచింపబడిన ఆధ్యాత్మ రామాయణమున బూర్వోక్తగాథయే గ్రహింపబడుచు, 'గంగా సమీపగం గౌతమాశ్రమం పుణ్యం యత్రాహల్యా శిలామయీ' (ఆధ్యాత్మరామాయణ. ఆది. 6. అ) అని వచించుచు గంగా సమీపమున గౌతమాశ్రమమనియు అచ్చటనే అహల్య శిలా స్వరూపమున గలదనియు వచింపబడియుండుటచే గౌతమస్థాన నిర్ణయమున భేదభావములు పండితలోకమున నుత్పన్నమయ్యెను.

19. M. M. Satish Chandra Vidyabhushana: Nyaya Sutras of Gotama

అందుచేతనే కానగును, గంగా, సరయూ సంగమస్థానమున గోధ్నాయను గ్రామమున నీగౌతము డుండెనివాడను ప్రతీతి యుండుటచే అచ్చట గౌతమథామన్ పాఠశాల Gautama Thomson School అను నామమున ఒక సంస్కృత కళాశాల స్థాపింపబడియున్నదని కొందరి వాదము. కాని గంగాశబ్ద దర్శనమాత్రమునకే అనేకవిధముల పరిమాణికమగు గౌతమ స్థానమును త్యజించి గోధ్నాకరుడెంచుట భాన్యము కాదేమో. 'యాం కాంచిదపి సదీం గంగాశబ్దేన వ్యవహరన్త్యార్యాః' ఆర్యులు చిన్నదైన నదులనుగూడ గంగాశబ్దముచేతనే వ్యవహరించిరి; కాన 'సర్వాః గంగాః సరస్వత్యః సర్వాఃగంగాః సముద్రగాః' అన్నియుగంగలే సరస్వతులే సర్వగంగలును నదులే అను వాయు పురాణపరిమాణము ననుసరించిచూడ గౌతమస్థానమున సంతత పరివాహమైయొప్పు క్షీరోదధియు గంగాశబ్దమున వ్యవహరింప బడియుండుటయం దాశ్చర్యమేమియు లేదు. అందుచే గౌతమ స్థానము జన్మస్థానమై ఆశ్రమస్థానమైయుండ గోధ్నాగ్రామము గంగాసరయూసంగమస్థానమగుటచే పవిత్రమై గౌతమునాకర్షించి అందు గొంతకాలము వాసంబుండునట్లు ఒనరించియుండవచ్చును. గౌతములు మైథిలీయులే యనుటకు మరికొన్ని తార్కాణముల బండితులు ప్రదర్శించెదరు. ఋగ్వేదసంహితలో నొక గాథ గలదు. ఒకదినమున గౌతముడనుమహర్షి పిపాసాపీడితుడై ఉదకమునుగానక మహద్గణముల ప్రార్థింప వారనుగ్రహించి ఎటనుండియో పుష్కలమును మధురమును అగు జలములుగల నొక కూపమునుదెచ్చి గౌతమునకు ముందుంచిరట. ఆకూపోద కము కేవలము గౌతమునితృష్ణ దీర్చుటయేగాక అందుండి పొంగి

పొరలుచు నొక నదినలె ప్రవహించి గంగలో నాడు లయించు టయేగాక నేటికిని అదియట్లే ప్రవహించుచున్నదట. ఆకూపము గౌతమస్థానమునగల్గి, 'గౌతమకుండు' నాపేరనుండుటయు, దాని నుండి సంతతస్రవంతియై 'క్షీరోదధి' నామక నదము ప్రవహించు చుండుటయు గౌతమస్థానవాదులకు బలముచేకూర్చినది. అంతియగాక గౌతమసంశజులే గౌతములనియు, వారు చాల మేధావులై మేధాతిథులని ప్రఖ్యాతిని బడసిరనియు, వారిభక్తికి మెచ్చి అగ్నిదేవుడు వారికి పశుధాన్యసమృద్ధి నొసంగెనను ఋగ్వేదసంహితాస్రహణము ననుసరించియే ప్రస్తుత గౌతమ స్థానపర్యంతమంతయు సస్యశ్యామలమై సిరిసంపదల కాలవాలమై యున్నదనియు గొందరుపండితు లన్వయించిరి. సైవిధానమున విచారించినచో బ్రథమమునుండి గౌతమవంశజులందరికి మిథిలా దేశమే జన్మస్థలమనియు అదియే వాసస్థానమనియు దోచును.

గౌతముడు – న్యాయదర్శనము.

'కణాదేన తు సంపోక్తం శాస్త్రం వైశేషికం మహత్। గౌతమేన తథా న్యాయం సాంఖ్యం తు కపిలేన వై॥' (పద్మ పురాణము-ఉత్తర. 263. ప) కణాదునిచేత మహత్ శాస్త్రమైన వైశేషికమును, అటులనే గౌతమునిచే న్యాయము, కపిలునిచే సాంఖ్యము ఏర్పడినట్లు పద్మపురాణము గౌతమునకు న్యాయ శాస్త్రకర్తృత్వము దెలుపుచున్నది. మరియు 'గోతమస్యేన తర్కేణ ఖండయన్ తత్ర తత్ర హి' (వాయుపురాణము-కాళిక.

17. అ) గోతముడు తనతర్క-ముచే నక్క-డక్క-డఖండించెను అనుచు వాయుపురాణమును, 'మహాముని: గోతమ:' అని నైషధచరిత్రముగూడ గోతముడే న్యాయకర్తయని నిర్ధారించుచున్నవి. ఇట్లు న్యాయకర్తృత్వమున గోతమనామమ మాత్రమే గాక 'యదక్షపాదప్రసరో మునీనాం' (న్యాయవార్తిక-1) అని ఉద్యోతకారుడును 'యోఽక్షపాదమ్యుషీం న్యాయ: ప్రత్యేభాద్వసతాం వర:' (న్యా భా. 5 2.25) అని న్యాయభాష్యకారుడగు వాత్స్యాయనుడును, 'సమామి ధర్మవిజ్ఞానవైరాగ్యైశ్వర్య శాలినే।నిధయే వాగ్విశుద్ధీనామక్షపాదాయ తాయినే॥' (న్యాయ సూచీనిబంధ:) ధర్మవిజ్ఞానవైరాగ్యైశ్వర్యశాలినియు, వాగ్విశుద్ధులనిధియు రక్షకుడును అగు నక్షపాదమునకు ప్రణమిల్లుచున్నాడ ననియు, 'అక్షపాదప్రణీతానాం సూత్రాణాం సారబోధికా। శ్రీవాచస్పతి మిశ్రేణ మయా సూచీ విధాస్యతే॥' అక్షపాదప్రణీత సూత్రములకు సారబోధికయను సూచికను వాచస్పతిమిశ్రునగు నేనురచించితినను శ్లోకద్వయద్వారమున తన గ్రంథారంభప్రార్థన శ్లోకములలో నక్షపాదనామమును న్యాయకర్తగ స్మరించిరి. తన న్యాయసూచీనిబంధ గ్రంథాంతమునగూడ బూర్వోక్త అక్షపాద నామస్మరణముతో దృష్టిగాంచక 'యదలంఘి కిమపి పుణ్యం దుస్తర కునిబంధపంకమగ్నానాం।శ్రీగౌతమసుగవీనామతిజరతీనాం సముద్ధరణాత్॥'అనుచు గౌతమనామస్మరణమును గావించి గ్రంథ మును వాచస్పతి ముగించెను. అంతియగాక 'సప్తవింశతి మే ప్రాప్తే పరివర్తే క్రమాగతే।జాతుకర్ణ్యా యదా వ్యాసో భవిష్యతి తపోధన॥తదాహం సంభవిష్యామి సోమశర్మా ద్విజోత్తమ:। ప్రభాసతీర్థమాసాద్య యోగాత్మా లోకవిశ్రుత:॥ తత్రాపి మనుతే

పుత్రాో భవిష్యంతి తపోధనాః। అక్షపాదః కణాదస్తు ఉలూకో వత్స ఏవ చ ' (వాయు. అ. 23) అను వాయుపురాణవచనము కూడ సోమశర్మశిష్యులలో గణాదునితో నక్షపాదుని జేర్చి యున్నది. అందుచే బూర్వోక్తచందము గౌతమనామమునకే అనేక విభిన్నాభిప్రాయములు ప్రబలియుండ నక్షపాదశబ్దము కూడ గొంత కలవరము నేర్పరచియున్నది.

గౌతముడు-అక్షపాదుడు

మరియు ప్రభమమున తన న్యాయసూత్రపీఠికలో నహల్యా నాథుడే అక్షపాదుడను గౌతముడనియు నతడే న్యాయ సూత్రకర్తయనియు వ్రాసిన విద్యాభూషణుడు తర్వాత ప్రచురింపబడిన తన History of Indian Logic భారతీయన్యాయ శాస్త్రచరిత్ర అను గ్రంథమున Medhatithi Gautama was the founder of Anvikshiki par excellence. He was quite different from Akshapada. While one lived in Mithila the other flourished at Prabhasa in Kathiawar 20. ఆన్వీక్షికీనిర్మాత మేధాతిథిగౌతముడు. ఇతడు అక్షపాదునకు అన్యుడు. ఇతడు మిథిలలోనుండ నతడు కథియవాడులోని ప్రభాస తీర్థమున నుండెనని వ్రాసెను. అనగా మేధాతిథియను నామ మును గౌతమునకు నన్వయించి గౌతమునుండి అక్షపాదనామ మును దూరముగావించి విద్యాభూషణుడు కొంచెము కలవరము కలుగజేసెను. ఎ. బి. కీత్ A. B. Keith కూడ మేధాతిథి గౌతమశబ్దములకు మేళనముగావించుచు The identification

20. M. M. Satish Chandra Vidyabhushana: History of Indian Logic

of the Nyaya Sastra of Medhatithi mentioned in the Pratima Nataka with Medhatithi's commentory on Manu is clearly due to forgetfulness that Medhatithi is obviously Gautama, the famous author of the Nyaya Sastra 21. ప్రతిమానాటకమున సూచింపబడిన మేధాతిథినిర్మిత న్యాయ శాస్త్రమునకును, మేధాతిథియొక్క మనుధర్మశాస్త్రవ్యాఖ్యా నమునకును నేకత్వమును దెలుపుట, న్యాయశాస్త్రమునకు ప్రఖ్యాతకర్తయయిన గౌతముడే మేధాతిథి యనువిషయమును విస్మరించుటవలననే యని విదితము అని వ్రాయుచు, మేధాతిథి గౌతముడే న్యాయసూత్రకర్తయని స్పష్టపరచెను. మనుధర్మ శాస్త్రవ్యాఖ్యాతయగు మేధాతిథినిగూర్చి యింకవివరించుచు తన కర్మమీమాంసాగ్రంథమున The first known commentator on Manu whose work has reached us is Medhatithi, who shows himself an adept in the Mimamsa Principles and whose date is most prefarably to be placed in the ninth or tenth century A. D. 22. మనుధర్మశాస్త్రమునకు మనకు లభించిన భాష్యములలో ప్రథమమైనది మేధాతిథి వివరించినది. అతడు కర్మమీమాంసావిషయములలో గొప్ప ప్రజ్ఞాశీలుడని వ్యక్తము. ఇతడు కీస్తుతర్వాత తొమ్మిది పదియవశతాబ్దము లకు జెందియుండునని కీత్ రచించెను. కాన న్యాయశాస్త్ర నిర్మాతకును మనుధర్మశాస్త్ర వ్యాఖ్యాతకును నెట్టి సంబంధ ముండనేరదని దీని వలన స్పష్టము.

పై నుదాహరింపబడిన విషయములవలన గౌతమ, అక్ష పాదనామములలోనే మిగుల తర్జనభర్జనలు గలనని తెలియు

21. Dr. A. B. Keith : Preface, A History of Sanskrit Literature
22. Dr. A. B. Keith: Karma Mimamsa

చున్నది. గౌతమ అక్షపాదు లొక్కరా యిరువురా అనువిషయము మీమాంస్యమగుచున్నది.

ప్రభాసతీర్థవాసుడై శివావతారమని ప్రఖ్యాతి గడించిన సోమశర్మసన్నిధానమున 'తత్రాపి మమతే పుత్రా భవిష్యంతి తపోధనాః। అక్షపాదః కణాదశ్చ ఉలూకో వత్స ఏవ చ॥' అను వాయుపురాణోక్త పరిమాణము ననుసరించి చూడ అక్షపాద, కణాద ఉలూక వత్స యను శిష్యులుండిరనియు తెలియుచున్నది. 'యోఽక్షపాదమృషిం న్యాయాః ప్రత్యభాద్వదతాం వరం। తస్య వాత్స్యాయన ఇదం భాష్యజాత మనర్త్యత్॥' (న్యా.భా. 5.2.25) అను శ్లోకముద్వారమున న్యాయభాష్యకర్తయగు వాత్స్యాయనుడును, 'యదక్షపాదః ప్రవరో మునీనాం శమాయ శాస్త్రం జగతో జగాద। కుతార్కికా జ్ఞానినివృత్తి హేతూ కరిష్యతత్ మయినిబంధః॥' (న్యాయవార్తిక) అను నచనరూపమున న్యాయభాష్యవ్యాఖ్యాతయగు ఉద్యోతకారుడును, 'నమామి ధర్మవిజ్ఞాన...అక్షపాదాయ తాయినే' అనియు 'అక్షపాద ప్రణీతానాం' అను వాక్యములోసర్వదర్శన వ్యాఖ్యానధురీణుడైన వాచస్పతి మిశ్రుడును, సర్వదర్శన సంగ్రహకర్తయై విద్యానిధియై పరిశస్తిగాంచిన మాధవాచార్యుడు, న్యాయదర్శనమునకు అక్షపాదదర్శనమనియు, నామకరణమొసరించియు న్యాయదర్శనకర్తృత్వమును ప్రభాసతీర్థనివాసుడును తపోధనుడునుఅగు అక్షపాదునకు నిస్సందేహముగ నొసంగియున్నారు

కాని 'కణాదేన తు.....గౌతమేన తథా న్యాయం' అనుచు పద్మపురాణము, 'గోతమః స్వేన తర్కేణ' అనుచు స్కాందపురాణము, 'మహామునిః గోతమః' అని నైషధము,

గౌతమపోక్త 'శాస్త్రాన్వీక్షనిరతాశ్చ సన్త్వేవ హి' అని గాంధార తంత్రము మొదలగు గ్రంథములనేకము గౌతమునే న్యాయ కర్తగ వాకొనుచున్నవి.

ఈయవకాశమునుగైకొనియే విద్యాభూషణుడు అక్షపాద గౌతముల విడదీసి Medhatithi Gautama was the founder of Anvikshiki par excellence 23. మేధాతిథిగౌతముడే ఆన్వీక్షికీశాస్త్రనిర్మాత అని తీర్మానింపజూచెను. కాని It is by no means easy to determine who was the real author of the Nyaya Sutra 23. న్యాయసూత్రరచయిత ఎవరో తీర్మానించుట అంత సులభముకాదని వెంటనే పలుకుచు, Gautama and Akshapada seem both to have contributed to the production of the work 23. గౌతమాక్షపాదులిరువురును న్యాయ శాస్త్రనిర్మాణమునకు దోడ్పడిరని భావించెను. అనగా Akshapada is the real author of the Nyaya Sutra which derived a considerable part of materials from Anvikshiki Vidya of Gautama 23. గౌతముని ఆన్వీక్షికీవిద్యనుండి అధికముగ విషయములనైకొనియున్న న్యాయసూత్రములకు యథార్థముగ అక్షపాదుడే కర్త అని విద్యాభూషణుడు తీర్మానించెను.

కాని న్యాయసూచీనిబంధకర్త వాచస్పతి గ్రంథప్రారంభమున బూర్వోక్తరీతి అక్షపాద నామమును బ్రస్తావించి, గ్రంథాంతమున 'శ్రీగౌతమసుగవీనామతిజరతీనాంసముద్ధరణాత్' అనుచు గౌతమనామమును సంస్మరించెను. అనగా వాచస్పతి దృష్టిలో నక్షపాదగౌతముల కభేదత్వమేగలదని విదితము. అది

23. M. M. Satish Chandra Vidyabhushana: Nyaya Sutras of Gotama

యునుగాక ఒకపురుషునిగూర్చి ప్రస్తావించుసమయమున అతనికి గల నామాంతరముల నన్నిటిని ప్రసంగింపవలసిన అవసర ముండదుగాన, ఆపురుషునకన్వయించు యేయొక్క-నామము నుచ్చరించినను అతనికే అన్వయమగునని స్పష్టము. అందుచే నితర నామప్రసక్తి అచట లేనంతమాత్రమున నామముల భేదింపజేసి వ్యక్తుల గల్పించి సమస్యల నధికమొనర్చుట సమంజసమని పించదు. అందుచేతనే, There are doubts expressed even about Gautama's authorship of the Nyaya Sutras. Vatsayana, Uddyotakara and Madhava credit Akshapada with the authorship of the Nyaya Sutra, a view which is supported by Vachaspati and Jayanta. According to Padmapurana and Skanda Purana, Gautama is the author of the Nyaya Sutras. Hindu tradition identifies the two and holds that Gautama is called Akshapada 24. గౌతముని న్యాయశాస్త్రకర్తృత్వమును గూర్చి సంశయములు వ్యక్తపరుప బడుచున్నవి. వాత్స్యాయన, ఉద్యోతకార, మాధవులు న్యాయసూత్రకర్తృత్వమును అక్షపాదునకర్పింప దానిని వాచస్పతి జయంతులుగూడ అంగీకరించిరి. పద్మ, స్కాందపురాణముల ప్రకారము గౌతముడు న్యాయసూత్రకర్త యగుచున్నాడు. హైందవసంప్రదాయము యీయిరువురి యభేదమును జూచుచు, గౌతముడే అక్షపాదుడని తలంచును అని రాధాకృష్ణన్ పండితుడును అన్వయించెను. అటులనే న్యాయసూత్ర ఉపోద్ఘాత కర్తయగు నందలాల్ సింహా విశ్వసించి The theory that Gotama and Akshapada are two different persons is

24. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 36

equally unsound 25. గౌతమాక్షపాదులు వేరువేరువ్యక్తులను సిద్ధాంతముకూడ అయుక్తము అని వాదించెను. మైథిలేయుడైన మేధాతిథిగౌతముడే చిరుప్రాచుంబున ప్రభాసతీర్థమునకేగి విద్యాభ్యాసాదులగావించి తిరిగివచ్చి గౌతమస్థానమున గోధ్నా గ్రామమున ఆశ్రమంబుల నిర్మించుకొని యుండవచ్చునని యితని వాదము. అవును, అట్లగుటయు ఉచితమే యగును.

అక్షపాదనామము

పై సిద్ధాంతమును బలపరచుటకు అక్షపాదపదమొక్క-పుట్టువు తోడ్పడుచున్నది. అనగా అక్షపాదనామము గౌతమునకు బుట్టుకతోరాక కేవలము గౌతముడే అయియుండి, కాలక్రమమున తన మేధాపాత్రుర్భావావసరమున మేధాతిథి బిరుదమునలెనే అక్షపాదనామముగూడ అతనికి బాస్తించినట్లు తెలియుచున్నది. ఒకదినమున గౌతముకు గుకుసన్నిధి జ్ఞానము నార్జించి తన్నిమగ్నమానసుడై తీవ్రమోచనాగ్రస్థుడై బాహ్య స్మృతి చాలవరకు బాసి ముందుకు పయనమగుచు ముందుగల కూపమునబడెను. అందుండి అతనిని రక్షింప మిగుల శ్రమ యగుట దిలకించి, అతని మేధాసంపత్తికి సంతోషించి అట్టి యసమానప్రజ్ఞానిధి నశించిన బ్రపంచము జ్ఞాన ధనమునుగోల్పోయి దరిద్రతపొందునని తలంచి పరమేశ్వరు డనుగ్రహించి, శరీరమునగల నేత్రద్వయమే గాక పాద ద్వయమునగూడ అక్షిద్వయమును ప్రసాదించెను. అందుచే

25. Nandalal Sinha: Nyaya Sutras : Introduction

యోచనారతి ఊర్ధ్వమునగల నేత్రములు నిమీలితము లైనను, పాదములగల నేత్రయుగ్మము గౌతమున కెట్టి సంక టము సంప్రాప్తింపకుండ రక్షించుచుండెనట. అందుచే బాద ములకు అక్షములుండుటచే, అతడు అక్షపాదుడయ్యెనట. మరి యొక గాథయు గలదు. గౌతమశిష్యుడైయుండియు గౌతము బరిత్యజించి అన్యుల నాశ్రయించి మరల పశ్చాత్తప్తహృద యుడై గౌతముచెంతకరిగి వ్యాసనామక శిష్యుడు సాష్టాంగ మాచరించెను. ఆసమయమున ధ్యాననిమగ్నుడైన గౌతముడు దీనిగ్రహించి, గురుద్రోహముగావించిన అతని ధ్యానమగ్న మగు నేత్రముల దిలకింప నొల్లక, దన పాదద్వయమునుండి చక్షుద్వయము నుద్భవింపజేసి ఆతని వీక్షించెనట. అందుచే అక్షపాదుడయ్యెనని యందురు. అదియునుగాక, అక్షపాద శబ్దమునకు మరియొక అన్వయముగూడ గోచరించును. శివావ తారమైన సోమశర్మయొక్క తపోఫలమోయన్నటుల, తన శిష్యులు అక్షపాదకణాదులిరువురును సమానతంత్రములని ప్రఖ్యాతిగడించిన న్యాయవైశేషికముల నిర్మించి దర్శనశా స్త్ర ములకు నాంది పాడుటయేగాక సర్వతత్త్వశాస్త్రమునకును బునాది బిగించియుండిరి అంతియగాక, నితర దర్శనకర్తలు తమ సహజనామములతో బిలువబడుచుండ వీరిరువురుమాత్రము అన్వయనామములతో బిలువబడుచున్నారు. ఆనామములైనను తమ రూపాదులకు సంబంధింపక దాము నిర్మించిన సిద్ధాం తములకు సంబంధించి, ఆనామయుచ్చారణమాత్రమున సిద్ధాంత స్మరణము గలుగునట్లు ఏర్పడియుండుట ఆశ్చర్యకరము. కణ ములని వచింపబడు పరమాణువులే సృష్టికి ఉపాదాన కారణమని

బోధించి వైశేషికసిద్ధాంతమును బ్రతిపాదించిన ఉలూకమహర్షి కుమారుడగు కశ్యపుడు, తన నామకరణనామమును గోల్పోయి కణభుక్ అనియు గణాదుడనియు బిలువబడుట తెలిసినదే. అటులనే సోదరుడగు గౌతముడుగూడ తనచే బ్రతిపాదింపబడిన సిద్ధాంతబలమున తన గౌతమనామమునకు వెంట అక్షపాద నామమునుగూడ గడించెను. అక్షపాదశబ్దమునకు అమరకోశము 'నైయాయికశ్చ తు అక్షపాదః' అని నిర్వచించి, అక్షపాద యనగా ప్రమాణప్రమేయాది నిగ్రహస్థానపర్యంతము షోడశ పాదములుగల శాస్త్రమును బోధించెనుగాన అక్షపాదుడు.అనగా పదారు రజతమాషలుగల అక్ష నాబడు స్వర్ణనాణెమును బోలు వాడని తాత్పర్యమని నచించెను. పదునారుసోపానములుగల సిద్ధాంతమును బోధించి వానిద్వారా తత్త్వజ్ఞానమును నిశ్శ్రేయసమును బ్రసాదించినవాడని అక్షపాదశబ్దమునకు అన్వయముండుటచే అక్షపాదనామము కాలాంతరజనితమనియు, అనగా గౌతముడు న్యాయదర్శనకర్త యయినపిమ్మటనే యీనామము, లేక బిరుదము లభించెననియు దోచెడిని. అంతియగాక అక్ష పాద, కణాద, శబ్దములు వాయుపురాణవాక్యమునసే యుండుటచే, గురుశుశ్రూషానంతరము, కశ్యపగౌతములు నిర్మించిన వైశేషికన్యాయదర్శనములు దిలకించి, ఆనందించి, గురువర్యుడైన సోమశర్మయే వారి కా బిరుదప్రదానము జేసియుండు నేమోయనియు దోచుచున్నది.

—•—

గౌతమకాలము

న్యాయదర్శనకర్త వ్యక్తిత్వమునుగూర్చియే యింత అల జడి పండితలోకమున జరిగియుండ నిక అతడు ఏకాలమువాడో నిర్ణయింప ఎంతయో కష్టమగుచున్నది. కాలనిర్ణయమున ప్రాచ్యపాశ్చాత్యపండితులలో ఒక పోరాటమున్నది. There is much dispute about the chronology of the Vedic period, European scholars usually giving later dates and Indian scholars much earlier ones 26. వేదకాలనిర్ణయమున గూడ నెక్కు-న వివాదముగలదు. సామాన్యముగా యూరపు దేశీయపండితులు యిటీవలికాలమును, భారతీయపండితులు అతిప్రాచీనకాలములను ఒసంగుచుందురు అని జవహరిలాల్ నెహ్రూపండితుడు వచించినట్లు ఆవివాదము నేటికి పరితివిషయముననను పొడచూపుచునేయుండును. మాక్సుముల్లరు వచించినట్లు భారతీయులకు గ్రంథములగల విషయప్రాధాన్యతయే దృక్పథమున గన్పింప గ్రంథరచనకాలముగాని గ్రంథకర్తయుగూడ అప్రధానమైయుండుటచే, కర్తను నిర్ణయించుట ఎంతకష్టమో గ్రంథరచనకాలమును నిర్ధారించుటయు, బహుకష్టముగా బరిణమించియున్నది. కాబట్టి The dates of none of these fundamental texts can be traced with certainity; nor is anything known about their authors, who are nothing but names, some of which seem to be actually mythical 27. ఈమూలగ్రంథములలో దేనికినికాలనిర్ణయము నిశ్చయముగ

---

26. Pandit Jawaharlal Nehru: Discovery of India 53

27. Dr. A. A. Macdonell: India's Past.

గనుగొనుట దుర్లభము. కేవలము నామమాత్రముగనున్న రచయితలగూర్చి నెద్దియు తెలియరాదు. వీరిలో గొందరు యథార్థమున గల్పితములేయని Macdonell మాక్డొనెల్ వ్రాయుచున్నాడు. అందుచే నిరాధారపాతిపదికపై బండిత లోకము ఎట్లు ఊహాగానమొనరించెనో విచారించుటయు ముఖ్యావసరమగుచున్నది. Prof Stcherbatski షేర్బట్స్కీ అను రష్యాదేశస్థుడైనఆచార్యుడు న్యాయసూత్ర భాష్యగ్రంథముల బౌద్ధ విజ్ఞానవాదసంబంధమును సూచించు లక్షణముల బరిశీలించి సూత్రము భాష్యము రెండును క్రీ. త. 500 సంవత్సరములకు జెందునని వ్రాసియున్నాడు 28. బౌద్ధవిజ్ఞానసంబంధవాదమును Prof. Jacobe జకోబి పండితుడును గ్రహించి సూత్రగ్రంథము భాష్యగ్రంథము క్రీ. త. 2వ శతాబ్దికి జెందిన శూన్యవాదమునకు దర్వాతను, క్రీ. త. 5వ శతాబ్దికి జెందిన విజ్ఞానవాదమునకు బూర్వమును పర్వడియుండుననియు సూత్ర భాష్యములకు మధ్యకాలము ఒక తరముకంటె అధికము అనసరములేదనియు రచించెను 28. Prof. Suali సూలి పండితుడు మూలవిషయముల జకోబి పండితునితో సమ్మతించి వాత్స్యాయన కాలనిర్ణయ మెట్లున్నను గౌతమకాలనిర్ధారణమును సందేహించెను. One generation is too short an interval to be placed between the Bhashya and the Sutra. He would suggest an interval of 100 years if not more, thus referring the Sutras to about 300 or 350 A. D. 28. భాష్య సూత్రములకు మధ్యకాలమున ఒకతరము మిగుల స్వల్పమనియు, గనీసము నూరు

28. Dr Ganganath Jha : Introduction by Pandit Gopinath Kaviraj: Gautama's Nyaya Sutras

వత్సరముల మధ్యకాలముగ దాను సూచించెదననియు దెల్పి సూత్రగ్రంథము క్రీ. త. 300 లేక 350 సంవత్సరములకు జెందిన దని వాకొనెను. షడ్దర్శనములలో న్యాయము కడపటిదనియు క్రీస్తుశకమునకు బూర్వము ఎక్కడను దాని ప్రస క్తి జాడలు లేవనియు, తన విశ్వాసమువనుసరించి శబరునకు సమకాలీను డగు బంచశిఖునకుమూత్రము యీదర్శనము తెలియునని యు, శబరునికాలము క్రీ. త. నూరు మూడువందల సంవత్సరముల మధ్యయగుటచే న్యాయదర్శనకాలముగూడ నిదియై యుండునని Prof. Garbe గార్బ్ అభిప్రాయపడియున్నాడు 28. All that we really know is that the Nyaya Sutra, as it stands, a compilation no doubt representing earlier thought, takes cognizance of theNihilistic school of Buddhism,probably as it developed in the 1st century A. D. And even that result is uncertain 29. ప్రస్తుతముగల న్యాయసూత్రము నిస్సందేహముగా తత్పూర్వభావముల బ్రతిబింబింపజేయు సంపు టమేయగుచు, బహుశః క్రీ.త. ఒకటవశతాబ్దములో నభివృద్ధి గాంచిన బౌద్ధశూన్యవాదమునుదనగ్రంథముననూచించుచుండుట మనకు దెలియును. అదియునుగూడ అనిర్ధారణమే యగును అని Keith కీత్ తెలుపుచున్నాడు. అతనిఅభిప్రాయముఱీతి న్యాయ సూత్రము క్రీ. త. మొదటిశతాబ్దముతర్వాతనే అని తెలియ నగును. అటులనే జకోబి Jacobi పండితుని పరిశీలనా ఫలిత ములప్రకారము న్యాయసూత్ర బ్రహ్మసూత్రములు బౌద్ధశూన్య వాదమునకు అనంతరమే యగునుగాని, విజ్ఞానవాదమునకు బూర్వమున నిర్మింపబడినటుల నమ్మకమును కలుగజేసినది.

30. Dr. A. B. Keith ; Preface, A History Of Sanskrit Literature, 472

అనగా క్రీ త. 200, 400 సంవత్సరములమధ్య అయియుండు ననియు కీత్ మహాశయుని విశ్వాసము30. The sixth century B. C. when it was recognized as a special study, marks the beginning of systematic philosophy in India, and by the first century B. C. the Anvikshiki is replaced by Darsana 31. ప్రత్యేకదృష్టితో గాంచిన భారతదేశమున క్రీ. పూ. ఆరవశతాబ్దము సకలమతత్త్వవిచారణమునకు ప్రారంభమును సూచనలు గోచరించును, క్రీ. పూ. ఒకటవ శతాబ్దమునకే దర్శనములచే ఆన్వీక్షికీస్థాన మలంకరింపబడియున్నదనియు, The Sutras of Gotama, at any rate the earlier of them belong to the 3rd century B. C. 32. ఎట్లైనను గౌతమసూత్ర ములప్రభము భాగమైనను క్రీ. పూ. మూడవశతాబ్దమునకు జెంది యుండునని రాధాకృష్ణన్‌పండితుని అభిప్రాయము. శ్రీనివాస అయ్యంగారుకూడ The earliest Nyaya book, the Sutras of Gautama are not much later than the age of Buddha 33. ప్రాచీన న్యాయగ్రంథమగు గౌతమసూత్రములు బుద్ధునికాల మునకు దర్వాత ఎక్కువ దూరములుగానని యు భావించిరి. తన తర్క-సంగ్రహగ్రంథమున Bodas బోడస్ మహాశయుడు, కణాద సూత్రములు క్రీ.పూ.400 సంll లకు పూర్వమునకుగాని క్రీ.త.500 సంవత్సరములకు తర్వాతగాని కావనియు, క్రీ.త.500 వాత్స్యా యనుని కాలమనియు చర్చించుచు, the Sutras of Gotama are older than those of Kanada.....Gotama's text belongs to 400 B. C. 34. గోతమసూత్రములకు కణాదసూత్రములకు

31. Prof. S. Radhakrishnan:Indian Philosophy Vol 2 18
32. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 36
33. V. T. Srinivasa Iyangar: Out Lines Of Hindu philosophy 194
34. Pandit Gopinath Kabiraj: Introduction To Gautama Nyaya Sutras

ప్రాచీనములు. గౌతమగ్రంథము క్రీ. పూ. 400 సంవత్సరములకు పెందునని యును, ఎందుచేతనగ, మీమాంసాభాష్యకర్త యగు శబరస్వామి ఉపవర్షునిగూర్చి ప్రస్తావించి ఉపవర్షునకు గౌతమన్యాయశాస్త్ర పరిచయముగలదని సూచించెనని యు, అందుచే there is no inconsistency in placing Gotama in the 4th century B. C. or a little later 34. గౌతముని క్రీ. పూ. నాల్గవశతాబ్దమునకుగాని కొంచెము తర్వాతకాలమునకుగాని నిర్ణయించుటయందు అసంబద్ధత యొకించుకయు లేదని వ్రాసియున్నాడు. చైనాదేశసాక్ష్యము నొండుగ్రహించి న్యాయ నిర్మాతయగు అక్షపాదుడు బౌద్ధమతమునకు పూర్వాచార్యుడనియు, కాని The Sutras as we have them are comparitively modern being probably post- Mahayanic age 34. మనకు ప్రస్తుతము లభించు సూత్రములు అర్వాచీనములనియు బహుశః అని మహాయానకాలము తర్వాతకాలమునకు పెందియుండునని హరిపదాసశాస్త్రి నిర్ధారింప యత్నించెను. Katyayana, 4th century B. C., and Patanjali (whose great work was written about 140 B. C.) knew the Nyaya System 34. క్రీ. పూ. 4వ శతాబ్దమునకుపెందిన కాత్యాయనుడును, క్రీ. పూ. 140 సంవత్సరపర్యంతమున ఉద్గ్రంథమును రచించిన పతంజలికూడ న్యాయశాస్త్రమునెరుంగుదురు అని పాణిని వ్యాకరణమును ప్రచురించిన Goldstucker గోల్డుస్టక్కరు వ్రాసెను. అనగా గౌతమసూత్రము క్రీ. పూ. 400 సంవత్సరములకు పూర్వమేయని అభిప్రాయము స్పష్టము.

34. Pandit Gopinath Kaviraj: Introduction to Gautama Nyaya Sutras

Sabara's quotations from Bhagavan Upavarsha, who is said to have written commentaries on both the Mimamsas, indicate Upavarsha's familiarity with Nyaya views 35. మీమాంసాద్వయమునకు వ్యాఖ్యానముల లిఖించినట్లు వాకొన బడుచుండు భగవాన్ ఉపవర్షునినుండి శబరస్వామి ప్రమాణములు, ఉపవర్షునకు న్యాయమున పరిచయము గలిగినట్లు స్పష్ట పరచుచున్నవి. కావున We may, therefore, conclude that the Nyaya Sutra existed in the 4th century B. C. though not in the present form 35. ప్రస్తుతాకృతిని గాక పోయినను, న్యాయసూత్రము క్రీ.పూ. 4వ శతాబ్దమున గలదని మనము తీర్మానింపనగునని రాధాకృష్ణన్ పండితుడు వచించెను. Of the antiquity of logic we have no real knowledge, efforts to find it early in Buddhism are ruined by the lateness of Buddhist texts and the attempts to ascribe the beginnings of the Nyaya Sutra to a Gotama (500B.C.) while the Nyaya ascribed to Akshapada(150 A.D.)rest on no adequate ground 36. న్యాయముయొక్క ప్రాచీనతనుగూర్చి మనకు యథార్థమగు ఆధారములులేవు. బౌద్ధమత ప్రారంభ సమయముల దీని గూర్చి యత్నములు, బౌద్ధగ్రంథముల అర్వాచీనత్వముచే గుంటువడెను. మరియు న్యాయసూత్రము యొక్క ప్రారంభదశ క్రీ. పూ. 500 సంవత్సరములకు జెందిన ఒక గౌతమున కస్వయించుచు, దర్వాత న్యాయశాస్త్రమును క్రీ. శ. 150 సంవత్సరములకు జెందియున్న అక్షపాదునకు అస్వయించుటయును దుర్బలాధారములతో గూడియున్నదని

35. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2. 36
36. Dr. A. B. Keith : Preface, A History of Sanskrit Literature. 482

Keith కీత్ పండితుడు వాకొనెను. కాని న్యాయసూత్రములను గౌతమధర్మసూత్రములను, పితృమేధసూత్రములను వ్రాసిన గౌతము డొక్కడేయనియు and was an inhabitant of Mithila, lived in the 6th century B. C. and was a contemporary of Buddha. He was the author of the first chapter of the work, the later chapters being subsequent additon 37. అతడు మిథిలాదేశవాసియై క్రీ. పూ. 6 వ శతాబ్దమున గౌతమబుద్ధునకు సమకాలికుడనియు, అతడు గ్రంథముయొక్క ప్రథమాధ్యాయమును లిఖింప మిగిలినవి తర్వాత బ్రిక్షిప్తములనియు సతీశచంద్రవిద్యాభూషణుని అభిప్రాయము.

All this is very discouraging to students accustomed to chronological accuracy 38. కాలక్రమనిర్ణయమున కలవాటుపడిన విద్యార్థుల నిదియంతయు చాల అధైర్యపరచును. పై మీమాంసా విషయముల నాలోచించినచో న్యాయసూత్ర కాలము బుద్ధపూర్వకాలమునుండి క్రీ. త. 600 సంవత్సరముల వరకు వ్యాపించియున్నది. అందుచే This wild confession is a sure indication of the fact that we are travelling on insecure ground. And as a matter of fact it is not possible to be quite precise, when the premesis is so shaky 39. మనము నిరాధారమగుభూమిపై బయనించుచున్నామనుటకు నీకలవరమే ప్రత్యక్ష నిదర్శనము. యథార్థముగు ప్రమాణములు యింత బలహీనముగానున్నప్పుడు ఇదమిత్థమన

37. Pandit Gopinath Kaviraj Introduction to Gautama Nyaya Sutras
38. Prof F. Max Muller: The Six Systems of Indian Philosophy 120
39. Pandit Gopinath Kaviraj; Introduction to Gautama Nyaya Sutras

టయు దుర్లభము అని గోపీనాథ కవిరాజపండితుడు అభిప్రాయ పడుచు, The Sutras and the Bhashya does not seem to have yet been studied with the minuteness and thoroughness which their nature demands. A critical edition of the Sutra Patha of Nyaya based upon a collection of all possible MSS of different rescensions and of Sutras as accepted by the various glosses and commentaries still existing, is the greatest disideratum of the day, and until this is done it is vain to endevour to determine the sutratwa of a particular aphorism 39. సూత్రము భాష్యము వానిత త్వము ననుసరించిన విధానమున త్రుణ్ణముగను సూక్ష్మముగను నింకను బరిశీలింపబడి యుండలేదు. వివిధ పాఠములకుజెందిన లిఖితగ్రంథముల నన్నింటి నైనను, బ్రస్తుతముగల వివిధవ్యాఖ్యానములు వృత్తులు స్వీకరించిన సూత్రములమీదను ఆధారపడిన సవిమర్శకమైన యొక న్యాయసూత్ర పాఠమును వెలువరించుట బ్రస్తుత మత్యంత వాంఛనీయము. ఇది జరుగనంతవరకును, సూత్రముల సూత్రత్వమును నిర్ణయింప యత్నించుట వ్యర్థమే యగునని గోపీనాథుడు వ్రాయుచున్నాడు.

యథార్థముగ సూత్రగ్రంథములు They are all the productions of Schools not of individuals 40. అన్నియు వ్యక్తులచేరచింపబడినవిగాక సంప్రదాయములచేనిర్మితములనియు అందుచే Even if we could determine the date of the Sutras, this would prove nothing regarding the time when the philosophical systems and schools came into

39. Pandit Gopinath Kaviraj : Introduction to Goutama Nyaya Sutras
40. Dr. A. A Macdonell: India's Past

being 40. మనము సూత్రకాలనిర్ణయము గావింపగలిగినను యీ సిద్ధాంతములు ఎప్పుడు జనించినదియు నది తీర్మానింపజేయ జాలదనియు దానిననుసరించిచూచినచో The founder of the Nyaya System and author of Nyaya Sutra is by tradition unanimously reputed to have been Akshapada Gautama. It cannot be doubted that the Sutra attributed to him is the work of a school, not of an individual man 40. న్యాయసిద్ధాంతనిర్మాతయు, న్యాయసూత్రకర్తయు అక్షపాద గౌతముడే యని ఏకోన్ముఖముగా సంప్రదాయము పరిశ్రుతిగలదు. కాని ఆతని కన్వయింపబడు సూత్రగ్రంథము ఒక వ్యక్తికర్తృకముగాక ఆసిద్ధాంతవాదులదని సందేహింప నవసరములేదనియు Macdonell మాక్డొనెల్ అభిప్రాయమును బ్రకటించి, గౌతమునకు సిద్ధాంతకర్తృత్వమునుమాత్రము ఒసంగి, సూత్రికర్తృత్వ బాధ్యతను దొలంగింప యత్నించెను. కాని యాతని వచనములలో వ్యక్తమైయున్నటుల సంప్రదాయమునకు ఆతీర్మానము విరుద్ధము. కాన అనాదరణీయము.

అదియునుగాక, బూర్వవిచారణమున స్పష్టమైనటుల నొక సిద్ధాంతముయొక్క- ప్రాచీనార్వాచీనత్వముల, అందును ఇతరసిద్ధాంతములందును సూచింపబడియున్న సిద్ధాంతములపై నాధారపడియు దీర్మానింపబడియున్నవి. ఆవిధానము దోష భూయిష్టమనియు ఆధునికభావముల ప్రాచీనపరిభాషతో గ్రహింప యత్నించుట హానికరమనియు తెలియనగును. If there is a passage illustrating an old theory which has died out but which survives in its developed form

40. Dr. A. A. Macdonell: India's Past.

in a recent but better known Vada, it is very likely that we shall understand it as representing the later 40. పరిస్థితము అదృశ్యమైయుండియు, యిటీవలగల ప్రఖ్యాతవాద ముగా నభివృద్ధిగాంచియున్న సిద్ధాంతముగ ప్రస్తుతము సజీవమై యున్న ప్రాచీనసిద్ధాంతవాక్యమును దిలకించి, దాని ప్రాచీన సిద్ధాంతమునుగా మనము గ్రహించుట గలదు. కాని The early history of Indian thought being not known in detail it becomes really very hard at times to identify a particular doctrine 41. భారతీయ ప్రాచీనవిజ్ఞానచారిత్రము సవివరముగ లభింపకుండుటచే ఒకసిద్ధాంతమును గుర్తించుటయు కూడ గడుంగడు గష్టసాధ్యమగుచున్నదని గోపీనాథుడు వచించు చున్నాడు. అనగా సిద్ధాంతములు కాలవాహినిలోబడి పరివ హించి యనేక రూపాంతరముల బొందుచుండుటచే నేదేని యొక్క వాదభావము మరొకదానిలో మనము గాంచినచో వెంటనే ఒకదానికి మరొకటి అర్వాచీనమని నిర్ణయించుట దోష భూయిష్టమని ఆతని నిశ్చయము. ఉదాహరణమునకు, గౌతమ బుద్ధునకు బూర్వమే బౌద్ధమతసిద్ధాంతములు రూపాంతరముల వ్యాప్తమైయుండుట బ్రత్యక్షమే. అందుచే నొక సిద్ధాంతగ్రంథ ముస బౌద్ధసిద్ధాంతభావములయనికి గోచరించినమాత్రమున ఆ సిద్ధాంతము గౌతమబుద్ధుని తర్వాత విషయమైయుండునని నిర్ణ యించుట దోషమనునదే యిందలి తాత్పర్యము.

---

40. Dr. A. A Macdonell: India's Past

41. Pandit Gopinath Kaviraj : Introduction to Goutama Nyaya Sutras

శ్రీరామచంద్రుని కాలము

అందుచే, పైజరాంశముల బరిశీలించినపిమ్మట న్యాయ సూత్రికర్త అక్షపాదగౌతముడే యను భానమేర్పడుటయు నతడు మైథిలేయుడనియు గ్రాహ్యమగుచున్నది. ఆగౌతముడు శ్రీరామ చంద్రుని సమకాలికుడైన అహల్యానాథుడైన వాడనియు అభి ప్రాయము నేర్పడుచున్నది. అట్లేయుగుచో రామాయణకాలము నాటి గౌతముని గౌతమబుద్ధుని కాలమువాడనియు, ఇంకను క్రీస్తుకు దర్వాతివాడనియు భావింప యత్నించుటయూడ విచార కరము హాస్యాస్పదము. Bently relying on the same data has calculated 961 B. C. as the exact date of Rama's birth 42. శ్రీరామచంద్రుని జాతకచక్రవిచారణముగావించి బెంట్లి పండితుడు క్రీ. పూ. 961 సంవత్సరము సరిగా శ్రీరా ముని జననకాలముగా నిర్ణయించెనని సూచించుచు, The horo-scope of Rama and the positions of the planets at the time of the great civil war, as found in the Mahabharata, are said to point to a period of 5000 or 6000 B.C. 42. మహాభారతమున గ్రాయబడినట్లు, రామాయణయుద్ధకాలమున గల గ్రహకూటమును శ్రీరామచంద్రుని జన్మచక్రముల ననుస రించి యోచించుచో శ్రీరాముని జననకాలము క్రీ. పూ. 5000 లేక 6000 సంవత్సరములు అయియుండునని జ్యోతిష శాస్త్రపరిణతగూడ గడించి ప్రఖ్యాతిగనిన బాలగంగాధరతిలకు భావించియున్నాడు. ఇద్దరు జ్యోతిశ్శాస్త్రజ్ఞులకు ఒకే గ్రహ కూటము వివిధకాలములలో సందర్భించియున్నట్లు గోచరించి

---

42. Bala Gangadhara Tilak: Orion

యున్నచో, అటులే విచారించుచుబోయిన యిదే గ్రహ సంపుటి అతిపాచీనకాలములగూడ గలిగి శ్రీరామచంద్రుని జననకాలమును అతిప్రాచీనముసకు గొంపోవుననుట క్రొట్టిసందేహమును అగుపడదు. అందుచే యుగపురుషులై యుగయుగములక్రితము జనించిన వారి కాలనిర్ణయమున బండితలోకము యిసుమంత జాగ్రతనహించి, ఆర్ష సంప్రదాయమునసరించి, పురాణపురుషుల ఆధునికవాతావరణమునకు యీడ్చి యత్నింపకుందురుగాక! ఈక్లిష్టమగు సమస్యను విచారించి, హోరాను భవదర్పణశాస్త్రమును సంపాదించి 'గౌర శంభు కథా తథా నటకథా సృష్ట్యాదికోహగ్గణ' అనగా (71, 403, 67. 14-523) అనగా సృష్ట్యాది పైసంఖ్యాపరిమితకాలమున 24 వ మహాయుగనైవస్వతమన్వంతరమున త్రేతాద్వాపర సంధికాలమున 24 సంవత్సరములు గడచినపిమ్మట శ్రీరామావతరణకాలముగా ములుకుట్ల నృసింహావధాని నిర్ణయించెను 43. అనగా 24వ మహాయుగమున 30వేలసంవత్సరములు మిగిలియుండగా శ్రీరామావతరణము. ప్రస్తుతము జరుగుచున్న కలియుగమునకు పూర్వము 1,18,47,000 వత్సరములకు పూర్వముగా నిర్ణయించిరి. అంత ప్రాచీనతను సూచించుచు, We read there in the Upanishads of an ancient king Janaka whose fame at the time when the Upanishads were composed had already spread far and wide. He was a king of the Videhas, his capital was Mithila, and his daughter Sita is represented to us in later times as the famous wife of

43. ములుకుట్ల నృసింహావధాని: రామాయణ సారోద్ధారము

Rama 44. ఉపనిషత్తులలో బాగా చీనుడగు జనకమహారాజును గురించి వినుచున్నాము. ఉపనిషద్రచనకాలమున ఆతని కీర్తి దిగంతముల నిండియుండెను. అతడు విదేహదేశ చక్రవర్తి, అతని రాజనగరము మిథిల. అతని పుత్రికయగు సీతయే రాముని పరిణీతపత్నిగా దర్శాత మనకు వ్యక్తమగుచున్నదని Max Muller మాక్సుముల్లరు వ్రాసియున్నాడు. అందుచే శ్రీరామచందుడుగూడ ఉపనిషత్కాలమునకు జెందినవాడని దీనివలన స్పష్టము. అట్టి శ్రీరామచందునకు విశ్వామిత్రమహర్షి గౌతమాశ్రమమును సూచించుచు, 'మిథిలోపవనే తత్ర ఆశ్రమం...గౌతమస్య పూర్వమాసీన్మహాత్మనః' మిథిలోపవనముల గౌతముని ఆశ్రమము పూర్వముండెనని చెప్పుటచే, శ్రీరాఘవుడు అచ్చోటున కేతెంచుకాలమునకు గౌతముడు పాతీనుడగుచున్నాడు. మరియు అహల్యాదోషమును గ్రహించి శపింపనుంకించి, కమండలోదకమును గ్రహించి 'ఇహ వర్షసహస్రాణి బహూని త్వం నివస్యసి। వాయుభక్షా నిరాహార తప్యంత' ఇచ్చట బహు సహస్రసంవత్సరములు వాయు భక్షణమున నిరాహారివై తపమున నుండుమని గౌతముడు అహల్యను శపించినట్లు వ్యక్తము. అనగా దాశరథి అహల్యా శాపవిమోచన గావించునప్పటికే కొన్ని వేలసంవత్సరములు గతించి నట్లు విదితము. ఈవిషయమునే పైనుదాహరింపబడిన వాల్మీకి రామాయణమువలెనే అధ్యాత్మరామాయణముగూడ, 'ఏవం వర్షసహస్రేషు హ్యనేకేషు గతేషు చ। రామో దాశరథి

44. Prof. F. Max Muller: The Six systems of Indian Philosophy, 11

శ్రీమానాగమిష్యతి సానుజ॥' ఈవిధముగ అనేకవేలసంవత్సర ములు దశరథరాముడు సానుజుడై యిట కరుదెంచువరకు శిలా రూపమున నుండుమని గౌతముడు శపించినట్లు గలదు. అందుచే శ్రీరాముని కాలమున కే అనేక సహస్రసవర్ష ముల పూర్వమే గౌత ముడు అట ఆశ్రమస్థాపనముగావించియుండెనని తాత్పర్యము. కాన గౌతముని శ్రీరామచంద్రునితో సంబంధింపజేసినను కాలాతీతముగ నున్నట్లు స్పష్టము.

జాతుకర్ణ్యవ్యాసకాలము – గౌతమకాలనిర్ణయము

'సప్తవింశతి మే ప్రాప్తే పరివర్తే క్రమాగతే। జాతుకర్ణ్యో యదా వ్యాసో భవిష్యతి తపోధనః॥ తదాహం సంభవిష్యామి సోమశర్మా ద్విజోత్తమః। ప్రభాసతీర్థమాసాద్య యోగాచార్యో లోకవిశ్రుతః॥ తదాపి మనుజే పుత్రా భవిష్యంతి తపోధనాః। అక్షపాదశ కణాదశ్చ ఉలూకోవత్స ఏవ చ॥' అను వాయు పురాణ ప్రమాణమునను సరించి అక్షపాదుడు ఇరువదియేడవ వ్యాసుడైన జాతుకర్ణ్యవ్యాసుని కాలమువాడని సువ్యక్తము. ఇక జాతుకర్ణ్యుని విషయమున సులభము గానేరదు. శతపథ బ్రాహ్మణములో మాధ్యందినశాఖలో 'జాతుకర్ణ్యా జ్జాతు కర్ణ్యో భారద్వాజాత్ భారద్వాజో భారద్వాజా చ్చాసు రాయణాచ్చ గౌతమాచ్చ గౌతమో ... పారాశర్యాత్ పారాశర్యో జాతుకర్ణ్యా జ్జాతుకర్ణ్యో భారద్వాజాత్ భార ద్వాజో భారద్వాజా చ్చాసురాయణాచ్చ యాస్కాచ్చాసు రాయణః' అనువాక్యము గలదు. ఆసురాయణునితో గౌత

ముడు విద్యాభ్యాస మొనరించియుండుటచే గౌతముడు జాతు కర్ణ్యవ్యాసకాలమునకు జెందినవాడుగాని లేక నతని శిష్యుడగు భారద్వాజుని కాలమువాడనిగాని తెలుపుచున్నది. మరల శతపథబ్రాహ్మణ మధుకాండ యాజ్ఞవల్క్యకాండములందు, ఆసురాయణ యాస్క-లకు జాతుకర్ణ్యుడు శిష్యుడుగా రూపింప బడియున్నాడు. వీరందరును క్రీ. పూ. 550 సంవత్సరప్రాంతము వారని విద్యాభూషణుడు తలంచెను. జాతుకర్ణ్యుని ప్రస్తావన మహాభారతగ్రంథమునగూడ గలదు (భా. 11.30). అతడు వ్యాససన్నిధానమున పైలమహర్షికి బ్రహ్మోపదేశించిన ఋగ్వేదమును వాత్స్య, ముద్గల, శరీమ, గోముఖ, శశీయులనుండి యుపదేశింప బడియున్నట్లు అందు వ్యక్తము. జాతుకర్ణ్యుని ఉపదేష్టలగు ఆసు రాయణ యాస్క-లు స్యాంఖ్యకర్తయగు గపిలాచార్యుని శిష్యు డైన ఆసురియొక్క శిష్యులనియు వారిరువురికి జాతుకర్ణ్యుడు శిష్యు డనియు శతపథబ్రాహ్మణమునొక్క మరియొకవచనము తెలుపు చున్నది. అందుచే గపిలాచార్యుని దర్వాత మూడుతరముల వాడు జాతుకర్ణ్యుడగుటచే అతని సమకాలికుడగు బ్రఖ్యాత సోమశర్మశిష్యులగు గౌతమ కణాదులుగూడ అదేకాలమునకు జెందినవారనుట కెట్టి సందియము లేదు. ఈవిషయమునే Kapila is stated in the Sankhya Karika 70 to have taught his philosophy to Asuri who is mentioned in శతపథబ్రాహ్మణ as a teacher ఆసురాయణ and యాస్క- who followed Asuri were teachers of Jatukarnya a contemporary of Akshapada Gautama. Kapila therefore preceeded by at least three generations 45. 70వ సాంఖ్య

45. Nandalal Sinha: Nyaya Sutras of Gotama

కారికలో శతపథబ్రాహ్మణమున ఉపదేశకుడుగా దెలుపబడిన ఆసురికి తన సిద్ధాంతమును గపిలుడు బోధించినట్లు గలదు. అక్షపాదగౌతమునకు సమకాలికుడైన జాతుకర్ణ్యునకు, ఆసురి యొక్క శిష్యులగు ఆసురాయణ యాస్కులు గురువులైరి. అందుచే గపిలుడు గౌతమునకు గనీసము మూడుతరములు ముందుండవచ్చును అని నందలాల్ సింహా వాదించియున్నాడు. అట్లగుచో గపిలుడు సృష్ట్యాదినగల స్వాయంభువమనువు కాలము వాడగుటచే సృష్ట్యాది 195,58.85,056 సంవత్సరములలో నొక మన్వంతరమును 71,67,20,000 సంవత్సరముల మినహాయింపు గావింప కపిలాచార్యుడు సుమారు 164,91,65,056 వత్సరముల వాడని విదితమగుచున్నది. కావున గౌతముడుగూడ దాదాపు అదేకాలమునకు జెందియుండునని తాత్పర్యము.

పాశ్చాత్యపండిత విమర్శనరూపము

గౌతమకాలనిర్ణయ సమస్య యింత క్లిష్టతరమగుటచే Dates are the weak points in the literary History of India భారతీయ విజ్ఞానచారిత్రమున గాలనిర్ణయము బలహీన మని Max Muller మాక్సుముల్లరు అనురీతి భారతీయవిజ్ఞానము యొక్క యీదుర్బలత్వమును హస్తగతమొనర్చుకొని, సోత్కర్షకొరకై European scholars usually giving later dates ఐరోపీయవిద్వాంసులు అర్వాచీనకాలనిర్ణయము సేయు చున్నారు. ఆకాలనిర్ణయముగూడ గౌతమబుద్ధుని వీసుకోస్తుని

ప్రబుద్ధానముగాగైకొని వారికి యిరువైపులకు ప్రాచీన అతిప్రాచీన మహర్షిగణములనేగాక శ్రీరామాది అవతారపురుషులగూడ నన్వయింపజూచుట గడుంగడు విచిత్రము చింతనీయము, హాస్యాస్పదము. ఇట్టి అసందర్భనిర్ణయములకే పండిత యున్ భాష్యాచార్యులు కినిసి The discussions of several Orientalists, and their new theories based on untrustworthy records, have only tended to make the confusion worse confounded, and have resulted in this historical problem remaining as remote from a solution as ever 46. అనేక ప్రాచ్యపండితుల చర్చలు వారి వినూత్నసిద్ధాంతములు విశ్వసింపదగని ప్రమాణములపై నాధారపడుచు బూర్వపు కలనరమును మరింత సందేహములతోనింపి యీచారిత్రక సమస్యను యథాపూర్వముగ అనిర్ణీతపరిస్థితినే యుంచినవి యని వాకొని యున్నాడు. The writings of many of these Orientalists are often characterised by an imperfect knowledge of Indian literature, philosophy and religion and Hindu traditions 47. అనేక పాశ్చ్యపంతడితుల రచనలు సామాన్యముగ భారతీయవిజ్ఞానము, తత్త్వశాస్త్రము, మతము సంప్రదాయములగూర్చి సమగ్రజ్ఞానముయొక్క లేమిని సూచించుచున్నవి. కావుననే వేదభాగములోని వాక్యములు కాలాంతర ప్రక్షిప్తములనియు, దాత్త్వికవిషయ విచారణగ్రంథము లన్నియు Every book treating of a philosophical subject must be considered as having been written after the time of Buddha or after the commencement of the

46. Pandit. N. Bhashyacharya: The Age of Sri Sankaracharya
47. Pandit. N. Bhashyacharya: The Age of Patanjali 33

Christian era 47. బుద్ధుని తర్వాతనో, లేక క్రీస్తుయుగమునకు బిమ్మటనో రచింపబడియుండునని వారిచే తీర్మానింపబడుచున్న వని భాష్యాచార్యులు చింతించిరి

భారతదేశము – పాశ్చాత్యము – గ్రీసు

మరియు If there is one place on the face of the earth where all the dreams of living men have found a home from the very earliest days when man began the dream fo existence, it is India 48. మానవుడు జీవితస్వప్న మునుబారంభించినఆనాదికాలముననుండిమానవతృష్ణలనన్నిటిని యుపశమింపజేసిన ప్రదేశ మెద్దియేని భూమండలమున యున్న చో అదియే భారతభూమి అని Romain Rolland రోమెన్ రోలా అను పండితుడును, The East is grand and makes Europe appear the land of trifles 49. పాశ్చాత్యదేశము అద్భుతమై యూరోపుఖండమును అల్పప్రదేశముగా గనుపింపజేసెనను Emerson ఎమర్సన్ మొదలగు అనేక సద్విమర్శాపరులగు పాశ్చాత్యులేగాక, The importance of Indian literature as a whole consists in its originality 50. మొత్తమున భారతీయ విజ్ఞానవాఙ్మయ మంతటియొక్క ప్రాధాన్యత తన సహజత్వమున గలదని Macdonell మాక్డొనెల్ మొదలైన విద్వాంసులుగూడ భారతీయ విజ్ఞానప్రభవమును వేనోళ్ళ బ్రశ

47. Pandit. N. Bhashyacharya: The Age of Patanjali 33
48. Pandit Jawaharlal Nehru: Romain Rolland Discovery of India 64
49. Emerson: Vedanta Kesari 1928 June
50. Dr. A. A. Macdonell: A History of Sanskrit Literature 63

టించుచుండ, We see today that the logic of Aristotle, as compared with the logic of the Hindus, is very defective 51. భారతీయు తర్క-శాస్త్రముతో బోల్చిచూచి న-చో ఆరిస్టోటలుయొక్క తర్కము దోషభూయిష్టముగ మరము గాంచెదమని, రామతీర్థస్వామి వచించినట్లు భారతీయ తర్క-ముతో గ్రీకుల తర్కము పోల్పరానిదైనను గొందరు గౌతమన్యాయశాస్త్రమునకు ఆరిస్టోటలు తర్కము ఆధారమని వచించిరి. అంచేతనే Of logical doctrine in its early stages there is no reason whatever to suspect a Greek origin. The syllogism of Gautama and Kanada alike is obbiously of natural growth 52. న్యాయసిద్ధాంతముయొక్క ప్రాథమికస్థితులగూర్చి, గ్రీసుదేశ సముద్భవమని అనుమానించుట కెట్టి కారణమును గన్పింపదు. గౌతమ కణాదుల 'అవయవి' తప్పక న్వాభావికమే యగునని Keith కీత్ వాదించెను. కాని ఆకాలమున కది అసంపూర్ణమగుటచే క్రీ. త 400 సంవత్సరములకు జెందిన దిజ్నాగ అను ఆంధ్ర బౌద్ధభిక్షువువల్ల అది సంపూర్ణత్వము గాంచెననియు, it is not unreasonable to hazard the suggestion that in this case again Greek influence may have been at work. But the possibility of a natural development is not excluded 52. ఈసందర్భమునగూడ గ్రీకు భావసంపర్కమున్నదని అనుచితముగ వచించుటయు అహేతుకముకాదు. కాని సహజాభివృద్ధికి అవకాశము లేకపోలేదని Keith కీత్ అదేసందర్భమున వాకొనియున్నాడు.

---

51. Swami Rama Tirtha: The Complete works Vol ii 104
52. Dr. A. B. Keith: Indian Logic and Atomism

గౌతముడు – ఆరిస్టోటల్

అంతియుగాక The roots of Greece and Rome are absolutely Oriental 53. గ్రీసు, రోముల వైజ్ఞానికాధారము లన్నియు సంపూర్తిగా పాశ్చాత్యదేశీయములే యని Victor Cousin విక్టరు కసిన్ వచించియున్నటుల చరిత్రకందని కాలమునుండి భారతవిజ్ఞానప్రవాహమే పశ్చిమదేశముల బ్రవహించి ఆదేశస్థు లకు విజ్ఞానభిక్ష నిడినట్లు అనేక ప్రమాణములు గోచరించు చున్నవి. ఈవిషయమునే In the days of yore it (ocean of Vedanta) travelled westward and gave its impetus to the minds of the Greek, either in Athens or in Alexandria or in Antioch 54. పూర్వచీనకాలమున వేదాంతసాగరము పశ్చిమదిశకు పయనమై ఏథెన్సు, లేక అలెగ్జాండ్రియా ఆంటి యాక్ లలోగల గ్రీకుల చిత్తముల కుత్తేజమును బ్రసాదించెనని వివేకానందులు నుడివియున్నారు. చారిత్రాత్మక వైజ్ఞానిక విమర్శాదృష్టితో బరిశీలించినచో The Philosophy of Kant also shows traces of the teachings of the Upanishads 55. కాంట్ సిద్ధాంతమునగూడ ఉపనిషద్బోధల చిహ్నములు గోచరించుచుండుటచేత He (Kant) is indebted to India 56. అతడు భారతదేశమునకు ఋణపడియున్నాడు. ఈతని పూర్వముగల ప్రఖ్యాత ఏసుక్రీస్తుగూడ, శర్వానంద స్వామివారి వచనములలో It is believed that Jesus belonged to a branch of the Brotherhood of

53. Victor cousin: Vedanta Kesari 1928 June
54. Swami Vivekananda: The Complete Works Vol iii 322
55 Swami Vivekananda: The Complete Works Vol iii 435
56 Swami Rama Tirtha: The complete works Vol vii 115

the Buddhists religion in Tibet by name HIMIS Monastary 57. టిబెట్టు దేశమునగల హిమిస్ మఠమునకు చెందిన బౌద్ధమతశాఖకు జెందినవాడు. ఈవిషయమును రష్యనురచయిత Nicholas Notovitch నికలస్ నొటోవిచ్ అనువాడు టిబెట్టుదేశమును బర్యటించి, కొన్ని ప్రమాణముల నైకొని తన సిద్ధాంతమును వివరించుచు 'The unknown life of Jesus' 'ఏసుయొక్క అజ్ఞాత జీవితము' అను గ్రంథమును విరచించెను. ఆగ్రంథమును బ్రస్తావించుచు It gives you an account of the past of Jesus' life of which the Bible says nothing, from eighth to the thirtieth year of his life which was spent in India 58. బైబిలుగ్రంథము తెలుపనిదియు భారతదేశములో గడుపబడినట్టియు ఎనిమిదినుండి ముప్పది వర్షములవరకుగల ఏసు జీవితవిశేషముల నీగ్రంథము తెలుపు నని రామతీర్థుడును బలికియున్నాడు. ఇట్లే క్రీస్తుకుదర్వాత మాత్రమేగాక పూర్వముగూడ భారతీయవిజ్ఞాననిధులు పాశ్చాత్యులకేగి జ్ఞానవ్యాప్తి ఆదేశముల గావించియున్నట్లు ఆధారములు గలవు. Early Indian thought penetrated to Greece, through Iran and influenced some thinkers and philosophers there 59. పూర్వము హైందవవిజ్ఞానము గ్రీసు దేశమునకు ఇరాను దేశముద్వారా ప్రవేశించి, అచ్చటి ధీశాలుర యొక్క మానసముల ప్రభావించెనని జవహరిలాల్ నెహ్రూ పండితుడు నుడువుచు, Much later Plotinus came to the

57. Swami Sharvananda: Vedanta Kesari 1926 Oct
58. Swami Rama Tirtha: The Complete Works Vol Vi 106
59. Pandit Jawaharlal Nehru: Discovery of India 66

East to study Iranian and Indian Philosophy 59. తరాంత చాలకాలమునకు ప్లాటినసు అను గ్రీకుతత్వవేత్త పాశ్చాత్యదేశమునకు ఇరాను భారతీయ తత్వశాస్త్ర పఠనమునకై అరుదెంచెనని యు, From Plotinus many of these ideas are said to have gone to St. Augustine, and through him influenced the Christianity of the day 59. ప్లాటినసునుండి అనేకములగు నీభావములు సిద్ధుడగు అగస్టైనుకుచేరి, అతని మూలమున నాటి క్రైస్తవలోకమును ఆకర్షించెనని యు న్నహూ వచనము. అంతకు పూర్వము క్రీ. పూ. 384 లో ఆరిస్టోటల్ జనించి క్రీ. పూ. 367లో ఏథెన్సుపట్టు మునకు అరుదెంచి, అందు ప్రఖ్యాతుడైయున్న ప్లేటోమహాశయుని శిష్యుడుగా ఆశ్రయించెను. కారణాంతరముల గురువునుండి చీలినవాడై అతడు ప్రత్యేక తాత్త్వికసంస్థ నొండు స్థాపించి అనేకులకు ఉపదేశకుడై ప్రఖ్యాతి అనంతముగ గడించెను. అందుచేతనే Alexander tha Great అలెగ్జాండరుచక్రవర్తి తత్వ జిజ్ఞాసువగుటచే ఆరిస్టోటలు నాశ్రయించి శిష్యుడయ్యెను. ఈకాలమునగూడ భారతీయతత్వజ్ఞులు అటకేగి తనుసిద్ధాంత ముల బ్రబోధించుట గలదు. ఉదాహరణమునకు ఒకవిచిత్ర గాథ నొండు చూతము. One of the gymnosophists or Digambara seems to have been the famous Kalanus who died a voluntary death by allowing himself to be burnt before the eyes of the Macedonean army 60. తరచు ఆదేశముల బర్యటించు దిగంబరతార్కికులలో బ్రఖ్యాతు

59. Pandit Jawaharlal Nehru: Discovery of India 66

60. Prof F. Max Muller : The Six Systems of Indian Philosophy 386

డగు కళ్యాణుడొకడు. అతడు మాసిడోనియను సేనాదళ సమ్ముఖమునసే చితిలో స్వచ్ఛందమరణమును గాంచెను అని Max Muller మాక్సుముల్లరు వ్రాసెను. ఈతనివిషయమే 'A classical dictionary of Biography, Mythology and Geography' చరిత్ర, యితిహాస భూగోళశాస్త్రనిఘంటువులో William Smith విలియం స్మిత్ Calanus: An Indian gymnosophist followed Alexander the Great (325 B. C.) from India and having been taken ill burnt himself alive in the presence of the Macedoneans three months before the death of Alexander (323 B. C.) to whom he had predicted his approaching end 61. కళ్యాణ: క్రీ. పూ. 325 వ సంవత్సరమున అలెగ్జాండరుచక్రవర్తితో భారతదేశము నుండి వెడలియుండిన దిగంబర తార్కికవేత్త. మూడుమాస ములుముందుగా అలెగ్జాండరు మరణమును (క్రీ. పూ. 323) అలెగ్జాండరుకు తెలిపి, తనకు అనారోగ్యముగానుండుటచే బ్రజానీకము ఎదుట తన శరీరమును దహింపజేసికొనెనని స్మిత్ వ్రాసియున్నాడు. మరల స్మిత్ పండితుడే అదేగ్రంథమున Aristotle was suspected to have, poisoned Alexander 61. ఆరిస్టోటల్ అలెగ్జాండరును విషప్రయోగము చేసెనని అనుమానింపబడినదనియు వ్రాసెను. దీనిననుసరించిచూచినచో అలెగ్జాండరుచక్రవర్తి తనవెంట భారతదేశమునుండి తీసికొనివచ్చియున్న కళ్యాణుని, విద్యాసైభవమునకు ఈర్ష్యాబుద్ధిచే గురువైన ఆరిస్టోటలు తన శిష్యుడైన అలెగ్జాండరును అంతమొందింపయత్నించుచుండ, కళ్యాణుడు గ్రహించి, యిన్నింటికి దానే

61. William Smith: Dictionary

కారణమని ఆత్మత్యాగము చేసియుండుననియు, తర్వాత ఆరిస్టోటలు శిష్యుని జంపెననియు తెలియగలము. దీనివలన ఆరిస్టోటలు వ్యక్తిత్వమేగాక, అతని సిద్ధాంతము లోపభూయిష్టమని గూడ విదితమగును. కావున It was readily admitted therefore by European scholars that the Hindu system of philosophy and particularly Indian Logic was more ancient than that of Aristotle and that the Greeks have borrowed their first elements of this philosophy from the Hindus 62. హిందూతత్త్వశాస్త్రము, ముఖ్యముగా భారతీయ తర్కశాస్త్రము ఆరిస్టోటల్ కంటె అతిప్రాచీనమనియు, భారతీయులనుండియే గ్రీకులు యీసిద్ధాంత ప్రథమసూత్రములు గ్రహించియుండిరనియు బాశ్చాత్యపండితులు సమ్మతింతురు అని Max Muller మాక్షమ్యుల్లరు ఘంటాపథముగా నచించి యున్నాడు.

భారతదేశము – గ్రీసు

ఆరిస్టోటలుసకు పూర్వచరిత్రను విచారించినను నటులే తెలియబడుచున్నది. ఆరిస్టోటలుసకు గురువుగానుండిన Plato ప్లేటో రచనల గవేషించి, It cannot be denied that the similarity between Platos' language and that of the Upanishads is sometimes striking 63. ప్లేటో రచనకును ఉపనిషత్తులకును చాల సన్నిహితత్వము గల్గియుండుటేగాక

62. Prof F. Max Muller : The Six Systems of Indian Philosophy 386
63. Swami Asokananda: India and The West

గొన్ని పరిదేశముల అత్యంతాశ్చర్యకరముగా నుండును అని Max Muller మాక్సుముల్లరు అభిప్రాయమును వెలువరించెను. అటులే E. J. Urwick ఇ.జె. యుర్విక్ పండితుడు 'The Message of Plato' 'ప్లేటో సందేశము' అను గ్రంథములో ప్లేటోయొక్క Republic రిపబ్లిక్కుగ్రంథమున రచింపబడిన భావములన్నియు భారతీయవిజ్ఞానమునొక్క ప్రతిధ్వనులు అని వ్రాసియున్నాడు64. మిగిలినదేశ తత్త్వవేత్తలు ప్లేటో సోక్రటీసు పైథాగొరసు మొ॥ వారినను Owe their inspiration to East, India పాశ్చాత్యదేశమును భారతదేశమునుండి తమ ఉత్సాహమును పైకొనిరని రామతీర్థుడు పాశ్చాత్యదేశముల గర్జించెను. Every one is born either Platonist or an Aristotallian జనించిన పాశ్చాత్య తత్త్వవేత్తలెల్లరు ప్లేటోవర్గమునకో ఆరిస్టోటులు వర్గమునకో చెందిసవారై యుందురని Colridge కోలిజ్జి సగర్వముగ వచించినను 65. ప్లేటోకు గురుపీఠము నలంకరించిన Socrates సోక్రటీసు పాశ్చాత్యతత్త్వజ్ఞానమునకు పితామహుడని చెప్పకతప్పదు. అతడుగూడ, నాడు గ్రీసుదేశము నావరించి

The sophists were probably the most enlightened men of the day and did more than any others to awaken the intellectual life of the city 66. ఆకాలమున అత్యధిక ప్రజ్ఞాశాలురని ప్రతీతిగాంచి, యితరు లందరికంటె పట్టణముయొక్క వైజ్ఞానికజీవితమునకు మిగుల జాగృతిగలుగజేసిన Sophists సోఫిస్టులు అనబడు తార్కికులతో సన్నిహితసంబంధము గలిగి

64. Swami Asokananda: India and The West 37
65. Swami Rama Tirtha: The Complete Works Vol vii 120
66. John S. Mackenzee: A Manual of Ethics 149

యుండువాడు అంతియగాక Brahmins used to visit Athens about the time of Socrates. On the other hand there seems to be some kind of evidence that an Indian philosopher had once visited Athens and had some parsonal inter-course with Socrates 67. సోక్రటీసుకాలమున బ్రాహ్మణులు ఏథెన్సునగరమునకు వచ్చుచుండువారు. మరియు ఒక భారతీయ తత్త్వజ్ఞుడు ఏథెన్సుకు వచ్చియుండి సోక్రటీసుతో సంభాషించెననియు నాధారములు గలవని Max Muller మాక్సు ముల్లరు సమ్మతించెను. గౌతమబుద్ధునకు సమకాలికుడని చెప్పబడుచున్న Pythogorus ... was very much influenced by Indian thought 68. భారతీయ విజ్ఞాన ముచే నెక్కువగ నాకర్షింపబడినట్లు తెలియుచున్నది. మరియు There is a belief that he himself came to India 68. ఆతడు భారతదేశమునకు వచ్చియున్నటుల నమ్మకముగలదనియు శర్వానందులు ఒకవ్యాసమున రచించిరి. ఈపైథాగొరసు బ్రాహ్మణమతమును మిగుల అవగాహన మొనరించియుండుటచే Clement of Alexandria had no hesitation in calling him a pupil of the Brahmanas 69. బ్రాహ్మణశిష్యుడని పిలచుటకెట్టి సంశయ మనసరములేదని అలెగ్జాండ్రియా మతాధిపతి వచించెను. పైథాగొరసు భారతదేశమున కరుదెంచి బ్రాహ్మణుల సన్నిధిని విద్యాభ్యాసముచేసెనని Apuleius అప్యూలియస్ పండితుడు వచించినట్లు వివేకానందుడు పాశ్చాత్యభూముల బ్రతిధ్వనింపజేసెను 70. It seems to me to be proved that

67. Swami Asokananda: India and The West 38
68. Swami Sharvananda: Vedanta Kesari 1926 Oct
69. Swami Vivekananda: The Complete Works Vol 1 402
70. Swami Vivekananda: The Complete Works Vol 4 210

Pythogoras was influenced by the Indian Sankhya 71. పైథాగొరసు భారతీయ సాంఖ్యముచేత ఆకర్షింపబడుటయు వ్యక్తమే యని Prof. M. Winternitz యం. వింటర్‌నిట్జ్ తన వ్యాసములో వ్రాసెను.

సోలమన్ - భరతవర్షము - విరోచనుడు

మరియు, నింక కొంచెము ముందుకేగి తిలకించుచో At the time of Soloman there was a channel of communication open between India and Syria and Palastine, is established beyond doubt. I believe by certain sanskrit words which occur in Bible as names of articles of export from Ophir, articles such as ivory apes peacocks and sandalwood, which taken together, could not have been exported from any country but India 72. సోలమన్ కాలమున భారతదేశమునకు సిరియా, పాలస్తీనాలకు మధ్య వ్యాపారాదులు రాకపోకలు సాగుచుండెననుటనిర్వివాదము. ఆఫీక్ అనుదేశమునుండి ఎగుమతిపదార్థములుగా దంతము, కోతులు నెమళ్లు గంధము మొదలగు సంస్కృతశబ్దముల మొత్తము మనము విచారించినచో భారతదేశమునుండియే అవి ఎగుమతి అయియుండునని నాకు నమ్మకమని Max muller మాక్సు ముల్లరు ఉపన్యసించెను. Ophir ఆఫీక్ అనుదేశమును గురించి పాతబైబిలుగ్రంథములో దరచుగా ప్రస్తావనముగల

71. Swami Asckananda : India and The West 35

72. Prof. F. Max Muller : India What it Can Teach us 9

దనియు, అచ్చటికి సోలమన్ రాజుసహాయముతో ఒక యోడ సేనను బంపగా వారు బంగారము గంధపుకర్ర మణులను దెచ్చి యుండిరనియు, ఆఫీర్ హిందూమహాసముద్రముబడ్డున గల దనియు వ్రాయుచు Among the most plausible conjuctures as to its site are that it was on the coast of India or a name for India itself 73. అది భారతదేశములో భాగముగాని లేక భారతదేశమునకు నామాంతరముగాని యుండియుండునని William Smith విలియం స్మిత్ వ్రాసెను. అట్లే Semiranus and Ninus సెమిరేనసు నైనసుల విషయము వ్రాయుచు, వారు అస్సీరియాసామ్రాజ్య సంస్థాపకులనియు, సెమిరేనసు అను రాజ్ఞి అనేకపట్టణముల నిర్మించెననియు, అనేక దేశముల నాక్రమించుటయేగాక, but was unsuccessful in an attack which she made upon India in about 2182 B. C. 73. క్రీ. పూ. 2182 సంవత్సరములలో జయముగాంచని దండయాత్ర భారతవర్షముపై గావించెననియు విలియం స్మిత్ వ్రాయుచున్నాడు. చరిత్రికందని విషయములవరకు మనము దృష్టిసారించిచూచిన, Virochana was the first great king of Asuras, possessing super-natural powers. Recent investigations in Assyrian mythology prove the existence of a tradition in Assyrian history about such a king called Berosus in certain ancient geneologies 74. విరోచనుడను వాడు అద్భుతశక్తులుగల అసురరాజు. అస్సీరియా ఇతిహాసముల నిటీవలజరిగిన పరిశీలనలలో బాబీలోనవంశవృక్ష

73. William Smith: Dictionary

74. Swami Vivekananda: The Complete Works Vol iv 403

ములలో జెరోసస్ అనురాజు అస్సీరియాచరిత్రలోగల సంపద్దాయము నిర్ధారణమైనదని వివేకానందుడు వచించెను. ఛాందోగ్యోపనిషత్తులో దేవాసురులిరువురు ప్రజాపతినుండి ఆత్మనర్థింప సంసిద్ధులై 'ఇందో హైవ దేవానామభిప్రవవ్రాజ విరోచనోఽసురాణాం' (ఛాం. 8.7.2) ఇందుడు దేవతలనుండి, అసురులనుండి విరోచనుడును ప్రజాపతిని సమిత్పాణులై జేరినట్లును, మొదట వారిరువురు ముప్పదిరెండువర్షములు బ్రహ్మచర్యమున్న అనంతరము ప్రజాపతి వారెందులకై బ్రహ్మచర్యమును నెరపుచున్నదియు గ్రహించి, 'ఏషోఽక్షిణి పురుషో దృశ్యత ఏష ఆత్మేతి' అక్షిలోగల పురుషుడే ఆత్మయని బోధింప దానికి సంతృప్తమానసుడై విరోచనుడు తనదేశమున కేగి దానిని బోధింప వారు కేవలము దేహాత్మభావ భ్రాంతులైపోయిరనియు ఇందుడుమాత్రము 'ఏకశతం హ వై వర్షాణి మఘవాన్ ప్రజాపతౌ బ్రహ్మచర్యమువాస' (ఛాం. 8. 11. 3) నూటఒకవర్షము ప్రజాపతిసన్నిధిని బ్రహ్మచర్యముండి దేహాత్మ విభిన్నత్వమును ఆత్మరహస్యమును గ్రహించి అజ్ఞానమును నశింపజేసికొనిపోయినట్లును ఉపనిషత్తుల దెలియుచున్నది.

కాన There must have been some kind of historical contact even at that early time between the religious thought of India and the philosophical thought of Greece 76. అతిప్రాచీనకాలమునుండి భారతీయాధ్యాత్మికవిజ్ఞాన

75. Swami Asokananda: India and The West 38

76. Pandit Jawaharlal Nehru: Discove y of India 84

మునకును, గ్రీసుదేశ తాత్త్విక భావజాలములకును జారిత్రిక సంబంధముండి తీరవలయునను Max Muller మాక్సుముల్లరు భావము యథార్థముగా యిట్లు మనకు వ్యక్తమగుచున్నది. ఇంతియగాక There was a colony of Indian merchants living at Memphis in Egypt about the fifth century B. C. క్రీ. పూ. అయిదవశతాబ్దమున ఈజిప్టుదేశమునగల మెంఫిస్ నగరమున భారతీయవర్తకుల వలసపాంతముగూడ నుండినట్లు జవహరిలాల్ నెహ్రూ తన Discovery of India అను గ్రంథ మున వ్రాసియున్నారు. క్రీ. పూ. 401 సంవత్సరములకు చెందిన Ctesias టీషియస్ అను గ్రీసుదేశస్థుడు భారతదేశ మునుగూర్చి ఒక గ్రంథమునుగూడ విరచించెననియు, విలియం స్మిత్ తన నిఘంటువులో తెలిపియున్నాడు.

భారతి – జ్ఞానప్రదాత్రి

అట్లు ఆధ్యాత్మికవిజ్ఞానమునకేగాక, తార్కిక విద్య యందును, మరియు ప్రపంచమునంతటిని ఆకర్షింపగల ధనధాన్య సమృద్ధినిగల భాగతావని అతిప్రాచీనకాలముల స్వయంసమృద్ధమై సర్వేతర మానవులకు లౌకికాలౌకిక జ్ఞానప్రదాన మొనర్చి యున్నదనుట నిర్వివాదాంశమైయుండ బాశ్చాత్యమునుండి భారతి విజ్ఞానమును బొందినదనుట కేవలము సంకుచితము హాస్యమును అగు దృష్టివలన నేర్పడిన భావములని సువిదితము. దానినిగ్రహించిన William Jones విలియం జోన్స్, We cannot

help thinking that the Greeks derived their knowledge from the fountain-head of the Indian philosophy 77. నిత్యసరిపంతియగు భారతీయతత్త్వశాస్త్రమునుండియే గ్రీకులు తమ జ్ఞానమును బడసియుండిరని మనము భావింపకతప్పదని నచించియున్నాడు. అదేవిధముగా Every thing is narrow in the west. Greece is a small and I stifle, Judia is dry and I pant. Let me look towards lofty Asia and the profound East for a little while 78. పాశ్చ్యము సర్వము సంకుచితము. గ్రీసుదేశము సంకుచితము, నేను తడబడుదును, జ్యూడియాదేశము ఎడారి. నేను పిపాసాబాధ బొందుదును. విశాలమైన ఆసియాఖండమును, అద్భుతమైన పాశ్చ్యదేశమును ఒకించుక నన్ను చూడనిండు. అని పరాసు చరిత్రకారుడు Michelet మిఛలెట్ వాపోయినాడు. దీనినిగ్రహించి భారతీయులు పెద్దపలుకుల వర్జించి పాశ్చాత్యనిక భారతీయాధ్యాత్మిక విద్యావైభవమును అవగాహనమొనరించి తద్విజ్ఞానతేజోపుంజముయొక్క సహాయమున వేయిమడుంగుల అభివృద్ధిగాంచి, సర్వవిశ్వమునకు గురుపీఠమునందు భారతి నధిష్టింప చేయుమురుగాక! The greatest contribution of the Nyaya to Hindu thought is in its organon of critical and scientific investigation 79. భారతీయవిజ్ఞానమునకు న్యాయశాస్త్రము, సక్రమమును, సునిశితమును అగు అద్భుత గవేషణావిధానమును బసాదించెనను రాధాకృష్ణనచనము నాలించి విశ్వసించి. శ్రమించి, గౌతమాది మహర్షిగణముల ధీప్రజ్ఞా

77. Swami Rama Tirtha: The Complete Works Vol Vii 105
78. Pandit Jawaharlal Nehru: Discovery of India 78
79. Prof. S. Radhakrishnan: Indian philosophy 173

పాశ్చాత్యులమూలమున The thinkers of the East seem to me again superior to most of the philosophers of the West 80. అనేక పాశ్చాత్య తత్త్వవేత్తలకంటె ప్రాచ్యదేశ తత్త్వచింతకులు అధికతములు అని నాకు తోచుచున్నదను Max Muller మాక్సుముల్లరు వాక్యరూపమున అఖండప్రఖ్యాతి అనాదికాలమునుండి గడించి భాస్వరరూపిణియై యలరారియున్న భారత మాతృ ఔన్నత్యమునకు తగిన వారసులమని గర్వింపదగురీతి ప్రజ్ఞావైభవమును ఆర్జించి భారతీయులు విజృంభించెదరుగాక!

భాష్యకర్త – వాత్స్యాయనుడు

ఇంతవరకు న్యాయసూత్రముల వాని కర్తనుగూర్చి సమగ్రలీల విచారించియున్నాము. ఆసూత్రి పాండిత్యమును గ్రహించి తదనుగుణమును సముచితమును అయిన 'తస్య వాత్స్యాయన ఇదం భాష్యజాత మవర్తయత్' (న్యా. భా. 5.2.25) అని ఆతడే లిఖించుకొనినరీతి భాష్యమును విరచించిన వాత్స్యాయనునిగూర్చియు నిసుమంత గ్రహించుట ఆవశ్యకము.

Vatsayana was the first commentator on the Nyaya Sutra and he lived sometime before the 6th century A. D. 81. న్యాయసూత్రములకు వాత్స్యాయనుడు ప్రథమభాష్యకారుడు. అతడు క్రీ. శ. ఆరవ శతాబ్దమునకు

80. Prof. F. Max Muller : The Six Systems of Indian Philosophy
81. V. T. Srinivasa Iyangar: Outlines of Hindu Philosophy 195

బూర్వముండెనని శ్రీనివాస అయ్యంగారు భావించెను. Jacobi places Vatsayana about the beginning of the 6th century or earlier '82. క్రీ. త. ఆరవ శతాబ్దమున బ్రారంభమునగాని యింక యిసుమంత పూర్వముగాని వాత్స్యాయనుని జకోబి పండితుడు నిర్ణయించెను. అదేసిద్ధాంతమును Suali సొలికూడ ప్రతిపాదించెను. మహాయానయుగముతర్వాత నాగార్జున ఆర్యదేవులకు దర్వాత వాత్స్యాయన కాలముగా హరిపసాదశాస్త్రి భావించెను. క్రీ. త. ఆరవ శతాబ్ద ప్రారంభములో గలడను బౌద్ధాచార్యుడు దిజ్నాగునకు ముందువాడగుటచే వాత్స్యాయనుడు క్రీ. త. 500 సంవత్సర ముల చివరకాలమువాడని Bodas బోడసు తలంచెను. Dr. Stcherbatskoes డాక్టరు స్టర్బాట్స్కోస్ కూడ క్రీ. త. 500 సంవత్సరములకు దర్వాతగా వాత్స్యాయనుని కాలమును నిర్ణయించెను. వాత్స్యాయనుడు దక్షిణభారతమువాడనియు, క్రీ. త. 400, 500 సంవత్సరములకు మధ్యవాడనియు, న్యాయ సూత్రములలో మాధ్యమికభావముల స్ఫురింపజేయు సూత్ర ములు ప్రక్షిప్తములనియు విద్యాభూషణుడు వచించెను 82. వాత్స్యాయనుడు క్రీ. త. 400 సంవత్సరములకు బూర్వము వాడని రాధాకృష్ణుడు వాకొనుచు, వాత్స్యాయనుని వచనము లలో గౌతముడు అతిప్రాచీనమహర్షియనియు తెలియబరచెను83.

The Nyaya Sutra found an expositor in Pakshila Swami Vatsayana who wrote the Nyaya Bhashya before the

82. Pandit Gopinath Kaviraj : Introduction to Gautama Nyaya Sutras

83. Prof. S.Radhakrishnan: Indian Philosophy Vol 1 38

Buddhist logician Dignaga 84. బౌద్ధతార్కికునకు పూర్వమే న్యాయభాష్యమును నిర్మించిన పక్షిలస్వామి వాత్స్యాయనుని ద్వారమున న్యాయసూత్రములకు ఒకవ్యాఖ్యాత లభించెను. His work resembles in style the Mahabhashya 84. అతనిభాష మహాభాష్యమును బోలియున్నది.but this is far from sufficient to justify us in assigning him to the 2 nd century B. C. 84. కాని దీనిమూలమున నీతని క్రీ. పూ. రెండవ శతాబ్దమునకు జెందినవాడని నిర్ణయింప సమర్థింప వీలు కాదనియు, అందుచే The 4 th century is more plausible, though a rather earlier is not excluded. 84. ఇంతకు పూర్వకాలము సాధ్యమైయున్నను క్రీ. త. 400 సంవత్సరము లని వాత్స్యాయనుని నిర్ణయించుట ఉచితమని Keith కీత్ పండితుడు అభిప్రాయమును ప్రకటించెను. కాని అదేభావమును స్వీకరించి Dr. Windisch has sought to prove that Nyaya Bhashya must be ascribed to the same period in which the Mahabhashya was written, ie. about 200 B. C. 85. క్రీ. పూ. 200 సంవత్సరపర్యంతమున రచింపబడిన మహాభాష్య రచనకాలమునకే న్యాయభాష్యముకూడజెందునని డాక్టరు విండిష్ నిరూపింపయత్నించియుండెను. Considering this fact a space of 300 or 400 years would not be an unreasonable interval to suppose between the Sutras and the Bhashya. In other words Vatsayana may be assigneed to the 2nd or 3 rd century B. C. 85. సూత్రములకును భాష్యమునకు మూడునాలుగుపందల వత్సరముల అంతరముండుట అయు క్తి

84. Dr. A. B. Keith : A History of Sanskrit Literature 483
85. Pandit Gopinath Kaviraj: Introduction to Gautama Nyaya Sutras

కముకాదు. అనగా క్రీ. పూ. రెండు లేక మూడవశతాబ్దము నకు వాత్స్యాయనకాలము నిర్ణయింపనగునని పండిత గోపీనాథుని తాత్పర్యము. సుమారు క్రీ.పూ. 400 సంవత్సరములకు జెందిన అర్థశాస్త్రవేత్తయగు కౌటిల్యుడే యితడని కొందరందుకుగాని దానికి గోపీనాథుడు సమ్మతింపలేదు. అయినను బూర్వోక్త చందము భాష్యమునగల మహాయానమునకు భావముల నాధార ముగగొని భాష్యకాలనిర్ణయముగావింప యత్నించుట దోష భూయిష్టము. మరియు సూత్రకాలమునకు భాష్యకాలమునకు అంతరకాలమును నిర్ణయింపయత్నించి,సూత్రకాలముననుసరించి భాష్యకాలమును నిర్ధారింపజూచుటయు లోపయుతము. కాల ప్రవాహమున అందును యిందును అనేకవిధములైన ప్రక్షిప్త ములు చేరియుండుటచే నిర్దుష్ట మూలసూత్రముల భాష్యరూప మును నిర్ణయింప గష్టసాధ్యము. కాన పతంజలికృత మహాభాష్య రచనమునకును వాత్స్యాయనభాష్యమునకును భాషావిధానమున బోలికయుండుటచే రెండును ఒకేకాలజనితములని తీర్మానించు కొనుట ఉచితము. అట్లగుచో Patanjali was the author of the Mahabhashya and also of the Yoga Sutras and that he lived without any doubt between the 9 th and 10 th centuries B. C. that is about the 10 th century B. C. 86. పతంజలి మహాభాష్యమునకును యోగసూత్ర ములకును కర్త. నిస్సందేహముగ నీతడుక్రీ. పూ. 9, 10 వ శతాబ్దములకుమధ్య అనగా బదవశతాబ్దమున యుండెనని 'The Age of Patanjali' 'పతంజలికాలము' అనుగ్రంథమున

86. Pandit N. Bhasahyacharya: The Age of Patanjali

భాష్యాచార్యులు నిర్ధారణము చేసియుండుటచే వాత్స్యాయన కాలమునూడ క్రీ. పూ. పదవశతాబ్దముగా నిర్ణయింప నవకాశ మున్నది. అంచుచేత Vatsayana is an ancient Rishi. By tradition he is regarded as Bhagavan, Muni, Mahamuni, and Maharshi. 87. వాత్స్యాయనుడు, ప్రాచీనఋషీశ్వరుడు, భగవాన్, ముని, మహాముని, మహర్షి శబ్దములచే సంప్రదాయము అతనిని సంబోధించుచున్నదని నందలాల్‌సింహా విశద పరచెను.

వాత్స్యాయనభాష్యము బహుళ సందేహాముల కాకర ముగ నున్నది. అయిదు అధ్యాయములుగ పది ఆహ్నికము లుగనున్న న్యాయసూత్రగ్రంథమునే పూర్తిగ అక్షపాదుడే ప్రవాసెనో లేక కేవలము వాగ్రూపముననే పరంపరగ నది యరు బెంచెనో అనిర్ధారితము. It seems to me that it is only the first book of the Nyaya Sutra containing a brief explanation of the16 categories that we are justified in ascribing to Akshapada 88. షోడశతత్త్వముల క్లుప్తవివరణముతో గూడిన న్యాయసూత్ర ప్రథమాధ్యాయమే అక్షపాదునకు అన్వయించుట సమంజసమని తనకు తోచుచున్నదని విద్యాభూషణుడు పలుకుచు, తర్వాత నాలుగు అధ్యాయములలో బౌద్ధ మీమాంసాది సిద్ధాంత విమర్శనము గలదు గాన తర్వాతివారి కన్వయించుటుచితమని అతడు వాదించెను. వాత్స్యాయనుడు న్యాయసూత్రములకు ప్రథమభాష్యమును విరచించి, and harmonized the defferent and at times conflicting additions and interpolations by the ingenious introduction of Sutras

87. Nandalal Sinha: Nyaya Sutras of Gotama
88. M. M. Satish Chandra Vidya Bhushana: Nyaya Sutras ctama

of his own making fathered upon Akshapada. 88. పరస్పరవిరుద్ధములైన పరిక్షిప్తవాక్యముల నన్వయింపజేయ విచిత్రముగ తానే కొన్ని సూత్రముల గల్పించి వానిని అక్షపాద రచనలుగా నన్వయించెనని విద్యాభూషణుని అభిప్రాయము. కాని ఆ అభిప్రాయమునకు వ్యతిరేకించి 'It is reasonable to conclude that all the originial of Gautama have been preserved in the Nyaya Bhashya of Vatsayana. 89. వాత్స్యాయనరచిత న్యాయభాష్యమున ఆదిమసూత్రములన్నియు గలననుటయుక్తమని నందలాల్ సింహా పక్కాణించెను. ఇట్టి భేదభానముల కవకాశమిచ్చినది వాత్స్యాయన రచనావిధానమే యగును. 'సూత్రార్థో వర్ణ్యతే యేన పదైః సూత్రానుసారిభిః। స్వపదాని చ వర్ణ్యతే భాష్యం భాష్యవిదో విదుః॥' స్వీయకృత పదములద్వారా సూత్రానుసారముగా సూత్రార్థమును స్వీయ పదములను వర్ణించుటే భాష్యమని భాష్యవిదులు పలుకుదురు. ఈసూత్రమునకనుసరించి వాత్స్యాయనుడు తన భాష్యరచనమున పూర్వపక్ష సిద్ధాంతప్రతిపాదనమునకై స్వయముగ గొన్ని సూత్రముల నిర్మించియుండుటచే సూత్రకర్త సూత్రముల భాష్యకర్త సూత్రములనుండి విడదీయుట గష్టసాధ్యమగుటచే నీకలవర మేర్పడినట్లు తజ్ఞుల అభిప్రాయము.

---

88. M. M. Satish Chandra Vidya Bhushana: Nyaya Sutras of Gotama
89. Nandalal Sinha : Nyaya Sutras of Gotama

న్యాయదర్శనము – వ్యాఖ్యాతలు

వాత్స్యాయనునిబిమ్మట వసుబంధునిశిష్యుడైన క్రీ. శ. 400 సంవత్సరములకు చెందిన వాడై చైనాదేశమునుండి యరుదెంచిన హియాన్‌సాన్‌యొక్క గురువై ప్రఖ్యాతనలందా విశ్వవిద్యాలయ పరిషత్సభాపతియై యొప్పారిన ఆంధ్ర బౌద్ధభిక్షు దిజ్నాగుడు వాత్స్యాయనభాష్యమును విమర్శించుచు, ఖండించుచు, వివరించుచు (1) ప్రమాణసముచ్చయ (2) న్యాయప్రవేశ (3) హేతుచక్రహామసు (4) ఆలంబనపరీక్ష (5) ప్రమాణశాస్త్రపరీక్ష యను జటిల గ్రంథరచనముల గావించి న్యాయశాస్త్రమును విజృంభింపజేసి తరువాతి పండితలోకమునకు ఆదర్శ స్థానము నలంకరించెను. ఆతనిరచనల ఖండించుచు వాత్స్యాయనభాష్యమును సమర్థించుచు క్రీ. శ. 620 సంవత్సరమునకు చెందిన ఉద్యోతకారుడు ప్రశస్తమైన న్యాయవార్తికను వాత్స్యాయనభాష్యమునకు వ్యాఖ్యగ రచించెను. అదే కాలమునకుజెందిన బౌద్ధభిక్షు ధర్మకీర్తి తన న్యాయబిందు గ్రంథమున దిజ్నాగుని సమర్థించెను. అంతట సర్వతంత్ర స్వతంత్ర, షడ్దర్శనవల్లభ మొదలగు బిరుదములుగల్గు వాచస్పతి మిశ్రుడు, (1) న్యాయవార్తికాతాత్పర్యటీక (2) న్యాయసూచీనిబంధ (3) న్యాయసూత్రోద్ధార అను గ్రంథరాజములద్వారమున ఉద్యోతకారుని సమర్థించెను. తర్వాత క్రీ. శ. 984 సంవత్సరమువాడగు ఉదయనాచార్యులునున్యాయవార్తికాతాత్పర్య

టీకాపరిశుద్ధి అను గ్రంథమున న్యాయశాస్త్రమును అభివృద్ధి గావింపజేసిరి. ఈశాస్త్రమును వివరించుచు తాముపయోగించు కొనుటయందు వివిధ సిద్ధాంతవాదులేగాక, నాగార్జున,దిఙ్నాగ, ధర్మకీర్తి, ధర్మోత్తర, మొదలైన బౌద్ధాచార్యులును, భదన్ బాహు, సిద్ధసేన, దివాకర, మానిక్యనంది, ప్రభాచందాది జైనమతాచార్యులును పాల్గొని న్యాయశాస్త్రమును బోషించి అభివృద్ధిపరచి ఒక మహాసాగరముగా నొనరించుటచూడ దీన న్యాయశాస్త్రముయొక్క ఉత్కృష్టత వ్యక్తమగుచున్నది.

న్యాయశాస్త్ర ప్రశస్తి

న్యాయశాస్త్రము

'ప్రమాణైరర్థపరీక్షణం న్యాయః' (న్యా భా. 1. 1. 1) ప్రమాణములద్వారా అర్థమును బరీక్షించుటయే న్యాయమును నిర్వచనముననుసరించి, We have in India one of the best logical developments of thoughts 90. భారతదేశమున సర్వోత్తమ తర్కశాస్త్రాభివృద్ధిగలదని Max Muller మాక్సు ముల్లరు వచించినట్లు సుప్రశస్తినార్జించి. 'న్యాయవిద్ ధర్మ తత్త్వజ్ఞః' (మహాభారత-శాంతి. 56అ) అని కీర్తించిన దేవర్షియు భక్తాగ్రేసరుండును అగు నారదమహర్షి చేతనే యునలంబింపబడిన న్యాయవిద్యను ఎట్లు నుతింపగలము! The Nyaya on its logical side is popular 91. న్యాయము తన తర్కవిధానమున బ్రసిద్ధమై అనేక అనుచరుల నాకర్షించి, Logic which is the basis of all studies 92. న్యాయము సర్వ విద్యలకాధారమైనదను రాధాకృష్ణుని వచనముచొప్పున భారతీయవిజ్ఞానమునకు సకలశాస్త్రములు పరిశీలనావిధానమును బోధించి 93. serves as an introduction to all systematic philosophy 94. సర్వశాస్త్రీయ తత్త్వశాస్త్రములకు అది ప్రాతిపదికయై యొప్పారుచున్నదని గౌటిల్యుడు వచించెను. న్యాయము

90. Prof. F. Max Muller :
91. Prof. S. Radhakrishnan : Indian Philosophy Vol 2 28
92. Prof. S. Radhakrishnan : Indian Philosophy Vol 2 50
93. Prof. S. Radhakrishnan : Indian Philosophy Vol 2 166
94. Prof S. Radhakrishnan : Indian Philosophy Vol 2 32

Describes at great length the mechanism of knowledge 95. విజ్ఞానయంత్రమును బ్రిస్తుటకియు వివరించునని రాధాకృష్ణుడు వచించినట్లు, That which gives distinction to the Nyaya is its critical treatment of metaphysical problems 95. తత్త్వార్థసమస్యల సమీమాంసపద్ధతి జర్చించుటయే న్యాయమునకు బాధాన్యత నొసంగెనని వాత్స్యాయన, ఉద్యోతకారు ప్రశంసించినట్లు, the purpose of Nyaya, as a critical examination of the objects of knowledge by means of the canons of logical proof 95. తర్కనిరూపణ ములద్వారా జ్ఞానవిషయముల దీవ్రపరిశీలనయే న్యాయశాస్త్రో ద్దేశ్యమని వాచస్పతిమిశ్రుడు నుతించినట్లు న్యాయము అతి ప్రాధాన్యతను వివిధ సిద్ధాంతలోకమునుండి గడించియున్నది. అందుచేత Anvikshiki is a distinct branch of study over and above the other three of the Vedas, Vartha or commerce and దండనీతి of polity 96. వేద, వార్త, దండ నీతి యనబడు విద్యాత్రయికంకె ఆన్వీక్షికీ ప్రత్యేకమును ప్రధానమును అని కౌటిల్యుడుగూడ న్యాయమును బ్రశంసించి యుండెను.

న్యాయ – వైశేషికములు

ఆ న్యాయవిద్య is only a development and compliment of that of Kanada 97. కణాదశాస్త్రమునకు అభివృద్ధి

95. Prof S Radhakrishnan : Indian Philosophy Vol 2 30
96. Prof. S. Radhakrishnan : Indian Philosophy Vol 2 18
97. Dr. A. A. Macdonell : A History of Sanskrit Literature 386

రూపమై పూరణమై యొప్పారునని Macdonell మాక్డొనెల్ అను చందము, Nyaya and Vaiseshika take up respectively the world within and the world without 98. న్యాయ వైశేషికములు అంతర బాహ్యముల గైకొనినవి. ఎట్లనిన While the Nyaya gives us an account of the processes and methods of a reasoned knowledge of objects, the Vaiseshika develops the atomic constitution of things which the Nyaya accepts without much arguments 98. విషయార్థములయొక్క సయుక్తికజ్ఞానమునకు విధానము న్యాయ మొసంగుచుండ, వైశేషికము పదార్థముల బరమాణుప్రయుక్త నిర్మాణమును అభివృద్ధి చేసెను. దానిని న్యాయ ఎక్కువన వాదములేకయే స్వీకరించెను అని రాధాకృష్ణ వివరణము. అనగా వైశేషికము బాహ్యగోచరప్రపంచ నిర్మాణవిషయ పరిశీలనముగావింప, న్యాయము తన్నిరూపణార్థము, ఉచిత యుక్తిని మానసిక పటుత్వమును పరిపాదించును. అందుచేతనే ఆ రెండును సమానతంత్రములని పేర్వడసి యున్నవి. రెండును గూడ నానాత్మలను, సగుణుడైనమును, పరమాణునిర్మిత విశ్వమును విశ్వసించి, ఒకేవిధమైన వాదవిధానము నవలంబించి యున్నవి. అవును, గౌతమ, కణాద ఋషిద్వయము పరిభాస క్షేత్రమున శివావతారముగ ప్రఖ్యాతిగన్న పరమగురు సోమశర్మ చరణసేవాలబ్ధ జ్ఞానపరిపాదనమున ఒకరికొకరు తోడు నీడయై పరస్పరాపేక్షికత్వమున సమానతంత్రములగు న్యాయ వైశేషికముల నిర్మించి తాము కీర్తిగడించి, తమ గురుదేవుని

98. Prof. S.Radhakrishnan : Indian Philosophy Vol 2 30

యశస్సును దిగంతముల నిండజేసియుండుట అత్యంత సముచితమేగదా!

న్యాయ పరిశిష్టి

పై కారణమున Nyaya is so predominently dialectical 99. న్యాయము సంపూర్ణముగా తార్కికము అయియొప్పారినది. కాన దాని సహాయము లేక నిత్యజీవితవిధానమే దుస్తరమగుటచే బరిపాలకుడు న్యాయాధిగముడై యుండవలయునని (అ. 11) గౌతమధర్మసూత్రము ఆదేశించుచున్నది. న్యాయాధిపతి 'తర్కోభ్యుపాయః' తర్కము ననుసరించియే న్యాయనిర్ణయము గావింపవలెనని శాసించుచున్నది. రాజు 'ఆన్వీక్షికీం' (మనుస్మృతి 7. 43) అను న్యాయ విద్య యందు బరిపిణుడై యుండి, ఆస్థానమున 'హైతుక స్తర్క నౌసుకా ర్తి' (మను. 12.111) అనువిధంబున తార్కికపరిషత్తు ఉండవలెనని మనుస్మృతి బోధించుచున్నాడు. అందుచే 'పురాణన్యాయమీమాంసా ధర్మశాస్త్రాంగమిశ్రితాః। వేదాస్థానాని విద్యానాం ధర్మస్య చ చతుర్దశ॥'(యాజ్ఞవల్క్యసంహిత. 1.3) మొదలగు పదునాలుగువిద్యలతో న్యాయవిద్యకు బ్రముఖ స్థానము యాజ్ఞవల్క్యునిచే నొసంగబడియున్నది. ఇదే విధముగ బద్మపురాణముకూడ 'అంగాని చతురో వేదాన్ పురాణ న్యాయవిస్తరాన్। మీమాంసాధర్మశాస్త్రం చ పరిగృహ్యాథ సాంపతం॥' చతుర్దశవిద్యలను శ్రీమహావిష్ణువు మత్స్యరూపమున

99. Dr. A. B. Keith : Indian Logic and Atomism 265

నుద్ధరించినట్లు తెలుపుచున్నది. 'అనంతరం చ నక్తేర్భోర్వేదాస్తస్య వినిఃస్మృతాః। మీమాంసా న్యాయవిద్యా చ ప్రమాణాస్తక సంయుతాః॥' (మత్స్య. 3.2) అను శ్లోకార్థమున మత్స్యపురాణము న్యాయము వేదములతో చతుర్ముఖుని ముఖము నుండియే వెలువడెనని ఘోషించుచున్నది. ప్రాచీనకాలమున కశ్యపాదిమహర్షుల ఆశ్రమములుగూడ 'న్యాయతత్త్వాత్మవిజ్ఞాన సంపన్నైః వేదపారగైః' (మహాభారత. ఆది-70) న్యాయ, ఆత్మ విజ్ఞానవేత్తలచే సలంకృతమై యుండెననియు 'న్యాయతంత్రాణ్యనేకాని శాస్త్రైస్తైరుక్తవాదిభిః। హేత్వాగమసమాచారైర్వ్యదుక్తం తదుపాస్యతాం॥ (మహాభారత. శాంతి. 70. అ) హేతువిద్యచేత అగమశాస్త్రముచేత ప్రామాణికమైనది న్యాయమనియు అది ఉపాసింపదగినదనియు మహాభారతము తెలుపుచున్నది. మరియు నాటి సభారంగముల వర్ణించుచు, 'తస్మిన్ యజ్ఞే ప్రనృత్తే తు వాగ్మినో హేతువాదినః। హేతువాదాన్ బహూనాహుః పరస్పరజిగీషనః॥' (అశ్వమేధ. 85) పరస్పర పరాజయాపేక్షులై వాదప్రతివాదములనల్పు హేతువాదుల శబ్దములచే నిండియుండెనని భారతము వచించెను.

పై నుదాహరింపబడిన విధముగ న్యాయవిద్య అనన్య సామాన్య ప్రతిభాశీలమై, పండితజన మనోరంజకమై, మహర్షిగణ సంసేవితమై యొప్పారి, సర్వసిద్ధాంతముల కధిష్ఠానమై సర్వాదరణీయమై విరాజిల్లెననుట స్పష్టము. కావున Logic and Science, Philosophy and Religion are related organically 100. న్యాయ, భౌతిక విజ్ఞానములు, తత్త్వశాస్త్రము ఆధ్యాత్మిక

100. Prof. S. Radhakrishnan : Indian Philosophy Vol 2 769

జీవనము అభేద్యముగ మిళితమైయున్నవని పండితాభిప్రాయము. ఆవిధముగ Nyaya points out that no stable philosophy can be built except on the foundation of logic 100. సుస్థిర తత్త్వార్థశాస్త్రము న్యాయాధిష్ఠానమునుమీదనే నిర్మింప బడగలదనురీతి సర్వసిద్ధాంత బ్రతిపాదనమునకు న్యాయ మాధార భూతమై సకలసిద్ధాంతముల నాకర్షించి ఆదరింపబడుటయుం దాశ్చర్యము ఆపంతయు లేదు.

న్యాయము - ఈశ్వరుడు

కాని దర్శనకారుని కాలమున గాకపోయినను, గాలాం తరమున న్యాయదర్శనమునకు గొందరు ప్రతిపక్షులు లేకపో లేదు. The idea of super-natural being may rouse to a certain extent the power of action in man, but it also brings spiritual decay 101. పరమాత్మయొక్క అస్థిత్వ భావము మానవులలో గొంతవరకు క్రియాకారకశక్తిని ఉద్భవిం పజేసినను, అధ్యాత్మికక్షీణతనుగూడ బ్రాపిలజేయునను వివేకా నందుని వచనమురీతి, కేవల మీశ్వరప్రతిపాదనము మానవో ద్ధరణకార్యమున అసంపూర్తియగునని గ్రహించియుండనోపు, Nyaya and Vaiseshika lay stress on the practical side 102. న్యాయవైశేషికములు ప్రత్యక్షజీవితవిషయముల

100. Prof. S Radhakrishnan: Indian philosophy Vol 2 769
101. Swami Vivekananda : The Complete Works Vol 1 122
102. Sevaka Pratishta Tyagi Mahatma : The True Vedanta

స్వీకరించు నుద్దేశ్యమున నుండుటచే న్యాయసూత్రికర్తయగు అక్షపాదుడు ఈశ్వరప్రతిపాదనము గావించియుండలేదు. The empirical tendency and the dialectical interests of the Nyaya are responsible for its practical indifference to the question of the reality of God 103. న్యాయశాస్త్ర మునకు వ్యవహారికపరిపృష్టి తార్కికవిషయ శిద్ధయును ఈశ్వ రాస్థికవిషయములపై బ్రత్యక్షనిర్ణయ్యముగకు గారణభూత మైనవని రాధాకృష్ణుడును నచించెను. ఈవిషయమునే తన తర్కసంగ్రహమున Athalye అథేలి చర్చించుచు, Kanada and Gautama might have at first purposely excluded God from their systems not as being totally non- existent but as being beyond and above the phenomenal world with which their systems were chiefly concerned 103. తమ దర్శనములు భౌతిక మీమాంసామగ్నములుగాన, ఈశ్వరుడు సంపూర్తిగా నాస్తి యని గాక భౌతికమునకు అతీత మను భావమున దమ రచనములలో ఈశ్వరుని గణాద గౌతములు పరిస్తావింపరైరి యనియు, Possibly the aphorisists confined themselves to a classification and discussion of subluminary things only, without minding the super-natural agency, while the commentators considering this to be a defect supplied the ommission by inserting God. 103. బహుశః అభౌతికకర్తృవిషయమును లక్ష్యింపక, ప్రాకృతిక విషయములమాత్రమే మీమాంసించి విభ జింప సూత్రికారులు తమ దృక్పథములనుంచి యుండరనియు,

103. Prof. S.Radhakrishnan: Indian Philosophy Vol 2 166

కాని అది లోపముగ నెంచి న్యాఖ్యాతలు ఈశ్వరుని చొప్పించి యుందురని నాతనిఅభిపాయము. They never try to deceive us as to their principles and the consequences of their theories. 104. దర్శనాచార్యులు తను సిద్ధాంత విషయములను ఆసిద్ధాంతఫలితములను మనుగుపరచువారు కాకుండుట కెంతయో ఆనందము కలుగుచున్నదని Max Muller మాక్సుముల్లరు అనురీతి సిద్ధాంతప్రతిపాదన ఫలితములు గ్రహించియుండియు విశ్వసించిన సత్యమునకై వెన్నుజూపుట భీరువుల లక్షణమగు టచే గణాద గౌతములు యథాతథముగ దమ వాదముల బ్రతి పాదించియుండిరి. The belief in a super- natural agency which ordains every thing has led to a certain irresponsibility on the social plane, and emotion and sentimentality have taken the place of reasoned thought and inquiry 105. సర్వమును అనుగ్రహించు అప్రాకృతిక ఈశ్వరవిశ్వాసము సాంఘికముగ బాధ్యతారాహిత్యమును గలుగజేసి, సహేతుకభావపరిశీలనావిధానముల ఉదేకమూర్ఖ త్వముల బ్రతిష్ఠింపచేసెనను జవహరిలాల్ నెహ్రూ మహాశ యుని దృష్టి గౌతమాదులకుకూడ గలిగియుండునేమో అయి నను In the Nyaya Sutra we find only a casual mention of God 106. న్యాయసూత్రములలోఈశ్వరప్రస్తావన నామమాత్రము గలదనియు, బూర్వము న్యాయము నాస్తికముగ నుండియుండు నని రాధాకృష్ణుడు వచించెను. సర్వదర్శనముల ఖండించియున్న

104. Prof. F. Max Muller: The Six systems of Indian Philosophy x
105. Pandit Jawaharlal Nehru: Discovery of India 439
106. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 48

వ్యాసుడు బ్రహ్మసూత్రములలో న్యాయము ఖండింపకుండుట especially as it was agreeable to the admission of Iswara 107. న్యాయమునకు ఈశ్వరాస్తిత్వము అసమ్మతము కాకుండుటయే యని యు గొందరు విద్వాంసులు భావించిరి. The Iswara of the Nyaya Sutra concerned only with the adjustment of fruits of actions 108. న్యాయసూత్రములగల ఈశ్వరుడు కర్మఫలితము నేర్పరుచుటతోమాత్రము సంబంధించి యుండునని యు పండితులు తలంచిరి.

న్యాయఖండనము

అయినను, గౌతమోపదర్శనమున సనాతనమును, నైదికమును, అగు ఈశ్వరపరిశోధనయు తత్సంబంధమైన యజ్ఞ యాగాది కర్మాకలాపముల ప్రభావనయును బ్రస్ఫుటముగ గానరాకుండుటచే గొందరు నైదికవరులు కినిసి, న్యాయదర్శన ఖండమును, దూషణమును బ్రబలముగ గావించిరి. 'అమ్నాయస్య క్రియార్థత్వాదానర్థక్యమతదర్థానాం' (పూ. మీ. 1. 2. 1) వేదము కర్మపరివృత్తికముగాన తత్పరిపాదనము గావించు పనిశాస్త్రము నిరర్థకమని జైమినిమహర్షి మందలించెను. 'ధర్మశాస్త్రేషు ముఖ్యేషు విద్యమానేషు దుర్బుధాః। బుద్ధిమాన్వీక్షికీం పాప్య నిరర్థకం పఠంతి తే' (వాల్మీకిరామాయణము అయోధ్య 100) ముఖ్యమగు ధర్మశాస్త్రముల మార్గదర్శకములు

---

107. Prof. S. Radhakrishnan : Indian Philosophy Vol 2 36
108. V. T. Srinivasa Iyangar: Outlines of Hindu Philosophy - 208.

గనైకొనక, నిర్లక్ష్యముగ నిరర్థకమగు ఆన్వీక్షికీవిద్య నవలం బించువారు దుర్బుద్ధులని వాల్మీకిమహర్షి ఆన్వీక్షికిని నిరసించెను. ధర్మశాస్త్రకర్తయగు మనువుగూడ 'యోఽవమన్యేత తే మూలే హేతుశాస్త్రాశ్రయాత్ ద్విజః । స సాధుభిర్బహిష్కార్యో నాస్తికో వేదనిందకః' (మనుస్మృతి. 2 11) వేదశాస్త్రముల వర్జించి. హేతువిద్యనాశ్రయించిన బ్రాహ్మణులు, నాస్తికు లును వేదనిందకులును అగుటచే సాధుపురుషులచే బహిష్కరింప బడవలెను అని శాసించియున్నాడు. తర్కవిద్యాభ్యాసకు లకు శృగాలత్వము ఉత్తరజన్మమున గలుగునని మహాభారత గ్రంథము శపించియున్నది. (మహాభారతము-శాంతి. 180అ) అట్లే తంత్రిశాస్త్రముగూడ గౌతమప్రోక్తా శాస్త్రార్థనిరతాః సర్వ ఏవ హి । శాగ్గాలీం యోనిమూపన్నాః సందిగ్ధాః సర్వ కర్మసు॥ (గంధర్వతంత్ర) గౌతమప్రోక్తమైన న్యాయశాస్త్రనిరతు లైన సర్వులును, సర్వకర్మసందిగ్ధులుగాన శృగాలయోని బొందె దరని నిందించుచున్నది. అందుచే 'స్నాతకానామిదం శాస్త్రం వాచ్యం పుత్రాయశిష్యాయ । న తర్కశాస్త్రదగ్ధా య తథైవ పిశునాయ చ' (శాంతి - 246అ) ఈవేదాంతశా స్త్రము బ్రహ్మచారులకు పుత్రులకునుమాత్రమే బోధింపబడ నలెను. తర్కశాస్త్రముచే దగ్ధమైనవారికి దుర్భాషలకు నిది అవాచ్యమని వేదాంతసిద్ధమును వ్యాసులు మహాభారతమున గావించుచున్నాడు.

న్యాయఖండన తాత్పర్యము

పైనుదాహరింపబడిన ఖండనవాక్యములలో నసేకములు న్యాయమును స్తుతించియున్న భారత, రామాయణ, మను స్మృత్యాదులచే జేయబడియుండుట మిగుల విచిత్రము. అంచుచే నామాత్రగ్రంథములు స్వమతవ్యాఘాతములై అసంబద్ధములై న్యాయవిషయమున ప్రబంధించియుండునట్లు గానుపించును. అట్లు ఖండించుచున్న సమయమున నవి న్యాయమూల సిద్ధాంతమగు విచారణావిధానము నవలంబించుచున్నవి గాన ఆమాత్రగ్రంథములు మరల నాన్యాయవిధానమునే పురస్కరించుకొని న్యాయఖండనముగావించుట గానగును. న్యాయకర్త అహల్యానాథుడైన గౌతముడేయైయున్నచో 'మహాత్మనః ఆశ్రమో దివ్యసంకాశః సురైరపి సుపూజితః' (వాల్మీకిరామాయణము) అనియు, 'గౌతమాశ్రమం పుణ్యం' 'దీర్ఘతపసః' అనియు గౌతమునేగాక ఆశ్రమమునుగూడ అధికముగ సంస్తుతించియున్న రామాయణగ్రంథము ఆగౌతమునే ఎట్లు నిందించునో ఆశ్చర్యము. అట్లగుచో రామాయణగాథలో గల గౌతముడు న్యాయశాస్త్రనిర్మాతకాదేమో అనియు సందియము కలుగకమానదు. మీదుమిక్కిలి రామాయణమున గౌతమునకు యితరవిశేషములతోసహ ఆన్వీక్షికీకర్తయనిగాని తార్కికుడనిగాని యెందును గానరాదు. వాల్మీకిమహర్షికి శాస్త్రకర్తృత్వము అపరిధానమై గౌతమునితపస్సు మొదలైనవే అకర్షణీయమై యుండనచ్చును. అదేవిధముగ ఉపనిషత్తుల వేదముల న్యాయసహాయమున విభజింపగల్గిన వ్యాసుడు, షడ్డ

ర్శనముల నన్నింటిని ఖండించి న్యాయమును ఖండింపని వ్యాసుడు, పూర్వోక్తరీతి న్యాయసిద్ధ గావించుటయు నసంభవ్యము. కాన నీఖండన వాక్యములన్నియు నాయాగ్రంథముల గాలాంతర పరిష్కృతములై జేర్పబడియుండనోపును. అట్లుగాని చో గౌతమోక్త యుక్తివాదమును సక్రమరీతి నుపయోగింపనేరక ఆర్ష ధర్మమునకే ముప్పువాటిల్లజేయ కొందరు యత్నింప 'ఆర్షం ధర్మోపదేశం చ వేదశాస్త్రావిరోధినా। యస్తర్కేణానుసంధత్తే స ధర్మం వేద నేతరః॥' (మనుస్మృతి 12. 106) వేద శాస్త్రానుకూలమైన తర్కముచే ఆర్ష ధర్మముల విచారింపగా ధర్మమగును, తద్వ్యతిరిక్తము అధర్మము అని మనువువివరించినట్లు కుతర్కవాదుల నిందించుటకై పూర్వోక్త నిందావాక్యము లుపయుక్తములేమో యని తోచును. అందుచేత 'న చాగమాశ్రయతే ధర్మే। స్తర్కేణ వ్యవతిష్ఠతే' ఆగమశాస్త్ర బద్ధమైన ధర్మము తర్కముచే ఖండింపబడజాలదని ఆగమధర్మము యొక్క పటుత్వమును కుతర్కవాదనిరసనము చేయబడియున్నది. 'నైషా తర్కేణ మతిరాపనేయా' (కఠ 1.2.9) యీజ్ఞానము స్వబుద్ధిగత తర్కముచే బాధింపబడునదికాదు అనియు కఠోపనిషత్తు బోధించియున్నది. 'శుష్కతర్కస్యాతాత్పర్యలాభస్సంభవతి' (బ్ర.సూ.భా.2 1.6.) శ్రుతినిరపేక్షికమైన తర్కమునకిట ఆత్మలాభము సంభవింపదనియు, కాన 'శ్రుత్యనుగ్రహీత ఏవ హ్యాత్మా తర్కోఽనుభవాంగత్వేనాశ్రీయతే' (బ్ర. సూ. భా. 2 1.6.) శ్రుత్యనుగ్రహీతమగు తర్కమే అనుభవమున కంగముగ సంగీకార్యముగా శ్రీశంకరులును విస్పష్టము గ వించియున్నాడు. మరియు 'ఏనంహి సానవద్యతర్కపరిత్యాగేన నిరవ

ద్యస్తర్క-ః ప్రతిపత్త్యర్థో భవతి' (బ్ర. సూ. భా. 2.1.11.) ఇట్లుండగా మప్పతర్క-పరిత్యాగముచే నిర్దుష్టతర్క-ములు గాహ్య ములనియు (శ్రీశంకరుల సమన్వయము. ఆకారణమునచే 'అచిం త్యాః ఖలు యే భావాః న తాం స్తర్క్-ణ యోజయేత్' (బ్ర. సూ. భా. 2.1.6) ఏవిషయములు నిశ్చయముగ అచింత్యములో వానిని తర్క-ముచేత సమన్వయింపరాదని స్మృతియుగూడ మనకు సలహా నొసంగుచున్నది. ఈకారణమునలన, గౌతమ న్యాయ దర్శన ఖండనముగాని గౌతమఖండనముగాని గ్రంథములలేక, శుష్క-తర్క-ము. లేక కుతర్క-మే ఆన్న గ్రంథముల నిరసింపబడి యున్నట్లు సువిదితము. ఈగౌతమదర్శనము అట్టి కుతర్క-వాదు లకుకూడ నుపయుక్తమగుటచే సనాతనపురులకు కొంచెము బాధ గలిగించెనని He founded a rational system of philosophy called Nyaya which at its inception had no relation with the topics of the Vedic Samhita and Brahmana.....This being the nature of Nyaya at its early stage it was not received with favour by the orthodox community of Brahmanas. 109. ప్రారంభమున న్యాయదర్శనమునకు వేద సంహిత బ్రాహ్మణులతో సంబంధములేకుండుటచ్చు యుక్తసహి తముగ గౌతముడు నిర్మించెను. న్యాయతత్త్వమిట్లగుటచే మొదట సనాతనులగు బ్రాహ్మణసంఘముచే నది యంగీకరింపబడలేదు అని విద్యాభూషణుని వచనము. కాని దర్శనము నిరసింపబడక తర్క-మే నిరసింపబడియుండుటచే కుతర్క-మునే సనాతనులు నిందించిరనుట సమంజసముగ నుండును. Gradually however, this system of philosophy instead of relying entirely

109. M. M. Satish Chandra Vidyabhushana: Nyaya Sutras of Gotama

upon reasoning came to attach due weight to the authority of the Vedas 108. కాలక్రమమున యీసిద్ధాంతము కేవల తర్కముపై నాధారపడక వేదప్రమాణమునకుగూడ తగు ప్రాధాన్యత నొసంగుటచే the principles of Nyaya were assimilated in other systems of philosophy 109. న్యాయవిషయములు ఇతరసిద్ధాంతులచే స్వీకరింపబడినవియు విద్యాభూషణుని అభిప్రాయము. కాని శ్రుతిబద్ధముగు తర్కము ప్రథమమునుండియు సర్వసిద్ధాంతులు స్వీకరించి తమ తమ సిద్ధాంత ప్రతిపాదనమున విరివిగా నుపయోగించుకొని రనుట కెట్టి సంశయము పొడగట్టదు. అటులే కుతర్కము నాటికి నేటికిని త్యాజ్యముగనే యున్నదనుటయు నిర్వివాదాంశమే. అందుచే గౌతము అక్షపాదనిర్మిత న్యాయదర్శనము సర్వదా ఆదరణీయ స్థానమునసేయుండ దాని కుమార్గముల వేదనిందకై యుపయోగించిన కుతార్కికనిందయే పూర్వగ్రంథముల గలదనుట కడుంగడు సముచితమైయున్నది.

న్యాయము - ఆన్వీక్షికీ

న్యాయదర్శనమునగల పంచాధ్యాయములలో మొదట తత్త్వ ప్రతిపాదనముగావించు ప్రథమాధ్యాయముమాత్రమే గౌతమ ప్రణీతమనియు, నీ తర్వాత మూడుఅధ్యాయములు పర

108. V. T. Srinivasa Iyangar: OutLines of Hindu Philosophy 208
109. M. M. Satish Chandra Vidyabhushana: Nyaya Sutras of Gotama 27]

కల్పితములై కాలాంతరమున జేర్చబడిననియు, అయిదవ అధ్యాయము భాష్యకర్తయగు వాత్స్యాయనమహాముని నిర్మాణ మనియు విద్యాభూషణుని భావము. కాని విద్యాభూషణుడే ఆ అభిప్రాయమును సంస్కరించుకొని, మేధాతిథిగౌతముడు ఆన్వీక్షికీనిర్మాత యనియు తర్వాత అక్షపాదుడు దానిని న్యాయ దర్శనరూపమున పూర్తిగావించెననియు తెలిపెను. కాని The theory that Gautama and Akshapada are two different persons is equally unsound 110. గౌతమాక్ష పాద విభేదకల్పనము అసంగతమని నందలాలుడు తీర్మానించుట మన పూర్వగ్రంథమున దిలకించియుంటిమి. అధిక సంఖ్యాకులగు పండితులు అట్లే విశ్వసింతురు.

వాత్స్యాయన భాష్యరచన

భాష్యకారులైన వాత్స్యాయనుడు భాష్యరచనమున అచటచట సూత్రములవలె గొన్నివచనముల రచించి వాని గౌతమున కన్వయించెనను అపవాదుగూడ గలదని పూర్వము వచించియుంటిమి. ఆవిషయమున పండితలోకమున భిన్నాభిప్రాయము లేర్పడినవి. అందు బ్రథమపక్షమునకు క్రీ.శ. 820 సంవత్సరములకుజెందిన వాచస్పతి మిశ్రుడు నాయకుడు. వాచస్పతిప్రాసిన న్యాయవార్తికాతాత్పర్యటీకకు బరిశుద్ధి అనుగ్రంథమున క్రీ. శ. 984 సంవత్సరములకుచెందిన ఉదయనాచార్యుడు

110. Nandalal Sinha : Nyaya Sutras of Gotama

వాచస్పతిని ఖండించి రెండవపక్షమునకు నాయకుడయ్యెను. న్యాయసూత్రార్థగ్రహణమున యిట్లు భేదభావములున్నను భార తీయ నిఖిల సంస్కృతవిద్యాస్థానములును భాష్యనిష్ఠశంకత్వమును విశ్వసించుచున్నవి. ఇదేభావము ప్రాక్పతీచీపండితులకుకూడ నేడంగీకార్యముగా నున్నది. అందుచేత Keith కీత్ పండితుని వాక్యములలో The suggestion that Vatsayana is responsible for remodlling the Nyaya Sutra is wholly unsupported by evidence. 111. న్యాయసూత్రముల బరివర్తన కార్యమునకు వాత్స్యాయనుడు భాష్యకారుడనుభావము సంపూర్ణముగా నిరాధారమని తెలియుచున్నది. కాన న్యాయదర్శనమునగల పంచాధ్యాయములును అక్షపాదగౌతమప్రణీతములేయనియు నిర్ధారణము.

న్యాయరచన

గౌతమ న్యాయదర్శనము 'త్రివిధా చాఽస్య శాస్త్రస్య ప్రవృత్తిఃఉద్దేశో లక్షణం పరిక్షా చేతి' (న్యా. భా. 1. 1. 3.) ఉద్దేశ, లక్షణ, పరిక్షారూప త్రివిధ ప్రవృత్తులు గలిగియున్నది. అందు 'తత్ర నామధేయేన పదార్థమాత్రస్యాఽభిధానముద్దేశః' పదార్థమునకు నామధేయముద్వారా నామకరణముగావించుట ఉద్దేశ్యమనియు, 'తత్రోద్దిష్టస్య తత్త్వాన్యవచ్ఛేదకో ధర్మో లక్షణం' అట్లు ఉద్దిష్టమైన దాని తత్త్వవిభాగధర్మమే లక్షణమనియు, 'లక్షి

111. Dr. A. B. Keith : Indian Logic and Atomism 25,27

తస్య యథా లక్షణముపపద్యతే నవేతి పరిమాణైరవధారణం పరీక్షా' (న్యా. భా. 1.1.3.) అట్లు లక్షితమైనదాని కెట్లు లక్షణము గలుగునో దాని ప్రమాణపూర్వకముగ నిశ్చయించుటయే పరీక్షయనియు వాత్స్యాయనుడు వివరించి యున్నాడు. అట్టి తర్కశాస్త్రగ్రంథము, తర్క, పరిమాణ, అవయవ, అన్యమత పరీక్షా నామకు చతుర్విషయ మీమాంసచేసియున్నది. ఈదర్శనమున ఒక్కొక్కదానికి రెండు ఆహ్నికములచొప్పున అయిదు అధ్యాయములు గలవు. అనగా మొత్తమునకు దశాహ్నిక రూపమున విభజింపబడియున్నది. గౌతమమహర్షి యీగ్రంథము నంతటిని పదిదినముల పాఠమునకుగ పదిదినముల రచించి ముగించెనని కొందరి అభిప్రాయము. ఇందలి సూత్రిసంఖ్య విషయమున విభిన్న భావములున్నట్లు పూర్వమే వచించి యుంటిమి. అగుటచే, మొత్తమునకు, 547 సూత్రిముల మహామహోపాధ్యాయులు చంద్రికాంతతర్కాలంకారులును, 540 సూత్రిములేయని వంగీయ ఏషియాటిక్ సొసైటీ వారును, 537 సూత్రిములని మ. మ. భీమాచార్య ఝాల్కికార్ పండితులును, 532 సూత్రిములుగ మ. మ. గంగానాథఝా మహాశయులును, 531 సూత్రిములని మ. మ. గంగాధరశాస్త్రి హైలింగులును, 528 సూత్రిములేయని వాచస్పతి మిశ్రయును తీర్మానించిరి. కాని అధిక సంఖ్యాకులు వాచస్పతినే ప్రమాణముగ సంగీకరించుచున్నారు.

న్యాయవిషయము – మాధవాచార్యుడు

మాధవాచార్యుడు న్యాయదర్శన సమీక్ష గావించుచు ప్రతి ఆహ్నికవిషయముల కోడీకరించి విరచించెను. పరిథమాధ్యాయ ప్రథమాహ్నికమున గౌతముడు నిశ్రేయసమును అధిగమింపజేసి అపవర్గమును పరిసాదింప తత్త్వజ్ఞానరూపమైన షోడశతత్త్వముల పరిచయించి అందు పరిమాణాది నిర్ణయపర్యంతమగు తొమ్మిది చర్చించి, ద్వితీయాహ్నికమున, ఎనిమిదవ తత్త్వమగు వాదముతో పారంభించి నిగ్రహస్థానమునరకుగల మిగిలిన ఏడింటిని చర్చించెను. ద్వితీయాధ్యాయ పరిథమాహ్నికమును సంశయముతో నుపక్రమించి, చతుర్విధ పరిమాణముల చర్చించి, వాని పూర్వపక్షముల గౌతముడు ఖండించెను. రెండవ ఆహ్నికమున నైతిహ్యాదిక పరిమాణముల చర్చించి అవి ప్రథమ చతుర్విధ ప్రమాణాంతర్గతములని తీర్మానించును. తృతీయాధ్యాయ ప్రథమాహ్నికమున అక్షపాదుడు ఆత్మపరిశీలన గావించి శరీరేంద్రియ విషయముల బరీక్షించి, ద్వితీయమున బుద్ధిమనముల మీమాంసించును. చతుర్థాధ్యాయమున మొదటి ఆహ్నికము పరివృత్తి, దోష, పేత్యభావ, కర్మఫల, దుఃఖ, అపవర్గముల సమీక్షింప, రెండవ ఆహ్నికము, దోషకారణసత్యమును, అవయవ అవయవులను సమాధిని జర్చించును.పంచమాధ్యాయమున ప్రథమాహ్నికమున దర్శనకారుడు వివిధరూప జాతిలక్షణములను విమర్శించి, ద్వితీయమున నిగ్రహస్థానావసర అవకాశముల సంపూర్తిగా చర్చించి గ్రంథపరిసమాప్తి గావించెను.

న్యాయవిషయము – వాచస్పతి

ఈవిషయమునే వాచస్పతులు 84 ప్రకరణములుగా విభజించి వానివాని కనువగు సూత్రముల బొందుబరచి న్యాయదర్శనాభ్యాసమును సులభతరము గావించియున్నారు. ప్రథమాధ్యాయ ప్రథమాహ్నికమున దొలుత అపవర్గలాభము నొసంగు తత్త్వజ్ఞానప్రాప్తికై వలయు విషయ ప్రయోజన సంబంధరూప పరిమాణాది నిగ్రహస్థానపర్యంత షోడశతత్త్వముల ప్రతిపాదనముతో ప్రారంభించి, విషయ, ప్రయోజన, సంబంధ (1–2) ప్రమాణలక్షణ (3–8) ప్రమేయలక్షణ (9–22) సిద్ధాంత పూర్వాంగలక్షణ (23–25) సిద్ధాంతలక్షణ (26–31) న్యాయ (32–39) న్యాయోత్తరాంగలక్షణము (40–41) లనబడు ప్రకరణములద్వారమున ప్రథమసూత్రమునగల షోడశకమున నిర్ణయవరకుగల తొమ్మిది తత్త్వములు వీడు ప్రకరణములలో పరిశ్రమింపబడియున్నవి. అట ద్వితీయాహ్నికమున షోడశకములోని పదియవ వాదముతో కథాలక్షణ (1–3) హేత్వాభాస లక్షణ(4–9) ఛలలక్షణ(10–17)పురుషశక్తి లింగదోష సామాన్య లక్షణములు (18–20) నాబదు నాల్గుప్రకరణములలో నిగ్రహస్థానమనబడు పదునారవ తత్త్వమువరకు విమర్శింపబడియున్నది.

ద్వితీయాధ్యాయ ప్రథమాహ్నికము సంశయపరీక్షతో (1–7) ప్రారంభమై, ప్రమాణ సామాన్య పరీక్షా (8–20) ప్రత్యక్షలక్షణ పరీక్షా (21–32) ప్రత్యక్షానుమానత్వ పరీక్షా (33–36) అనుమాన పరీక్షా (37–38) వర్తమానపరీక్షా (39–43)

ఉపమానపరీక్షా (44-48) శబ్దసామాన్యపరీక్షా (49-56) శబ్దవిశేషపరీక్షా (57-68) రూపమున అష్ట ప్రకరణములలో ప్రత్యక్షాది ప్రమాణచర్చ చేసియున్నది. ద్వితీయాహ్నికము ఐతిహ్యాది పరిమాణచర్చార్థమై పరిమాణచతుష్టయపరీక్ష (1-12) తో ప్రారంభమై శబ్దానిత్యత్వ (13-39) శబ్దపరిణామ (40-57) శబ్దశక్తిపరీక్షా (58-69) లేక పదార్థ నిరూపణములను పరికరణచతుష్టయమున పరిమాణచర్చ గావించియున్నది.

తృతీయాధ్యాయ ప్రథమాహ్నికము ఆత్మేంద్రియ విభాగ విషయ ప్రతిపాదనమునకై శరీరేంద్రియ వ్యతిరిక్తాత్మా (1-3) శరీరవ్యతిరిక్తాత్మా (4-6) చక్షురద్వైతనిరాకరణ (7-14) ఆత్మమనోవ్యతిరేక (15-17) ఆత్మనిత్యతా (18-26) శరీరపరీక్షా (27-31) ఇంద్రియభౌతికత్వపరీక్షా (32-51) ఇంద్రియనానాత్వ (52-61) అర్థపరీక్ష (62-73) లనబడు ప్రకరణ నవకమూలమున ఆత్మవిశిష్టత వివరించినది. ద్వితీయాహ్నికమున, బుద్ధినిరూపణార్థము బుద్ధ్యనిత్యతా (1-9) ఔపాధికం క్షణభంగ (10-17) బుద్ధిఆత్మగుణత్వ (18-41) బుద్ధిఉత్పన్నాపవర్గత్వ (42-45) శరీరగుణవ్యతిరేక (46-55) మనఃపరీక్షా (56-59) శరీరస్థాదృష్టనిష్పాద్యత్వ (60-72) విధ అష్టప్రకరణముల మనోబుద్ధినిరూపణము గావింపబడెను.

మరియు చతుర్థాధ్యాయ ప్రథమాహ్నికమున ప్రవృత్తి నిర్ణయముసేయదలచి, ప్రవృత్తిదోషసామాన్యపరీక్షా (1-2) దోషత్రైరాస్య (3-9) ప్రేత్యభావపరీక్షా (10-13) శూన్యతో పాదాన (14-18) ఈశ్వరోపాదానత (19-21) ఆకస్మికత్వ

(22–24) సర్వానిత్యనిరాకరణ (25–28) సర్వనిత్యత్వనిరాకరణ (29–33) సర్వశూన్యతానిరాకరణ (34–36) సర్వశూన్యతానిరాకరణ (37–40) సంఖ్యైకాంతవాదనిరాకరణ (41–43) ఫల పరీక్షా (44–53) దుఃఖపరీక్షా (54–57) అపవర్గపరీక్షా (58–67) యను చతుర్దశ ప్రకరణములలో పరమతనిరాసము అపవర్గ సూచనము చేయబడినది. ద్వితీయాహ్నికమున తత్త్వజ్ఞానోత్పత్తి (1–3) అనర్థపరంపరావివి (4–17) బౌద్ధాదికనిరవయవత్వ (18–25) బాహ్యార్థభంగనిరాకరణ (26–37) తత్త్వజ్ఞాన వివృద్ధి (38–49) తత్త్వజ్ఞానపరిపాలన (50–51) అను ప్రకరణముల తత్త్వజ్ఞాన వివరణము జరిగెను.

అయిదవ అధ్యాయమున మొదటి ఆహ్నికమున, వాద వివాదలక్షణముల వివరింప నుద్యమించి సాధర్మ్యాది కర్మ సమాపర్యంత చతుర్వింశతి ప్రతిషేధహేతువుల దర్శనకారుడు వివరించెను. ఈయిరువదినాలుగును నైజమున పదునారగుటచే షోడశప్రకరణముల నర్థితములయ్యెను. అందు సత్ప్రతిపక్ష దేశనాభాస (1–3) సాధ్యదృష్టాంత ధర్మవికల్పప్రభావోత్కర్ష సమాదిజాతిషట్క (4–6) ప్రాప్యప్రాప్తియుగనద్ధవాహివికల్పో పక్రమజాతిద్వయ (7–8) యుగనద్ధవాహిసంగ్రహప్రతిదృష్టాంత సమ జాతిద్వయ (9–11) అనుత్పత్తిసమ (12–13) సంశయ సమ (14–15) ప్రకరణసమ (16–17) అహేతుసమ (18–20) అర్థాపత్తిసమ (21–22) అవిశేషసమ (23–24) ఉపపత్తిసమ (25–26) ఉపలబ్ధిసమ (27–28) అనుపలబ్ధిసమ (29–31)

అనిత్యసమ (32-34) నిత్యసమ (35-36) కార్యసమ (37-38) షట్ప్రకీరూపకథాభాస (29-43) అనబడు సప్తదశపకీకరణములు గలవు. ద్వితీయాహ్నికమున ద్వావింశతి నిగ్రహస్థానములు వివరింపబడియున్నవి. పజ్ఞాహేత్వ్యన్యతరాశ్రిత నిగ్రహస్థాన పంచకవిశేషలక్షణ (1-6) పకృతోపయోగివాక్యార్థపతిపత్తి ఫలశూన్య నిగ్రహస్థానచతుష్క (7-10) స్వసిద్ధాంతానువాద రూప పయోగభాస నిగ్రహస్థానతిక (11-13) పునరుక్త నిగ్రహస్థాన (14-15) ఉత్తరవికోధ నిగ్రహస్థాన చతుష్క (16-19) తోషనిరూప్యమతానుజ్ఞాదినిగ్రహస్థానతిక (20-22) కథకాస్యోక్తి నిరూప్యనిగ్రహస్థానద్వయ (23-24) యనబడు పకీకరణసప్తకములో నిగ్రహవిధాన వివరణము గావింపబడెను.

పైవిధాన పంచాధ్యాయ సంశోభితమైన న్యాయదర్శనము పథమసూత్రమునసే నిర్దుష్టముగ సూచింపబడిన నిశ్శేయసాధిగమనార్థమే అనగా అపవర్గార్థమే పవృత్తమై చతుర్థాధ్యాయాంతమున అపవర్గవివరణముతో నంతమై తత్ఫలపాప్తి హేతువైన తత్త్వజ్ఞానసిద్ధికై యుపయుక్తమగుపమాణాదికవిషయముల, ఆత్మానాత్మవిభేదము, పవృత్తివిధానముల వివరించి యుండుటచే నది అసందిగ్ధలీల నుత్కృష్టమై సర్వోపయుక్తమై యలరారినది. అందుల కెట్టి సంశయమును లేదు. అయినను గ్రంథభాగమునం దధికభాగము ఈశ్వరేతర విషయపవృత్తమై యున్నంతమాత్రమున నది కలుషితముగ పరిగణింప సమంజసముకాదు. ఆది మోక్షదూరమనుట కెట్టి యాధార

మును కానరాదు. కాన న్యాయదర్శనమును న్యాయబుద్ధితో పఠించి, న్యాయవిమర్శాబుద్ధితో దేహేంద్రియ మనోబుద్ధుల పరీక్షగావించి, అపవర్గ సంనివేశనప్రాప్తి నొంద నెల్లరు తమ చిత్తముల నియుక్తము గావించెదరుగాక ! తప్పిన్దిబడయుదురు గాక !

న్యాయదర్శన నామవిమర్శ

గౌతమమహర్షి సత్తమునిచే నిర్మింపబడిన యీదర్శనము నకు గౌతమదర్శనమనియు, అక్షపాద దర్శనమనియు, నామము గలదు. కాని సర్వేసర్వత్రా దీనికి న్యాయదర్శనమనియే ప్రతీతి. 'ప్రమాణైరర్థపరీక్షణం న్యాయః' (న్యా. భా. 1.1.3) ప్రమాణములచే అర్థమును పరిశీలించుటయే న్యాయలక్షణమని వాత్స్యాయన నిర్వచనము. అనగా 'సమస్తప్రమాణవ్యాపారాదర్థాధిగతిః న్యాయః' (న్యాయవార్తిక. 1. 1. 1) సమస్త ప్రమాణ వ్యాపారద్వారమున అర్థగ్రహణమే న్యాయమని వార్తికకారుడైన ఉద్యోతకారుని వివరణము. 'ప్రత్యక్షాది ప్రమాణమూలాః ప్రతిజ్ఞాదయః పంచావయవాః ప్రమాణానాం తైః అర్థస్య లింగస్య పరీక్షణం న్యాయః' (న్యాయవార్తికా తాత్పర్యటీక) ప్రత్యక్షాది ప్రమాణముల కాధారమగు ప్రతిజ్ఞాది అవయవపంచకముచే అర్థలక్షణ పరీక్షణమే న్యాయమని వార్తికాతాత్పర్యటీకాకారుడైన వాచస్పతిమిశ్రుని విపులీకరణము. Nyaya, a term which is the early disignation of Karma Mimamsa and points through its history in its

generic sense of reasoning, while Nyaya philosophy proper borrows it and applies it more specially to denote the Syllogism 112. న్యాయశబ్దము పరిభాషతః కర్మమీమాంస కన్వయమై యుక్తివిధానమనుభావమును తన చరిత్రలో సూచించును. న్యాయసిద్ధాంతము దాని గ్రహించి, ముఖ్యముగ అనయవికి అన్వయింపజేసెను అని కీత్ పండితుడు వ్రాసెను. 'న్యాయ స్తత్త్వనిర్ణయం' (భాష్యచంద్ర 1. 1. 1) న్యాయమన తత్త్వనిర్ణయమని భాష్యచంద్రనిర్మాత రఘూత్తముడు నచించెను. 'నీయతే అనేన ఇతి న్యాయః' దేనిచే నియమితమై చిత్తముల తీర్మానించుకొనునో అది న్యాయమను వ్యుత్పత్తి గల్గుచున్నది. The Nyaya means in popular usage, right or just, and so the Nyaya becomes the science of right reasoning 113. సాంప్రదాయికముగ న్యాయమనగా ఉచితము, యుథార్థము అని సామాన్యముగ అర్థము. అందుచే న్యాయము సదోచనాశాస్త్ర మగుచున్నది. It is thus becomes a science of demonstration of correct knowledge 113. అట్లు అది పరిత్యక్షార్థశాస్త్రముగను, పరిమాణశాస్త్రముగను అగును అని రాధాకృష్ణుడు నచించెను. ఇదేభావమును విద్యాభూషణుడును వెలిబుచ్చెను 114. Nyaya probably means 'method' applicable to any kind of argumentation 115. న్యాయము విధానమును సూచించును, ఏ విచారణాపద్ధతికైన నన్వయించునని Macdonell మాక్డొనెల్

112. Dr A B Keith : Karma Mimamsa 2
113. Prof. S. Radhakrishnan : Indian Philosophy Vol 2 40
114. M. M. Satish Chandra Vidyabhushana: Nyaya Sutras of Gotama
115 Dr. A A. Macdonell : India's Past

పలుకును. Nyaya is derived from 'ని' into 'ఇ' to go 'ని' లోనికి 'ఇ' పయనించుట అను వ్యుత్పత్తినుండి న్యాయము జనితమని Max Muller మాక్సుముల్లర్ అర్థమును గ్రహించెను116. Nyaya becomes equivalent to an argument and the system which treats more thoroughly than others, comes to be known as the Nyaya System 117. న్యాయ యనగా వాదము. ఇతర సిద్ధాంతములకంటె నేది నీవానపద్ధతిని నిగ్గుట్ట ముగ నవలంబించెనో అది న్యాయసిద్ధాంతముగ నయ్యెను అని పండిత వివరణము. కాని Technically the word Nyaya signifies syllogism and the Anvikshiki was called Nyaya Sastra where Nyaya constitutes its special topic 118. శాస్త్రీయముగ న్యాయమన అవయవి యగును. న్యాయము ప్రధానాంశముగనున్న ఆన్వీక్షికియే న్యాయ శాస్త్రముగ పరిగణింపబడినదని విద్యాభూషణుని భావము.

దీనినే ఆన్వీక్షికీ అనిగూడ వ్యవహరింతురు. 'ప్రత్యక్షా గమాశ్రితమనుమానం సాఽన్వీక్షా' (న్యా. భా. 1. 1. 1) ప్రత్యక్షాగమములద్వార అనుమానించుట లేక ఊహించుటయే ఆన్వీక్షా అనియు, 'ప్రత్యక్షాగమాభ్యా మీక్షితస్యాన్వీక్షణ మన్వీక్షా । తయా ప్రవర్తతే ఇత్యాన్వీక్షికీ – న్యాయవిద్యా-న్యాయశాస్త్రం' (న్యా. భా. 1. 1. 1) అట్టి ఆన్వీక్షచే బ్రవృత్తము ఆన్వీక్షికీ నాబడును. అదియే న్యాయవిద్యా, న్యాయ

116. Prof. F. Max Muller: The Six Systems of Indian Philosophy 76
117. Prof. S. Radhakrishnan: Indian Philosophy Vol 2 40
118. M. M. Satish Chandra Vidyabhushana: Nyaya Sutras of Gotama

శాస్త్రము అని వాత్స్యాయన నిర్వచనము. 'ప్రత్యక్షాగమాభ్యాం మనగతస్య వస్తునః అనుపశ్చాత్ ఈక్షణమన్వీక్షా, సా ప్రయోజనమస్యా ఇతి ఆన్వీక్షికీ' (అమరకోశ. 1. 161) ప్రత్యక్షాగమములచేత నవగతమైన వస్తువునకు వెనుకవిచారించుట అన్వీక్ష-అది ప్రయోజనముగాగలది ఆన్వీక్షికీ అని అమర వాక్యము. Again it is called ఆన్వీక్షా or investigation since it consists in the reviewing (అను-ఈక్షణ) of a thing previously apprehended (ఈక్షిత) by perception and verbal testimony 119. ప్రత్యక్షాగమ ప్రమాణములచే బూర్వమే యీక్షితమైన, అనగా గ్రహింపబడిన విషయమును ఈక్షణ అనగా మరల పరిశీలించునుగాన నది ఆన్వీక్షా యన బడెను అని రాధాకృష్ణ వివరణము.

మరియు నీశాస్త్రమునే 'ఇదానీం తర్కసంజ్ఞాపి ప్రదర్శితా' (న్యాయభాష్య 1. 1. 1) తర్కనామమునగూడ వ్యవహరించెదరు. 'తర్కశాస్త్రైన న్యాయశాస్త్రత్వం' తర్కశాస్త్రమే న్యాయశాస్త్రముగా గ్రహింపబడియుండుటచే 'ఆన్వీక్షికీ దండనీతి స్తర్కవిద్యా అర్థశాస్త్ర' మని అమరకోశము తెలుపును. 'అవిజ్ఞాతతత్త్వేర్థే కారణోపపత్తితస్తత్త్వజ్ఞానార్థ మూహాః తర్కః' (న్యా. సూ. 1. 1. 40) అవిజ్ఞాతమైన అర్థ గ్రహణార్థమై అన్యార్థ నిరాసముజేయుచు, యథార్థజ్ఞానమును తెలుపుటకై యూహించుట తర్క మనంబడును అని న్యాయ

119. Prof. S. Radhakrishnan : Indian Philosophy Vol 2 20

సూత్రకారుని నిర్వచనము. 'అవిజ్ఞాయమానతత్త్వార్థే జిజ్ఞాసా తావజ్జాయతే జానీయేయమర్థమితి' (న్యా భా. 1. 1. 40) అవిజ్ఞాతమై తత్త్వముయొక్క అర్థమును తెలియువరకు జిజ్ఞాస సేయుటే తర్కమని వాత్స్యాయనుని వ్యాఖ్యానము. అనగా 'తత్త్వజ్ఞానార్థ మూహస్తర్కః' (న్యా. భా. ఉద్యోత 1.1.40) తత్త్వజ్ఞానార్థమగు ఊహయే తర్కము నాబడునని గంగానాథ ఝా మహాశయుని వివరణము. అందుచే నీశాస్త్రము తర్కశాస్త్రమనియు నామాంతరము గలిగియున్నది. పూర్వాభున గ్రంథావళిలో ఈనామత్రయము ఎక్కువగ గోచరించుటచే నీ మూడునామములును ప్రఖ్యాతములనియే పచింపనగును. కాని యీమూడింట న్యాయదర్శన నామము సుప్రశస్తము.

మరియు 'అధ్యాయ న్యాయోద్యావసంహారాశ్చ' (అష్టాధ్యాయి 3.3.122) అను సూత్రము ననుసరించి 'ని' అను ధాతు జనితము న్యాయమనియు, ఆ ధాత్వర్థము 'గమన' మనియు, కాన న్యాయ పంచాంగమగు అనుమానమొక్క పంచమ భాగమైన నిగమన (న్యా. సూ. 1.1.39) పదమున కన్వయ మియ్యదియే యనియు విద్యాభూషణుడు వచించియున్నాడు. అనగ నిగమనమునకు న్యాయము పర్యాయపదమే యని అతని అభిప్రాయము. 'హేత్వపదేశాత్ప్రతిజ్ఞాయాః పునర్వచనం నిగమనం' (న్యా. సూ. 1.1.39) హేతువును సూచించిన పిమ్మట ప్రతిజ్ఞను మరల వచించుటయే నిగమనమని సూత్రకారులు నిర్వచించియున్నారు. ఈ విధముగ శాస్త్రమునందు ఉపయోగింపబడియున్న ముఖ్యపదముల నన్వయించుచు సంక

ననేకవిధముల నీ శాస్త్రము పిలువబడుచున్నది. అవయవి యందు ద్వితీయభాగమగు హేతు (న్యా. సూ. 1.1.34) పదము గలదు. అనగా 'ఉదాహరణ సాధర్మ్యాత్సాధ్య సాధనం హేతుః' ఉదాహరణములోని సాధర్మ్యము ననుసరించి సాధ్యమును సాధించుట హేతువుగా న్యాయసూత్రము. దాని ననుసరించి దీనిని హేతువిద్య యనియు హేతుశాస్త్రమనియు అనుటగలదు. ఈ శాస్త్రవిచారణ మంతయు ప్రమాణాధార మగుటచే దీనిని 'ప్రమాణశాస్త్ర' మనియు, (న్యా. సూ. 1.1.1-8) తత్త్వబోధ సేయునుగాన తత్త్వశాస్త్రమనియు (న్యా. సూ. 1.1 1, 4.2.1) వాదవిధానమును నేర్పునుగాన 'వాదార్థ శాస్త్రమనియు (న్యా. సూ. 1.2.1) హేత్వాభాస, (న్యా.సూ. 1.2 4-9) ఛల (న్యా. సూ. 1.2.10-27) వాదవిధానముల నవలంబించునుగాన ఛక్కికశాస్త్రమనియు నామాంతరముల గలిగియున్నదీ న్యాయదర్శనము. ఇక్కడ 'ఛక్కిక' శబ్దము నకు నిరూపణయోగ్య ప్రతిజ్ఞావిషయమనియు, తార్కికవాద మనియు అర్థము.

All logical attempts to gather the floating conceptions of the world into some great general ideas were regarded as Darsana 120. సృష్టినిగూర్చి నానా విధంబులనున్న వాదముల నొక మహత్తర సామాన్య భావ పుంజముగా చేర్చుటకై గలుగు తార్కికవిధానమే దర్శనమని మాధవాచార్యుని దర్శన నిర్వచనము. 'దృశ్యతే తత్త్వమనేన దర్శనం' అనురీతి తత్త్వదర్శనప్రాప్తి గలుగజేయునది దర్శనము

120. Prof. S. Radhakrishnan : Indian Philosophy Vol 2 18

గాన They all help us to see some aspect of the Truth 121. దర్శనములన్నియు సత్యముయొక్క ఒక భాగమును గాంచ మనకు తోడ్పడునను రాధాకృష్ణ వచనానుసరణి న్యాయదర్శనముగూడ 'తత్త్వజ్ఞానాత్ నిఃశ్రేయసాధిగమః' (న్యా. సూ. 1.1.1) అను ప్రథమసూత్రము మూలముననే తత్త్వార్థదర్శనము కుపయుక్తవిధానము నుపదేశించుచున్నదిగాన దీని దర్శనమనుట సముచితముగ నున్నది.

121. Prof. S. Radhakrishnan : Indian Philosophy Vol 2 18

న్యాయదర్శన తాత్పర్యము

'బాధనాలక్షణం దుఃఖం' 'తదత్యంతవిమోక్షః అపవర్గః' (న్యా. సూ. 1.1.21-22) బాధించులక్షణముగల దుఃఖము, వానినుండి సంపూర్ణముగ విడిబడుటకు అపవర్గమునాబడు విమోక్షము తత్ప్రాప్తికై 'జ్ఞానగ్రహణాభ్యాసస్తద్విద్యైశ్చ సహ సంవాదః' (న్యా. సూ. 4.2.47) జ్ఞానమునుగూర్చి బోధించు యీవిద్యను పఠించి, 'అప్రతీయమానేఽర్థే ప్రత్యయార్థస్య పరివర్తికా జిజ్ఞాసా' (న్యా. భా. 1 1.32) అవ్యక్తార్థ వ్యక్తత్వము నకే పరివర్తించుటయే జిజ్ఞాసయగుటచే జిజ్ఞాసబుద్ధి నభ్యసించు టయు, తద్విజ్ఞానులతో జర్చించుటయు నత్యవసరమగుటచే 'తత్త్వజ్ఞానం తు ఖలు మిథ్యాజ్ఞానవిపర్యయేణ వ్యాఖ్యాతం' (న్యా. భా. 1.1.2) మిథ్యాజ్ఞాన రాహిత్యేన తత్త్వజ్ఞానమను అర్థము గాన తత్సిద్ధికై 'ప్రమాణ నిగ్రహస్థానానాం తత్త్వజ్ఞానా న్నిఃశ్రేయసాధిగమః' (న్యా.సూ 1.1.1) నిఃశ్రేయసస్థితికారణ మగు ప్రమాణాది నిగ్రహస్థానపర్యంత పోడశతత్త్వముల జ్ఞానముగూడ ఆవశ్యకమగుచున్నది. దాని నార్జింప 'తం శిష్య గురు సబ్రహ్మచారి విశిష్ట శేషోర్థిభిరనసూయేభిరభ్యుపేయాత్' (న్యా. సూ. 4.2.48) అసూయారహితులగు శిష్యులు, గురు వులు, సహపాఠిబ్రహ్మచారులు, శ్రేయోభిలాషులతో జర్చిం చుటయు ముఖ్యావసరము. అట్టి నిస్స్వార్థులు అనసూయా పరులు లభింపకున్నను, సత్యాపేక్షతో 'ప్రతిపక్షహీనమపి వా

స్యోజనార్థమర్థిత్వే' (న్యా. సూ. 4.2.49) ప్రతిపక్షులు లేకున్నను తనకు దానుగా చర్చించుకొనుట అవసరము. అట్టి వాదకాలమున భయము లేకముగూడ లేక, 'తత్త్వాధ్యవసాయ సంరక్షణార్థం జల్ప వితండాబీజప్రరోహసంరక్షణార్థం కంటకశాఖా వరణవత్' (న్యా.సూ.4.2.50) బీజాంకురసంరక్షణార్థమై కంటక శాఖావరణ మేర్పరచుటవలె, తత్త్వాధ్యవసాయ రక్షణార్థమై జల్ప వితండ ములగూడ వినియోగింపవగును. 'తాభ్యాం విగృహ్య కథనం' (న్యా. సూ. 4.2.51) జల్పాదిచే పరపక్షకథనమును విగ్రహించి సత్యమును ప్రకటింపవలయును. అంచేత సాధకుడు 'సమాన ధర్మోపపత్తేః సంశయః' (న్యా. సూ. ఖద్యోత.2.1.1) సమాన ధర్మముల సంయోగబలమున నేర్పడు సంశయమునుండి నైదొలగుటకై 'ప్రమాణైరర్థపరీక్షణం న్యాయః' (న్యా. భా. 1.1.1) ప్రత్యక్షాది ప్రమాణసహాయమున తత్త్వార్థమును బరీక్షించుటయే న్యాయముగాన, తదంగములగు 'ప్రమాణప్రమేయ సంశయాది' (న్యా. సూ. 1.1.1) జ్ఞానము నార్జించి పరభావ విమర్శానైపుణ్యంబున స్వమతపాబల్యము గడించి, 'రాగ ద్వేషమోహా' త్మక (న్యా. సూ. 4.1.3) దోషవినర్జితముగ 'ప్రవృత్తిః వాగ్బుద్ధిశరీరారంభ ఇతి' (న్యా.సూ. 1.1.17) మనో వాక్కాయరూప ప్రవృత్తుల బరిశుద్ధిజేసి 'దుఃఖజన్మప్రవృత్తి దోషమిథ్యాజ్ఞానానాముత్తరోత్తరాపాయే తదనంతరాపాయా దపవర్గః' (న్యా.సూ.1.1.2) దుఃఖ జన్మ ప్రవృత్తిదోష మిథ్యా జ్ఞానములు క్రమక్రమముగా నశింప తత్ఫలితముగ గలుగు అప వర్గను పొంద యత్నింపవలెను అని న్యాయదర్శన ముఖమున గౌతమ ముసివరేణ్యుడు మనల నుద్బోధించుచున్నాడు.

అందుచేత సాధకుని మోక్షసాధనాయోగ్యమగు బుద్ధిని సుస్థిరపరుప న్యాయదర్శన మెంతయు నుపయుక్తమగుటచే దీర్ఘ తాససుడును, మేధాతిథియు, ప్రజ్ఞాధురీణుడును, అగు గౌతమ మహర్షి చందుడు అజ్ఞలోకమునకు దారకముగ దీని బ్రసాదించి పరమ పూజ్య చరితు డగుచున్నాడు. కాన సర్వముముక్షుకోటికి నిది అవశ్య పఠనీయమును అనుష్ఠానయోగ్యమును అగు శాస్త్ర రాజమనుట కెట్టి సంశయమును లేదు. అందు దత్త్వశాస్త్రము నకు ముఖ్యానసరమగు జీవేశ్వరపరికృతి విషయములగూర్చి అక్షపాదు డెట్లు వివరించి నిర్ణయించెనో చూచెదముగాక.

పూర్వము వచించినటుల న్యాయము విచారణావిధాన మునే బోధించు శాస్త్రమగుటచే నిందు తాత్త్వికవిషయ వివ రణము కర్మలీల నుండుటయేగాక తార్కికవిషయములుగను ఉదాహరణములుగను అచ్చటచ్చట గైకొనబడియుండుటచే ఇతర సిద్ధాంతశాస్త్రములవలె నిందు తాత్త్వికవిషయగ్రహణము సులభముకాదు. అందుచే ఆ త్మేశ్వరపరికృతుల పుట్టుపూర్వో త్తరముల న్యాయశాస్త్రరీతిగ నవగాహన మొనరింప యత్నించు టయు నసమంజసము. అనుబంధచతుష్టయములగల విషయ మీశాస్త్రమున గౌతమమహర్షి ప్రథమసూత్రమునసే వివ రించియున్నచందము తత్త్వజ్ఞానోపయుక్తమగు ప్రమాణాది నిగ్రహస్థానపర్యంత షోడశపదార్థములే సంపూర్ణ గ్రంథార్థ విషయములు. అన్వానినే న్యాయదర్శనము సమగ్రలీల మీమాంసించి తీర్మానించియున్నది. అందుచే నిది తర్కశాస్త్ర మగునేగాని తత్త్వశాస్త్రము కాదని గ్రహింపుము. అయినను

యీతర్క-మైనను తత్ప్రయోజనముగ నిశ్శ్రేయసమునే గైకొని యుండుటచే ద త్త్వజ్ఞానమునే పర్యవసానముగా గల్గియుండుటచే దీనికి 'దృశ్యతే త్వగ్ర్యయా బుద్ధ్యా సూక్ష్మయా తత్త్వదర్శిభిః' అనుశ్రుతి తత్త్వదర్శన ప్రాధాన్యమును గలదిగానుండుటచే, దర్శనముల జేర్చబడియు, బహుళ ప్రాధాన్యతయు నీయబడియుండుట విదితము. ప్రధానాంశము తర్క-మైయున్నను, అప్రధానముగనైన కొన్ని తత్త్వవిషయములు అందు జర్చింపబడియుండుటచే గౌతమ అక్ష పాదునకు ఈశ్వరాత్మసృష్టులగూర్చి ఎట్టి అభిప్రాయముగలదో గ్రహింపుటయు నవసరము.

ఆత్మ

'తన్నిత్యత్వాత్' (న్యా.సూ. 3.1.5.) ఆత్మ నిత్యమగుట వలన అనుస్మృతముచే నీయాత్మ 'న ఖలు నిత్యం కించిజ్జాయతే మ్రియతే వా ఇతి' (న్యా. భా. 4.1.10) ఏది జనింపదు నశింపదు నుండునో యది నిత్యముకానేరదుకాన అనగా 'అనుత్పత్తి ధర్మకం నిత్యం' (న్యా. భా. 1.1.35) ఉత్పత్తిలేని లక్షణము గలది నిత్యమగుటచే 'జన్మమరణయోర్నిత్యత్వాదాత్మనోనుపపత్తిః' (న్యా. భా. 4.1.10) జన్మమరణములు ఆత్మనిత్యమగుటచే నుండజాలవని గౌతముని భావముగ దేట తెల్లము. అనగ ఆత్మకు జననమరణాదివికారములు లేవనియు నందుచే నిత్యమనియు స్పష్టము. కాని 'యస్య కదాచిత్ భావస్తనిత్యం' (న్యా. భా. 4.1.25) ఏది ఒక కాలమునమాత్రముండునో అది అనిత్యమను

రీతి 'భౌతికం చ శరీరాది అభౌతికం చ బుద్ధ్యాది తదుభయ ముత్పత్తివినాశధర్మకం విజ్ఞాయతే' (న్యా. భా. 4.1.2౬)భౌతిక మగు శరీరాదికము, అభౌతికమగు బుద్ధ్యాదికమును ఉత్పత్తి నాశధర్మములు గలవిగా తెలియబడుచుండ అనుత్పత్తిధర్మక మైన ఆత్మ అనిత్యపదార్థముల గలయుచుండుటచే 'సగుణద్రవ్యో త్పత్తిదృష్టత్వాత్' (న్యా. సూ. 3 1.26) గుణాత్మకద్రవ్యముల నాత్మయు నుత్పాద్యమే యగునని సంశయించినచో 'న సంకల్ప నిమిత్తత్వాదాగాదీనాం' (న్యా. సూ. 3. 1. 27) రాగాదులచే పూర్వానుభూత స్మృతిజనిత సంకల్పమున ద్రవ్యములు ఉత్పన్న ము లగునుగాని ఆత్మ అట్లు కాకపోవుటచే నిత్యమై ఉత్పాద్యము కానే రదు. అంతియగాక 'కర్మకారితశ్చేంద్రియాణాం వ్యూహాః పురుషార్థ తంత్రాః' (న్యా. సూ. 3.1.40) పురుషుని కర్మకారి తములై ఇంద్రియాదిసమూహము పురుషార్థములు కావున అనగా నవి ఆత్మకొరకే యేర్పడియుండుటచే వాని కధిష్ఠాతయగు ఆత్మ నిత్యమై యుండవలెను. అందుచేత ఆత్మ నిత్యమై 'విభ్వాత్మా' (న్యా.భా.3.2.20) విభువై ఉత్పత్తి నాశ ధర్మకములగు శరీరేంద్రి యాదికము అనిత్యమైయున్నను వానితో సంబంధించియుండును.

స్థూలముగ గోచరించు శరీరమే ఆత్మయనుచో 'శరీర దాహే పాతకాభావాత్' (న్యా. సూ. 3 1.4.) శరీరము దహిం చుటలో జన్మకారణమైన పాతకముల అభావమునలన ముక్తి సిద్ధమగును. మరియు దేహనాశమున నాత్మయు నశింపవలసి యుండును. కాని అట్లు యెద్దియు జరుగుచుండుటలేదు. అందుచే దేహము ఆత్మయనుట అసంగతము. కాని దేహము కార్యా

(శయ'ము (న్యా. సూ. 3.1.6) కాన ఆత్మకాశ్రయమై ఆత్మకు అపవర్గసాధన కుపయుక్తమగును. మరియు నాత్మ ఇంద్రియ ములును కాదు. ఎందులకన 'సన్యదృష్టస్యేతరేణ పరిత్యభి జ్ఞానాత్' (న్యా. సూ. 3.1 7) వామనేతరి దృశ్యము దక్షిణా క్షిచే గ్రహింపబడుచుండుటచే ననగా నీనేత్రద్వయమునకు నన్య ముగ ఆత్మయుండి వాని సహకారమున దృశ్యముల గ్రహించు చుండునుగాన, అనగ విభిన్ననేత్రద్వయము విభిన్న దృశ్యముల గాంచకుండుట ఆత్మ అన్యమై నేత్రాధిష్ఠానమై యుండుటచే నగునుగాన, మరియు నట్లే 'దర్శనస్పర్శనాభ్యామేకార్థగ్రహ ణాత్' (న్యా. సూ. 3.3.1) దృష్టిస్పర్శనముల రెండింటచే నొకే వస్తువు గ్రహింపబడుటచే నొకేకర్త రెండింద్రియముల కధిష్ఠాన ముగ నుండనలయును. అంకుచే ఆత్మ యింద్రియేతరమని స్పష్టము. ఇట్లింద్రియములుగాక 'నాత్మన్యర్థోపలబ్ధి హేతూనాం మనసి సంభవాత్' (న్యా. సూ. 3.1.16) ఆత్మోపలబ్ధిసాధన హేతువులన్నియు మనస్సున కన్వయించునుగాన ఆత్మ మనస్సు అనిన 'జ్ఞాతృజ్ఞానసాధనోపపత్తేః సంజ్ఞాభేదమాత్రం' (న్యా.సూ. 3.1.17) గృహీతకు గ్రహణోపకరణ మావశ్యమగుటచే మనస్సు ఆత్మయని సంజ్ఞాభేదముగ నందును. నైజమున ఆయా యింద్రియ మెట్లు ఆత్మకు నుపకరణమో అట్లే మనన కార్యోప కరణముగ మనస్సుకూడ నాత్మకు ఉపయుక్తమగును. కావున మనస్సుగూడ ఆత్మ కానేరదు. ఈవిధముగ ఆత్మ దేహేంద్రియ మనముల కన్యమై అధిష్ఠానమై 'తతాత్మా సర్వస్య దృష్టా సర్వస్యభోక్తా సర్వజ్ఞః సర్వానుభావీ' (న్యా. భా. 1.1.9) ఆత్మ

సర్వదర్శియును సర్వభోక్తయును, సర్వజ్ఞమును, సర్వానుభూతి గలదియును అగుచున్నదని న్యాయదర్శన తాత్పర్యము.

పరిత్యక్షాదిపరిమాణగోచర శరీరేంద్రియము లాత్మ కాని చో ఆత్మయొక్క యునికి ఎట్లు గోచరించును? 'పూర్వాభ్యస్త స్మృత్యనుబంధాత్ జాతస్య హర్షభయశోకసంప్రతిపత్తేః' (న్యా. సూ.3 1.19) పుట్టినశిశువునకు హర్ష భయ శోకములు పూర్వానుభవ స్మృతిజనితముగాన స్మృతి కధిష్ఠానముగ ఆత్మ యుండ వలయునని అనుమానితము. స్మృతిజ్ఞానము అనునది 'తదాత్మ గుణసద్భావాత్' (న్యా. సూ. 3.1.14) ఆత్మ గుణమగుటచే స్మృతిద్వారా ఆత్మ అనుమానింప బడుచున్నది. స్మృతి జ్ఞానమునకు ఆత్మకారణమగు జ్ఞానముగూడ 'జ్ఞానలింగత్వా దాత్మనః' (న్యా. సూ. 2.1.23) ఆత్మకు జ్ఞానము గుణముగాన 'జ్ఞానమాత్మలింగం' (న్యా. భా. 2.1.23) జ్ఞానము ఆత్మలింగము అను సూత్రముల పరికారము ఆత్మకు గుణమే యగుచున్నది. మరియు 'పరిశేషాద్యథోక్త హేతూపపత్తేశ్చ' (న్యా. సూ. 3.2.39) పరిశేషన్యాయము ననుసరించి, పూర్వోక్తరీతి జ్ఞానా దులు ఆత్మలక్షణములే యగుచున్నవని సూత్ర తాత్పర్యము. అనగా శబ్దాదిగుణములు చక్షురాదీంద్రియములకు అనుసంధిం పగా మననాదికిర్యలు మనోబుద్ధుల కన్వయింప శేషించిన ఇచ్ఛా ద్వేషాదులు ఆత్మలింగములని సూత్రార్థము. అందుచే 'ఇచ్ఛాద్వేషప్రయత్న సుఖదుఃఖజ్ఞానాని ఆత్మనో లింగం ఇతి' (న్యా. సూ. 1.1.10) ఇచ్ఛ ద్వేష యత్న సుఖదుఃఖ జ్ఞానములు ఆత్మధర్మములుగా పరిగణింపబడెను. దీనినిగూర్చియే 'యథా చక్షుషా గంధో న గృహ్యత ఇతి కరణాంతరం ఘ్రాణమేవ....

తథా చక్షురాదిభిః సుఖాదయో న గృహ్యంత ఇతి కరణాంత రేణ భవితవ్యం' (న్యా. సూ. 3.1.18) ఎట్లు నేత్రాముల గంధము గ్రహింపబడక ఘ్రాణమను కరణాంతరముగలదో అట్లే చక్షురాది యింద్రియములచే సుఖాదులు గ్రహింపబడుట లేదు. కరణాంతరము వాని గ్రహించుట కుండవలెను. అదే ఆత్మయని భాష్యము వచించుచున్నది.

ఇచ్ఛాద్వేషాది ఆత్మగుణములలో నారసదియగు జ్ఞాన మొక్కటిగాక మిగిలిన గుణపంచకము సంసారహేతుకములు. 'పూర్వాభ్యస్తస్మృత్యనుబంధాత్ జాతస్య హర్షభయశోకసంప్రతిపత్తేః' (న్యా. సూ. 3.1.19) పూర్వాభ్యాసము వలన నేర్పడు స్మృతిసంబంధమున శిశువునకు హర్షాదులు గలుగునని యు, 'ప్రేత్యాహారాభ్యాసకృతాత్ స్తన్యాభిలాషాత్' (న్యా. సూ. 3.1.22) జన్మలనుసరించి అనుదినము ఆహారాభ్యాసమే శిశువు నకు స్తన్యాభిలాషకారణమనియు ననుసూత్రముల ననుసరించి యోచించుచో జన్మమునకు పూర్వము సంస్కారము గలగనుట తథ్యము. అంచేతనే 'సోయమాత్మా పూర్వశరీరానుభూతాన్ విషయాన్ అనుస్మరన్ తేషు తేషు రజ్యతే,తథా చాయం ద్వయోర్జన్మనోః ప్రతిసంధిః, ఏవం పూర్వశరీరస్య పూర్వతరేణ, పూర్వతరస్య పూర్వతమేనేత్యాదినాఽనాదిశ్చేత వస్య శరీరయోగః అనాదిశ్చ రాగానుబంధ ఇతి సిద్ధం నిత్యత్వ మితి' (న్యా. భా. 3 1.25) ఆయాత్మ పూర్వశరీరానుభూత విషయసంస్మరణము గావించి వానిలో ఆనందించును. అట్లే అది రెండుజన్మలయొక్క సంధియగును. అదేవిధముగ పూర్వ పూర్వ శరీరానుభవములవలన నీశరీరయోగము అనాదియగు

చున్నది. రాగానుబద్ధముకు అనాదియగుచున్నదని తాత్పర్యము. అనగ పరంపరాగత పూర్వసంస్కారబద్ధుడై ఆత్మ శరీరసంబంధము నేర్పరచుకొనుచున్నాడు. కాననే 'వీతరాగ జన్మాదర్శనాత్' (న్యా. సూ. 3.1.25) కోరిక లేనివారికి జన్మ లేదు అని సూత్రము. కోరిక రాగానుబద్ధము కావున, రాగము పూర్వసంస్కారాపేక్షికము గావున 'పూర్వకృతఫలానుబంధాత్తదుత్పత్తిః' (న్యా.సూ.3.2.60) పూర్వజన్మకృత ఫలానుబంధము వలన శరీరోత్పత్తి యనియు 'శరీరోత్పత్తినిమిత్తవత్ ... కర్మ' (న్యా. సూ. 3.2.66) కర్మయే శరీరోత్పత్తికారణ మగుచుండుటయు విదితము. కర్మపరిపాకము కొరకు, ఆత్మగుణములగు ఇచ్ఛాదిసిద్ధ్యర్థము మనుభవించుటకై 'చేష్టేంద్రియార్థాశ్రయః శరీరం' (న్యా. సూ. 1.1.11) క్రియా యింద్రియార్థములకు శరీర మాశ్రయమగుటచే, 'సంయోగోత్పత్తినిమిత్తం కర్మ'(న్యా. సూ. 3.2.66) దేహోత్పత్తిసంయోగోత్పత్తికిగూడ కర్మయే కారణమై యొప్పారుచున్నది. అంతట 'అంతఃశరీరవృత్తిత్వాన్మనసః' (న్యా. సూ. 3.2.2౧) శరీరమునుండి పరివృత్తిముకావలసిన మనస్సుతో 'నాత్మమనసోస్సన్నికర్షాభావే పరీక్ష్యకారిత్వాత్తిః' (న్యా. సూ. 2.1.21) ఆత్మమనముల సంయోగము లేకున్న ప్రత్యక్షానుభూతి కలుగదు గాన, ఆత్మ మనములు మిళిత మగుచున్నవి. అంత ఆత్మగత ఇచ్ఛాదిగుణములకు ప్రకోపమేర్పడి 'ప్రవృత్తిః వాగ్బుద్ధిశరీరారంభః' (న్యా.సూ.1.1.17) వాగ్బుద్ధిశరీరాదుల క్రియల ప్రారంభింపజేయు ప్రవృత్తి జనిం

చును. '(పవర్తనాలక్షణా దోషాః' (న్యా. సూ. 1.1.18) (పవృత్తిని గలుగజేయునవి దోషములు అను సూత్రప్రకారము 'తత్త్వజ్ఞానాన్నిశ్శేయసాధిగమః' (న్యా. సూ. 4.1.3) దోషములు రాగద్వేషమోహరూపమున త్రివిధముగ నున్నవి. ఇతరదోషములన్నియు వీనియం దంతర్గతములగును. ఈదోషములు మూడుపక్షములుగ నున్నవి. అందు రాగపక్షము 'కామో మత్సరః స్పృహా తృష్ణా లోభ ఇతి' (న్యా.భా. 4.1.3) అనునట్లు కామ మత్సర స్పృహా తృష్ణా లోభసంభరితమై యుండును. ద్వేషపక్షము 'క్రోధఈర్ష్యాసూయా దోహోఽమర్ష ఇతి' (న్యా భా. 4.1.3) క్రోధ ఈర్ష్య అసూయదోహ అమర్షలతో నిండియుండును. మోహపక్షము 'మిథ్యాజ్ఞానం విచికిత్సా మానః (పమాద ఇతి' మిథ్యాజ్ఞాన, సంశయ, అహంభావ(పమాదములతో గూడియుండును అనియు, 'ఆసక్తిలక్షణో రాగః, అమర్షలక్షణో ద్వేషః,మిథ్యా(పతిపత్తిలక్షణో మోహః' (న్యా. భా. 4.1.3) రాగమునకు ఆసక్తి లక్షణమును, ద్వేషమునకు అమర్ష లక్షణమును, మోహమునకు మిథ్యాదృష్టి లక్షణము నుండునని వాత్స్యాయన భాష్యకార వివరణము. 'తేషాం మోహః పాపీయాన్నా మూఢస్యేతరో త్పత్తేః' (న్యా. సూ. 4.1.6) మూఢుడు కానివానిలో రాగద్వేషములును ఇతరము గలుగదుగాన మోహము నికృష్టము. అనగ 'అమూఢస్య రాగద్వేషా నోత్పద్యంతే'(న్యా.భా.4.1.6)మూఢేతరునిలో రాగద్వేషము లుత్పన్నములుకాక ఒక మోహము మాత్రమే యుండునని తాత్పర్యము. 'మోహః పాపః' (న్యా.భా.4.1.6) అనునట్లు మోహమే పాపము. విషయములందు రంజింప సంక

ల్పము రాగహేతువనియు, కోపనీయసంకల్పము ద్వేషహేతువగుచున్నదని భావము. అసలు యీదోషబుద్ధి కలుగుటకు 'దోషనిమిత్తం రూపాదయో విషయాః సంకల్పకృతాః' (న్యా. సూ. 4.2.2) పరిత్యక్తాదివిషయములు సుఖదములను సంకల్పమే దోషకారణ మగుచున్నది.

పైవిధాన సర్వదోషకారణముగ బరిణమించిన 'ఇచ్ఛా ద్వేష ప్రయత్న సుఖదుఃఖజ్ఞానాన్యాత్మనో లింగం' (న్యా.సూ. 1.1.10) అనునట్లు ఆత్మగుణములలో 'యజ్జాతీయస్యార్థస్య సన్ని కర్షాత్ సుఖమాత్మోపలబ్ధవాన్' (న్యా. భా. 1.1 10) జాతీయ మగు పదార్థముతో సంబంధ మేర్పడిన ఆత్మసుఖము పొందిన వాడగును. అందుచేత 'తజ్జాతీయ మేవాఽర్థం పశ్యన్నుపాదాతు మిచ్ఛతి' (న్యా.భా. 1.1.10) ఆజాతీయమగు అర్థమును గాంచు తోడ దాని బొంద నిచ్ఛ జనించును. ఈసుఖాపేక్షతో నుండు యిచ్ఛ అనేకవిషయములపై వర్తించుచుండును గాన ఆత్మలింగ మగును. ఆయిచ్ఛ కెప్పుడు సుఖసంపాదనకు దేనివలన ఆటం కము కలుగునో దానిపై ద్వేషము సుఖలేమిచే దుఃఖము జనిం చును. అట్లు జాతీయార్థములు సుఖహేతువులగుటచే దాని దిలకించి 'ఆదాతుం పరియతతే' (న్యా. భా. 1.1 4) పొందుటకై యత్నము జరుగును. ఇట్లు సుఖదుఃఖముల రెంటిని అనుభ వించుచు, 'బుభుత్సమానః ఖల్వయం విమృశతి కిం స్విదితి విమృశంశ్చ జానీతే ఇదమితి' (న్యా. భా. 1.1 10) ఇది ఏమి అని సంశయించినవాడై, సంశయార్థమును గ్రహించుకొనును. ఇట్లు 'ఇదం జ్ఞానం బుభుత్సా విమర్శాభ్యామభిన్న కర్తృకం

గృహ్యమాణ మాత్మలింగం'(న్యా.భా.1.1.10) అనుభవవిషయ విమర్శనులచే గలిగిన జ్ఞానమే ఆత్మగుణము, అని భాష్య కారుని వివరణము.

పైనారింటిలో ఆత్మగుణమగు జ్ఞానముమాత్రము ముక్తి హేతువగును. పూర్వోక్త మోహరూప మిథ్యాజ్ఞాన నివృత్తి యే తత్త్వజ్ఞానమనునట్లు 'ఆత్మని తావదస్తీతి అనాత్మని అనాస్తేతి' (న్యా. భా. 1.1.2) ఆత్మను గలదిగను, అనాత్మను అనాత్మగను గ్రహించి, 'ఏవం దుఃఖి అనిత్యే అతాణే సభయే జుగుప్సితే హేతవ్యే చ యథా విషయం' (న్యా. భా. 1.1.2) అనాత్మ విషయము దుఃఖము, అనిత్యము, అత్రాణము, భయదము నింద్యమై, నశించునదని గ్రహించి, 'అపవర్గే శాంతః ఖల్వయం సర్వవిపర్యోగః సర్వోపరమోఽపవర్గః' (న్యా. భా. 1.1.2.) అపవర్గము శాంతమును, సర్వవిషయ భిన్నమును, సర్వోపరమముగను గ్రహించుటయే జ్ఞానమని యనందగును.

కాని 'అస్యాత్మా ఇత్యాప్తోపదేశాత్ ప్రతీయతే'(న్యా. భా. 1.1.3) ఆయాత్మ ఆప్తోపదేశమువలననే ప్రత్యక్షమగును. 'యుంజానస్య యోగసమాధిజ మాత్మనస్తోఽ సంయోగవిశేషాదాత్మా ప్రత్యక్షం ఇతి' (న్యా భా.1.1.3) సాధకుని యోగసమాధివలన ఆత్మమనోసంయోగమున ఆత్మ ప్రత్యక్షమగునని యీ భాష్యము. అనగా ఆప్తోపదేశమువలన ధర్మాధర్మ విచక్షణ నార్జించి యోగసాధకుడై యెప్పి ఆత్మమనోసంయోగమున సాధకుడు ఆత్మానుభూతిని ఆర్జించునని యిందలి తాత్పర్యము.

సృష్టి

పూర్వము వచింపబడియున్న రాగద్వేషమోహరూప దోషత్రయము 'సంసారస్యానాదిత్వాత్ అనాదినా ప్రబంధేన ప్రవర్తంతే' (న్యా.భా. 4.1.2) సంసార మనాదియగుటచే అనాది నుండి ప్రవర్తించుచున్నదై 'మోహపక్షే మిథ్యాజ్ఞానం విచికిత్సా మానసః ప్రమాదః ఇతి' (న్యా. భా. 4.1 3.) మోహపక్షము మిథ్యాజ్ఞాన విచికిత్సా మానసప్రమాదములు గల్గుటచే అందు 'యత్ర మిథ్యాజ్ఞానం తత్ర రాగద్వేషావితి' (న్యా. భా. 1.1.18) ఎచ్చట మిథ్యాజ్ఞానముండునో అచ్చట రాగద్వేషములుండును గాన, ఆరాగద్వేషజన్యమగు ప్రవృత్తిమూలమున 'ప్రవృత్తి ర్వాగ్బుద్ధిశరీరారంభః' (న్యా. సూ. 1.1.17) అను సూత్రో విధాన వాక్ బుద్ధి శరీరాదు లారంభింపబడుచున్నవి.'పునరుత్పత్తిః ప్రేత్యభావః' (న్యా. సూ. 1.1.9) అనురీతి పునరుత్పత్తి హేతు వుచే బూర్వజన్మ గలమ గాన 'పూర్వకృతఫలాను బంధాత్తదుత్పత్తిః' (న్యా.సూ. 3.2.60) ఆపూర్వజన్మకృత కర్మఫలాను బంధముచే నుత్పత్తి శరీరమునకు గలుగును. ఆపూర్వజన్మగత మగు 'వివిధబాధనాయోగాత్ దుఃఖమేవ జన్మోత్పత్తిః' (న్యా. సూ. 4.1.55) వివిధ బాధనాసంబంధముచే దుఃఖమే జన్మ కారణమై శరీరేంద్రియ బుద్ధుల నుత్పత్తి గావించుచున్నది. బాధనారూపముగూడ 'వివిధా చ బాధనా, హీనా మధ్యమా ఉత్కృష్టా చేతి' (న్యా. భా. 4.1.55) వివిధమై హీన మధ్యమ ఉత్కృష్టరీతిగ నున్నది. అందు 'ఉత్కృష్టా నారకిణాం తిర శ్చాం తు మధ్యమా, మనుష్యాణాం హీనా, దేవానాం హీన

తరా వీతరాగాణాం చ' (న్యా. భా. 4.1.55) నరకజీవులకు అధికముగను, తిర్యగాది జంతువులకు మధ్యమముగను, మనుష్యులకు అల్పముగను, దేవ వీతరాగులకు అత్యల్పముగనుండుచు తత్తత్సంబంధ శరీరాదుల నుద్భవింపజేయుచుండును. ఈశరీరోత్పత్తికి పైకారణములే ప్రధానముగాని 'నోత్పత్తినిమిత్తత్వాన్మాతాపిత్రోశ్' (న్యా. సూ. 3.2 63) 'తథాఽహారస్య' (న్యా.సూ. 3.2.64) మాతాపితృలును ఆహారమును నిమిత్తములు కావని సూత్రార్థము.

పైవిధానమున నుద్భవించిన శరీరమునకు 'పృథివ్యాపస్తేజో వాయురాకాశమితి భూతాని'(న్యా సూ. 1.1.13.) అనబడు పంచమహాభూతములుగూడ మూలముగ కారణమగును. 'గంధరసరూప స్పర్శశబ్దానాం స్పర్శపర్యంతాః పృథివ్యాః' (న్యా. సూ. 3.1.64) గంధరసరూపశబ్దము లనబడు భూతిగుణములలో శబ్దముకాక స్పర్శమువరకు పృథ్వీలక్షణములు. అనగా నాకాశ లక్షణమగు శబ్దము పృథ్వియందుండదని తాత్పర్యము. అట్లే 'అప్తేజోవాయూనాం పూర్వంపూర్వమపోహ్యోకాశోత్తరః' (న్యా. సూ. 3.1.65) గుణముల నొకొక్కటిదాని బరిత్యజింపగా జలానలానిలాభూతగుణము లేర్పడుచున్నవి. పరిశేషన్యాయమున గడపటిదగు శబ్దము గగనమునకు మాత్రముండును. 'వాయుః స్పర్శవ్యంజికాః ఆపో రసవ్యంజికాః తేజోరూప వ్యంజికం పార్థివం కించిద్ దివ్యం కస్యచిత్ దివ్యస్య గంధవ్యంజికం' (న్యా. భా. 3.1.63) అనురీతి వాయువు స్పర్శమును, ఉదకము రసమును, తేజస్సు రూపమును పృథ్వి గంధమును ప్రత్యేక,

లక్షణములుగ గలిగియున్నవి. ఈభూతగుణములే యింద్రియములకు లభించియున్ననియు వాత్స్యాయన భాష్యము. కాని 'పార్థివం గుణాంతరోపలబ్ధేః' (న్యా. సూ. 3.1.28) పృథ్వీగుణ ప్రాబల్యమున శరీరము అధికముగ పార్థివముగనే తోచినను, 'గంధస్నేహపాకవ్యూహావకాశదానేభ్యాః పాంచభౌతికం' (న్యా. సూ. 3.1.31) గంధ, స్నేహము, జీర్ణశక్తి, రక్తప్రసరణము, అవకాశములునుండుటని 'పంచానాం భూతానాం సంయోగే సతి శరీరం భవతి' (న్యా. భా. 3.1.28) పంచభూతసంయోగ ముండుటచేతనే శరీరము గలుగును.

'అస్తి చాయమింద్రియాణాం భూతగుణవిశేషోపలబ్ధి నియమః' (న్యా. భా. 3.1.63) అనురీతి ఇంద్రియములకు భూత గుణప్రాప్తి గలుగుటయే నియమమగుట 'ఇంద్రియార్థపంచ త్వాత్' (న్యా. సూ. 3.1.58) ఇంద్రియార్థములగు శబ్దాదులు అయిదగుటచే నింద్రియములు అయిదుగనున్నవి. 'సగుణానా మింద్రియాభావాత్' (న్యా. సూ. 3.1.72) గుణవిశిష్టత్వము చేతనే యివి యింద్రియములని యనబడుటచే 'భూతగుణవిశేషో పలబ్ధాస్తదాత్మ్యం' (న్యా. సూ. 3.1.63) భూతగుణముల గలిగి యుండుటచే నింద్రియములు భూతపరములైయుండి, నాయా యింద్రియములకు గంధరసరూపస్పర్శశబ్దములలో 'పూర్వ పూర్వగుణోత్కర్షాత్తత్తత్ప్రధానం' (న్యా. సూ. 3. 1. 70) ఒక్కొక్కభూతమున నొక్కొక్క గుణప్రాధాన్యతచే నాభూత సంబంధ గుణానుగుణముగ నాయాయింద్రియ మేర్పడుచున్నది. అనగా గంధప్రాధాన్యతగల పృథ్విని గంధలక్షణముగల నాసి

కేంద్రియము గ్రహించుచున్నది. అట్లే యితరేంద్రియముల ప్రవృత్తులును గాహ్యము. అందుచేతనే 'ఘ్రాణరసనచక్షు స్త్వక్ శ్రోత్రాణి ఇంద్రియాణి భూతేభ్యః' (న్యా.భా. 1.1.12) ఘ్రాణాది యింద్రియములు ఒక్కొక్కటిగ భూతజన్యములుగా వచింపబడినవి. 'జిఘ్రత్యనేన ఘ్రాణం గంధం గృహ్ణాతీతి రసయత్యనేనేతి రసనం రసం గృహ్ణాతీతి। చష్టేఽనేనేతి చక్షూ రూపం పశ్యతీతి। త్వక్ స్థాన మింద్రియం త్వక్। తదుపచారః స్థానాదితి। శృణోత్యనేనేతి శ్రోత్రం శబ్దం గృహ్ణాతీతి' (న్యా. భా. 1.1.12) గంధమును ఆఘ్రాణించుటచే ఘ్రాణమనియు, రసముగ్రహించునుగాన రసనమనియు, రూపగ్రహణముగావించు టచే చక్షువనియు ఉపచారస్థానము గలదగుటచే త్వక్కనియు, శబ్దమును శ్రవణము చేయునుగాన శ్రోత్రమనియు నామములని వాత్స్యాయన వివరణము తెలుపుచున్నది. ఆయాయింద్రియ ములు ఆయాగుణగ్రహణము గావించునేగాని 'స్పర్శనేనేంద్రి యేణ స్పర్శగ్రహణే సతి న తేనైవ రూపం గృహ్యత ఇతి' (న్యా. భా. 3.1.58) స్పర్శేంద్రియముచే స్పర్శగ్రహణమే గలు గునుగాని రూపగ్రహణము కానేరదు. అనగా నాయా యింద్రియము ఆయాగుణములమాత్రమే గ్రహించును గాని యితరభూతగుణముల గ్రహింపనేరదని భావము. ఇట్లు పంచేంద్రియములు 'భోగాయతనం శరీరం' (న్యా. భా. 1.1.9) భోగముల కాధారము శరీరమనియు, 'చేష్టేంద్రియార్థాశ్రయః శరీరం' (న్యా. భా. 1.1.11) ఇంద్రియార్థక్రియలకు ఆశ్రయ మైన శరీరమును ఆశ్రయించుకొనియుండును.

అయినను, పంచేంద్రియప్రవృత్తికి 'నాత్మమనసో స్సన్నికర్షాభావే ప్రత్యక్షోత్పత్తిః' (న్యా.సూ. 2.1.21) ఆత్మ మనో సంబంధము లేకున్న దర్శనాదిప్రవృత్తి లేర్పడననురీతి ప్రత్యక్ష జ్ఞానోత్పత్తికి ఆత్మమనముల సంబంధ మత్యంతావసరము. రెండింటి సంబంధమనుతోడనే వాని అన్యత్వము స్ఫురించురీతి సచ్చట ఆత్మమనముల అన్యత్వము స్పష్టము. 'యుగపత్ జ్ఞానానుత్పత్తిః మనసో లింగం' (న్యా.సూ. 1.1.16) ఒక్కొక్క-కాలమున ఒక్కొక్క- జ్ఞానమునుమాత్రమే ఆత్మకొసంగుట మనస్సుయొక్క- లక్షణముగాన 'జ్ఞానాయూగపద్యా దేకం మనః' (న్యా. సూ. 3.2.56) ఏకజ్ఞానస్ఫురణముచే నేకమై 'యుధ్యోక్త హేతుత్వాచ్చాణు' (న్యా. సూ. 3 2.59) పూర్వోక్తకారణ ములవలన అణువై 'అంతఃశరీరవృత్తిత్వాత్ మనసః' (న్యా. సూ. 3.2.26) అంతఃశరీరానువర్తియై మనస్సు ఆత్మ కుపయుక్త మగుచుండును. అనేకేంద్రియజన్యమగు వివిధజ్ఞానముల మనస్సు ఒకేకాలమున గ్రహించినట్లు తోచునుగాని 'అలాత చక్రదర్శనవత్తదుపలబ్ధిరాశుసంచారాత్' (న్యా. సూ. 3.2.58) అలాతచక్రమువలె మనస్సుగూడ త్వరితగతి సంచరించుటచే అట్లు తోచుచున్నది. కాని 'పారతంత్ర్యాత్ అకృతభాగ్య మాత్' (న్యా. సూ. 3 2.38) మనస్సు ఆత్మకుచెంది పరతంత్ర మగుటచే స్వలభోక్తృత్వమును అది పొందజాలదు. అందుచే ఆత్మకు మనస్సు యిందియములమూలముగ జ్ఞానోపలబ్ధినికలుగ జేయుచున్నది. 'ఆత్మా మనసా సంబధ్యతే, మన ఇంద్రియేణ'

ఇంద్రియం సర్వార్థైః సన్నికృష్టమితి ఆత్మేంద్రియమనోఽర్థ సన్నికర్షేభ్యో యుగపత్ గ్రహణాని స్యుః।'(న్యా. భా. 3.1.56) ఆత్మ మనస్సుచే సంబంధమునొందును. మనస్సు యింద్రియ ములచేతను,విషయార్థములచే నింద్రియములును సంబంధించునని అర్థము.అట్లు ఆత్మయే మనస్సుయింద్రియార్థములకలియికచే ఒకే కాలమున గ్రహణము గావించును. 'నేంద్రియార్థయోస్తద్వినా శోపి జ్ఞానావస్థానాత్' (న్యా. సూ. 3.2.18) ఇంద్రియములు తదర్థములుగూడ నశించినను జ్ఞానముండుటచే నది ఇంద్రియాదు లకు జెందనిదై, 'న మనసః' (న్యా.సూ. 3.2.19) మనస్సునకు కూడ అన్వయింపక నిత్యస్వభావముగల్గియున్న ఆత్మకే చెంది యున్నది.

ఇంతవరకు వివరింపబడిన సృష్టికి భూతాదిమహాపర్యం తము నాధారముగ ఉపాదానముగ 'పరం వా త్రుటేః' (న్యా.సూ. 4.2.17) విభజనమున కతీతమగు అణుసముదాయ మున్నది. ఆయణువు 'అతీంద్రియత్వాదణూనాం' (న్యా.సూ. 2.1.36) ఇంద్రియగోచరముగాక యెప్పుచున్నది. అట్లు గోచరింపనిది కాకపోయినను 'నాణు నిత్యత్వాత్' (న్యా.సూ. 2.2 24) అణువు నిత్యమైనదిగా నుండును. ఆయణుసముదా యము పరిమండలమనబడుచు సర్వసృష్టికి ఉపాదానకారణ మగుచున్నది.

ఇట్లు అణునిర్మితమైన సృష్టి పరిత్యక్షాదిపరిమాణగోచ రముగాన నది శూన్యముకాదు. 'స్వప్న విషయాభిమానవద యం పరిమాణపరిమేయాభిమానః' (న్యా. సూ. 4. 2. 31)

ప్రమాణప్రమేయాదులు స్వప్నతుల్యమనియు 'మాయాగంధర్వనగర మృగతృష్ణికావద్యా (న్యా.సూ. 4.2.34.) మాయయు నియు, గంధర్వనగరము, మృగతృష్ణవంటిదని యనుటయు 'హేత్వభావాదసిద్ధిః' (న్యా. సూ. 4.2.33) సరియగు కారణము గానుపింపమిచే యథార్థముగాదు. అనగా సృష్టి సత్యమైనదేయని తాత్పర్యము.

అపవర్గము

పూర్వోక్తచందము ఆత్మగుణపట్కములో జ్ఞానము రాజిల్లుచు, ప్రవృత్తికాలమున రాగాదికమున కుపయుక్తమై ప్రాపంచికానుభూతిని ఆత్మకు లభింపజేయును. మరల 'బాధనాలక్షణం దుఃఖం' (న్యా. సూ. 1.1.21) బాధించులక్షణమైన దుఃఖమేగాక, 'దుఃఖవికల్పే సుఖాభిమానాచ్చ' (న్యా. సూ. 4.1.58) దుఃఖమునకు నామాంతరమైన సుఖముగూడ దుఃఖమేయగుట గాంతుము. ఎట్లన యథార్థముగ సుఖమన పరమపురుషార్థమే యయినను. సుఖమే నిఃశ్రేయసమై యుండినను, మిథ్యాసంకల్పవిశేషముచే సుఖముకొరకై విషయముల రక్తికముకాగా విషయసుఖము గలుగును. ఆసుఖముమూలమున జన్మజరావ్యాధిమొదలగు అనేకవిధములగు దుఃఖము కలుగుటచే 'తం దుఃఖవికల్పం సుఖమిత్యభిమన్యంతే' (న్యా. భా. 4.1 58)ఆదుఃఖరూపమును సుఖమని అభిమానించుచున్నారు. అనగా విషయసుఖము దుఃఖరూపమేయగుటచే 'వివిధబాధనాయోగాత్ దుఃఖ

మేవ జన్మోత్పత్తిః' (న్యా. సూ. 4.1.55) వివిధబాధాయుతము గాన దుఃఖమే దుఃఖకారణమై జన్మనే బాధాయుత మొనర్చు చున్నది.

అందుచే 'దోషనిమిత్తానాం తత్త్వజ్ఞానాదహంకారనివృత్తిః' (న్యా సూ. 4.2.1.) దోషకారణముల యథార్థతత్త్వజ్ఞాన మువలన అహంకారము నివృత్తమగును. రాగద్వేష మోహములే దోషములని పూర్వమే గ్రహించియుంటిమి. అవి సంసారహేతుకములు. అందుచే వాని జ్ఞానమువలన వాని కాధారమైన అహంకారము అదృశ్యమగును. సర్వానర్థహేతు వగు మోహమే 'అహమస్మీతి మోహోఽహంకార ఇతి' (న్యా. భా. 4.2.1.) అనుసరించి అహంకార మనబడుచున్నది. అహంకారమనగ 'అనాత్మానం ఖల్వహమస్మీతి పశ్యతోదృష్టి రహంకారః' (న్యా. భా. 4.2.1) అనాత్మయగు శరీరేంద్రియా దుల తానుగా చూచుదృష్టియే యహంకారమని భాష్యనిర్వచ నము. 'కిం పునస్తన్మిథ్యాజ్ఞానం? అనాత్మన్యాత్మగ్రహాః' (న్యా. భా. 4.2.1) మరల మిథ్యాజ్ఞానమెద్ది? అనాత్మను ఆత్మగ గ్రహించుటయని వాత్స్యాయన వాక్యము. ఈమిథ్యాజ్ఞానమే సంసారబీజముగనున్నది. ఆమిథ్యాజ్ఞాననివారణమునకు 'తదిదం తత్త్వజ్ఞానం తద్విషయ ముత్పన్నమహంకారం నివర్తయతి' (న్యా.భా.4.2.1.) చేని కలిమివలన అహంకారము నివర్తించునో అది తత్త్వజ్ఞానమని నిర్వచనము. అట్టి తత్త్వజ్ఞానము వలన దుఃఖ జన్మప్రవృత్తిదోషమిథ్యాజ్ఞానరహిమగు అపవర్గము ప్రాప్తిం చునుగాన 'మిథ్యోపలబ్ధి వినాశః తత్త్వజ్ఞానాత్' (న్యా. సూ. 4.2.35) తత్త్వజ్ఞానముచే మిథ్యాజ్ఞానము నశించునని చెప్పబడి

యున్నది. 'యదా తు తత్త్వజ్ఞానాన్మిథ్యాజ్ఞానమపైతి, తదా మిథ్యాజ్ఞానాపాయే దోషా అపయంతి, దోషాపాయే ప్రవృత్తిరపైతి, ప్రవృత్త్యపాయే, జాన్మాపైతి, జన్మాపాయే దుఃఖ మపైతి, దుఃఖాపాయే చ ఆత్యంతికోపవర్గో నిఃశ్రేయసమితి' (న్యా.భా.1.1.2) తత్త్వజ్ఞానమువలన మిథ్యాజ్ఞానము నశించును. అంత దోషములు నశించును. అందుచే ప్రవృత్తి లోపించును, దాన జన్మ కలుగదు, జన్మ నశింపగా దుఃఖనిరాసము కలుగును, దుఃఖరాహిత్యమే నిఃశ్రేయసమగు అపవర్గము ప్రాప్తించు నని భాష్యకారులు వివరించియున్నారు. 'తత్త్వజ్ఞానాచ్చ మోహనివృత్తౌ రాగద్వేషానుత్పత్తి రిత్యేకప్రత్యనీకభావోత్పత్తిః ఏవం చ కృత్వా తత్త్వజ్ఞానాత్ దుఃఖజన్మప్రవృత్తిదోష మిథ్యాజ్ఞానానామిత్యుత్తరోత్తరాపాయే తదనంతరం భావా దపవర్గ' (న్యా. భా. 4.1.6) తత్త్వజ్ఞానమునలన వరుసగా ఉత్తరోత్తరాపాయమునలన దుఃఖజన్మప్రవృత్తిదోష మిథ్యాజ్ఞానములు అంతర్గితములగును. అంత అపవర్గము చేకూరును అనియు భాష్యకార వివరణము.

'సమాధి విశేషాభ్యాసాత్' (న్యా సూ.4.3.38) ప్రత్యేక సమాధి అభ్యాసము వలన తత్త్వజ్ఞానము స్థిరపడును. 'నిద్రా విక్షేపాది దోషవినిర్ముక్తిః సమాధిః' (న్యా. భా. ఖద్యోత-4.2.38) నిద్రాది దోషరహితస్థితియే సమాధి యని నిర్వచింప బడుచున్నది. 'ఆత్మసంస్థాత్మా యస్మాదేకస్మిన్ శరీరే ధర్మం చరిత్వా...స్వర్గ దేవేషూపపద్యతే, అధర్మం చరిత్వా...నరకేషూపపద్యతే' (న్యా. భా. 3.2.39) ఆత్మ ధర్మమున బ్రవర్తించుచో స్వర్గమును అధర్మపరివర్తనమున నరకమును బొందుటచే

దోషవివర్జితత్వమునొంద 'న పరినృత్తిః పరితసంధానాయ హీన క్లేశస్య' (న్యా సూ. 4.1.64) క్లేశములు నశించినవాని ప్రవృత్తి నాశమునకు దారిదీయుదుకాన పరిపమతఃక్లేశనాశము గావింప వలెను. అనగా రాగద్వేషాదుల నశింపజేయువలెనని తాత్పర్యము. దానికై 'జన్మన ఏవేదం సుఖసాధనస్య దుఃఖాను షంగాత్ దుఃఖేనాఽవిపరీతాద్వివిధబాధనాయోగాత్ దుఃఖ మితి సమాధిభావన ముపదిశ్యతే' (న్యా.భా. 1.1.9) జన్మమున సుఖసాధనమునకు దుఃఖము అంటియుండుటయు దానినుండి విడివడకుండుటయు నను ద్వివిధబాధలవలన దుఃఖమే జన్మమని సమాధిభావన జనించును. 'సమాహితో భావయతి,భావయ న్నిర్విద్యతే,నిర్విణ్ణస్యవైరాగ్యం, విరక్తస్యాఽపవర్గ ఇతి'(న్యా.భా. 1.1.9)అట్లు సమాహితచిత్తమున భావింప భయ ముద్భవించును. దాన వైరాగ్యమును వైరాగ్యముచే అపవర్గమును గలుగునని భాష్యవచనము. 'మిథ్యాజ్ఞానాత్సంసార'మును'తత్త్వజ్ఞానాదప వర్గ'ము గలుగునని యర్థము. ఇట్టి సమాధిస్థితియైనను 'పూర్వకృతఫలానుబంధాత్ తదుత్పత్తిః' (న్యా. సూ. 4.2.41) అనురీతి పూర్వజన్మకృత ఫలానుబంధముచేతనే కలుగును. దాని నభ్యసించుటకు 'అరణ్యగుహాపులినాదిషు యోగాభ్యాసోప దేశః' (న్యా. సూ. 4 2.42) అరణ్యము గుహ ఇసుకదిబ్బలపై యోగాభ్యాసము చేయవలెనని బోధించుచున్నది 'తదర్థం యమనియమాభ్యామాత్మసంస్కారో యోగాధ్యాత్మ విధ్యుపా యైః' (న్యా. సూ.4.2.46) యమనియమాభ్యాసములచే ఆత్మ సంస్కరణము గావించుచు విధికృత్యముల నవలంబింపవలయును.

అనగా 'త్రయో ధర్మస్కంధా యజ్ఞోఽధ్యయనం దానమితి, ప్రథమస్తప ఏవ ద్వితీయో బ్రహ్మచర్యాచార్యకులవాసీతి, తృతీయోఽత్యంతమాత్మాన మాచార్యకులేఽవసాదయన్ సర్వే ఏవైతి పుణ్యలోకా భవంతి బ్రహ్మసంస్థోఽమృతత్వమేతి' (న్యా. భా. 4 1.60) ధర్మము త్రివిధము. యజ్ఞ అధ్యయన దానము లనబడును. మొదటిది తపము, రెండవది ఆచార్యకులవాస మగు బ్రహ్మచర్యము, తృతీయము ఆచార్యసన్నిధానమున సర్వ దోషముల నిర్మూలింపగ పుణ్యలోకప్రాప్తి బ్రహ్మసంస్థితియగు అమృతత్వమును గలుగును. ఈ 'జ్ఞానగ్రహణాభ్యాస స్తద్విద్భిశ్చ సహ సంవాదః' (న్యా.సూ. 4.2.47) అపవర్గలాభము నకై న్యాయవిద్య నభ్యసించి అనుష్ఠించి, తద్విద్వాంసులతో జర్చించుచుండనలెను. అదియునుగూడ అనసూయాపరుల తోడనే పరిసంగింపవలయుననియు నాదేశింపబడియున్నది. ఈ విధముగా సమాధిసాధన సద్గురుసన్నిధానమున గావింప అప వర్గము గలుగును.

'తదత్యంతవిమోక్షోఽపవర్గః' (న్యా. సూ. 1.1.22) సర్వబాధా కారణమగు దుఃఖమునుండి విమోక్షమే అపవర్గమని తాత్పర్యము. దీనినే 'దుఃఖాదీనామపవర్జన మపవర్గః' (అమర కోశ 1.145) దుఃఖాదులను నశింపజేయుటే అపవర్గమని అమర వాక్యము. అదియే మోక్షమనియు ననబడును. అనగా నిందు దుఃఖకారణములగు జన్మప్రవృత్తిదోష మిథ్యాజ్ఞానములు గూడ సమసిపోవును. 'సుషుప్తస్య స్వప్నాదర్శనే క్లేశాభావవదపవర్గః' (న్యా. సూ. 4.1.63) అచ్చట స్వప్నాదులు లేక

సుషుప్తియందుండువాని కెట్టి క్లేశాదులులేవో అటులే అప వర్గమునందును క్లేశాదులు అభావమగును. క్లేశములు లేక పోగా 'న ప్రవృత్తి ప్రతిసంధానాయ హీనక్లేశస్య' (న్యా. సూ. 4.1.64) హీనక్లేశునకు పునఃప్రవృత్తియు గలుగదు. అట్టి పరమశ్రేయోరూప నిశ్శ్రేయసస్థితిని బొందుటయే అపవర్గము నాబడును. అందు ఋణత్రయము పూర్వమే 'బ్రహ్మచర్యేణ ఋషిభ్యో, యజ్ఞేన దేవేభ్య,ప్రజయా పితృభ్య' బ్రహ్మచర్యముచే ఋషులయొక్కయు, యజ్ఞాదులచే దేవతల యొక్క,సంతానముచే పితృదేవతలయొక్క ఋణములు నశించెను గాన అపవర్గమున నవియు అభావమే యగును. కాన పై పరివృత్తుల కన్నింటికి నాధారభూతమైన ఆశ్రయమై శరీర మనస్సులును వాని సంయోగములునుగూడ 'తదభావాచ్చాప వర్గ' (న్యా. సూ. 3. 2. 25) అనురీతి అపవర్గమున లేకుం డును. దీని నంతటిని వాత్స్యాయనుడు చక్కగ యిట్లు వివరించి యున్నాడు. 'కామవిషయా ఇంద్రియార్థా ఇతి సూపాదయ ఉచ్యంతే, తే మిథ్యాసంకల్పమానా రాగద్వేషమోహాన్ పరివర్తయంతే' (న్యా.భా. 4.2.2) కామవిషయములగు ఇంద్రి యార్థములే రూపాదులనబడును. అవి మిథ్యాసంకల్పములు కాగా రాగద్వేషమోహములను పరివర్తింపజేయును. 'తాన్ పూర్వం ప్రసంచక్షీత తాంశ్చ ప్రసంచక్ష్మాణస్య రూపాదివిషయో మిథ్యాసంకల్పో నివర్తతే। తన్నివృత్తావధ్యాత్మం శరీరాది ప్రసంచక్షీత। తత్ప్రసంఖ్యానాదాధ్యాత్మవిషయోఽహంకారో

నివర్తతే। సోఽమ మధ్యాత్మం బహిశ్చ వివిక్తచిత్తో విహరన్ ముక్త ఇత్యుచ్యతే।' (న్యా. భా. 4.2.2) ముందు వానిని పరిశీలింపుము. వాని పరిశీలింపగా రూపాది విషయములతోగూడిన మిథ్యాసంకల్పము నివర్తించును. అది నివర్తింపగా తనవియగు శరీరాదుల ధ్యానింపుము. అట్లు ధ్యానింపగా వానికంటియుండు అహంకారము నశించును. ఇట్లు బాహ్యాంతరముల బరిశీలించి విరక్తచిత్తుడై విహరింపగా వాని ముక్తుడందురు. అట్టి స్థితియే సర్వసంసార కారణరహితస్థితియే సంపూర్ణ శ్రేయో విభూతియగు నిశ్శ్రేయసస్థానము.

ఈశ్వరుడు

మొత్తము న్యాయదర్శన పంచశతాధికసూత్రములలో నాలుగుసూత్రములలోమాత్రమే ఈశ్వరప్రస్తావన గలదు. అందు గూడ సూత్రత్రయము పూర్వపక్షసంబంధము. కాన సిద్ధాంతము నకు ఈశ్వరపరసూత్రము ఒక్కటిమాత్రమే యగుచున్నది. అందుచే న్యాయదర్శనము ఈశ్వరప్రసక్తి కెట్టి ప్రాధాన్యతయు నిస్వక న్యాయాంతర్భాగములగు పదునాఱు తత్త్వముల బోధించుచు, న్యాయమందు అవర్ణితాంశములకై 'తత్ప్రామాణ్యమాప్తప్రామాణ్యాత్' (న్యా.సూ. 2.1.68) ఋషుల ప్రామాణ్యతవలన వేదమే ప్రమాణముగాన అందు చూడనగునని యన్నటుల గౌతముడు సూత్రరచనము గావించి తృప్తి చెందెను.

అనగా ఈశ్వరాది ప్రతిపాదనవిషయము తన దర్శనవిషయము కాకుండుటచే అందరికి ప్రామాణ్యము నాపాదించిన వేదమునే చూడు డని ఆతని సలహా. కాని ఉత్పత్తివిషయ చర్చాసందర్భమున నశించినవానినుండి ఉత్పత్తి అసంబద్ధమని వచించుచు, 'ఆత్మ నిత్యత్వే పేత్యభావ సిద్ధిః' (న్యా. సూ. 4.1.10) ఆత్మ నిత్య మగుటచే పునర్జన్మ సాధ్యమని తెలుపగా, ఉత్పత్తి నశ్వరము నుండి కలుగునని పూర్వపక్షము వచ్చెను. 'న వినష్టేభ్యోఽ నిష్పత్తేః' (న్యా. సూ. 4.1.17) నశించువానినుండి పుట్టుక కలుగనేరదని సిద్ధాంతము చేయును. అట్లు ఉత్పత్తికారణము మాతాపితలును, ఆహారమునుగూడ కాదని తీర్మానించుచు సృష్టికి 'పూర్వకృతఫలానుబంధాత్తదుత్పత్తిః' (న్యా .సూ. 3.2.60) పూర్వజన్మకృత కర్మయే ఉత్పత్తికి కారణముగ దర్శ నము తీర్మానించును.

కాని యీకర్మమాత్రమే దేహోత్పత్తికి కారణముగాదని నిశ్చయించుటకై 'ఈశ్వరః కారణం పురుషకర్మాఫల్యదర్శనాత్' (న్యా. సూ. 4.1.19) మానవకర్మ ఫలవంతము కాకుండుటయు కలదుగాన ఈశ్వరుడే కర్మఫలప్రదాత యను సూత్రమును దర్శనకర్త ప్రవేశపరచెను. ఈయర్థమును 'తత్కారికత్వా దహేతుః' (న్యా. సూ. 4.1.21) కర్మఫలప్రదాత ఈశ్వరుడగు టచే ఉత్పత్తికి మానవకర్మమాత్రమే కారణము కాజాలదని సిద్ధాంతము చేసెను. పూర్వసూత్రమున దీని వివరించుచు 'పురుషోయం సమీహమానో నావశ్యం సమీహాఫలం ప్రాప్నోతి తేనానుమీయతే పరాధీనం పురుషస్య కర్మఫలారా

ధనమితి, యదధీనం స ఈశ్వరః। తస్మాదీశ్వరః కారణమితి' (న్యా. భా. 4. 1. 19) పురుషుడు వాంఛించియు కర్మఫలమును బొందుటలేదు. అందుచే పురుషకర్మఫలము పరాధీనమై యున్న దని అనుమానితము. ఎవరికది అధీనమో అతడే ఈశ్వరుడు. అందుచే ఈశ్వరుడు ఉత్పత్తికి పరమకారణమని సిద్ధాంతము అని భాష్యకారులైన వాత్స్యాయనుడు సూత్రమును వివరించిరి. 'గుణవిశిష్టమాత్మాంతర మీశ్వరః' (న్యా భా.4.1.21) గుణముల గల ఆత్మకంతకుడై ఈశ్వరు డుండుననియు, 'అధర్మమిథ్యా జ్ఞాన ప్రమాదహీన్యా ధర్మజ్ఞానసమాధిసంపదా చ విశిష్ట మాత్మాంతర మీశ్వరః'(న్యా.సూ.4.1.21.)అధర్మాదులు నశిం పగా ధర్మజ్ఞానసమాధి సంపదలతోగూడి ఆత్మాంతరుడైనవాడు ఈశ్వరుడనియు, 'తస్య చ ధర్మసమాధిఫలమణిమాద్యష్టవిధమై శ్వరం' (న్యా. సూ. 4.1.21) ధర్మసమాధిఫలరూపమైన అష్ట సిద్ధులును ఈశ్వరునకు గలవనియు, మరియు 'పరిత్యాత్మనృత్రీన్ ధర్మాధర్మసంచయాన్ పృథివ్యాదీని చ భూతాని ప్రవర్తయతి' (న్యా. భా. 4.1.21) సర్వాత్మలవస్తువులను ధర్మాధర్మసంచయ మును, పంచభూతముల నతడు పరివర్తింపజేయుననియు వాత్స్యా యనుడు వివరించెను. అంతియగాక 'యథాపితాఽపత్యానాం తథా పితృభూత ఈశ్వరో భూతానాం' (న్యా.భా. 4.1.21) శిశువులకు తండ్రి ఎట్లుకారణమో అట్లు భూతములకు ఈశ్వరుడు కారణమనియు 'ఆగమాచ్చ దృష్టా బోద్ధా సర్వజ్ఞతా ఈశ్వర ఇతి' (న్యా.భా. 4.1.21) ఆగమము లకు దృష్టయు బోధకుడును సర్వజ్ఞుడును ఈశ్వరుడు అగుచు న్నాడు. 'బుద్ధ్యాదిభి శ్చాత్మలింగైర్నిరుపాఖ్యమీశ్వరం పరత్య

ఙ్ఞానుమానాగమ విషయాతీతం కః శక్తః ఉపపాదయితుం'(న్యా. భా. 4 1.21) ఆత్మలింగములైన బుద్ధ్యాదులచే ఈశ్వరుని గ్రహింపజాలమనియు, ప్రత్యక్షానుమానవేదముల కతీతమైన ఈశ్వరుని ఎవరు ఉపపాదించగలరు అని వాత్స్యాయనుడు భక్తప్రేతుడై పలికెను.

పై జర్చింపబడిన విషయముల ననుసరించి చూచినచో ఈశ్వరుడు భూతాధినాథుడై, సర్వజ్ఞుడై, అంతర్యామియై, నియంతయై, కర్మఫలప్రదాతయై సర్వప్రమాణముల కతీతుడై యొప్పారి, సర్వమునకు నిమిత్తకారణుడై యున్నాడని న్యాయదర్శనమతము.

న్యాయము

'ఙ్ఞానగ్రహణాభ్యాసస్తద్విద్యైశ్చ' (న్యా. సూ. 4.2.47) అపవర్గార్థము ఙ్ఞానబోధకమగు నీన్యాయదర్శనముయొక్క అవలంబనము అవసరమనియు, 'సహసంవాదః' (న్యాసూ.4.2.47) తచ్ఛాస్త్రవిద్వాంసులతో సంగముసూచ అవసరమనియు పూర్వగ్రంథమున వినియుంటిమి. అందుచే న్యాయదర్శన తాత్పర్యము నొకించుక నవలోకించెదముగాక!

గౌతమ తాపసచంద్రుడు ప్రథమసూత్రమునందే న్యాయమున కంగములగు షోడశతత్త్వముల దెల్పి వానివలన మాత్రమే తత్త్వజ్ఞానమనియు, నిశ్శ్రేయససిద్ధియనియు ప్రారంభమునందే

ఎరింగించి యున్నాడు. ఆపదునాకు విషయములే గ్రంథాంతము వరకు వివరింపబడియున్నవి. అనగా ప్రథమసూత్రము ప్రమాణాది షోడశకమును ప్రతిపాదింప ద్వితీయము అపవర్గమును నిర్వచింప పరిభూధ్యాయ ప్రథమాహ్నిక స్మృతీయసూత్రము షోడశకమున కాదినగల ప్రమాణనిర్వచనముతో భాగారంభించి, పంచమాధ్యాయ ద్వితీయాహ్నికమున నిమవనరెండవసూత్రము కథాదోష్టనిరూపణ మనబడు నిగ్రహస్థానవ్యు వివరణముతో గ్రంథము సాంతము నొందుచున్నది. ప్రథమసూత్రి షోడశక మున నిగ్రహస్థానమే తుదిగా నున్నదని గ్రాహ్యము. అందుచే నీన్యాయదర్శనమున ప్రమాణాది షోడశక విచారమే ప్రధానాంశమని వ్యక్తము.

'పరిమాణ ప్రమేయ సంశయ ప్రయోజన దృష్టాంత సిద్ధాం తావయవ తర్క నిర్ణయ జల్ప వితండ హేత్వాభాస చల జాతి నిగ్రహస్థాన' (న్యా. సూ. 1.1.1)ములే షోడశవిషయములు. వాని నొక్కొక్కదాని క్లుప్తముగ జూడ యున్నంచెవముగాక!

'ప్రత్యక్షానుమానోపమానశబ్దాః ప్రమాణాని' (న్యా. సూ. 1.1.3) అనునట్లు ప్రమాణము చతుర్విధమై యున్నది. 'ఇంద్రియార్థసన్నికర్షోత్పన్నం జ్ఞానమవ్యపదేశ్య మవ్యభిచారి వ్యవ సాయాత్మకం ప్రత్యక్షం' (న్యా. సూ. 1.1.4) ఇంద్రియవిషయ సంబంధమేర్పడి, స్పష్టమై నిర్దుష్టమై నిశ్చయమైనదై యుండు జ్ఞానము ప్రత్యక్షము నాబడును. అనగా 'అక్షస్యాక్షస్య ప్రతివిషయం వృత్తిః ప్రత్యక్షం' (న్యా. భా. 1.1.3) కంటికి గోచరించు ప్రతివిషయవృత్తియు ప్రత్యక్షము అని అర్థము.

'మితేన లింగేనార్థస్య పశ్చాన్నానమనుమానం' (న్యా. భా. 1.1.5) మితమైన గుణములద్వారా, అర్థమును తెలియుట అనుమానమగును. ఈయనుమానము 'అథ తత్పూర్వకం త్రివిధ మనుమానం పూర్వవచ్ఛేషవత్సామాన్యతోదృష్టం చ' (న్యా. సూ. 1.1.5) పూర్వవత్, శేషవత్, సామాన్యతోదృష్టము నారీతి అనుమానము త్రివిధము. అందు 'పూర్వవిదతి-యత్ర కారణేన కార్యమనుమీయతే యథా మేఘోన్న త్యా భవిష్యతి వృష్టిరితి' (న్యా. భా. 1.1.5) పూర్వవత్తనగ - కారణముచే కార్యమును అనుమానించుట యగును. ఎట్లన మేఘము తెస్ప వగ నుంటచే వర్షము రాగలదని యనునట్లు 'శేషవత్తత్-యత్ర కార్యేణ కారణ మనుమీయతే, పూర్వోదకవిపరీతముదకం నద్యాః పూర్ణత్వం శీఘ్రత్వం చ దృష్ట్వా స్రోతసోఽనుమీయతే భూతావృష్టిరితి' (న్యా. భా. 1.1.5) శేషవత్తన కార్యమూల మున కారణము ననుమానించుట యగును. నదిలో శీఘ్రగతి విపరీతముగ ప్రవహించు నీరమునుగాంచి వర్షము కురిసెనని సోతపలన గ్రహించుట యగును. 'సామాన్యతోదృష్టం-వ్యాప్తిపూర్వకమన్యత్ర దృష్టస్యాన్యత్ర దర్శనమితితథా చాఽది త్యస్య తస్మాదస్య ప్రత్యక్షాఽప్యాదిత్యస్య వ్యాప్తిరితి' (న్యా. భా. 1.1.5) సామాన్యతోదృష్టమన, తిరుగుటకుపూర్వము అన్యత్ర గోచరించి మరల అన్యత్ర గానుపించుట ఆదిత్యునివలె, అందుచే ఆదిత్యుడు తిరుగుచున్నాడని తీర్మానించుట.వీనినే మరల మరొక విధముగా వర్ణింపబడియున్నది. ధూమదర్శనమున అగ్ని ననుమానించుట పూర్వవత్తనియు, పరిశేషమువలెనే అనుమానించుట, అనగా శబ్దగుణ విభాగముచేసి దాని ద్రవ్యము కాదనియు,

కర్మకాదనియు, లేనిగుణముల తొలగదోసి, శబ్దగుణమును అనుమానించుట శేషవత్తని తాత్పర్యము. సామాన్యతో దృష్టమున, అపరోక్షమైనను, లింగలింగులు సంబంధమును, లింగముయొక్క సామాన్యత్వమును గ్రహించి లింగిని అనుమానించుట, ఆత్మకు ఇచ్ఛాదులు గుణములుగా అనుమానించుట యగును. ఇచ్ఛాదులు గుణములు. అవి ద్రవ్యము నాశ్రయించియుండును అందుచే అవి ఆత్మసంబంధములు అని తీర్మానించుట సామాన్యతోదృష్ట మనబడుచున్నది.'సద్విషయం చ ప్రత్యక్షం సదసద్విషయం చానుమానం' (నా. భా. 1.1.5) సద్విషయముల గ్రహించుట ప్రత్యక్షమనియు, సదసద్విషయముల గ్రహించుట అనుమానమనియు భాష్యకారుడు స్పష్టబరచెను. ఉపమానము 'ప్రసిద్ధసాధర్మ్యాత్సాధ్యసాధనం' (న్యా. సూ. 1.1.6) ప్రస్ఫుటములగు సామాన్యలక్షణముల ద్వారా సాధ్యమును సాధించుటయనియు నిర్వచింపబడియున్నది. అనగా పూర్వానుభూత వస్తుసాదృశ్యమున అన్యవస్తుజ్ఞానమును గ్రహించుట యగును. 'ఆప్తోపదేశ శబ్దః' (న్యా.సూ. 1.1.7) శబ్దప్రమాణమనగా ఆప్తోపదేశమే యగును. 'శబ్దః-శబ్ద్యతే నేనార్థ ఇత్యభిధీయతే జ్ఞాప్యతే' (న్యా.భా. 1.1.7) శబ్ద మనగ, అర్థమును తెలియబరచునదియును, నామకరణము చేయునదియునై యుండును అని భాష్య నిర్వచనము. మరల నీశబ్దము 'దృష్టాదృష్టార్థత్వాత్' (న్యా. సూ. 1.1.8) దృష్ట అదృష్టరూపముల ద్వివిధముగ నుండున్ను. దానిలో దృశ్యముయొక్క సంబంధము దృష్టశబ్దముగను 'యస్యాఽముత్ర ప్రతీయతే సోఽదృష్టార్థః' (న్యా. భా. 1. 1. 8) అముత్రవిషయము అదృష్ట

మనియు అర్థము. ఇట్లు బుషి లౌకికవాక్యవిభాగము చేయ బడియున్నది. శబ్దము పరోక్షార్థమునకాక ఆప్తవాక్యాధారమై యుండును గాన శబ్దము అనుమానమే అని సంశయించి, ఆ శబ్దము ఆప్తోపదేశసామర్థ్యమునలన శబ్దము అనుమానము కాద నియు చర్చించుచు 'మంత్రాయుర్వేదప్రామాణ్యాచ్చ తత్ప్రామాణ్యమాప్తప్రామాణ్యాత్' (న్యా సూ. 2.1.68) మంత్రము ఆయుర్వేదములవలె ఆప్తుల ప్రామాణ్యమునలన శబ్దము ప్రామాణిక మేయని శ్రుతిని గూడ శబ్దప్రమాణమున కన్వయించుచు దర్శనము వివరించెను. అంచేతనే 'శ్రుతిప్రామాణ్యాచ్చ' (న్యా. సూ. 3.1.32) శ్రుతిప్రమాణమువలనగూడ అని న్యాయదర్శనకారుడు శ్రుతిని ప్రమాణముగా నైకొనియున్నాడు.

పైన చర్చించబడిన ప్రమాణములకు 'ఆత్మశరీరేంద్రియార్థబుద్ధిమనఃప్రవృత్తిదోషప్రేత్యభావఫలదుఃఖాపవర్గాస్తు ప్రమేయం' (న్యా.సూ 1.1.9) ఆత్మ, శరీరము, యింద్రియములు, విషయములు, బుద్ధి, మనస్సు, ప్రవృత్తి, దోష, పునర్జన్మ, ఫల, దుఃఖము, అపవర్గములు ప్రమేయములుగా నుండును. ప్రమాణములచే గ్రహింపబడునదే ప్రమేయమని గ్రాహ్యము. 'సమానానేకధర్మోపపత్తేర్విప్రతిపత్తేరుపలబ్ధ్యనుపలబ్ధ్యవ్యవస్థాతశ్చవిశేషాపేక్షో విమర్శ సంశయః' (న్యా. సూ. 1.1.23) అనేకవస్తువుల సామాన్యధర్మములచేతను, ఏవస్తువునకును సామాన్యము గాని ధర్మములచేతను, క్రమగ్రహణము లేకుండుటచే అగ్రహణంబు కలుగగ,వస్తుప్రత్యక్ష నిజతత్త్వమును గ్రహింప సందేహించుటయే సంశయమగును. 'యమర్థమధికృత్య ప్రవర్తతే

తత్ ప్రయోజనం' (న్యా. సూ. 1.1.24) ప్రవర్తనాగమ్యముగ నేది యుండునో అది ప్రయోజనము. 'లౌకిక పరీక్షకాణాం యస్మిన్నర్థే బుద్ధిసామ్యం స దృష్టాంతః' (న్యా. సూ. 1.1.25) పండితపామరుల కేవస్తువు సామాన్యమో అది దృష్టాంతమగును. 'తంత్రాధికరణాభ్యుపగమసంసిద్ధిః సిద్ధాంతః' (న్యా.సూ.1.1.26) ప్రత్యేక తంత్రవిధానముల అన్వయముల ననుసరించియుండునది సిద్ధాంతము. సర్వతంత్రసిద్ధాంత, ప్రతితంత్రసిద్ధాంత, అధికరణ సిద్ధాంత, అభ్యుపగమసిద్ధాంత రూపమున నది చతుర్విధము. అందు 'సర్వతంత్రావిరుద్ధస్తంత్రేఽధికృతోఽర్థః సర్వతంత్ర సిద్ధాంతః' (న్యా. సూ. 1.1.2) ఏతంత్రముచే వ్యతిరేకింప బడక కనీసము ఒకతంత్రముచే గ్రహింపబడినది సర్వతంత్ర సిద్ధాంతమగును. 'సమానతంత్రసిద్ధః పరతంత్రాసిద్ధః ప్రతి తంత్రసిద్ధాంతః' (న్యా. సూ. 1.1.29) సమానతంత్రసమ్మతమై పరతంత్రఖండితమైనది ప్రతితంత్రసిద్ధాంతము నాబడును. 'యత్సిద్ధావన్యప్రకరణసిద్ధిః సోఽధికరణసిద్ధాంతః' (న్యా. సూ. 1.1.30) ఏ సిద్ధాంతమును గ్రహించినచో మరొక సిద్ధాంతము గ్రాహ్యపడునో అది అధికరణసిద్ధాంతము. 'అపరీక్షితాభ్యు పగమాత్తద్విశేషపరీక్షణ మభ్యుపగమసిద్ధాంతః' (న్యా. సూ. 1.1.31) అవిస్పష్టమై పరీక్షానంతరము సిద్ధించునది అభ్యుప గమ సిద్ధాంతముగా నీ సిద్ధాంత చతుష్టయము వివరింపబడి యున్నది.

షోడశకమున 'అవయవ' అనునది సప్తమము. ఇది న్యాయశాస్త్రమునకు శిరస్సువంటిది. దీనికే న్యాయమనియు, దీనినలననే యీశాస్త్రమునకు న్యాయనామ ముత్పన్నమనియు కొందరి అభిప్రాయము. దీనిని ప్రత్యేకముగ గ్రహింప నత్యం తావసరము. 'ప్రతిజ్ఞా హేతూదాహరణోపనయనిగమనాన్యవ యవాః' (న్యా సూ.1.1 3) అని అవయవ నిర్వచనము. దానికి ప్రతిజ్ఞ, హేతు, ఉదాహరణ, ఉపనయ, నిగమనములు అయి దును అంగము లగుచున్నవి. 'సాధ్యనిర్దేశః ప్రతిజ్ఞా'(న్యా.సూ. 1.1.33) దేని నిర్ధారణము గావింపనలయునో దానిని నిర్దేశిం చుట ప్రతిజ్ఞ యనబడును. 'ప్రతిజ్ఞాపనీయేన ధర్మేణ ధర్మిణో విశిష్టస్య పరిగ్రహనచనం ప్రతిజ్ఞా' (న్యా. భా. 1.1.33) గ్రహిం పబడు ధర్మములచే ధర్మియొక్క విశిష్టతను గ్రహించునచనమే ప్రతిజ్ఞ, అని భాష్యకార వచనము. 'ఉదాహరణసాధర్మ్యా త్సాధ్యసాధనం హేతుః' (న్యా.సూ. 1.1.34) సోదాహరణ ముగ సాధర్మ్యనిరూపణమున సాధ్యమును సాధింప యత్నమే హేతువు. ఉదాహరణములద్వారా సామాన్యముగ సాధ్యధర్మ ముల సాధనయు, గ్రహణమును హేతువని భాష్యము. అట్లే యుదాహరణమునగల 'వైధర్మ్యాత్' (న్యా.సూ.1.1 35)విరుద్ధ ధర్మములద్వారా సాధ్యసాధనము గావించుటయుగూడ హేతువే యగును. హేతువునకు ఆధారమైనది ఉదాహరణము. అది 'సాధ్యసాధర్మ్యాత్తద్ధర్మ్మభావీ దృష్టాంత ఉదాహరణ' (న్యా.సూ. 1.1.36) సాధ్యముయొక్క సామాన్యధర్మమునుగలిగి నిర్ణయింప వలసిన ధర్మము అందుండిన దృష్టాంతమును ఉదాహరణ మందుము. ఈ ఉదాహరణము సాధర్మ్యమునగాక, 'తద్విపర్య

యాద్వా' (న్యా. సూ. 1.1.37) నిర్ణయింపనగు ధర్మము లేకుండుటనుగూర్చి యుదాహరణముగూడ నుండదగును. పైవిధ ముగ 'ఉదాహరణాపేక్షస్తథే త్యుపసంహారో న తథేతి వా సాధ్యస్యోపనయః' (న్యా. సూ. 1.1.38) ఉదాహరణము నను సరించి సాధ్యమును అవును కాదనురీతి సమాప్తిచేయుట ఉపనయ మందురు. ఇట్లుపనయింపబడిన దానిని 'హేత్వపదేశాత్ప్రతి జ్ఞాయాః పునర్వచనం నిగమనం' (న్యా. సూ. 1.1.39) సహే తుకముగ ప్రతిజ్ఞను పునరుక్తిచేయుట నిగమన మనబడును.

మరల పోడశకమున 'అవిజ్ఞాతతత్త్వేర్థే కారణోపపత్తితస్తత్త్వజ్ఞానార్థ మూహస్తర్కః' (న్యా.సూ. 1.1.40) తెలియ బడని యథార్థవస్తుధర్మమును గ్రహించుటకై నుపయోగించిన యూహ తర్కమని అన్వయము. 'విమృశ్య పక్షప్రతిపక్షాభ్యాం అర్థావధారణం నిర్ణయః' (న్యా.సూ.1.1.41)ప్రతిపక్షపక్ష విమర్శ గావించి సమస్యను నిర్ణయించి, సందియపు నివారణ గావించుటయు నిర్ణయముగ నిర్వచించిరి. పక్షప్రతిపక్షములలో నేదేని నొకదాని నవలంబించి పూర్వవిధమున చర్చగావించుట వాద మనుటకు 'ప్రమాణతర్కసాధనోపాలంభస్సిద్ధాంతావిరుద్ధః పంచావయవోపపన్నః పక్షప్రతిపక్షపరిగ్రహో వాదః'(న్యా సూ. 1.2.1.) అనుసూత్రము చెప్పబడియున్నది. 'యథోక్తోపపన్న శ్ఛలజాతినిగ్రహస్థానసాధనోపలంభో జల్పః' (న్యా సూ.1.1.2) పూర్వోక్తమైన ప్రతిజ్ఞాదుల సమర్థించుచు జయించుటకై, ఛల జాతి నిగ్రహస్థానముల నుపయోగించి ఎదుర్కొనుటను జల్ప మందురు. 'స ప్రతిపక్షస్థాపనాహీనో వితండ' (న్యా. సూ. 1. 2. 3) ఆజల్పమే ప్రతిపక్షఖండన రూపముగనున్న వితండ

మగును. 'స్వవ్యభిచార, విరుద్ధ, ప్రకరణసమ, సాధ్యసమ, కాలాతీతా, హేత్వాభాసాః' (న్యా.సూ.1.2.4) సవ్యభిచారము, విరుద్ధము, ప్రకరణసమ, సాధ్యసమ, కాలాతీతము, అనునట్లు హేత్వాభాస పంచవిధము. అందు 'అనైకాంతికః సవ్యభిచారః' (న్యా సూ. 1.2.5) అనేకనిర్ణయముల నుండునది సవ్యభిచారము. 'సిద్ధాంతమభ్యుపేత్య తద్విరోధి విరుద్ధః' (న్యా. సూ. 1.2.6) సవ్యభిచారమునకు వ్యతిరేకమైనది విరుద్ధము. 'యస్మాత్ప్రకరణచింతా స నిర్ణయార్థమపదిష్టః ప్రకరణసమః' (న్యా. సూ 1.2.7) ప్రశ్నమునే అనువదించునది ప్రకరణసమ. 'సాధ్యా విశిష్టః సాధ్యత్వాత్సాధ్యసమః' (న్యా.సూ. 1.2.8.) సాధ్యము వలేనే అనిశ్చితమగునది సాధ్యసమ. 'కాలాత్యయాపదిష్టః కాలాతీతః' (న్యా. సూ. 1.2.9) కాలాతీతమైనది కాలాతీత ముగ చెప్పంబడియున్నది. ఈఅయిదును హేతువులు కాకుండు టచే, హేత్వాభాసము లనబడియున్నవి.

'వచనవిఘాతోర్థ వికల్పోపపత్యా ఛలం' (న్యా. సూ. 1.2.10) ప్రత్యర్థివచనమున కనర్థకల్పనము గావించుట ఛలమని నామము. ఇది 'వాక్ఛలం సామాన్యఛల ముపచారఛల' (న్యా. సూ. 1.2.11) రూపమున త్రివిధము. అందు 'అవిశేషాభిహితేర్థే నకుర్తరభిప్రాయాదర్థాంతరకల్పనా' (న్యా.సూ. 1.2.12) పదమున స్పష్టార్థము నుపయోగింప వక్తయొక్క అభిప్రాయమునకు భిన్నార్థకల్పనము గావించుట వాక్ఛల మందుము. 'సంభవతోర్థస్యాతిసామాన్యయోగా దసంభూతార్థ కల్పనా' (న్యా. సూ. 1.2.13) అసామాన్యము నాధారముగా గొని సామాన్యమునకు అసంభవత్వకల్పనము సామాన్యఛల

మనబడును. 'ధర్మవికల్ప నిర్దేశేఽర్థసద్భావప్రతిషేధ' (న్యా. సూ. 1.2.14) ఆలంకారికముగ అన్వయార్థమున పదమునకు విరుద్ధముగ ముఖ్యార్థగ్రహణము గావించుట ఉపచారచ్ఛలమని నామము. ఇక 'సాధర్మ్యవైధర్మ్యాభ్యాం ప్రత్యవస్థానం' (న్యా. సూ. 1.2.18) సాధర్మ్యవైధర్మ్యముల నాధారముగ నైకొని ప్రతివాదము గావించుట జాతియని నిర్వచనము. పోడశకమున కడపటిదగు నిగ్రహస్థానము 'విప్రతిపత్తిరప్రతిపత్తిశ్చ' (న్యా. సూ. 1.2.19) అర్థగ్రహణాభావమున విరుద్ధార్థగ్రహణ కాలమున నుపయుక్తము. పూర్వోక్తమగు జాతి యిరువది నాలుగు విధములును, నిగ్రహస్థానము యిరువదిరెండు విధము లును, అగుట ఈ రెండింటి వివరణమునకై పూర్తిగ అయిదవ యధ్యాయమంతయు వినియోగింపబడియున్నది.

న్యాయదర్శన తాత్పర్యమంతయు ప్రమాణాది నిగ్రహ స్థానపర్యంత షోడశతత్త్వములు ప్రథమాధ్యాయమున ఆహ్నిక ద్వయమునసే నిర్వచింపబడియుండుటచే గొందరు పండితులు ప్రథమాధ్యాయమే గౌతమప్రోక్త ఆన్వీక్షికీశాస్త్రమనియు, దానికి తర్వాతగల అధ్యాయచతుష్టయము గౌతమేశ్వరులు వ్యాఖ్యానించియుందురనియు అభిప్రాయమును వెలిబుచ్చి యుండిరి. కాని ప్రథమాధ్యాయవిషయ మసంపూర్ణమై యొప్పుటచే, గౌతమమహర్షి సత్తముడే ప్రథమమున గ్రంథ విషయమును సూక్ష్మముగ సూచించి తర్వాత అధ్యాయము లలో విస్తరముగ వివరించియుండెననుట సమంజసమేమో యని తోచును. అనగ అపవర్గప్రాప్త్యర్థమైన శాస్త్రముగాన పరమత

భావముల నీ విధానమున యిసుమంత పరీక్షించి గౌతముడు నిరూపించెననుటయు ఉచితము.

కాన న్యాయదర్శనము సాక్షాత్తు పరమార్థవిషయముల జర్చించి నిర్ణయింపకున్నను, తద్విషయ నిర్ధారణమునకువలయు మేధాశక్తిని, మీమాంసావిధానమును, ఆ మేధాతిథిగౌతముడు మానవలోకమునకు పరిసాదించియుండుటచే నది అనవసర దర్శన మనిగాని, నిరీశ్వరమనికాని త్రోసిపుచ్చక దర్శనకర్తృ హృదయమున ప్రవేశించి, ఆతని రచనాలక్ష్యమును దిలకించి, గ్రహించి, తదనుగుణ వర్తనమున దర్శనము నుపయోగించుకొని సాధకలోకము ధన్యతగాంచెదరుగాక ! దర్శనగమ్యమగు అపవర్గ ప్రాప్తి నొందెదరుగాక !

హరిః ఓం తత్ సత్

ఓం

శ్రీ అనుభవానంద గ్రంథమాల

సాధన రహస్యము

అభిప్రాయములు

1. శ్రీపతంజలి ప్రోక్తాష్టాంగయోగము, వివేకవైరాగ్య శమాది ముముక్షుత్వాలనబడే సాధనచతుష్టయ రహస్యాలు యీగ్రంథంలో సర్వులకు బోధపడేరీతిని సులభవ్యావహారికభాషలో వివరింపబడినవి. ఆధ్యాత్మిక జ్ఞానాసక్తిఅయిన పరమూడేళ్లవయస్సుగల బాలిక అభివృద్ధిని కాంక్షించి లేఖలరూపములో స్వామి రచించిన యీగ్రంథం కేవలము ముముక్షువులకే గాక ఆధ్యాత్మికజిజ్ఞాసాపరులైన వారందరికి ఉపయోగకరంగా ఉండవడంలో సందేహంలేదు.

సంతతాభ్యాసంద్వారా ఏకాగ్రత వైరాగ్యాలను అలవరచుకొని ఆత్మతత్త్వానుభూతిని పొందటానికి భారతఋషులు ప్రతిపాదించిన నూతాగ్నిలను అవగాహన చేసుకోడానికి యీగ్రంథం చాలసహాయం చేస్తున్నది.

ఋగ్వేదప్రోక్తమైన కర్మయోగానికి లోకమాన్యతిలక్ ప్రతిపాదించిన నిష్కామయోగం భిన్నమైనదని చెపుతూ, కాలానుగుణంగా కర్మభక్తిజ్ఞానయోగాలకు రాజయోగాన్ని చేర్చుకున్నట్లే నిష్కామయోగాన్నికూడా పరిగ్రహించి ఆదరించదగునని, వర్తమానంలో ఆచరణీయమైనది యిదేనని కూడ స్వామి యీగ్రంథంలో చేశారని సమన్వయ దృక్పథాన్ని వెల్లడించారు.

పండితులకేకాకుండ పామరులకుకూడా ఆధ్యాత్మిక విషయపరిజ్ఞానం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో పరమహంస పరివ్రాజకాచార్య శ్రీమత్ అనుభవానందస్వాములు చేస్తున్నకృషి ప్రస్తుతించతగినది. శ్రీరామకృష్ణపరమహంస శిష్యకోటి సాంప్రదాయానికి అనుగుణమైనది. స్వామి రచించిన గ్రంథాలన్నీ, ముఖ్యంగా భారతీయ మతాచార్య ప్రోక్తమైన సకల తత్త్వశాస్త్ర విషయాలను చర్చించిన 'సర్వ సిద్ధాంత సారశము' త్వరలో ప్రకటితముకాగలదని ఆశించుతాము.

ఆంధ్రప్రభ

2. ఈగ్రంథం 36 లేఖల సంపుటి. ఈలేఖలన్నీ గ్రంథకర్త శిష్యురాలి నుద్దేశించి వ్రాసినవి. ఈలేఖలలో సాధకుల కుపయోగించే విషయాలను గురించిన చర్చే ప్రధానవిషయం. వీటిలో బ్రహ్మచర్యం ఆసనాభ్యాసం మొదలైన విషయాలెన్నో ఉన్నాయి. మొత్తంమీద లేఖలన్నీ రాజయోగ, జ్ఞానయోగ, భక్తియోగాలకు సంబంధించినవి.

అయితే యివన్నియూ ఒకబాలిక నుద్దేశించి వ్రాయడంచేత రచయిత ఎక్కువ పాండిత్యప్రదర్శనం లేకుండా ఆయావిషయాలన్నీ అతిసులభమైన శైలిలో వివరించారు. వీరీలేఖల్లోవాడిన వ్యావహారికం అనర్గళప్రవాహంలాగా సాగిపోతూ పాఠకులలో బాగా అభిరుచి కలిగిస్తున్నది.

ఆంధ్రపత్రిక

3. భీమునిపట్నంలో శ్రీశారదా రామకృష్ణ సంఘము, బాపట్లలో శ్రీరామకృష్ణ భక్తసమాజమూ స్థాపించి, బాపట్లలోనే శ్రీరామకృష్ణాశ్రమం నిర్మించుకొని, శ్రీఅనుభవానంద గ్రంథమాలద్వారా తెలుగునాటికి అనుభవంతోగూడిన తత్త్వబోధలు నిరంతరాభ్యాసంతో చేస్తున్న మహానీయులు శ్రీఅనుభవానంద స్వాములవారు. గొప్పపండితులేగాక గొప్పకవులుగూడ. చక్కనిభాషలో పాటలూ, పద్యాలు, వ్రాయగలరు. వ్రాశారు. ఈగ్రంథమాలలో మొదటి నాలుగు కుసుమములూ అవే. స్వాములవారు ముచ్చటైన వ్యావహారిక భాషలూడ వ్రాయగలరనడానికి 'ఈ సాధనరహస్యం' నిదర్శనం.

'సాధనరహస్యం' యిందులో లేఖలరూపంలో వివరించబడింది. పదమూడేండ్లవ ఒక ఆడపిల్లకోసం వ్రాసినదైనందుకు ఎంతో సరళత్వం సాధించి కృతకృత్యులైనారు స్వాములవారు. ఈబాలిక పూర్వజన్మసంస్కారఫలితంగా చిన్ననాటినుంచి ఆధ్యాత్మికజిజ్ఞాసకలిగి సాంసారిక పరిచర్యోత్తరహితమైన చింతతో స్వాలములవారి నాశ్రయించిన ధన్యజీవి. ఆధ్యాత్మికనిష్ఠయందు వయస్సుతోబాటు ఎదుగుతూ, ఈమెయే యిప్పుడు 'మాతాజీ' యనుపేర దివ్యమై వెలుగుతున్నది.

ఈగ్రంథంలో 26 లేఖలున్నాయి. మొదటి ఉత్తరంలోనే చిన్న పిల్లలకుసైతం బోధపడేట్లు తత్త్వవిషయాలు చెప్పడంలో స్వాములవారికి చక్కని ప్రజ్ఞ ఉన్నదని స్పష్టపడిపోతుంది. యోగం - ఇంద్రియాలు -

ప్రత్యక్షం - భ్రమ - అనుమానం - శబ్దం - జగత్సృష్టి - నిమిత్తోపాదన కారణాలు - ప్రధానవాదం - పరిణామవాదం - వివర్తవాదం - యీవిషయాలను మీరు విప్పిచెప్పిన ధోరణిమాస్తే ముచ్చటవేస్తుంది. పెద్దల మనుకునే వారుకూడా పిన్నలై కూర్చుండి వినవచ్చు.

ఈధోరణిలోనే ఒకలేఖలో కర్మయోగం వివరించబడింది. పదమూడు లేఖలలో రాజయోగం విస్తరించబడింది. నాలుగు లేఖలలో భక్తియోగము, ఆరులేఖలలో జ్ఞానయోగము బోధించబడింది. సాధనచతుష్టయసంపద లేనిదే తత్త్వజ్ఞానం ఫలించదు కనుక చివరిలేఖలలో దానిని ప్రత్యేకంగా విశదీకరించారు. పరిశీలించి చదువుకోవలసిన గ్రంథం. 1946లో ఒకమూడు నెలలకాలంలో వ్రాసి ముగించిన లేఖనివి. మంచి కాగితంమీద, గ్రంథం చక్కగా ముద్రించబడింది. ఉత్సాహసంస్కారంతో పుట్టిన ఒకబాలిక నిమిత్తంగా పుట్టిన గ్రంథం కావడంతో దీని పవిత్రత ఇనుమడిస్తున్నది.

కృష్ణాపత్రిక

4 ఈగ్రంథంలో సిద్ధాంతమునకు సాధనమునకుగల అవినాభావసంబంధము, సాధనకు సంబంధించిన వివరములుకలవు. శ్రీస్వాములవారు అనేక వేదాంతవిషయముల సులభగ్రాహ్యంగా సరళమైనభాషలో మాతాజీకి వ్రాసిన ఉత్తరములు సేకరించుకుని గ్రంథముగా రూపొందింది.

ఇందులో 36 ఉత్తరములలో పండితులకు పామరులకుకూడా వేదాంత సంబంధమైన విషయాలలో ప్రవేశము, ఆసక్తికలిగించే అనేక విషయాలు కలవు. శీఘ్రగతిని ఆధ్యాత్మిక పారమార్థికచింతను వ్యాప్తిని చెయ్యడానికి యీ గ్రంథము విశేషముగా నుపకరించగలదు. మైగా సిద్ధాంత సాధనలు విశేషంగా పల్లెజల కందుబాటులోనికి సయితం రాగలవు. ఈ గ్రంథ పఠనానంతరం ఏ వేదాంత గ్రంథమునైనను పఠించి అర్థముచేసుకొనుట సులభసాధ్యము కాగలదు.

ఈగ్రంథముగా రూపొందిన శ్రీస్వాములవారి ఉత్తరములు శ్రీమూర్తి నుద్దేశించి వారిసినవైనను సర్వప్రజానీకానికి ఉపయుక్తమేకాన అమూల్యమైనవని నూహ చెప్పనగును.

గృహలక్ష్మి

5. ప్రస్తుతగ్రంథం ఉత్తరాల సంపుటికూపంలో వ్రాయబడి ఆధ్యాత్మిక జిజ్ఞాసాపరులకు ఉద్దేశించబడింది. యోగార్థం, తత్త్వచింతనం,

శ్రీఅష్టాత, కర్మయోగం, రాజయోగం, భక్తియోగం, జ్ఞానయోగం, యోగా సనాలు, పౌరాణాయామం మున్నగు విభాగాలన్నీ యీగ్రంథములో వివరించబడినవి. ఎక్కువగా సిద్ధాంత చర్చల్లోకి పోకుండా సాధనమీదనే దృష్టి నుంచి వ్రాయుటవలన చాల సులభశైలిలో వివరించుటవలను యీగ్రంథ విషయాలను యీవిషయాలలో వీసమాత్రం పరిచేశం లేనివారు కూడ అర్థంచేసుకొనగలరు.

తెలంగాణములో ఆధ్యాత్మిక విజ్ఞానం ప్రచారంచేస్తున్న డివైన్ లైఫ్ సొసైటీ వారుగాని, యితరులుగాని యిలాంటి గ్రంథాలను పరిచయించి యుండలేదు. ముముక్షువులైన తెలంగాణీయులు ఆధ్యాత్మిక అభివృద్ధికి మూలాధారమైన అష్టాంగయోగము, సాధనచతుష్టయ సంపత్తి వివరములతో గల యీగ్రంథానికి తగు ప్రోత్సాహం యివ్వగలరని ఆశిస్తున్నాను.

గోలకొండ

6. తీవ్రముముక్షుత్వంతో తంటాలు పడుతుండే సర్వసాధక లోకానికి అనగా అతిసామాన్యులకునూ అర్థం అయ్యేలాగ ఆత్మలబ్ధివిషయాలను సిద్ధాంతము, సాధన అనే రెండువిషయాలను అందులోను రెండవవిషయమే ప్రధానంగా వ్యావహారికభాషలో శ్రీమాతాజీకి వ్రాసిన లేఖారూపములో అందిచ్చినారు. ఆత్మవిషయాలు గహనములు. సాధనవిషయములు మరింత లోతుఅయినా తత్త్వశాస్త్రపరిభాష అక్కరయి యుండాలి. వీటి నన్నిటిని ఆలోచించి సాధకుని కవసరమైన సర్వవిషయాలు పండొలచి చేతిలోపెట్టి నట్లు స్వాములవారు మనకిచ్చియున్నా రీగ్రంథములో. అన్ని యోగమార్గములు, సాధనచతుష్టయము యిందులో చాల వివరంగా ఉన్నవి కాబట్టి, సిద్ధాంతములు తర్కభూయిష్టములు కాబట్టి విసివిపోయేవారంతా యీగ్రంథం చదివి సనాతనధర్మప్రకారం సాధనలో సోపాన పరంపరను తెలిసికోవచ్చును; యీగ్రంథంలో పరిభాషలో 'సుహృత్సమ్మతం'గా రచన ఉన్నది.

ఈ భూమిలో పుట్టి యింత మాత్రమన్నా తెలిసికొని కొంత అయినా ఆచరణ లోనికి తెచ్చుకోకపోతే మనజన్మెందుకు? శ్రీఅనుభవానంద స్వాముల వారికి భక్తిపూర్వకనమస్కృతిశతాలు.

ఆరాధన

7. 4 వ లేఖలోను, 5 వ లేఖ చివరను కర్మయోగ మూతన నిర్వచనము దాని సమర్థనము తృప్తిగా ఉన్నది. అహింసాప్రేమలకు చేసిన నిర్వచనము చాల రసవంతముగా ఉన్నది. 'అస్తేయ' నిర్వచనము చక్కగా ఉన్నది...బ్రహ్మచర్యాన్ని గురించిన వ్యాఖ్య నాకు చాలా నచ్చినది. అపరిగ్రహ మెంతశ్రేష్ఠమైనదో దాని వ్యాఖ్యయు అంత శ్రేష్ఠముగా ఉన్నది. యోగాసనములు, ధ్యానాసనములు వీని స్వరూపస్వభావముల చాల బాగుగా వివరింపబడినవి. మీ సింహావలోకనపద్ధతి చాల బాగుగాఉన్నది. ధ్యానాన్ని గురించిన పరిస్థాపన, వ్యాఖ్యానము నాకు హృద్యాన్ని కలిగించినది. ధారణా సమాధులవ్యాఖ్యానము బాగుగా ఉన్నది. భక్తియోగపరిస్థాపన, భక్త్యంగ ముల సామ్యకూచిన చాల నచ్చినవి. భక్తియోగ నిర్వచనము రసవంత ముగాఉన్నది. జ్ఞానయోగ పరిస్థాపన, జ్ఞానయోగవ్యాఖ్యానము చాల బాగుగా వున్నవి. ఉపసంహారవిషయము చాల బాగున్నది. తితిక్ష, శ్రద్ధ వీని వ్యాఖ్యానము చాల బాగున్నది. ముముక్షుత్వ నిర్వచనము బాగున్నది.

ఈగ్రంథము 'వాఙ్మయగురుపు' అనవచ్చును. ఈ వాఙ్మయము బోధకు చాల అనుకూలముగా ఉన్నది. అచ్చుగుా సాధనకు సంబంధించిన విషయ ములు పుష్కలముగా యిందున్నందున అనేక ఉత్తమగ్రంథాల ప్రయోజన మీ ఒక్కదానిచే సిద్ధింపజేసుకొన వచ్చును.

(శ్రీ) శుద్ధచైతన్య స్వాములవారు.

8. సాధకులకు కల్పతరువు. బందరు.

9. సాధనరహస్యం చదివిన ప్రతివాడు చాల బాగుపడతాడు. సాధనరహస్యములో ఉన్నవి ఉద్గ్రంథములు కావు, అవి ఉద్గ్రంథకారులకు యివ్వవలసిన ఉపదేశాలు అని నా నమ్మకం. ఈ సాధనరహస్యం తన నిత్య జీవితంలో సాధించి అనుభవానందాన్ని రుచి చూచినట్లయిన స్వామివారి ఋణము తీరుతుం దనుకుంటాను. బందరు.

10. మీ రిచ్చిన సాధనరహస్యము అను పుస్తకమును చదివితిని. ఇంతవరకు తెనుగున అంత విపులముగా వివరించిన గ్రంథమిదియే మొదటిది. ఇట్టి ఉత్తమోత్తమ గ్రంథము నిచ్చి అజ్ఞాననివృత్తికి హేతువుచేసిన మీ కృపా పూరితహృదయమునకు వందన శతంబులు. వీలూరు.

11. సాధకులకు అనగా నాలాంటివాళ్లకు అమూల్యమైన వివరాలు అందించినందుకు మీకు అనేక ధన్యవాదా లర్పిస్తున్నాను. గజపతినగరం.

12. చాల ప్రశంసనీయముగా సులభశైలిలో అర్థమిస్తూ బాగా ఉన్నది. బరంపురం

13. ఇట్టి అమూల్య గ్రంథరాజమును విశేషశ్రమతో వ్రాసి తెనుగు ఆధ్యాత్మికలోకమునకు మహోపకృతిచేసిన పూజ్యపాద శ్రీ అనుభవానంద స్వామివారికి మా హృదయపూర్వక వందన సమర్పణములు. ఏలూరు.

14. అందలి రచన బహుసులభశైలిలో నుండుటచే అనుభవానంద దాయక మగుననుటకు సందేహము లేదు. అందరి చేతులలోను ఉండవలసిన గ్రంథము, హైదరాబాదు.

15. సాధనరహస్యము అతి అమూల్యమైన గ్రంథము. విశాల దృక్పథమున మన సంప్రదాయములను లోకమునకు జాటుట, ఒక్క భార తీయులయొక్కయేగాక తెలిసిన ప్రపంచవాసుల భాగ్యము. మద్రాసు

16. శ్రీ అనుభవానంద స్వామివారి 'సాధనరహస్యం' శ్రద్ధగా చదివాను. ఆ లేఖలసారాన్ని అనుభవించాలంటే నిరంతరమూ పఠించి ఆచరణలో పెట్టాలి. దిమిలి

17. ముఖ్యముగా సాధనరహస్యము అమూల్యము. ఎన్ని మారులు చదివినను యింకను మరిమరి చదువవలయునని యే కోరిక యుండును. ఆంధ్ర మున, ఆంగ్లమున మన సంప్రదాయ రహస్యములను తెలుపు గ్రంథము లెన్నియో గలవు. కాని యింతే సులభవాక్యములలో, స్వానుభవమున మన సాధనమార్గమును తెలిపినవారు బహుకొద్దిమందియైయున్నారు. ఇట్టి గ్రంథమును చదివినవారే ధన్యులు. అట్టివారే సాధనరహస్యములను గ్రహించి ఆచరణలో పెట్టగలిగినవారగుదురు. మద్రాసు

18. తాము బహుసామర్థ్యముతో సులభశైలిలో రచించగల్గిన గ్రంథము సాధనరహస్యమును పొందుటకు కృతజ్ఞుడను. విజయవాడ

19. I have closely gone through your Sadhana Rahasyam. When I read it, I will have to say that the musing words put there-in will be ringing in our ears ever and anon, being in simple and affectionate style. Thereby though we want to be aloof of sadhana those words, precious as they are, will not leave us.

Hyderabad.

శ్రీ అనుభవానంద గ్రంథమాల

పరిచురణములు

1. **శ్రీరామకృష్ణ లీలాసంకీర్తనము :**
(తృతీయముద్రణము)

శ్రీరామకృష్ణ, శారద, వివేకానందుల నిజస్వరూపమును వెలువరించుచు, భక్తితన్మయత్వమును, జ్ఞానపరికాశమును, వైరాగ్యప్రబోధమును గావించు 122 కీర్తనలు.

1/16 డెమ్మీ. సుమారు 170 పుటలు. రు 0-10-0

2. **(శ్రీ)రామకృష్ణాంజలి :** (తృతీయముద్రణము)

భగవాన్ శ్రీ రామకృష్ణ వివేకానందుల తత్త్వమును పరికటించు భక్తిరసభరితమగు 100 పద్యములు. రు. 0-2-0

3. **దక్షిణేశ్వరీస్తవము :** (ద్వితీయముద్రణము)

భక్తి జ్ఞాన వైరాగ్య పరిబోధకమును తత్త్వవిమర్శపూర్ణమైన దక్షిణేశ్వరీ కాళికాస్తవరూప పద్యశతకము. రు. 0-2-0

4. **చిత్తపరిబోధ :** (ద్వితీయముద్రణము)

సాధకుల కనేక అమూల్య రహస్యముల బోధించు భావపూరిత పద్యశతకము. రు. 0-2-0

సాధనరహస్యము :

ఆధ్యాత్మికాభివృద్ధికి మూలాధారమైన పతంజలి ప్రోక్త అష్టాంగయోగము, మరియు సాధన చతుష్టయ సంపత్తియు, అతిసులభపగు భాషలో సర్వోపయుక్తమగు విస్తార వివరణములతో నొప్పారు గ్రంథరాజము.

1/8 క్రౌను. 300 పుటలు. రు. 2-0-0

6. అనుభవానందము :

ఆద్వైతానుభూత జీవేశ్వరైక్యభావ విభూషిత పద్య శతకము. రు. 0-2-0

7. సాధన సుధ :

సాధనకాలమున పుట్టిల్లు అనేక విజ్ఞేయములు, వాని నిగూఢోపాయములు, సాధనా విధానములు, వేదాంత సమాధియగు అస్పృశ్యయోగాది రహస్యములు, అట్టి జ్ఞానసిద్ధినిస్థితి మొదలగు సాధకోపయుక్త విషయములతో గూడిన అమూల్య పద్యగ్రంథము

1/8 క్రౌను. 62 పుటలు. రు. 0-4-0

8. మన శారదామాయి :

శ్రీమాతాజీ శ్యామాశానంద రచితము. సులభమై ఉత్సాహపూరిత సర్వ జిజ్ఞాసాపరులకు ముఖ్యముగ స్త్రీలోకమునకు మహోపయుక్తమగు గ్రంథము. ఇందు శ్రీశారదామాయి జీవితోపదేశ విశిష్టతయు స్త్రీజనాదర్శమును చక్కగ వివరించుచుండియున్నది.

1/8 క్రౌను. 64 పుటలు. రు. 0-8-0

9. మన వివేకానందుడు :

శ్రీ మాతాజీ త్యాగీశానంద కృతము. భక్తి జ్ఞాన ప్రబోధకమై జ్ఞానవైరాగ్య జనకమై తీవ్ర జిజ్ఞాసువుల కాదర్శమై యింపలి రచన శ్రీ వివేకానందుని మూర్తిని చిత్రస్ఫుట మొనరించును.

1/8 క్రౌను. 68 పుటలు. రూ. 0-8-0

10. మన రామకృష్ణుడు :

శ్రీ మాతాజీ త్యాగీశానంద కృతము. భక్తిజ్ఞాన ప్రబోధకమై, సాధకుల కాదర్శకమై, మధురశైలి రచింపబడిన యీ గ్రంథము భగవాన్ శ్రీ రామకృష్ణదేవుని సర్వాదర్శమును సాధకులకు పాఠకులకు చేయును.

1/8 క్రౌను. 74 పుటలు. రూ. 0-8-0

11. సర్వ సిద్ధాంత సౌరభము :

దర్శన ఖండము - ప్రథమ భాగము

దర్శన, అద్వైత, వైష్ణవ. శైవ సమన్వయాది ఖండములతోనున్న సర్వ సిద్ధాంత సౌరభము, దర్శన ఖండమున ప్రథమ భాగము శ్రీ కపిల పతంజలి నుమాపతి పుంగవులచే నిర్మింపబడిన సాంఖ్యయోగములు, ఆనూకన్యల జీవిత విశేషములను ఆమూలాగ్రము అనేకపండిత పాఠకాభిప్రాయములతో జర్చించబడి యున్నవి.

1/8 క్రౌను. 350 పుటలు. రూ. 3-4-0

12. శాంతి సామ్రాజ్యము :

శాంతి నాకాక్షించు కల్లోలిత ఆధునిక ప్రపంచమునకు శాంతి సాధనోపాయముల జర్చించు అమూల్య భావగర్భితము గ్రంథము.

1/8 క్రౌను. 40 పుటలు. రూ. 0-6-0

13. **శ్రీ రామకృష్ణోదర్శము :**

అన్ని రహిత సాధనలలో ముముంగు సాధకులోకమునకు శ్రీరామకృష్ణుడుపదేశించిన పరమ సాధన విధానము రు. 0-2-0

14. **శ్రీరామకృష్ణ పూజ :**

శ్రీరామకృష్ణ .. సహస్రనామావళి, షోడశోపచార అష్టోత్తరశత నామములతో గూడిన పూజావిధానము.

1/16 డెమ్మీ. 71 పుటలు. రు. 0-8-0

15. **సర్వ సిద్ధాంత సౌరభము :**

దర్శన ఖండము - ద్వితీయ భాగము

ఈద్వితీయ భాగమున ప్రాచ్యాపాశ్చాత్య పండితాభిప్రాయములతో శ్రీ కణాద గౌరమ ఋషివరేణ్యులచే ప్రతిపాదింపబడిన వైశేషిక న్యాయదర్శనములు వివరింపబడియున్నవి.

1/8 క్రౌను. 294 పుటలు. రు. 3-0-0

16. **సర్వ సిద్ధాంత సౌరభము ;**

దర్శన ఖండము - తృతీయ భాగము

ఇందు శ్రీ జైమిని బాదరాయణవ్యాసుల పర్శ్వ విశేషములు, వారి మీమాంసా వేదాంతదర్శన వివరణములు సర్వోపయుక్తముగ నసేక విద్వాంసుల అభిప్రాయములతో రచితములైనవి.

1/8 క్రౌను. సుమారు 600 పుటలు. రు. 3-0-0

